


ఆంధ్ర సచిత్ర వారపత్రిక
4-10, అక్టోబర్, '85
రు. 2-50
కొత్త సీరియల్
త్రివేణీ సంగమం
ప్రారంభం!
శ్రీశైల మహా క్షేత్ర


ఇదిగో
గ్లూకోన్-డి
సూపర్‌హీరో
అమ్మకు
ప్రియమైన
సూపర్‌హీరో!
Glaxo
Glucon-D
Glucose-D
GL
High-grade, finely powdered glucose enriched with vitamin D and calcium phosphates
200 GRAMS NET
GLAXO LABORATORIES (INDIA) LTD
Dr. Annie Besant Road,
Bombay 400 025, India
Trade Mark
Maximum
Price Rs.
Local Taxes Extra
LOT
MONTH
ఈ క్రొత్త అసలు ప్యాక్ చూసి కొనండి
మీరు ఎప్పుడూ కలలలో చూసి మురిసి పోతూంటారే.... అలాంటివాడు.... మరే పిల్లవాడూ లేనంత చురుగ్గా, చలాకీగా!
మీ సూపర్ హీరో అమితంగా ఇష్టపడే ఈ పానీయం—గ్లూకోన్-డి మీ అబ్బాయికి ఇవ్వండి.
గ్లూకోన్-డి. ఇందులో గ్లూకోస్, విటమిన్-డి మరియు కాల్షియం ఫాస్ఫేట్లు వున్నాయి. ఇవి మీ అబ్బాయి చక్కగా చదువుకోడానికి చలాకీగా ఆడుకోడానికి తగిన తక్షణ శక్తిని అందిస్తాయి.
గ్లాక్సోవారి గ్లూకోన్-డి మూలంగా ఇప్పుడు మీ స్వంత సూపర్ హీరోను చూడండి. గర్వంతో ఆనందించండి.
గ్లూకోన్-డి
సూపర్ హీరో అమితంగా ఇష్టపడే తక్షణ శక్తినిచ్చే పానీయం
GLL 1842

ఈ కాలానికి ఉత్కృష్టమైనవి

LORD WEST, ELAN SUPERFINE 90´S



WORSTED SUITING
ELAN
LINTREND
FRONT LINE

ఇంకా అనేక విభిన్నమైన పేర్లు
ఇవన్నీ ఈ సీజనుకు
సరిపోయే ఉత్తమ శ్రేణికి
చెందిన సూటింగు
లలో భాగంగా వున్నాయి
ప్రతి ఒక్కరికీ సరిపోయే
ట్లుగా నచ్చిన రంగుల్లో,
నమూనాల్లో, మంచి
నేతలో లభిస్తాయి

VIMAL
A RELIANCE PRODUCT

సూటింగులు
నాణ్యతకొరకు
మా కృషి
అనంతం

మంగళ్‌దీప్

కోఠీ, హైదరాబాద్ దాస్‌పల్లా కాంప్లెక్స్, జగదాంబ సెంటర్, విశాఖపట్నం

ఆంధ్ర ప్రదేశ్ లో గర్వించతగ్గ విమల్ షారూంలు

ఉత్తరాలు

కథలు

2–8 ఆగస్టు సంచికలోని వేదాంతం శరత్చంద్ర బాబుగారి రచయిత మేల్కొన్నాడు కథ రచయితల కర్తవ్యాన్ని గుర్తుచేసేదిగా ఉంది రచయితకు కృతజ్ఞతలు

వానరెడ్డి వేణుగోపాల్
జగ్గయ్యపేట

* * *

రజని ముఖ చిత్రంతో మమ్మల్ని ఆకర్షించిన ఆంధ్ర సచిత్రవార్త పత్రికలో గోరింటాకు విముక్తి కంచికి చేరినకథ చాలా బాగున్నవి

జూలూరు మల్లికార్జునరావు
మైలవరం

* * *

నటశేఖర కృష్ణ ముఖ చిత్రంలో వెలువడిన 9–15 8 85 ఆంధ్ర సచిత్ర వారపత్రిక బావుంది

గొల్లపూడి రాజ్యలక్ష్మిగారి నాకూ మానవత్వం వుంది కథ పేరుకు తగినట్లుగా అనిపించలేదు

చైతన్యకు వున్న మానవత్వం పాప తనతో రానని చెప్పినపుడు ప్రదర్శించేకంటే కస్తూరి తండ్రి తన దీనావస్థను విన్నవించినపుడు బాధాతప్త హృదయుడై మానవతా దృష్టితో పాపను వారితో వుంచుతూ తన మానవత్వాన్ని ప్రదర్శించినట్లయితే బావుండేది

జి దాశరథి
గుంటూరు

* * *

16–8–85 ఆంధ్ర సచిత్రవార పత్రికలోని గోరింటాకు కథ తెలుగువారి జీవితానికి సజీవ చిత్ర కల్పన

కె భవాని శిరీష
విజయవాడ

* * *

నటి రజని ముఖ చిత్రముతో వెలువడిన పత్రికలో కంచికి చేరిన కథ చాలా బాగుంది

కట్టుబోయిన శ్రీనివాస్
కైకలూరు

ఆకట్టుకుంది

నాకు నచ్చిన నా కార్టూన్ చాలా నచ్చింది వారితో (కార్టూనిస్టులు) పరిచయం చాలా ఆకట్టుకుంది

సంగం దత్తాత్రేయమూర్తి
ఒంగోలు

* * *

16–22 ఆగస్టు 85 సంచికలో నాలుగు కథలు నాకు బాగా నచ్చాయి హోదా కథలో శ్రీధర్ పాత్ర బాగుంది కాళ్ల క్రింద నిచ్చెనలు కథ చాల సహజంగా వుంది ఇలాగే విముక్తి కథలో నేటి ప్రభుత్వ ఆస్పత్రుల గుట్టు రట్టయింది కంచికి చేరిన కథ సుఖాంతమయినందుకు సంతోషం

శ్రీమతి పరాగిత్
పులివెందుల

* * *

మహాలక్ష్మి ముఖ చిత్రం తో వెలువడిన సంచికలో ఇల్లాలి స్వరం అమ్మాయిలూ! పరికితనం మానండి ఎదురు దెబ్బ కథలు చాలా బాగున్నాయి రచయిత్రులకు మా అభినందనలు

ఆచంట శ్రీవల్లీదేవి పొందూరు

* * *

9 15 ఆగస్టు 85 ఆంధ్ర సచిత్రవారపత్రికలో ప్రచురించబడిన కథలలో మాకు నచ్చిన కథలు ఎన్నిరు కన్నిరు మరియు వున్నతుడు ఎన్నిరు కన్నిరు కథలో రచయిత చెప్పదలచుకున్న

[మిగతా 72 వ పేజీలో]

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

స్థాపితం 1908

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు (1938 1972)

శుక్రవారం 4 10 అక్టోబరు 85

శ్రీ క్రోధన నామ సం భాద్రపద బ పంచమి
సంపుటము 78 సంచిక 4

సంపాదకుడు
శివలెంక రాధాకృష్ణ

విడి ప్రతి వెల	రు	2 50
పోస్టులో 6 నెలల చందా	రు	71 50
పోస్టులో 12 నెలల చందా	రు	143-00

ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం విజయవాడ 520 003

విషయానుక్రమణిక

ముఖచిత్రం
నాగార్జున అక్కినేని

కథలు

సీరియల్ నవలలు

వ్యాసాలు శీర్షికలు

న్యూఢిల్లీ లేఖ

నీతిగా మారిన అవినీతి!



డా. జయదుభాషి

అవినీతి అన్నది ప్రపంచం అంతటా ఉన్నదేనని శ్రీమతి గాంధి పదేపదే అంటూ ఉండేవారు అయితే అది నిష్కళంకమైన రాజీవ్ గాంధి అధికారాన్ని చేపట్టిన తర్వాత మాత్రం కాదు ఇప్పుడు దేశంలో కనీసం అధికార పార్టీలోని కీలకమైనవారిలో అవినీతి అన్నది లేదు భజన్‌లాల్‌కి కూడా మచ్చ లేని వ్యక్తిగా కితాబు దొరికింది త్వరలోనే అవినీతి అన్న పదం పాత నిఘంటువులలో తప్ప మరెక్కడా కనిపించదు హర్యానా ముఖ్యమంత్రే అవినీతికి దూరంగా ఉంటే ఇక ఈ దేశంలో అవినీతి పరులెవరూ లేనట్లే లెక్క


అసలు వచ్చిన చిక్కంతా ఆర్థికమంత్రి శ్రీ విశ్వనాథ్ ప్రతాప్‌సింగ్ ఆ విధంగా భావించక పోవటమే ఎవరు అవినీతి పరులో ఎవరు కారో నిర్ణయించడంలో ఆయన చాలా ప్రత్యేకంగా వ్యవహరించారు ఆయన బడ్జెట్ సత్ఫలితాలని ఇవ్వక పోవటం ఆయన తప్పుకాదు ఆయన అంచనాలు అన్నీ తలకిందులైనాయి ఆయన మిత్రులైన వాణిజ్య వేత్తలు పన్నుల భారాన్ని తగ్గిస్తే వెంటనే తాము నోట్ల కట్టలతో ఆయన కోశాగారాన్ని నింపుతామని ఆయనకి మాట ఇచ్చారు అసలు బడ్జెట్ ఉద్దేశింపబడింది వారికోసమే కదా! కానీ వాళ్ళు తమ మాట నిలబెట్టుకోలేదు ప్రభుత్వ రాబడి బాగా తగ్గిపోతున్నది 4000 కోట్ల రూపాయలకి పైగా వదలిపెట్టిన లోటుని ఆయన తమ మిత్రుల సహాయంతో భర్తీ చేసి వచ్చే ఏడాది పార్లమెంటులో చాలినంత డబ్బు వసూలు చేశామని, సగర్వంగా చాటుకుందామని ఆశ పడ్డారు. కానీ అలా జరగలేదు. వాణిజ్య వర్గాలతో కాస్త పరిచయం ఉన్న మాలాంటి వారికి చాలా మందికి తెలుసు అది జరగని పని అని.

శ్రీ సింగ్ గౌరవ నీయమైన వ్యక్తే కాని ఆయనది అడవిలో చిక్కుకున్న పసివాని ప్రవర్తనలా ఉన్నది. ఆయన మంత్రిత్వ శాఖ ఇటీవలే నల్ల డబ్బు మీద ఒక అధ్యయనాన్ని జరిపింది నా మటుకు నాకు ఇలాంటి అధ్యయనాలపై సదభిప్రాయం లేదు మొత్తం జాతీయ ఉత్పత్తిలో 20 శాతం ఉన్న నల్లడబ్బుని దాచే వారిని బయటికి లాగటానికి శ్రీ సింగ్ తప్పని సరిగా ఏదో ఒకటి చేయాల్సి వచ్చింది అందువల్లనే వాణిజ్య వేత్తలైన ఆయన మిత్రులని ఇప్పుడు తీవ్రంగా హెచ్చరిస్తున్నారు కానీ ఫలితం కనిపించడం లేదు కొన్ని లక్షల రూపాయలు అక్కడా కొన్ని లక్షలు ఇక్కడా నల్ల డబ్బు పట్టుకున్నట్లు వార్తా పత్రికలలో కనిపిస్తూ ఉంటుంది కలకత్తాలో ఒక కబాడీ వాలాని మదరాసులో ఒక చెత్త పోగు చేసుకునే వ్యక్తినీ అరెస్టు చేసినట్లు వార్తలు కనిపిస్తాయి కానీ వాటి వల్ల ప్రయోజనం ఏమిటి?

ప్రచారం మీది మోజుతో ఆదాయపు పన్ను శాఖలోని కుర్రకారు ఇటువంటి దాడులు చేస్తున్నట్లు కనిపిస్తుంది ఈ దాడులలో పట్టుబడిన వాళ్ళంతా చిన్న చిన్న వ్యాపారస్తులే కానీ ఏ ఒక్క ప్రముఖ వ్యక్తి పేరూ మీకు వినిపించదు వాణిజ్య వేత్తల వద్దనే నల్ల డబ్బు ఉంటుందనీ రాజకీయ వాదుల దగ్గర కాదనీ సామాన్యంగా ఉండే

అభిప్రాయంపై ఎవరూ వ్యాఖ్యానించక పోవడం నాకు చాలా ఆశ్చర్యంగా ఉంటుంది అవినీతి ఎప్పుడూ ఒకే వైపు నించి జరగదు రాజకీయ వాదులు ముఖ్యంగా అధికార పక్షం లోని వారికి అందులో భాగం ఉంటుంది ఎన్నికల సమయంలో రాజకీయ వాదులు డబ్బుని నీళ్ళలా ఖర్చు చేస్తారు అది వారి స్వంత డబ్బు కాదన్న విషయం అందరికీ

మహాత్మా గాంధీ — చిత్రం దేవు దీక్షితులు



తెలుసు మరి ఆడబ్బు ఎక్కడినించి వస్తుంది? గత సంవత్సరం జరిగిన సాధారణ ఎన్నికలకి డబ్బు ఎక్కడినించి వచ్చింది? ఆ ఎన్నికలలో అధికార పార్టీ రు 1000 కోట్లకి పైగా కర్చు పెట్టి ఉండాలి మరి ఆ డబ్బుని ఎవరు ఎలా వసూలు చేశారు?

నాకు తెలిసినంత వరకూ ఏ ఒక్క రాజకీయవాది ఇంటి మీదా దాడి జరగలేదు ఎందుకంటే వాణిజ్యవేత్తలకీ కాంగ్రెసు(ఐ) రాజకీయవాదులకి మధ్య నల్లడబ్బు లావాదేవీలలో 50 50 బాగం ఉంటుంది అంటే నల్లడబ్బులో 50 శాతం తప్పకుండా రాజకీయవాదుల దగ్గర,లేకపోతే వారు కర్చు పెట్టేందుకు వీలుగా ఎక్కడో ఉంటుంది కానీ ఇంతవరకూ వారి ఇళ్ల మీద గానీ కార్యాలయాలపై గానీ శ్రి ఎంగ్ దాడులు జరిపించలేదు ఇకముందు జరిపిస్తారన్న నమ్మకం నాకు లేదు అందుకే ఈ క్షాళన కార్యక్రమం అంతా ఓ ఫార్స్ అనిపిస్తుంది వాణిజ్యవేత్తలని రాజకీయ వాదులైన తమ బాగస్వాములకి దగ్గిర కావడాన్ని నిరోధిస్తే తప్ప అలాంటిది సాద్యంకాదు

అబివృద్ధి పేరిట సమాజాన్ని ఇంతగా అవినీతిమయం చెయ్యాలా అన్న ప్రశ్నని ఎవరూ అడగకపోవటం నాకు ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది ప్రగతిని సాధించడానికి కొంత మూల్యం చెల్లించక తప్పదు కానీ మిగతా సమాజాలేవీ ఇంత ఎక్కువ మూల్యం చెల్లించలేదు డికెన్స్ ఇంగ్లాండులో

న్యూఢిల్లీ లేఖ

కూడా అవినీతి ఉండేది కానీ ఆయన హయాంలో ఉన్న కాబినెట్ మంత్రులెవరూ విదేశీ బాంకులలో డబ్బు కూడబెట్టుకోలేదు రక్షణశాఖకి సంబంధించిన తదితర కాంట్రాక్టులలో కమిషన్‌లు తీసుకోలేదు బారతదేశంలో అవినీతి కూడా తప్పకుండా నీతి అనే అనవచ్చు కపటమైనటువంటి ప్రబుత్వం కపటమైనటువంటి సమాజాన్ని సృష్టించింది చర్చిల్ సామ్రాజ్యవాది ఆయన చివరి దాకా బారతదేశానికి స్వాతంత్ర్యం ఇవ్వడాన్ని వ్యతిరేకించారు పరిస్థితులు మారాయి కాబట్టి బ్రిటిష్ ప్రబుత్వం కూడా వాటితో పాటు మారాలని ఆయన ఎప్పుడూ అనలేదు మన నాయకులు మొదటినించీ రాజీ దొరణినే ప్రదర్శించారు దేశ విబజన విషయంలో వారు రాజీ పడ్డారు దానికి నెహ్రూ ఏవేవో సాకులు చెప్పారు మహాత్మాగాంది కూడా రాజీ పడ్డారు

ఏదో కారణంగా నియమాలని వదులుకునే సమాజం నిలబడలేదు అందువల్లనే మీరు చూసే ప్రతిదీ చీలిపోతున్నట్లు కనిఎస్తుంది– న్యాయస్థానాలు విద్యాసంస్థలు రాజకీయ పార్టీలు – అదికార పార్టీనే అందుకు ఉదాహరణగా చెప్పవచ్చు కానీ వాళ్లు తమ పార్టీకి వంద సంవత్సరాల చరిత్ర ఉందని చెప్పుకోడం హాస్యాస్పదంగా ఉంటుంది పాత కాంగ్రెసుకీ దీనికీ రాజకీయంగా కానీ నైతికంగా కానీ మరే రకంగా కానీ పొంతన లేదు ఇప్పుడు ఉన్న కాంగ్రెసు అసలు రాజకీయ పార్టీ కాదు అదికారంలో కొనసాగటమే దేయ్యంగా పెట్టుకున్న వారికి తోడ్పడే ఒక సాదనం వంటిది

అటువంటి పార్టీ లేదా దాని ప్రతినిధులు ఆర్థిక వ్యవస్థని క్షాళన చెయ్యడానికి చట్టాలని చేస్తే నవ్వులపాలు కాక తప్పదు రాజకీయ వ్యవస్థ క్షాళన జరిగితే తప్ప ఆర్థిక వ్యవస్థ క్షాళన సాద్యంకాదు రాజకీయవాదుల క్షాళన జరిగితే తప్ప రాజకీయ వ్యవస్థ బాగుపడదు ప్రదానమంత్రితో సహా అదికార పార్టీలోని రాజకీయవాదులంతా తమ కుటుంబాలకి తమకీ ఎంత సంపద ఉన్నదో దేశంలో విదేశాలలో ఎంత డబ్బు ఉందో చిన్నా పెద్దా పరిశ్రమలలో వాళ్లకి ఎంత పెట్టుబడి ఉందో ప్రకటించాలి– వాళ్లు సరైన లెక్కలు కనుక ఇచ్చినట్లయితే వారివద్ద ఎంత సంపద, ఎన్ని రకాలుగా ఉందో చూస్తే మనం విస్తుపోతాము కొందరికి పెద్ద వాణిజ్యసంస్థల కన్నా ఎక్కువ సంపద ఉంటుంది–అప్పుడు మాత్రమే నల్లడబ్బుని బయటికి లాగటాన్ని గురించి అజ్ఞాతంగా సమానాంతర ఆర్థిక వ్యవస్థని నిర్వహిస్తున్న వారిని క్షాళన చెయ్యడం గురించి మాట్లాడాల్సి ఉంటుంది ఇతరులకి గట్టి మందు ఇచ్చే ముందు వైద్యుడు తన రుగ్మతని నయం చేసుకోవాల్సి ఉంటుంది □

రాజా వార్తలకు, వ్యాఖ్యలకు, కొంగొత్త ప్రత్యేక శీర్షికలకు ఆంధ్ర పత్రిక, దినపత్రిక,
పెట్టింది పేరు మీరు మీ కాపీ మీ ఊరి ఏజెంటుద్వారాగాని లేదా మానేజరు,
గాంధీనగరం, విజయవాడ-3 లేదా మానేజరు, బషీర్‌బాగ్
హైదరాబాద్-29 కి గాని వ్రాసి పోస్టులో తెప్పించుకొనండి


సీరియల్ ప్రారంభం!

త్రివేణీ సంగమ

దాసరి వెంకటరావు



ఆరోజు వివిధ అలంకరణాలతో విశాఖ వుమన్స్ కాలేజి పెళ్లి పందిరిలా ముస్తాబైంది.



కన్నె పిల్లలంతా రంగు రంగుల చీరల్లో సీతాకోక చిలుకల్లా హడావిడిగా తిరుగుతున్నారు. ప్రతి వొక్కరిలో ఉత్సాహం ఉరకలు వేస్తోంది.

విద్యార్థి సంఘ నాయకురాలు అరుంధతికి వూపిరి సలపటం లేదు

ఆనాటి ఫంక్షన్‌కి మంత్రిగార్ని చీఫ్ గెస్ట్‌గా ఆహ్వానించింది ఊళ్ళో పెద్దలందరికి ఇన్విటేషన్స్ పంపింది

స్టూడెంట్స్ నందరిని గ్రూప్స్‌గా విభజించి ఒక్కొక్క గ్రూప్‌కి ఒక్కో పని పురమాయించింది ప్రతి వొక్కరు వెల్లివిరిసిన ఆనందంతో తమ నాయకురాలు చెప్పిన ప్రతి పని చేసుకుపోతున్నారు

వనజ గిరిజ మాల– ఈ ముగ్గుర్ని రిసెప్షన్ కమిటీగా ఏర్పాటు చేసి వచ్చే వారి నెలా రిసీవ్ చేసుకోవాలో ఎక్కడ కూర్చో బెట్టాలో తర్ఫీదిచ్చి ముఖంపై పేరుకున్న స్వేదబిందువులను చీర చెంగుతో తుడుచుకుంటూ ప్రిన్సిపాలు

త్రివేణీ సంగమం

రూములో కడుగు బెట్టింది

మిస్ అరుందతీ అరేంజిమెంట్స్ పూర్తి అయినట్టేనా అడిగింది ప్రిన్సిపాలు ప్రియంవద

ఎవ్విర్ థింగ్ ఈజ్ ఓవర్ మేడమ్

గుడ్ మంత్రిగారెన్ని గంటలకు వస్తామన్నారు?

సరిగ్గా ఐదు గంటలకి

ఏది ఏమైనా ప్రోగ్రాం ఇన్‌టైమ్‌కి బిగినవ్వాలి సుమా

అలాగే మేడమ్

అరే అప్పుడే క్వార్టర్ టు ఫైవ్ అయిపోయిందే వాచి చూసుకుని కంగారు పడింది ప్రియంవద

అందుకేగేటువద్దే రిసెప్షన్ కమిటీ నుంచాను

వెరి గుడ్ యువర్ అర్గనైజేషన్ ఈజ్ హైలీ ఎప్రిషియబుల్ మెచ్చుకుంది ప్రియంవద

థ్యాంక్యు తిరిగి తన కార్యక్రమాలలో లీనమైంది అరుందతి

ఇండియన్ పంచువాలిటి ప్రకారం అరగంట ఆలశ్యంగా ఏతెంచారు మంత్రిగారు

ఆయనను వేదికపైకి సగౌరవంగా ఆహ్వానించింది ప్రియంవద విద్యార్థినులు పూలమాలలు గుప్పించారు ఆనందంతో వుబ్బి తబ్బిబ్బయ్యారు మంత్రిగారు కరతాళ ధ్వనులు మిన్ను ముట్టాయి

కాలేజీ లెక్చరర్సు స్టూడెంట్స్ వారి పేరెంట్సు తదితర జనం సుమారు ఐదు వేల మందికి పైగా జనం హాజరయ్యారు

పద్ధతి ప్రకారం ప్రార్థనతో ప్రారంభమైంది నాటి కార్యక్రమం

అధ్యక్షుని తొలి పలుకుల అనంతరం మొదట అరుందతి మాట్లాడింది– గౌరవ నీయులైన విద్యాశాఖామాత్యులు ప్రియతమ ప్రిన్సిపాలు గారికి, సమావేశానికి విచ్చేసిన పెద్దలందరికి నా నమస్కృతులు ఈ రోజు ఈ సమావేశం ఎందుకు జరిగిందో మీ అందరికీ విదితమే ఈ తరుణంలో నా అంతరాంతరాల్లో నిక్షిప్తమైన బాధను వ్యక్తం చేయాలని మీ ముందుకు వచ్చాను విబిన్న సాంప్రదాయాలు కలిగియున్న ఈ దేశంలో తర తరాలుగా ఆడజాతిని పట్టి పీడిస్తున్న దురాచారం వరకట్నం దీనికి అంతం ఎప్పుడు? ప్రభుత్వం శాసనం చేసినంత మాత్రాన సరిపోదు ఇందుకు మనమంతా నడుం కట్టాలి కట్నాలిచ్చుకో లేక ఆడపిల్లలకు పెళ్లిళ్ళు చేయలేక మధన పడుతున్న తలిదండ్రులను గూర్చి నేను వివరంగా చెప్ప నవసరం లేదు ఇది మహిళా దశాబ్దం మనం తలచుకుంటే చేయలేనిది లేదు చేతకాదని చేతులు ముడుచుకు కూర్చుంటే ఈ సమస్య ఎన్నటికీ పరిష్కారం కాదు ఇంకా అమ్మ తల్లిలా విజృంభిస్తుంది ముందు నేనడిగిన దానికి సమాదానం చెప్పండి పురుషుల కంటె మనమేం తీసిపోయాం?వాళ్ళకు మనం కట్న మెందుకివ్వాలి? మనం మాత్రం చదువులు చదవటం లేదా? ఉద్యోగాలు చేయటం లేదా? రాజ్యాలేలటం లేదా? మగవాళ్ళు మనకంటె ఎందులో అధికులు? పెళ్లి పేరుతో లంచం పుచ్చుకోవటం క్షమించరాని నేరం మన మంతా ఒకే మాటపై నిలబడి కట్నమడిగిన వ్యక్తిని వివాహం చేసుకోమని సమ్మె చేయ గలిగిన నాడే తప్ప మన వ్యవస్థలో ఈ దురాచారం అంతమొందదు ఔను సమ్మె చేయాలి చరిత్రలో ఇంతకుముందెన్నడూ కని విని యెరుగని సమ్మె సామాజిక సమ్మె ఇప్పుడే మీ అందరిముందు ప్రమాణం చేసి చెబుతున్నాను నేను కట్నమడిగిన వ్యక్తిని పెళ్ళాడను నా పెళ్ళి జరగనీ జరగక పోని నా నిర్ణయం మారదు చూపుడు వేలుమీద సూదితో గ్రుచ్చుకుని ఎర్రటి రక్తంతో ప్రమాణ పత్రం మీద సంతకం చేసి కరతాళ ధ్వనుల మధ్య నుండి వేదిక దిగిపోయింది

వెను వెంటనే సుమారు రెండు వందల మంది విద్యార్థినులు ఒకరి తర్వాత మరొకరు ప్రమాణాలు చేశారు

ఆ అబలల ఆత్మ విశ్వాసాన్ని దృఢ సంకల్పాన్ని చూసి మంత్రిగారు అమితాశ్చర్య పోయారు ఈ విషయంలో తాను చేయగలిగిందేమైనా వుంటే తప్పక చేస్తానని తన పూర్తి మద్దతు ఆ చిరంజీవుల కుండగలదని హామి ఇచ్చారు

వరకట్న నిషేదం' అన్న అంశంపై ఆ రాత్రి నాటికలు ఏకపాత్రాబినయాలు ప్రదర్శింప బడ్డాయి బహుమతీ ప్రదానాంతరం జనగణమనతో సమావేశం ముగిసింది

తల పెట్టిన కార్యక్రమం జయప్రదం కావడంతో తల మించి పెద్ద బారం దింపినట్లైంది అరుంధతికి

* * * * * *

ఆరోజు కాస్త ఆలస్యంగా రూము చేరుకుంది అరుందతి

రూంమేట్స్ వనజ గిరిజ మాల ఎటో బయలుదేరే ప్రయత్నంలో వున్నారు

వనజ పాలమీగడలాంటి పాలిస్టర్ చీర కట్టుకుని బ్లాక్ బ్లౌజ్ వేసుకుంది సహజంగా ఎర్రగా వుంటుందేమో వైట్‌సారిలో మరింత మెరిసిపోతోంది


గిరిజ సాదా వాయిల్ చీరలో సింపుల్‌గా వుంది

ముచ్చటైన ముదుర వూదా రంగు నైలక్స్ చీర మాచింగ్ బ్లౌజ్‌లో దేవకాంతలావుంది మాల

అందరి నయనాల్లో ఉత్సాహం ఆనందం కొట్టవచ్చినట్లు కానవస్తున్నాయి

ఏదైనా ప్రోగ్రాం వేసారా? అడిగింది అరుందతి

జగదాంబలో మాంచి హిందీ పిక్చర్ ఆడుతోంది ఫస్ట్‌షోకే వెళ్లాలనుకొంటున్నాం కాలేజీ విడిచిపెట్టి గంటైనా తమరు ఊడిపడతేనా? త్వరగా తెములు టైమౌతోంది తొందరపెట్టింది వనజ



“




ప్రెషర్ కుక్కర్స్ డీలర్‌నైన నేను, ఏది భద్రతగల కుక్కర్లో ఏది మరింత భద్రతాయుక్తమైనదో చెప్పగలను **అయితే వాటి అన్నింటిలోను**

అత్యంత భద్రమైనది న్యూ ప్రెస్టీజ్ కనుక మీరు మీ శ్రీమతికి న్యూ ప్రెస్టీజ్‌ని కొనిపెట్టారంటే, మీకు ఆమెపట్ల మిక్కిలి మక్కువ కలదని నిరూపిస్తున్నారన్న- మాట మరియు ఆమె శ్రేయస్సుకే అత్యధిక ప్రాధాన్యాన్ని యిస్తున్నారన్న మాట-సర్వదా

న్యూ ప్రెస్టీజ్ ఎంత భద్రమైనదో చూడండి


100% SAFE

నూటికి నూరు పాళ్ళభద్రతను చేకూర్చే **అద్వితీయమైన** గాస్కెట్ రిలీజ్ సిస్టం (జి ఆర్ ఎస్) ఒక్క న్యూ ప్రెస్టీజ్‌కి మాత్రమే కలదు 'వెయిట్‌వెంట్'



పూడుకొనిపో యినట్లయితే, కుక్కర్ లోపల మితిమించిన ఒత్తిడి ఏర్పడుతుంది ఇది కుక్కర్‌కు అత్యంత సమీపములో వున్న వ్యక్తికి ప్రమాదకరంగా పరిణమించవచ్చును.

న్యూ ప్రెస్టీజ్ **అయితే**, మితిమీరి ఏర్పడిన సీటి ఆవిరి జి ఆర్ ఎస్ **ను** బయటకు నెట్టు **తుంది తత్ఫలితంగా** జి ఆర్ ఎస్. ఆవిరిని



భద్రంగా, రూఢిగా క్రిందికి విడిచిపెడు తుంది గాస్కెట్‌ను ఒక స్పూన్‌**తో** **లోపలికి నెట్టండి**

అంతే, ప్రెషర్ కుక్కర్ **తిరిగి** వినియోగానికి సిద్ధంగా వుంటుంది న్యూ ప్రెస్టీజ్ **అయితే** ఎన్నడూ **అణుమాత్రంకూడా** ప్రమాదం వుండదు **అందుచేతనే** ఎట్టి పరిస్థితులలోనైనప్పటికి **అది అత్యంత** భద్రమైనది- సర్వదా ”

భార్యపై నిజమైన ప్రేమగలవారు, ప్రెస్టీజ్ వద్దని ఎట్లా అంటారు



ప్రెస్టీజ్

Prestige 25 SILVER JUBILEE 1984-85

ttk తయారి.

న్యూ ప్రెస్టీజ్ ఒక్కటి మాత్రమే 100% భద్రమైనది న్యూ ప్రెస్టీజ్ ఒక్కదానికి మాత్రమే జి.ఆర్.ఎస్. కలదు

MAA (S) TTP 3R TEL 85

నాకు తలనొప్పిగా వుంది మీరు వెళ్ళండి బల్లమీద బుక్స్ పడేసి కుర్చీలో చతికిల బడింది అరుంధతి

ఆ పప్పులేమీ వుడకవు వెళితే అందరం వెళ్లాలి లేకుంటే ప్రోగ్రాం కేన్సిల్ సీరియస్‌గా అన్నది గిరిజ

మనం చదువుతున్నది ఫైనల్ ఇయర్ ఆ తర్వాత ఎవరికివారు విడిపోక తప్పదు అందువల్ల ప్రతి దానికి అందరం అంటే ఎలాగే?

ఆ విషయం అప్పుడు ఆలోచించుకోవచ్చులే త్వరగా టాయిలెట్ అవు షో మిగిన్లైతే నాకు చూడ బుద్ధి కాదు

చెప్పానుకదే హెడేక్ సివియర్‌గా వుందని సినిమా చూస్తే మరింత ఎక్కువవుతుందేమోనని భయం నామూలంగా మీ ఆనందం పాడవటం నా కిష్టంలేదు మీరు వెళ్ళండి

ఐతే ప్రోగ్రాం ఇవ్వాల్టికి బందే చేతిలోని హేండ్‌బేగ్ బల్లపై గిరాటేసి బెడ్‌మీద రిలీఫ్‌గా కూర్చుంది వనజ గిరిజ కూడా నిస్పృహగా ఆమె ప్రక్కనే చేరింది

మాటలలో పడిపోయి నీకు లెటరు వచ్చిందన్న సంగతే చెప్పడం మరిచిపోయాను డ్రాయర్లోంచి కవరు తీసి అరుంధతి కిచ్చింది వనజ


వెంటనే కవరు చించి చదవటాని కుపక్రమించింది అరుంధతి

ఇక్కడ ఇంకో ముఖ్యమైన విషయం చెప్పుకోవాలి అదేమిటంటే ఎవరికి ఏ ఉత్తరం వచ్చినా అందరి ముందు పైకి చదవాలి అది వాళ్ళు మొదటినుండి పెట్టుకున్న నియమం వారి మధ్య ఎటువంటి రహస్యాలు వుండకూడదు నిత్యం నిర్మలమైన మనసుతో నిండుగా నవ్వుతూ ఎవరికే సమస్య ఎదురైనా అందరూ ఒకచోట సమావేశమై పరిష్కరించుకోవటం వాళ్ళ అలవాటు వాళ్ళ అన్యోన్యతను చూసిన వారి కొలీగ్స్‌కే కన్నుకుట్టుకుంది ఐతే అలాంటివాళ్ళను కేర్ చేయరు వీళ్ళు

చిరంజీవి అరుంధతికి!

మీ నాన్న ఆశీర్వదిస్తూ వ్రాయునది నువ్వు బాగా చదువుతున్నావనుకుంటున్నాను పాసవడం కాదమ్మా ముఖ్యం క్లాసు తెచ్చుకోవాలి యూనివర్శిటీకే ఫస్టురావాలి ఇప్పుడీ వుత్తరం వ్రాయడంలో ముఖ్యోద్దేశం మరేంలేదు నీ చదువెలానూ ఈ ఏటితో పూర్తి ఐపోతోంది రామనాధంగారు నిన్ను తనింటి కోడలుగా చేసుకోవాలని ఎంతో వుబలాట పడుతున్నారు అతను, వాళ్ళబ్బాయి రమేషు నిన్ను చూడటానికి వస్తున్నట్టు ఉత్తరం వ్రాసారు అందుకని నువ్వు వెంటనే బయలుదేరు అబ్బాయి నీకు నచ్చితే పరీక్షలైన వెంటనే ఈ శుభకార్యం జరిగిపోతుంది ఉమ రమ నిన్నడిగినట్టు వ్రాయమన్నారు నీ రాకకోసం మేమంతా ఎదురు చూస్తూ వుంటాం

ఇట్లు
మీ నాన్న



ఉత్తరం ముగించి ఆలోచనలో పడింది అరుందతి

ఐతే మన అరుంధతి త్వరలోనే ఇల్లాలవుతోందన్నమాట ముసిముసి నవ్వులు నవ్వింది వనజ

మరుచటేడు తల్లి కూడా జో జో పాపాయి పరిహాసమాడింది మాల

అంతేకాదు ఆ తర్వాత అమ్మమ్మ ఒరోయ్ ఏవిట్రా ఆ అల్లరి గొంతుక వణికిస్తూ వెటకార మాడింది గిరిజ

తన ఆశయాలు ఆదర్శాలు ఆక్షణంలో మటికొట్టుకుపోతున్నట్టనిపించింది అరుంధతికి

ఆమె నోటినుండి ఏ మాటా రాకపోవడంతో – ఐతే ఏమి నిర్ణయించావే అడిగింది వనజ

అంతా అగమ్య గోచరంగా వుంది నాన్నగారి ఆదుర్దా అర్థం చేసుకున్నారుగా నేనుగాని ఇప్పుడు వెళ్ళకపోతే అతనెంతో బాధపడతారు వెళితే పర్యవసానమెలా వుంటుందో

హాయిగా పెళ్ళి చేసుకుని గంపెడు పిలల్ని కను అంది మాల రవీమని ఆమె మాటలలో అవహేళన ధ్వనిస్తోంది

నా ఆశయం పెళ్ళికాదు ఉద్యోగం చేయాలి నా కాళ్ళమీద నేను నిలబడాలి

ఇప్పుడు నువ్వెవరి కాళ్ళమీద నిలబడ్డావమ్మా అంది మాల

నువ్వుండవే మధ్యలో బ్రేక్‌వేయక అది చెప్పేదేదో పూర్తిగా విను చిరాకు పడ్డది గిరిజ

ఆ తర్వాత నా ఆదర్శాలను గౌరవించే వ్యక్తి తారసపడిననాడే

తమరి ఆదర్శాలేమిటో తెలియపరచాలని సభ్యుల కోరిక అరుందతి మాట పూర్తి కాకుండా మధ్యలో అడ్డుపడింది వనజ

మీకు తెలియందేముంది ఆరోజు మనం కట్నాలివ్వ కూడదని ప్రమాణాలు చేసామా?

ఈ అపురూప సౌందర్యరాశిని కట్నం లేకుండా చేపట్టడానికి ఆ మనోహరుడు సిద్ధపడితే

పెళ్ళికి ముందు ప్రతి మగవాడు ఏవేవో ప్రగల్భాలు పలుకుతాడు తీరా పెళ్ళయ్యాకా మీ నాన్నని ఇది అడుగు అది అడుగు అంటూ వేధింపు అంతేకాదు నువ్వు ఉద్యోగం చేయటానికి వీల్లేదు నువ్వు నా పెళ్లానివి నేను చెప్పినట్టు నువ్వు నడచుకోవడం నీ కర్తవ్యం అనడం కూడా కద్దు కాదూ కూడదని మరి పట్టుబడితే డైవోర్సువరకు పోవచ్చు వ్యవహారం

ఐతే, ఇప్పట్లో నేను పెళ్ళి చేసుకోనని చదువైన తర్వాత ఉద్యోగంలో చేరాలనుకుంటున్నానని ఉత్తరం వ్రాసేయకూడదు సలహా ఇచ్చింది వనజ

నీకున్న స్వేచ్ఛ నాకులేదు మీ నాన్నగారి సంగతివేరు హి యీజ్ కల్చర్డ్ ఆఫీసరైనా నాటకాలువేస్తూ కళాసేవ చేస్తున్నారు మంచి నటుడిగా స్థిరపడటమే కాకుండా నీకూ నాటకాలలో పాత్ర లిచ్చి పైకి తీసుకొస్తున్నారు అలా ఈ సంఘంలో ఎంత మంది తండ్రులుంటారంటావు? హు సంకుచిత మనస్తత్వంతో బూజుపట్టిన సాంప్రదాయాలను పట్టుకు వ్రేలాడే తండ్రులే ఎక్కువ పిల్ల ఎదిగిందంటే పెళ్ళి తప్పా మరో ధ్యాసే వుండదు

ఎంతవేగంగా ఆ మూడు ముళ్ళూ వెయించేసి చెయ్యి కడుక్కుందామన్న తలంపే తప్పా ఆమెకు ఆశలు ఆశయాలు వుంటాయని వాటికి సోపానాలు నిర్మించటం తమ బాధ్యతని గుర్తెరగరు

నాటకం అంటే గుర్తు కొచ్చింది ఈనెలలోనే మా నాన్నగారి ప్లే పరిషత్ పోటీలలో ప్రదర్శింప పడుతోంది మోర్ ఓవర్ ఐయామ్ వెరి హేపిటు సె దట్ ఐయామ్ హీరో ఇన్ ఇన్ ఇట్ గర్వంగా అన్నది వనజ

అందుకేగదా నువ్వెంతో అదృష్టంవంతురాలివన్నాను

దాని మాటలకేంగాని ఇంతకీ నువ్వేం చేయదలచుకున్నావో చెప్పావు కాదు అంది గిరిజ

చేసేదేముంది ప్రస్తుతం ఇంటికి వెళ్ళక తప్పదు అంది అరుంధతి ఒక నిర్ణయానికొచ్చి

2

భోజనానికి రా నాన్నా పన్నెండైంది అంది ఉమ కాస్త విసుగ్గా

ఉండమ్మా కాస్సేపాగితే మీ అక్క కూడా వచ్చేస్తుంది అందరం కలిసే భోజనం చేద్దాం

మాటి మాటికి వీది గుమ్మంలోకి వెళ్ళొస్తున్నాడు మాధవరావు

ఆరోజు అక్క వస్తుందన్న సంబరంతో స్కూలు ఎగవేసింది ఉమ మాదవరావు వారం రోజుల బట్టి ఆఫీసు ముఖమే చూడలేదు ఎలాగైనా ఆ ఏడు అరుంధతి పెళ్ళి చేసేయాలన్న తలంపుతో సంబంధం మీద సంబంధం చూస్తున్నాడు ఆ సాయంత్రమే పిల్లని చూడటానికి పెళ్ళివారొస్తున్నారు అరుంధతి ఇంకా రాలేదు అతని ఆరాటం అదికం కాసాగింది ఇంతలో రిక్షాబెల్ వినిపించింది మళ్ళీ వీదిలోకి పరుగు తీసాడు మాదవరావు

రిక్షావాడికి డబ్బులిచ్చి పెట్టె పట్టుకుని దిగింది అరుందతి

ఆనందంలో అతని కళ్ళు ముత్యాల్లా మెరిసాయి

ఏమ్మా ట్రైను లేటా?

ఔను నాన్నా దారిలో ఇంజను ఫేలయింది ఒకే స్టేషనులో బండి ఐదు గంటలసేపు డిటైనయిపోయింది తర్వాత మరో ఇంజను ఎటాచ్ చేసారు అందుకే ఉదయం ఏడు గంటలకు రావలసిన బండి ఇప్పుడొచ్చింది

నువివాళ వస్తావో రావోనని బెంగపడ్డాను ఆమె చేతిలోంచి పెట్టినందుకున్నాడు మాధవరావు

నువ్వు రమ్మనమని ఉత్తరం రాసాకా రానని ఎలా అనుకున్నావు నాన్నా' అంటూ లోపలకి నడిచింది అరుందతి

హాయ్

బావున్నావా ఉమా?

ఊఁ

రమ కనుపించదేం నలువైపులా దృష్టి సారించింది అరుంధతి

స్కూలునుండి ఇంకా రాలేదు

మరి నువ్వో?

నువ్వు వస్తున్నావని బడికి శలవిచ్చేసాను బుంగమూతి పెడుతూ అన్నది ఉమ

నాకు నచ్చిన పని చేసావు

అక్క మెచ్చుకోలుకి బూరిలా వుబ్బిపోయింది

చదువెలా సాగుతోందమ్మా అన్నాడు మధ్యలో మాదవరావు

బాగానే చదూతున్నాను నాన్నా ఫస్టుక్లాస్ ష్యూర్

సరే బట్టలు మార్చుకో భోంచేద్దాం పాపం ఎప్పుడు తిన్నావో ఏమిటో

మీరింకా అన్నం తినలేదా నాన్నా కంగారు ధ్వనించిందామె స్వరంలో

నువ్వు వచ్చేకా అందరం

అసలే నీ ఆరోగ్యం అంతంత మాత్రంగా వుంది టైముకి డయట్ పడకపోతే మళ్ళీ ఏవో కాంప్లికేషన్సు

మరేం ఫరవాలేదు ఒక్క రోజుకి మీ నాన్న ఏమీ ఐపోడు

తండ్రి మాటల కామె మనసు కలవరపడింది మరి మాట్లాడకుండా అక్కడనుండి వెళ్ళిపోయింది

అరుంధతి బాత్‌రూమునుండి వచ్చేసరికి ప్లేట్లలో పదార్థాలు సిద్ధం చేసింది ఉమ

అందరు కబుర్లు చెప్పుకుంటూ తినసాగారు మాధవరావు ముందుగా ముగించి కంచంలో చేయి కడుక్కుని లేచిపోయాడు అప్పుడే రమ కూడా బడినుండి రావడంతో ఆ అప్పచెల్లెళ్ళు ముగ్గురూ కబుర్లలో మునిగిపోయారు

అంతలో అరుంధతీ! గదిలోంచి మాదవరావు కేక వినిపించింది

నాన్నా అంటూ లోపల కొచ్చిన అరుందతిని చూస్తూ "అదేనమ్మా నీకు ఉత్తరంలో రాసానుకో రామనాదం అని నీకు తెలిసే వుంటుంది నా చిన్ననాటి స్నేహితుడు ఒకరోజు మనింటికి కూడా వచ్చాడు అతడిరోజు నాతో బంధుత్వం కలుపుకోవాలని ఎంతో వుబలాట పడుతున్నాడు వాళ్ళబ్బాయి రమేష్‌ను నువ్వు చూసి వుండవు వాళ్ళీరోజు నిన్ను చూడటానికొస్తున్నారు సాయంత్రానికల్లా తయారుగా వుండమ్మా అంటూ అరుందతి కోసమని కొన్న కొత్త చీర పెట్టెలోంచి తీసిచ్చాడు

అరుందతి నోటి కర్ణంగా వచ్చి వెలగకాయ పడ్డట్టయింది ఓ ప్రక్కన తండ్రి ఆరాటం అభిమానం మరో ప్రక్క తన ఆశయాలు ఆదర్శాలు తనను వుక్కిరి బిక్కిరి చేయసాగాయి వెంటనే ఏమనాలో స్ఫురించలేదు కొద్దిసేపటికి తేరుకుని అంది- నాన్నా నీకో విషయం చెప్పాలనుకొంటున్నాను

ప్రశ్నార్థకంగా ముఖంపెట్టాడు మాధవరావు కొంత ఆశ్చర్యాన్ని కూడా జోడిస్తూ

మరేంలేదు నాన్నా మా కాలేజీ స్టూడెంట్సంతా కట్నమిచ్చి పెళ్ళిచేసుకోమని ప్రమాణాలు చేసాము ఆ ప్రమాణానికి కట్టుబడి వుండాలని తీర్మానించుకున్నాం

ఆమె మాటలు మాదవరావుకి కాస్త ఆందోళన కలిగించాయి

ఈ రోజుల్లో కట్నమివ్వకుంటే ఎవరమ్మా చేసుకుంటారు ఈ ఆచారం ఈ నాటిదికాదు తరతరాలుగా వస్తోంది దానిని ప్రతిఘటించే శక్తి మనకు లేదమ్మా ఉన్నంతలో తృణమో ప్రణమో ఇస్తానని చెబుతాను దానికంగీకరిస్తేనే

మాట పూర్తికాకుండానే అందుకుంది అరుందతి- వీల్లేదు నువ్వో పైసా కూడా కట్నమివ్వటానికి వీల్లేదు నేను చేసిన ప్రమాణం మాట్ల అటుండని ముందు నువ్వు కట్న మివ్వాలంటే ఇంటిమీద అప్పుతేవాలి అంటే మా అందరి వివాహాలయ్యేటప్పటికి నీకుండటానికి నీడకూడా వుండదు ఆడపిల్లల్ని కన్న నేరానికి శిక్షగామీరు నిరాదారులు కావటం నేనే మాత్రం సహించలేను స్వబుద్ధి స్వయంశక్తి కలిగి నా ఆదర్శాలను గౌరవించే వ్యక్తి దొరికిననాడే పెళ్ళి చేసుకుంటాను అంతవరకు నాకు పెళ్ళేవద్దు నేను తెచ్చిన డబ్బుతో నన్ను పోషిస్తాననే వ్యక్తి నాదృష్టిలో తృణప్రాయుడు దర్మబద్ధమైన పెళ్ళికి డబ్బు బేస్ కాకూడదు


ఈమె దోరణికి అవాక్కయిపోయాడు మాదవరావు ఏది ఎలా జరగవలసి వుంటే అలా జరుగుతుందని మనసుకు సమాధానపరచుకున్నాడు

అనుకున్న టైముకి పెళ్ళివారు రానేవచ్చారు

సాదరంగా లోపలకాహ్వానించాడు మాదవరావు

వచ్చిన వారిలో ఒకాయనకు యాభై సంవత్సరాలుండొచ్చు బట్టతల చామంచాయరంగు విగ్రహం కాస్త బారిగానే వుంది అతడు రామనాదమేనని చూడగానే గుర్తుపట్టింది అరుంధతి

ఆయన వెనుక వైట్ టెరికాటు ఫ్యాంటు బ్లాక్ పాలిస్టరు షర్టు వేసుకున్న



యువకుడున్నాడు ఆ ముసలాయనకంటె కాస్త ఎరుపు తీరైన శరీర సౌష్టవం, మొఖంలో ప్రసాంతత, కళ్లల్లో ఏదో ఆకర్షణ ప్రస్ఫుటితమౌతున్నాయి బహుశా అతడే పెళ్ళికొడుకు కావచ్చుననుకుంది

అతడి ప్రక్కనే కుంకుమ రంగు జరి బెనారస్ చీర కట్టుకున్న నలభై ఏళ్లావిడ వుంది బాగా లావుగా వుందేమో నడవలేక బారంగా అడుగులేస్తూ లోపలకొస్తోంది

ఆమె వెనకాలే మరో యువకుడున్నాడు చూట్టానికి మాంచి స్టైలుగా కనిపిస్తున్నాడు బ్రౌన్ బెల్‌బోటమ్ ప్యాంటు మ్యాచింగ్ షర్టు టక్ చేసుకుని టైకట్టులో పైన కోటు వేసుకున్నాడు పొడవైన విగ్రహం పొడవుకు తగ్గలావు గాంబీర్యమైన ముఖం ఎంతో అదునాతనంగా హుందాగా బూట్ల చప్పుడుతో లోనికి ప్రవేశించాడు అతడెవరైవుంటారబ్బా అనుకుంది అరుందతి తనలో తను

నువ్వలా కదుల్తూవుంటే జడవేయలేను చూద్దూగానిలే తొందరెందుకు? నీకోసమేగా వాళ్లొచ్చింది అన్నది ఉమ చిలిపిగా కొంత కోపాన్ని కూడా మేళవిస్తూ

పెళ్లి వారందర్ని హాల్లో కూర్చోబెట్టి కుశల ప్రశ్నలు వేయసాగాడు మాదవరావు

ప్లేట్లలో స్వీట్సుపెట్టి పట్టుకొచ్చింది రమ

నా మూడవ కూతురు రమ టిన్త్ చదువుతోంది పరిచయం చేసాడు మాదవరావు

నమస్కారంచేసి అక్కడినుండి వెళ్లిపోయింది రమ

అమ్మాయిని త్వరగా రప్పిస్తే బావుంటుందేమో తర్వాత మళ్లీ వర్యాలు అవీను తన అబిప్రాయాన్ని నిస్సంకోచంగా వెలిబుచ్చారు రామనాదంగారు

అమ్మా అరూ! కేకవేసాడు మాదవరావు

హంస గమనంతో వయ్యారంగా వచ్చి వారి కెదురుగా వేసిన కుర్చీలో కూర్చుంది అరుందతి సహజంగా రూపవతి కావడంవల్ల అట్టే అలంకరించుకోకపోయినా ఎంతో అందంగా వుంది

అందరి కళ్ళూ ఒక్కసారే ఆమెపై కేంద్రీకృతమయ్యాయి

రెండు నిమిషాలపాటు అందరి మద్య మౌనమే రాజ్యమేలింది తరువాత మాదవరావే అన్నాడు – ఇతను రామనాదం నీకు తెలుసుకదా! అతడు వాళ్లబ్బాయి రమేష్ పెళ్లికొడుకు బి ఏ పాసై ఉద్యోగం ఇష్టంలేక ఉన్న ఊళ్లోనే వ్యవసాయం అది చూసుకొంటున్నాడు

నమస్కారం చేసింది చేతులు జోడిస్తూ అరుందతి అతి వినయంగా

ఈవిడ రామనాదంగారి శ్రీమతి కాలం కలిసొస్తే నీకు కాబోయే అత్తగారు

ఆ అబ్బాయి రమేష్ స్నేహితుడట పేరు ప్రకాష్ బి వి యస్ సి పాసై వెటర్నరి డాక్టరుగా పనిచేస్తున్నాడు

మళ్లీ అందరికీ నమస్కారం పెట్టింది అరుందతి

మరో ఐదు నిమిషాలపాటు నిశ్శబ్దం

మీరేమైనా అడగదలచుకుంటే అడగండి నిశ్శబ్దాన్ని ఛేదిస్తూ అన్నాడు మాదవరావు



అమ్మాయ్ నీ పేరేంటన్నావ్?

అరుంధతి

ఎంతవరకు చదూకున్నావమ్మా?

బి ఎ ఫైనల్ రాయాలండి మరింత నమ్రతగా జవాబిచ్చింది అరుందతి

ఆమె కంఠం తియ్యగా వీణ మీటినట్టుగా వుంది రమేష్ కళ్లల్లో అనిర్వచనీయమైన తృప్తి కానవస్తోంది తదేకంగా ఆమెనే చూడసాగాడు

పాటలేమైనా పాడగలవా? రామనాదంగారి మూడవ ప్రశ్న

ఏమిటీ చచ్చు ప్రశ్న నా చేత గాన కచ్చేరిగాని పెట్టించాలనుకొంటున్నాడా? విసుక్కుంది తనలోతను

అబ్బే పాటలూ అవీ రావండి చిన్నప్పటినుండి చదూమీదే ధ్యాస జవాబుగా మాదవరావే చెప్పేసాడు

సంగీతం నేర్పిస్తే బావుండేదేమో

మీ వుచిత సలహాలకు థాంక్స్ అందామనుకుని సభ్యతకోసం నోటివరకు వచ్చిన మాటల్ని నోట్లోనే వుంచేసుకుంది అరుందతి మౌనంగా వూరుకున్నాడు మాదవరావు

వంటా వార్పూ ఏమైనా

వళ్ళుమండిపోయింది అరుందతికి ఏమిటి ప్రశ్నలు ఉద్యోగంకోసం వచ్చిన అభ్యర్థి ఇంటర్వ్యూలా వుంది పెళ్లైనా దగ్గరనుండి కోడలిచేత పులుసు కూర వండిస్తాడు కాబోలు అతని మీద సదబిప్రాయం పోయింది ఇంతకు ముందు ఆయనిలా ఎన్ని సంబంధాలు చూసాడో అందర్ని ఇటువంటి ప్రశ్నలే వేసుంటాడేమో! ఆడపిల్లై పుట్టిన నేరానికి అతి వినయంగా అతడి ప్రశ్నలకు సమాదానాలు చెప్పి కాదంటే తన దురదృష్టాన్ని తిట్టుకుని తూర్పుకి తిరిగి దండం పెట్టుకోవాలేమో! ఇలా ప్రతిమగాడి కెదురుగా కూర్చుని తన వ్యక్తిత్వపు విలువలను వదలేసుకుని ఎవరంగికరిస్తే వాళ్లకాహుతి అయిపోవటమేనా? మన దేశంలో ఆడదానికేమిటీ శిక్ష? ఈ సాంప్రదాయం మరి మారదా? ఇటువంటి విమర్శలతో ఆమె హృదయం నలిగిపోతున్నది ఆమెనుండి ఏ జవాబు రాకపోవడంతో మాదవరావే అన్నాడు – ఆడపిల్లకదండీ వంటా వార్పూ క్రమేపి అదే నేర్చుకుంటుంది

రమేష్ ఇవేమి గమనించటం లేదు ఆమె మనోబావాలను అర్థంచేసుకునేందుకు ప్రయత్నిస్తున్నాడు

రామనాదం బార్యని కొడుకును మరో గదిలోకి తీసుకెళ్లి ఏవేవో మాట్లాడి మళ్లీ హాల్లో కొచ్చాడు

ఇక అమ్మాయిని మాట పూర్తి కాకుండానే లోపల కెళ్లిపోయింది అరుంధతి

రామనాథం ఉద్దేశాన్ని ఊహించుకుంటూ అక్కడే కూర్చున్నాడు మాదవరావు

మాకు అమ్మాయి నచ్చింది మరి మీకు అబ్బాయి కూడా నచ్చాడనే అనుకొంటున్నాం ఇక మిగిలిన విషయాలు మాట్లాడుకుంటే ఈ శ్రావణ మాసంలో ముహూర్తాలు పెట్టేసుకోవచ్చు అన్నాడు రామనాదం

ఇప్పుడే వస్తానుండండి అంటూ లోపలికెళ్లి పదినిమిషాలు కూతురుతో ఘర్షణపడి బయటకొచ్చాడు మాధవరావు

కట్నం ప్రసక్తివుంటే పెళ్లి చేసుకోనంటోంది మా అమ్మాయి దాని అబీష్టానికి వ్యతిరేకంగా నడవలేను అందుచేత మీకా వుద్దేశం లేకపోతే ఎప్పుడైనా ముహూర్తం పెట్టేసుకోవచ్చు

అదేమిటా మాటలు నీకు వెర్రిగాని పట్టలేదు కదా! అబ్బాయికి ఏభైవేలు కట్నమిస్తామన్నా ఏ సంబందం ఒప్పుకోలేదు చిన్ననాటి స్నేహితుడివికదా అని సంబంధం కలుపుకుందామని వచ్చాను మాకు మీ అమ్మాయి నచ్చినా కట్నం లేకుండా చేసుకుంటే మా గ్రామంలో బందువర్గంలో మర్యాదకు లోపం నీ శక్తి కొద్దీ ఇంతో అంతో ఏదో ఒక అంకె చెప్పు మా అబ్బాయికి చేసుకుంటాము బాగా ఆలోచించుకుని ఉత్తరం రాయి అంటూ లేచాడు రామనాదం

వాళ్లని గుమ్మంవరకు సాగనంపాడు మాదవరావు

(ఇంకా ఉంది)

ప్రశ్నావళి

కె రామలక్ష్మి

కె వి ఎమ్ దులియాజాన్

★ ఇల్లులేక చెట్టుకింద బ్రతికే పేదవారికి ఓటు హక్కు వుందా ?

● వాళ్లకే ముందు వుండేలా చూస్తారు- ఎన్నికల్లో నిలబడే పెద్దలు ఓటింగప్పుడు చూడలేదా- మోసుకొచ్చి కూడ ఓటు వేయిస్తారు ఓటంత పవిత్ర మైనదని వేసే వాడికంటే- వేయించుకునే వాడికి తెలుసు! మురికిపేటలు తరగకుండా వుండడానికి నిరక్షరాస్యత రూపుమాసిపోకుండా వుండడానికి, దరిద్రం తొలగిపోకుండా వుండడానికి- ప్రయత్నం చేసినట్టు నటించడమే గాని- రాజకీయ నాయకు లెవరూ అవి గట్టిగా పోయేలా చూడరు! వీళ్లే తమ ఓట్ బ్యాంకులని తెలుసు కనుకనే- పోగొడతాం- పోగొడతాం అంటారేగాని- పోనివ్వరు కులం తరవాత యివేగద వారికి పెట్నని కోటలు!

★ రేడియో టెలివిజన్‌ల లైసెన్సులు రద్దు చేయడంలో గవర్నమెంటు ఉద్దేశ్యం?

● అవి రెండూ గవర్నమెంటు బాకాలు, జనం చీప్ గా వచ్చే ఏ వినోదాన్నయినా భరిస్తారన్న నమ్మకం, అంచేత ఒక్క దెబ్బకి రెండు పిట్ట లన్నట్టు- లైసెన్సులు రద్దు చేసి వుంటుంది ప్రభుత్వం

కె వి ఆర్ విశాఖ

★ మీ ప్రశ్నావళి తప్పకుండా చదువుతాను అందరివీ పొడి అక్షరాల పేర్లు వేస్తారు కానీ మీ జవాబులో వాళ్ల అసలు స్వరూపాలు బయట పడతాయి ముందే పూర్తి పేరు రాస్తేయేం? ఆ గుప్తానికి అర్థం?

● అలా బయట పడేయదగ్గ వారి పేర్లే నా జవాబుల్లో బయట పడతాయి గమనించండి- ఇక ఈ గుప్తానికి అర్థం- ఆయా పల్లె నివాసులపై దాని నుండి రక్షణే సభ్యత అందరి సొత్తూ కాదు ముఖపరిచయం లేనివారికి ఏం రాసినా ఫరవాలేదనుకునే వాళ్లే ఎక్కువ అని- అనుభవం మీద తెలుసుకున్నాకనే పొడి అక్షరాలు -ప్రారంభిస్తే

బి పి కె ఎల్ బుర్రంపేట

★ దేవుడి పెళ్లి ఏటా చేస్తారెందుకు?

● భక్తుల సరదా కోసం!

జి వి ఆర్ బరంపురం

★ అన్నీ తెలుసునన్న వారితో వాదన వల్ల ఉపయోగం?

● నిల్! అసలు అన్నీ తెలుసనుకునే వాడే పెద్ద ఫూల్ అనుకుంటుంటే- అలాంటి వాడితో వాదించే వాడు అంతకంటే పెద్ద ఫూల్

ఎమ్ ఎస్ ఆర్ నర్సాపురం

★ మీవా౹ ెలో అంతర్ సౌందర్యాన్ని చూసి చేసుకున్నారా? బాహ్యసౌందర్యాన్ని చూసా?

● ఏమో అడగాలి మా తీవ్రమైన సాహితీ, సమాజ చర్చలలోకి యిలాంటి పెట్టి విషయాలు వచ్చినట్టు జ్ఞాపకం లేదు

ఎ ఆర్ ఎల్ ఖర్గపూరు

★ మి సమాధానాలు బాగుంటాయి కాని మీరు ఆడవారినే ఎక్కువ సమర్థిస్తారు

● నిజమే

జి వి. విశాఖపట్నం

★ పొగడ్త వల్ల ప్రయోజనం వుందా?

● ఆఁ అది మంచివాడిని యింకా మంచివాడిని చేస్తుంది చెడ్డవాడి నింకా చెరుపుతుంది!

బి ఎ ఎమ్ ఎస్ పూనా

★ బుద్ధుడిని కైలాస శిఖరం ఎక్కిస్తున్నారట మరి ధరాతలంలో ఆ మహానుభావుడికి చోటుండేనా?

● ఎలా వుంటుంది?- అహింసకు చోటెక్కడ?!

బి. ఎస్ వి ఇచ్ఛాపురం

★ నేను ఒక అమ్మాయిని ప్రేమించాను ఆమెకి ఉద్యోగం వచ్చింది అప్పటి నుంచి ఇద్దరి మధ్య దూరం పెరుగుతూ వచ్చింది కాని మనసులు మాత్రం దగ్గరగానే వున్నాయి పెళ్లికి ఒప్పుకుంటుందో లేదోనని నా భయం

● మీకు ఉద్యోగం రాకుండానే- అడిగెయ్యండి మీకూ వచ్చిందంటే- మీకు పెళ్లి చేసుకోవలసి వస్తుందేమోనన్న భయం పట్టుకోవచ్చు!

జి వి కె ఆర్ వరంగల్

★ కలం కత్తి కంటే గొప్పది కాదంటారా?

● కాకపోవచ్చు కాని- కలం మనిషి మెదడుకి నాలుక వంటిదంటే ఒప్పుకుంటాను

బి వి రాయగడ

★ ధర్మ దేవతకు కళ్లకి గంత లెందుకు?

● సాక్షులని చూడకుండ సాక్ష్యం వినడానికి!

★ నేటి విద్యా విధానంలో సెక్సు ఎడ్యుకేషన్ ప్రవేశపెడితే?

● ఎందుకు దండగ అంతకంటె ఎక్కువగానే- మన మీడియా లు బోధిస్తున్నాయి

రాజా నారాయణపేట

★ మానవుడు ఎందుకు జన్మిస్తాడు?

● వంశం కొనసాగించడానికి జన్మ లేకపోతే- పెరుగుదల వుండదు జాతిక జాతి లేకపోతే- చరిత్ర వుండదు కదా!

ఎం జి కె లేపాక్షి

★ ఈ అణుయుగంలో అంచెలంచెలుగా పైకి ఎగబ్రాకుతున్న మానవుని మేధస్సు దేనికి దారి చూపుతోంది? దాని గమ్యం పరిణామం ఏమిటి?


● అశాంతి అలజడి తెలివి పెరిగి పోతున్న కొద్దీ మనిషికి విశ్రాంతి లోపిస్తోంది సంతృప్తి లేకుండా పోతోంది- అలజడి ఆరాటం పెరిగి పోతోంది అయుకే కాబోలు మళ్ళీ దైవం వునికికై వెతుకుళ్ళాడు తున్నారు- ప్రపంచ జనం!

సిహెచ్ ఆర్ ఎమ్ విశాఖపట్నం

★ మనిషి విలువ అంచనా కట్టడం ఎలా?

● చాలా మంది వ్యక్తి విలువ- వారి విజయాలపైనా అదృష్టంపైనా అంచనా కడతారు- ఇది అన్యాయమే కాని- సత్యం

□



విజయవాడ రైలుస్టేషన్‌లో- రాత్రి ఎనిమిది గంటల వేళ-

అయిదో నెంబరు ప్లాట్‌పారం మీద మద్రాసు మెయిలు నిలబడి వుంది- జనం హడావుడి మామూలే

ఫస్టు క్లాసు కంపార్టుమెంటులో- రెండు బర్తులున్న కూపేలోకి ఒక ఎర్రచీర అమ్మాయి ఎక్కింది

పనసతొన రంగులో వున్న ఆ అమ్మాయి ఎర్రచీరలో మరింత మెరిసి పోతోంది ప్లాట్‌ఫారం మీద అటూ యిటూ తిరిగే జనంలో చాలా మంది ఆ అమ్మాయినే చూస్తున్నారు

ఒంటరిగా వచ్చిన ఆ అమ్మాయి- తన బెర్తు మీద సూట్‌కేసు పెడుతూ- హమ్మయ్య! బ్రతికిపోయాను అంది

ఏమిటా అని ఆ అమ్మాయికేసి చూసింది అదే కూపేలో వున్న మరో నలభయ్యేళ్ళ మహిళామణి

ఎంతేదండి ఈ కూపేలో మరో మగాయన వుంటే కష్టం కదా! మిమ్మల్ని చూశాకే నా ప్రాణాలు లేచి వచ్చాయి!

ఎందాకా వెళ్తున్నారు?

మద్రాసు

అయితే కష్టమే! నేను తెనాలి స్టేషన్‌లో దిగిపోతాను

అయ్యో అలాగా! మీరు మద్రాసుదాకా తోడుగా వుంటారని అనుకున్నాను

ఇంతకీ మీపేరు?

అరుందతి – అని చెప్పింది ఎర్రచీర అమ్మాయి

అంతలోనే రైలు బయలుదేరడం తెనాలిస్టేషన్ రావడం కూడా జరిగిపోయింది

వస్తానండీ అంటూ ఆ మహిళామణి సామానుతో సహా గబగబా దిగి వెళ్ళిపోయింది

అరుందతి బిక్కు బిక్కుమంటూ తన పైబర్తులోకి మగవాళ్ళు రాకూడదని దేవుణ్ణి కోరుకుంటోంది

పడుచుదనం రైలు బండి...

— గీతా సుబ్బారావ్



అంతలోనే పోర్టరు ఒక పెట్టి దిండూ దుప్పటి మంచినీళ్ళ సీసా కొన్ని ఇంగ్లీషు పుస్తకాలు తెచ్చి పైబెర్తులో పెట్టాడు

ఎవరు ఎక్కుతున్నారా అని అరుంధతి ఎదురు చూస్తూ వుండగా–

ఓ పువ్వుల లుంగి సిల్కు చొక్కా నోట్లో కిళ్ళీ చేతిలో సిగరెట్ పాకెట్టు చేతికి బంగారు వాచీ వేళ్ళకి రాళ్ళ ఉంగరాలు దిట్టంగా వున్న ఓ నలభైదాటిన మగవాడు లోపలికి వచ్చాడు

సారీ ఇదితప్ప యింకెక్కడా ఖాళీలేదు! మీరు ఏమీ అనుకోకండి – అంటూ బెర్తుకు చివర్న కూర్చుని సిగరెట్ వెలిగించుకున్నాడు

అరుంధతి డల్లుగా ముఖం పెట్టేసింది అతను మాత్రం లక్ష రూపాయలు లాటరీ వచ్చినంత ఆనందంగా ముఖంపెట్టి ఆమెని కన్నార్పకుండా చూస్తున్నాడు

దిండు చుట్టలో నుంచి రెండు మామిడిపళ్ళు తీసి తింటారా? అని ఒకటి అరుంధతికి ఇవ్వబోయాడు

వద్దండి! నాకు సయించదు అన్నది అరుందతి

అరుందతి వంక చూస్తూ అతగాడు చిన్నరసం మామిడిపండును జుర్రుకుంటున్నాడు అది చూసిన అరుంధతికి వళ్ళంతా కంపరంగా వుంది ముఖం కిటికీ వైపు తిప్పుకుంది– రైలు కదిలింది

– ఈ మధ్య దొంగతనాలు మరీ ఎక్కువగా వున్నాయి తలుపు వేస్తాను! ఏమీ అనుకోకండి అంటూ– తలుపు వేసి గడియ వేశాడు

అరుంధతి గుండె జల్లుమంది

ఆ దున్న మెల్లగా పైబెర్తు మీదికి ఎక్కింది– మళ్ళీ సిగరెట్ వాసన

–మీకు నిద్రవస్తే పడుకోండి! లైటు తీయమంటారా?– అని అడిగాడు

వద్దు అంది అరుందతి

అరుందతి ఏదో ఆలోచిస్తోంది నిద్ర రావడం లేదు! చాలాసేపు అలా ఆలోచిస్తూనే వుంది

కొందరి జీవితాలు ఎందుకిలా అయిపోతాయి? కర్మ కర్మఫలం అని పెద్దలు చెప్పేమాటలో నిజం వుందంటారా?

తన కర్మ ఎందుకిలా కాలిపోయింది

ఆ రోజున అందరూ వద్దంటున్నా తానెందుకు పెళ్ళి చేసుకుంది?

ఏమో ఆ రోజున ఎందుకలా తొందరపడిందో అరుందతికి అర్థం కాలేదు

అరుందతి ఓ ప్రయివేటు కంపెనీలో స్టెనోగా పని చేస్తూ వుండేది

ఆ ఆఫీసులో మేనేజరుగా పని చేస్తున్న లక్ష్మణరావు అందగాడేం కాదు! పైగా నల్లగా వుంటాడు కానీ మంచి మాటకారి! అతని మాటలు వింటే ఎవరైనా ఇట్టే బుట్టలో పడిపోతారు!

అరుందతి అంత తొందరగా పడకపోయినా ఆరు నెలలో అతని బుట్టలో కాదు అతని వొడిలో పడిపోయింది! అతనే దైవంగా నమ్మింది గుళ్ళోకి వెళ్ళి దేవుడి సమక్షంలో తాళికట్టించుకుంది! కొన్నాళ్ళు కాపురం చేసింది

తర్వాత అతగాడి నిజస్వరూపం తెలుసుకుంది! భోరున ఏడ్చింది!! కానీ ఆ ఏడుపువల్ల ప్రయోజనం ఏముంటుంది? అప్పటికే అరుంధతికి మూడో నెల

– అవును నాకు పెళ్ళి అయింది! పిల్లలున్నారు! నా భార్య సుస్తీ మనిషి! నువ్వు నామీద మోజుపడ్డావు! పెళ్ళి చేసుకుంటా నన్నావ్! సరే అన్నాను! ఇందులో నా తప్పేముంది? నీకు ఇష్టమయితే వుండు లేకపోతే ఫో!!– అన్నాడు లక్ష్మణరావు

ఛీ– అని పదిమందిలో ఆఫీసులోనే లక్ష్మణరావు చెంప పగలగొట్టింది– ఉద్యోగానికి రాజీనామా ఇచ్చింది

– నువ్వెందుకమ్మా రాజీనామా చెయ్యటం? ఆ దుర్మార్గుడిని డిస్మిస్ చెయ్యమంటే క్షణంలో చేసి పంపేస్తాను! అన్నాడు ప్రొప్రయిటర్

–వద్దండి! ఏ జన్మలో చేసిన పాపానికో ఈ శిక్ష అనుభవిస్తున్నాను! ఆ దుర్మార్గుడి ఉద్యోగం పోగొట్టి అతగాడి పెళ్ళాం పిల్లలకు తిండి లేకుండా చేసిన పాపం నాకు చుట్టుకుంటుంది! నామీద ఈ మాత్రం అభిమానం చూపినందుకు ధన్యవాదాలు అని చెప్పి అరుందతి ఆ వూరే వదిలి వెళ్ళిపోయింది పదహారేళ్ళ క్రిందటి సంగతి ఇది! కానీ నిన్ననో మొన్ననో జరిగినట్టు ఉంటుంది అరుంధతికి! ఆనాడు జరిగిన అన్యాయానికి పాపానికి గుర్తుగా పదహారేళ్ళ పద్మిని మద్రాసులో మెడిసన్ రెండో సంవత్సరం చదువుకుంటోంది

తనకి జరిగిన అన్యాయం పద్మినికి జరగకూడదు! అదే అరుంధతి కోరిక!! అందుకే .. గుట్టుగా గుంటూరులో స్టెనోగా పని చేస్తోంది! మద్రాసులో కూతుర్ని చదివిస్తోంది

పద్మిని అర్జంటుగా డబ్బులు కావాలని రాసింది అందుకే మద్రాసు వెళ్తోంది అరుంధతి!

ఇవన్నీ ఆలోచిస్తూ ఆదమరిచి నిద్ర పోయింది అరుందతి

నిద్రలో వళ్ళంతా బరువెక్కింది! తనమీద ఏదో బియ్యం బస్తా పడ్డట్టు అయింది గబాలున కళ్ళు తెరిచింది ఎవరో కదలకుండా పట్టుకున్నారు

లైటు లేదు! నీలం దీపం వెలుగుతోంది పై బెర్తుమీద వున్న దున్నపోతు కింద బెర్తుమీద తనమీద పడ్డాడు

కాస్సేపు పెనుగు లాడింది! మెయిలు చాలా వేగంగా వెళ్తోంది! తను అరిచినా ఎవరికి వినపడదు! తను లేచి తలుపు తీయడం అన్నది జరిగేపనికాదు అరుంధతిని అంత బలంగా పట్టుకొన్నాడు వాడు

చీర జాకెట్టు చింపించుకోడం తప్ప కాదని తప్పించుకోగల శక్తి అవకాశం లేవు

అరుంధతి లొంగి పోయింది! ఆ దున్నపోతు చేతిలో నలిగి పోయింది!! ఎంతసేపు నలిగి పోయిందో తనకే తెలీదు! ఏం జరుగుతోందో తెలియనంత నీరసంగా తెలివి తప్పినట్టు అయిపోయింది

ఆమెకి తెలివివచ్చి చూసేసరికి దున్నపోతు పైబెర్తుమీద కూర్చొని సిగరెట్టు కాలుస్తోంది

లేచి చీర జాకెట్ సర్దుకొని నిలబడింది

మెడలో పసుపుతాడు సూత్రాలు తెగి కింద వున్నాయి

గభాలున తీసి కళ్ళకు అద్దుకోబోయి ఛీ అని మనసులోనే అనుకొని ముడివేసి మెడలో వేసుకుంది

రుద్రకాళిలాగా పైకి చూసింది– ఆ చూపులకి దున్నపోతు కంగారుపడి ధాంమని కిందకు దూకింది!

సారీ నన్ను క్షమించండి! అన్నాడు

అరుంధతి మాట్లాడలేదు

–మీ అందం నన్ను ఇలా పిచ్చివాణ్ణి చేసింది! నేను మీ కాళ్ళు పట్టుకుని క్షమాపణ చెప్పుకుంటాను అన్నాడు వాడు

కావలసింది దొరికింది! చెయ్యవలసింది చేశాడు! పైగా కాళ్ళు పట్టుకుంటాడుట

–నీ మనీపర్సు ఇలా యివ్వు అంది అరుంధతి

దున్నపోతు మాట్లాడకుండా మనీపర్సు తీసి యిచ్చాడు–

అరుంధతి పర్సులోనుంచి వందలు తీసింది– లెక్కపెడుతోంది!

దున్నపోతు కంగారుగా చూశాడు

–ఇదిగో నీ పర్సు! మూడు వేలు తీసుకున్నాను అని అరుంధతి మూడువేలూ జాకెట్లో పెట్టుకుంది!

–మూడు వేలా?

–ఏం తక్కువ తీసుకున్నానా?

దున్నపోతు దూరంగా జరిగి అంది:

–నీ అందానికి ముప్ఫయి రూపాయలు చాలవా?

–షటప్! నా అందానికి పిచ్చివాణ్ణి అయిపోయానని నువ్వేగా చెప్పావ్?

–ఇదా నీ వ్యాపారం?

–ఏం నీ భార్యనీ ఈ వ్యాపారంలో దింపుతావా?

–నోర్ముయ్!

–ఏం అంత కోపం? పరాయి ఆడదాని మీద నువ్వు చెయ్యి వెయ్యవచ్చు! నీ భార్యమీద మరో మగాడు చెయ్యి వెయ్యకూడదా?

ధర్మపథం

కౌరవులతో యుద్ధం చేయుటకు సంసిద్ధుడై రణరంగానికి వచ్చిన అర్జునుడు ఎదుట శత్రుపక్షంలో తన బంధుమిత్రులను, గురువులను చూచి, యుద్ధ విముఖుడు కాగా, భగవానుడు శ్రీకృష్ణుడు స్వధర్మాన్ని అందరూ నిర్వహించాలనీ, క్షత్రియులకు ధర్మమైన యుద్ధానికి విముఖత్వం వహించి అపకీర్తికి పాలు కావద్దనీ హెచ్చరించాడు ఈ విషయం అందరూ ఎరిగినదే! దీనిని పురస్కరించుకొని కొందరు తమ కులధర్మాలను పాటించడం మాత్రం చాలునని తృప్తి పడుతూ ఉంటారు కాని స్వధర్మమంటే తమ వర్ణానికి చెందిన ధర్మం మాత్రమే కాదనీ, ప్రజానీకానికి అంతకూ సంబంధించినదనీ గ్రహించాలి స్వధర్మమంటే తాను అనుసరించవలసిన ధర్మం మానవుడుగా పుట్టినందుకు తోడి మానవులకు సహకరించడం ప్రతీవానికీ ధర్మం విశ్వమానవ సౌభ్రాత్రం, సర్వప్రజాసుఖ సంపాదన ప్రయత్నం ఈ ధర్మంలో ని ప్రధానాంశాలు లోకాః సమస్తాః సుఖినో భవంతు (జనులందరూ సుఖులై ఉందురు



స్వధర్మాచరణ

గాక!) అనే ఉదారాశయంతో ప్రయత్నించాలి అంతేకాని, మనం సుఖంగా వుంటే చాలు తక్కిన వాళ్ళు ఎలా పోతే మనకేమి? అనే సంకుచిత భావం ఉండకూడదు

మత ప్రవక్తలందరూ చెప్పినదిదే! ఏ మతం కూడా దీనికి వ్యతిరేకంగా చెప్పి ఉండలేదు బుద్ధభగవానుడు ప్రజానీకాన్ని దుఃఖం నుండి విముక్తులను చేయుటకు తాను సౌఖ్యాలకు నిలయమైన సామ్రాజ్యాన్నే విడిచి పెట్టాడని మనకు తెలుసు

పూర్వకాలంలో మహర్షులు నిష్కాములై అడవులలో తపస్సు చేసుకుంటున్నా ప్రజాక్షేమాన్ని విస్మరించలేదు ప్రజా పరిపాలన ఎలా చెయ్యాలో వారు రాజులకు సలహాలిస్తూ ఉండేవారు అప్పటి రాజులు ఆ మహర్షుల సలహాలను అనుసరించే ప్రజలను పాలించేవారు లోకహితం కొరకు తమ తపస్సును దారపోయడానికి మహర్షులు వెనుదీసేవారు కారు

ఇలాటి ధర్మాచరణకు అనేక మార్గాలున్నవి తాము స్వయంగా స్థాపించలేకపోయినా, ఉదారులైన త్యాగమూర్తులు స్థాపించిన ప్రజాహిత సంస్థలలో నిస్స్వార్థంగా పని చేయడం కూడా ఒక స్వధర్మమే స్వసుఖాన్ని అభిలషించకుండా ఇతరులను కష్టాలలో ఆదుకోవడం, శ్రమదానం చేసి ప్రజాహిత కార్యాలలో పాల్గొనడం మున్నగునవి స్వధర్మాలలో చేరుతాయి స్వార్థరహితమైనది సరియైన స్వధర్మ మవుతుంది

–బులుసు వేంకటరమణయ్య

–మాట్లాడకు! పళ్ళు రాల్తాయి! మర్యాదగా డబ్బులు ఇస్తావా? చెయిన్‌లాగి పోలీసుల్ని పిలవమంటావా?

–చెయిన్ లాగి పోలీసుల్ని పిలువు!

–నేనెవర్నో తెలుసా? గవర్నమెంటు ఆఫీసర్ని

–అయితే ఏమిటి? మగాడివి కావా? రేప్ చెయ్యడం చేతకాని వాడివా? నువ్వు పోలీసుల్ని పిలువు! నీమీద రేప్ కేసు పెట్టిస్తాను

–అంతకు తెగించావన్నమాట

–నువ్వు చేసింది అదేగా!

–ఆ తర్వాత నీ బ్రతుకేమిటి? నీ మొగుడు నిన్ను ఏలుకుంటాడా?

– అలా బెదిరిస్తున్నావా? ఆ బెదిరింపులు నా దగ్గర సాగవ్! మొగుడు సంసారం అవన్నీ ఎప్పుడో పోయాయి కానీ కాస్త తప్పుకో చెయిన్‌లాగి నేనే పోలీసుల్ని ఎలుస్తాను!

– ఆగు! ఇదంతా నీకు మామూలే అన్నమాట

పడుచుదనం రైలు బండి....

– అదంతా నీకు అనవసరం! నువ్వు మర్యాదగా కూర్చున్నావా కూర్చో! లేదా పోలీసు రిపోర్టు ఇవ్వు!" రేపిపాటికి పేపర్లో నీపేరు ఎల్లుండి నీ గవర్నమెంటు ఉద్యోగానికి ఋణం తీరిపోతాయి! ఏం చెయిన్? చెయిన్ లాగమంటావా?

–ఛీ! నా ఖర్మకాలి ఈ పెట్టెలో ఎక్కాను! అని విసుక్కున్నాడు దున్నపోతు

– నా ఖర్మ ఇలా కాలడానికి కారణం నీలాంటి దున్నపోతే! అని తనలో తను అనుకుంటూ అరుంధతి తన సామానంతా సర్దుకుంది

ఈ మూడు వేలూ కూతురికి ఇచ్చేస్తే రెండు నెలలవరకూ తను మళ్ళీ ఇలాంటి బాధపడనక్కర్లేదు అని అనుకుంది– మూడేళ్ళుగా పడుతున్న బాధ! దాదాపు అలవాటై పోయిన బాధ!!

ప్లాట్‌ఫారం మీద రైలు ఆగిందో లేదో దున్నపోతు పోర్టర్‌ని పిలిచి సామాను తీసుకొని గబగబా వెళ్ళి పోయాడు! తిరిగి కూడా చూడలేదు

అరుంధతి తన పెట్టె తీసుకొని మెల్లగా దిగింది!

కాళ్ళు లాగుతున్నాయి

కళ్ళు తిరుగుతున్నాయి

తాను ఏం పాపం చేసింది

తన జీవితం ఎందుకిలా అయిపోయింది?–

ఆలోచిస్తూనే నడుస్తోంది!

మగాళ్ళంతా దున్నపోతుల్లా కనిపించారు ఆమె కళ్ళకి!!!

చీరకొంగుతో కళ్ళు తుడుచుకుంది

గబగబా ముందుకి నడిచింది □

ఎప్పుడయినా రైలులో అరుంధతి కనిపిస్తే జాలిపడండి! సహాయం చెయ్యండి కాని మీరు కూడా దున్నపోతుగా మారకండి!" [illegible]

– గీతా సుబ్బారావ్

వారఫలం

4–10–1985 శుక్రవారం మొదలు 10–10–1985 గురువారం వరకు

★ **మేషం** మాటకు విలువ పెరుగుతుంది నలుగురిలో మన్నన లబిస్తుంది అంతటా ప్రశాంత వాతావరణం ఏర్పడుట వలన ఆనందం వ్యాపారమందు ఆశించినంత ప్రయోజనం కన్పించటం గమనిస్తారు స్త్రీలకు భూమిగాని యిల్లుగాని విలువ గల వస్తువులుగాని లబించే అవకాశముంటుంది

★ **వృషబం** ధనాదాయమున్నది వివాదాలు సమసిపోతాయి అంతటా ప్రశాంత వాతావరణం ఏర్పడుతుంది వృత్తి వ్యాపారాలు అనుకూలదాయకం కాగలవు వ్యాపారంలో మార్పు గమనించగలరు స్త్రీలకు : దనాదాయం ప్రశాంత వాతావరణం ఆరోగ్యమందబివృద్ధి

★ **మిదునం** : చాలకాలంగా ఆపిన పనులు పట్టుదలతో నెరవేర్పగలుగుతారు పరుల సహాయం అపేక్షింపవలసిన అగత్యం ఏర్పడుతుంది వారాంతంలో మౌనమే సర్వార్థసాదక మని గ్రహించాలి స్త్రీలకు గతవారాని కన్నా డబ్బును గూర్చిన యిబ్బందులు అదికమే

★ **కర్కాటకం** మీకు గల శాంత ప్రకృతి ఉపకరిస్తుంది ఒకానొక విషయంలో మి మాటే నెగ్గుతుంది అదిక వ్యయం కనిపించినా ఎలాగో సర్దుకోగలుగుతారు ఎదుటి వారి మనుస్సు బాధపడకుండా నడచుకోవటం అలవరచుకోవాలని గ్రహింపగలుగుతారు మి కృషిని కుటుంబ సభ్యులు అబినందిస్తారు స్త్రీలకు లేనిపోని గొడవలు అశాంతి

★ **సింహం** సొంతవారి కొరకో మిత్రుల కొరకో అదికంగా శ్రమించటమే గాక ధనం కూడా వ్యయం చేయవలసిన పరిస్థితులుంటాయి తెలివితేటలు ఏరూపంగా మీకు ఉపకరించుట లేదని గ్రహిస్తారు స్త్రీలకు :భూమిగాని గృహంగాని కొనాలనే ప్రయత్నాలు సాగుతాయి కాస్త త్రిప్పట

★ **కన్య** ఇంట సంతోష కార్యాలు జరుగుటకు అవకాశం సత్కాలక్షేపాలకు అనుకూలం వృత్తి యందు నూతనావకాశాలకు ఆస్కారం నూతన వస్తు సేకరణకు అనుకూలం గలవారం స్త్రీలకు జాగ్రత్తగా యిల్లు సర్దుకొనే అవకాశాలుంటాయి స్వల్పంగా ఆదాయమున్నది ఆరోగ్యమందబివృద్ధి

★ **తుల** కుటుంబంలో సంతోష కార్యాలుండగలవు విందులకు కాలక్షేపానికి ఆస్కారమున్నది వృత్తి రీత్యా సదవకాశాలు లబ్యం కాగలవు నట గాయక చిత్రలేఖక రచయితలకు సదవకాశాలు తద్వారా దనలాభం లబ్యం కాగలవు స్త్రీలకు దనలబ్ధి ఉద్యోగమందు అబివృద్ధి గలవారం

★ **వృశ్చికం** వ్యవహారాలందు గెలుపు మీదే కోర్టు వ్యవహారాలందు మీకు సర్వానుకూలం గ్రహించండి ప్రత్యేకంగా వ్యాపారాన కూడా మీకు ఏదో మేలు జరుగుతుంది చిత్రనిర్మాణం జారి వ్యాపారం చేయాలనుకొన్నవారు కొంత కాలం ఆగటం శ్రేయస్కరం స్త్రీలకు వృత్తిని పెంపు చేసకోవాలని చేసే యత్నాలు ఫలిస్తాయి అదే ఆనందం ఈ వారం

★ **దనుస్సు** రాజకీయవాదులయితే ఒడిదుడుకులుంటాయి మీ మనోరథం ఈడేరుతుందనే నమ్మకం లేదు శని గ్రహానికి జపం చేయటమో అరాదించటమో శ్రేయోదాయకం లేనిపోని మాటలకు గురి కావలసిన అగత్యం కూడా ఉన్నది గమనించండి స్త్రీలకు అదిక విద్యా వ్యాసంగం సుకరంగా సాగిపోదు అడుగడుగునా అన్ని రంగాలలో అంతరాయాలే


★ **మకరం** ఓర్మితో సంచరించండి ప్రతిబ రాణిస్తుంది వృత్తి యందు మేలు కనిపిస్తుంది ఆశించిన విధంగా ప్రమోషన్ అందుతుంది ఇల్లు కట్టాలనే ప్రయత్నం యిప్పటిదా? ఇంకా కొంతకాలం ఆగాలి స్థిరాస్థి పెంపొందించుకోవటానికి కాలమంతే స్త్రీలకు ధనాదాయమున్నది శ్రమించటం అవసరం

★ **కుంబం** మంచి వారంగా అన్నివిధాలా అనుకూలంగా వార ప్రారంబంలోనే గ్రహింపగలరు అదికారుల ప్రాపకం లబిస్తుంది అనుకొన్న విదంగా వ్యాపారం చేయగలుగుతారు డబ్బు గడించగలుగుతారు స్త్రీలకు నగలు కొనగలగటం ఉద్యోగరీత్యా ప్రగతి సాదింపగలగటం గమనిస్తారు పుణ్యకార్యాచరణం కూడా సాద్యమే!

★ **మీనం** మాటకు విలువ పెచ్చుతుంది అనుకొన్న విదంగా అన్నిపనులు సాదించుకోగలుగుతారు నూతన మిత్రుల సహాయం అందుకోగలుగుతారు కళాసాహితీ రంగానుబవం గలవారికి చక్కని అవకాశాలు లబించగలవు స్త్రీలకు ఏనాడో ఉద్యోగరీత్యా అందవలిసిన డబ్బు వారాంతాన అందుతుంది ప్రశాంతతకు అవకాశమున్నది

–విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

వ్యక్తిగతం



ఇంగ్లాండులో స్థిర పడిన భారతీయ పారి శ్రామికవేత్త శ్రీ స్వరాజ్ పాల్ తిరిగి స్వదేశం వచ్చారు ఉత్తరప్రదేశ్ లోని షాజహాన్‌పూర్‌లోని ఒక ఎరువుల కర్మాగారంతో రు 50 కోట్ల ఒప్పందం ఒక దానిని కుదుర్చుకున్నారు దీనితో ఆయన దేశంలో అతి పెద్ద మొత్తాన్ని పెట్టుబడి పెట్టిన విదేశాలలోని బారతీయులలో మొట్ట మొదటి స్థానాన్ని అలంకరించారు బ్రిటన్‌లోని ఆయన సంస్థ కేపరో ఇండస్ట్రీస్ గత సంవత్సరం 10 9కోట్ల పౌన్లు (రు 163 5 కోట్లు) మొత్తం లాభాన్ని సంపాదించింది పశ్చిమ బెంగాల్‌లో ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలో కూడా పెట్టుబడి పెట్టా లని ఆయన అనుకుంటున్నారట ఆ ప్రణాళికని సుగమం చేసుకోడానికి ఆయన ఇటీవల ప బెం ముఖ్యమంత్రి జ్యోతి బసుతో కూడా చర్చలు జరిపారు



భారతీయ జ్ఞాన పీఠంవారు యువ రచయితలలో ఉన్న ప్రతిభా పాటవాలని వెలుగులోకి తీసుకు వచ్చి ప్రోత్సహించ డానికి నిర్వహించిన మొట్ట మొదటి వార్షిక పోటీలలో డా రీటా శుక్లా అఖిల భారత స్థాయిలో ఉత్తమ కథానిక రచయిత్రిగా ఎన్నికైనారు దేశం నలు మూలలనించి ఈ పోటీలో పాల్గొన్న వర్ధమాన కథా రచయితలు 86 మంది రచనలలో ఈమె రాసిన అముద్రిత కథా సంపుటిని ఉత్తమమైనదిగా నిర్ణయించారు వివిధ రకాల సాహిత్య ప్రక్రియలలో నిర్వహించిన ఈ పోటీలలో ఉత్తమంగా ఎన్నికైన రచయితలకి నగదు బహుమతిగానీ ప్రశంసా పత్రంగానీ లభించదు అయితే పోటీలో ఎన్నికైన వ్రాతప్రతిని భారతీయ జ్ఞానపీఠంవారు ప్రచురిస్తారు

□

సీరియల్

కాంచన సౌధం

రాసి: నూతల సువర్ణకన్నన్

(గత సంచిక తరువాయి)

అందరూ గాఢనిద్రలో ఉన్నారు వానకి చలికి తలుపు బిగించుకు మరీ పడుకున్నారు

పాకలో పడుకున్న చిన్న పాలేరు నాగుల్ని తట్టి లేపింది మంగి

వాడు ఉలిక్కిపడి లేచి ఎదురుగా వున్న మంగిని చూసి–

ఏటత్తా! ఏటిలా వచ్చావ్? ఇంతాన్లో? అన్నాడు

విషయం చెప్పింది మంగి

అయితే ఇప్పుడేటి సేద్దాం? అన్నాడు వాడు కంగారు పడిపోతూ

మీ మావని లేపుకురా!

మావ లేడత్తా!

లేడా? ఉలిక్కిపడింది మంగి

అవును! దొరగోరు పట్నం పంపాడు సేలో మందుల కోసం! ఈ వాన్లో ఎక్కడో సిక్కడి పోయినట్టున్నాడు!

కుప్పకూలిపోయింది మంగి

ఇలాంటి సమయంలో నైనా కాస్త భర్త సాయపడతాడేమో అన్న ఆమె ఆశ అడియాశే అయిపోయింది.

పోనీ సౌదరి గోరింటికెల్దాం! వస్తావా? అంది తేరుకుని

ఉలిక్కిపడ్డాడు నాగులు

ఏమిటి సౌదరి గోరింటికా? అమ్మ బాబోయ్!

ఏం?

నీకు తెలవందేవుందత్తా! అయ్యగోరికీ సౌదరిగోరికీ పచ్చగడ్డేత్తే బగ్గుమంటాదిగాదా అయినా ఇప్పుడు అక్కడికెందుకు? అన్నాడు

డాట్రుబాబుగోర్ని పాలి తీసకెల్లి పోలిగోణ్ని సూపిద్దామని

నువ్వెంత అమాయకురాలివత్తా! నువ్ రమ్మంటే మాత్రం ఆయనొత్తాడా? ఆయనొత్తే మాత్రం ఆ సౌదరిబాబు రానిత్తాడా?

సూద్దాంరా నాగులూ! మనదుష్టం బాగుంటే ఆయనే వత్తాడు బాబ్బాబు! ఓ పాలెల్దాంరా! బ్రతిమాలింది మంగి

సరే పద! అంటూ నిండా దుప్పటి ముసుగెట్టి తాటాకు గొడుగందుకుని బైటికొచ్చాడు నాగులు

ఇద్దరూ పాక దగ్గర్నించి చౌదరిగారింటి కేసి నడిచారు నాగులు కాస్త దూరంగా నిల్చుని–

అత్తా! అదిగో! ఆ ఈది మీది గదే డాట్రుబాబుది! నువ్వెల్లు! నేనికాడే వుంటాను! అన్నాడు

మంగి మెల్లగా తడిగుడ్డల్ని ఎండుకుని వరండాలో కెళ్ళింది ఇల్లంతా నిశ్శబ్దంగా ఉంది

బాబూ! మెల్లగా పిల్చింది మంగి

ఎవరూ పలకలేదు

ఇంక ఆగలేక తలుపు తడుతూ–

డాట్రు బాబూ! అంది గట్టిగా

ఎవరూ? అన్న పిలుపుతో పాటు గదిలో లైట్ కూడా వెలిగింది

ఓ సారి తలుపు తెరవండి బాబూ!

వెంటనే తలుపులు తెరుచుకున్నాయి

ఎదురుగా డాక్టర్ విశ్వం!

ఎవరమ్మా? అన్నాడు మంగి అమాంతం అతని కాళ్ళ మీద పడిపోయింది

ఏమిటిది? అంటూ అతను కంగారుగా వెనక్కి జరిగాడు

బాబూ! మా పోలిగోడికి అంటూ ఏడుస్తూ అంతా చెప్పింది మంగి

క్షణం ఆలోచనలో పడ్డాడు విశ్వం

బాబూ! ఆలోచించకండి బాబూ! నా బాబుని బతికించండి బాబూ! దయనీయంగా అంది మంగి

విశ్వం లోపలికెళ్ళి మెడికల్ చెస్ట్ గొడుగు టార్చ్ తీసుకుని –

పద! అన్నాడు

మంగి మొహం వెలిగిపోయింది అప్పుడే తన కొడుక్కి జ్వరం తగ్గిపోయినట్టే తృప్తి పడింది అతని చేతిలోని బేగ్ అందుకుని గబగబ బైటికి నడిచింది

ఆమె ననుసరించాడు విశ్వం.

అప్పుడే తొలికోడి కూసింది

★ ★ ★ ★

మంగి వెళ్ళి చాలా సేపైనా వచ్చే సూచన లేకపోవడంతో వీధిల్లోకి ఇంట్లోకీ కంగారుగా తిరుగుతోంది రంగి

మంచంలో పోలిగాడు ఎగిరెగిరి పడుతున్నాడు

ఆమెకి దిక్కు తోచలేదు

మళ్ళీ ఓ సారి వీధి చివరి వరకు చూసింది దూరంగా టార్చ్‌లైట్ వెలుగు కనిపించింది ఆపై పరుగులాంటి నడకతో మంగి ఆమెననుసరించడానికి నానా అవస్థ పడుతూ వస్తున్న డాక్టరూ కనిపించారు

పోయిన ప్రాణం తిరిగి వచ్చినట్టయింది రంగికి

విసురుగా లోపలికొచ్చి–

రండి బాబూ! అంది మంగి

విశ్వం వచ్చి చిరుదీపపు వెలుగులోనే పోలిగాణ్ని పరీక్షించాడు

అతని కనుబొమలు ముడి వడ్డాయి పేషెంట్ పరిస్థితేం బాగాలేదని అతను ఇట్టే గ్రహించేశాడు

ఏం బాబూ? ఆత్రుతగా అడిగింది రంగి

పరిస్థితేం బాగా లేదమ్మా! అయినా ఇంత దాకా వచ్చే వరకూ ఏం చేస్తున్నారు? పోలిగాడికేదో ఇంజక్షన్ చేస్తూ అన్నాడు

జరిగిన కథ–1 పెద్దకామందు రాయుడి గారింట్లో పాలేరు వీరడు వీరడి భార్య మంగి వారి సంతానం పోలిగాడు పంచాయితీ ఎలక్షన్లలో చౌదరి నెగ్గితే రాయుడు ఓడాడు వైద్య సహాయం ఏమాత్రంలేని ఆ పల్లెలో చౌదరి మేనల్లుడు డా విశ్వం కొత్తగా బోర్డు కట్టాడు పోలిగాడికి జ్వరం వస్తే అర్ధరాత్రి వానలో మంగి డా విశ్వం ఆసుపత్రికి వెళుతుంది అక్కడ కాంపౌండరు దాసు డాక్టరు లేరని మందులు లేవని చెప్పి ఆమెను పంపించి వేస్తాడు మంగి రాయుడి గారింటికేసి పరుగు తీసింది

ఆశాల్లు గాలిత్తున్నారు బాబూ' నసుగింది రంగి మంగి కాళ్ళల్లోంచి ఒణుకొస్తోంది

బాబుగారూ' బుడొ డికేం ఎర్నేదుగా? దాదాపు ఏడుస్తూ అంది

మన ప్రయత్నం మనం చేదాం ఆ తరవాత బగవంతుడి దయ' అతని తండ్రేడి? అన్నాడు విశ్వం

ఊళ్ళోనేడు బాబూ!

సరే ఇతన్ని హాస్పటల్‌కి తీసకెళాం రండి' అక్కడైతే కాస్త సెలైన్ అది ఇవ్వచ్చు' అన్నాడు మెడికల్ చెస్ట్ మూస్తూ

మంగి మొహం నల్లబడింది

అస్పటాల్‌కా? అంది భయంగా

ఏం? నీకిష్టం లేదా?

అదికాదు బాబూ' అక్కడ మందులేం లేవన్నారు కాంపౌండర్‌గారు! మెల్లగా అంది

అయితే అక్కడి కెళ్ళారా ఇంతకుముందు? ఆశ్చర్యంగా అన్నాడు విశ్వం


అవును బాబూ' త (వ (రుంటారని ఓ సారి తీసుకొచ్చి చూపెడ్దామని ఎల్లాను కాని అంతకన్నా చెప్పలేకపోయింది మంగి

పరవాలేదు ఉన్న మందులే ఇద్దాం' తీసుకురండి! అంటూ చకచక బైటికి నడిచాడు విశ్వం

తొలిగాప్ప భుజాన వేసుకుని గబగబ అతని వెనక నడిచారు అంతవాళ్ళద్దరూ వాన వుధృతం పెరిగింది

ఉరుములు మెరుపులతో పెద్ద ప్రళయం వచ్చేలా వుంది

పరుగులాంటి నడకతో హాస్పటల్ చేరుకున్నారు గేటు తీసుకుని లోపలికెళ్ళాడు విశ్వం



కారంచేడు హత్యాచారం

ఎంత పాపం! ఎంత ఘోరం!!
అమ్మ తల్లీ అవని తల్లీ
పొందినావా – కడుపు శోకం ఎంత

మానవత్వం లేని మనిషిలో
రాక్షసత్వం నిండుకొంది
పచ్చినెత్తురు పీల్చి త్రాగే – బడాచోరులు
నాగరికులా! పాశవికులా!!
తేల్చువారలు లేరు తల్లీ
నీ కడుపు శోకం తీర్చువారలు ఎవరు తల్లీ ఎంత

కత్తి కొక్క కండచీల్చి
వెచ్చ నెత్తురు చూచి నవ్వి
కరుణ అన్నది కాలరాచి
కాలువలలో త్రొక్కినారు
మట్టి దిబ్బల కుక్కినారు ఎంత

పిల్లతల్లులు గొల్లుమన్నా
అన్న కావుము నన్ను విడువుము
అన్నగానీ జాలీ లేక
ముక్కలు ముక్కలు చేసినారు
రెక్కబట్టి ఈడ్చినారు ఎంత

ఆడపడుచులు తగదు అంటూ
అడ్డు పడ్డా విడువకుండా
మాన ప్రాణాల్ దోచినారు
నిలువనా తెగ నరికినారు ఎంత

–అళహరి శ్రీనివాసాచార్యులు

కాంచనసౌధం

గేటు తీసిన చప్పుడు విన్న దాసుకి ఎక్కడ లేని చిరాకూ వచ్చింది విసుగ్గా లేచి కిటికీ తలుపుతీసి చూశాడు గేట్లోంచి వస్తున్న రంగి మంగి పోలిగాడు కనిపించారు ముందుగా లోపలికెళ్ళిన విశ్వం అతనికి కనిపించలేదు

అతనిలో ఆవేశం కట్టలు తెంచుకుంది

మళ్ళీ ఎందుకొచ్చారు? డాక్టరుగారు మందులు లేవని చెప్పానా? కొట్టినట్టే అన్నాడు

అదే మన డాక్టరుబాబుగోరు కంగారుగా ఏదో చెప్పబోయింది మంగి

డాక్టరు బాబూ లేదు! ఏం లేదు ముందు మీరు పొండి! ఛ! ఛ! ఓ వేళా లేదు పాళా లేదు! టక్కున కిటికీ తలుపు వేసి మరీ చిందులు తొక్కాడు దాసు

తలుపు దబదబ బాదాడు విశ్వం

దాసుకి ఆవేశం కట్టలు తెంచుకుంది

చెప్పేది మీక్కాదూ? ఓసారి చెప్తే బుద్ధుండాలి! అంటూ విసురుగా తలుపు తీసిన దాసు గుమ్మంలో నిల్చున్న డాక్టర్ని చూసి కొయ్యబారి పోయాడు

"బాబూ! మీరు వాన ఈమె మందులు సంబంధం లేనట్టు మాట్లాడుతున్నారు

అయితే విశ్వం ఏమీ మాట్లాడలేదు మౌనంగా అతన్ని తప్పించుకుని లోపలికెళ్ళి

దాసూ? త్వరగా సెలైన్ అది రెడీ చెయ్యి! పేషెంట్‌కి సెలైన్ ఇవ్వాలి! అన్నాడు లైట్లన్నీ వేస్తూ

దాసు ప్రాణాలు పైనే పోయాయి వెంటనే తేరుకుని గభాల్న ఓ కుర్చీ తెచ్చి లైటు వేసి

బాబుగారూ! మీరు కూర్చోండి! అవన్నీ నేను అరేంజ్ చేస్తాను! అన్నాడు కంగారుగా

ఫరవాలేదు! నీ పని కానియ్! అన్నాడు తను ముభావంగా

దాసు ప్రవర్తన వింతగా ఉందతనికి అతనెందుకో నిలువెల్లా ఒణికిపోతున్నాడని గ్రహించాడు

బాబూ! మీకెందుకు మీరుండండి! అంటూ గదిలోకెళ్ళబోతున్న విశ్వాన్ని ఆపాడు దాసు

అతనికేసి ఓసారి చురుగ్గాచూసి

దాసూ! చెప్పింది చెయ్యి! ఆఁ మంగమ్మా! బాబునిక్కడ బల్లమీద పడుకోబెట్టండి! అనేసి గదిలోకి నడిచాడు విశ్వం

అంతే!!

కొయ్యబారిపోయాడు

అక్కడ అస్తవ్యస్తంగా బట్టలు చుట్టుకుని భయంతో ఒణికిపోతున్న అయా రమ!

పరిస్థితి పూర్తిగా అర్థమైంది విశ్వానికి

అతనికి దాసుమీద అయామీదా కూడా చెప్పలేని అసహ్యం వేసింది అయినా తన భావాన్ని బైటికి కనిపించనీకుండా గిరుక్కున తిరిగి హాల్లోకొచ్చి

దాసూ! ముందా అమ్మాయిని పంపెయ్యి! అన్నాడు గంభీరంగా

బాణంలా గదిలోకి దూసుకెళ్ళాడు దాసు

మరుక్షణం అయా తలవంచుకుని గబగబా ఆ వానలో తడుస్తూనే వెళ్ళిపోయింది

ఆపై చకచకా పోలిగాడికి ట్రీట్‌మెంట్ మొదలైంది

రెండు మూడు గంటలు గడిచాక పేషెంట్ మీద కాస్త ఆశ కలిగింది విశ్వానికి

అలా పోలిగాడి శరీరంలోకి సెలైన్ మందులు వెళ్తూనే ఉన్నాయి

భళ్ళున తెల్లారింది

మృత్యువుతో పోరాడి మరీ లాక్కొచ్చాడు విశ్వం పేషెంట్‌ని

పోలిగాడి మొహంలో జీవకళ వచ్చింది

ఇంక ఫరవాలేదమ్మా! అన్నాడు విశ్వం మంగితో

మంగి కళ్ళలో కాంతి వచ్చింది

బాబుగోరూ! అంటూ అతని కాళ్ళ మీద పడిపోయింది

ఛ! ఛ! లేమ్మా! ఇదేమిటి! అలాంటివి అలవాటైనా కాస్త కంగారుపడ్డాడు విశ్వం

మీ రునం ఎలా తీర్చుకోనయ్యా?! గద్గద స్వరంతో అంది మంగి

ఇందులో రుణాలకి ప్రసక్తేలేదు నేను డాక్టర్ని! పేషెంట్‌ని చూడ్డమే నా వృత్తి! సమయానికి మందు పడింది ఆ దేవుడి దయవల్ల మీ బిడ్డ బ్రతికాడు! అన్నాడు విశ్వం

నిజమే బాబూ! ఆ దేవుడి దయే! ఆ దేవుడే తమ రూపంలో వచ్చేసినాడు! అంది రంగి కూడా అతనికి నమస్కరిస్తూ

ఇబ్బందిగా కదిలాడు తను

ఇతన్ని పిలవండి! అన్నాడు మాట మారుస్తూ

నానా! పోలీ! అంది మంగి

పోలిగాడు మెల్లగా కళ్ళు తెరిచాడు తల్లిని గుర్తించినట్టు సన్నగా నవ్వాడు

మంగి రంగి తృప్తిగా చూశారు

ఇవాళంతా ఇతన్నిక్కడే వుంచండి! అన్నాడు లేస్తూ విశ్వం

అలాగే బాబూ! వినయంగా అంది మంగి

దాసూ!

ఏమిటి సర్? అంటూ వచ్చాడు దాసు అతని మాట పేలవంగా వుంది

ఇతన్ని జాగ్రత్తగా చూస్తుండు! నేనోసారి ఇంటికెళ్ళొస్తాను! అన్నాడు ఏమీ జరగనట్టే

అలాగే సర్! అన్నాడు దాసు వినయంగా తనికి డాక్టర్ శాంతం తుఫాను ముందు ప్రశాంతతలా అనిపించి మరీ భయపెట్టింది

సరే నేనొస్తాను మంగమ్మా! అంటూ వెళ్ళిపోయాడు విశ్వం

* * * * *

వాన పూర్తిగా తగ్గిపోయింది

వీధిలో పచార్లు చేస్తున్నాడు చౌదరి నోట్లోని లంక పుగాకు చుట్ట తాలూకు పొగ రైలింజన్ పొగలా గుప్పు గుప్పుమంటూ గాల్లోకి వస్తోంది

ఏమిటి మావయ్యా! పొద్దున్నే హోమం మొదలు పెట్టావ్? నవ్వుతూ అన్నాడు విశ్వం లోనికొస్తూ

చౌదరి కూడా చిన్నగా నవ్వాడు

అది సరే అంత వాన్లో ఎక్కడికెళ్ళావ్? ఎందుకో మెలకువ వచ్చి చూస్తే నువ్వు లేవు! అన్నాడు

ఎవతో ఓ గూడెపు మనిషి కొడుక్కి సుస్తీగా ఉంది రమ్మని బ్రతిమాలింది

మామయ్యా! పాపం చాలా సీరియస్ కేస్! టవల్‌తో తల తుడుచుకుంటూ అన్నాడు విశ్వం

వెడితే వెళ్ళావ్! వానలో ఎందుకు తడిశావ్? గొడుగు తీసుకెళ్ళలేదూ? అదుర్దాగా అడిగాడు చౌదరి

ఆయన అదుర్దాకి చిన్నగా నవ్వాడు విశ్వం

తీసుకెళ్ళాను మావయ్యా! అయినా కాస్త తల తడిసింది పేషెంట్ హడావిడిలో పట్టించుకోలేదు ఇప్పుడు ఆరిపోయిందిలే! అన్నాడు

ఇంతకీ పేషెంటెలా ఉన్నాడు?

ఫరవాలేదు! గండం గడచినట్టే!

పోన్లే! సమయానికెళ్ళి ఆదుకున్నావ్! ఇలాంటి వాటికేరా భగవంతుడు మెచ్చేది! తృప్తిగా అన్నాడాయన

భగవంతుడి మెచ్చడం ఎలా వున్నా ముందు మన మనసుకి తృప్తి! నవ్వాడు విశ్వం

నిజమే! ఆఁ దానికేంగానీ ముందు నువ్వెళ్ళి బట్టలు మార్చుకురా! కాఫీ తాగుదాం! అన్నాడు చౌదరి చుట్ట మునని చిటికెన వేలితో విదిలిస్తూ

పంచాయితి ఎలక్షన్స్ దగ్గరికొస్తున్నాయని, పదవి నిలబెట్టుకోవాలంటే కాస్త కష్టమైనా ఇలాంటివి కొన్ని చెయ్యక తప్పదనీ ఆయనకి బాగా తెలుసు

అందుకే మేనల్లుడు చేసిన పనిని మనస్పూర్తిగా అభినందించాడు

నిజానికి చౌదరికి మేనల్లుడంటే చాలా ప్రేమాభిమానాలున్నాయి అందుకే తన ఒక్కగానొక్క కూతుర్ని లక్షల ఆస్తినీ అతని చేతిలో పెట్టెయ్యాలని నిర్ణయించుకున్నాడు

మమత అందాలరాశి!

పట్నంలో బియ్యేస్సీ ఫైనలియర్ చదువుతోంది ఆమెకి బావంటే ప్రాణం! విశ్వానికి కూడా మమతంటే అంతులేని ఆరాధన!

అందుకే వాళ్ళిద్దర్నీ చూసినవారూ వాళ్ళ గురించి విన్నవాళ్ళూ చక్కని జంట! అనుకుంటూంటారు

స్నానంచేసి కాఫీ టిఫిన్ తీసుకుని మళ్ళీ మేనమామ దగ్గరికొచ్చాడు విశ్వం

మళ్ళీ వెళ్ళాలా? చిన్నగా నవ్వుతూ అన్నాడు చౌదరి

అవును! అన్నట్టు తలూపాడు విశ్వం

సరే వెళ్ళిరా!

విశ్వం వీధిలోకి నడిచాడు

తెల్లని బట్టల్లో హుందాగా నడిచిపోతున్న మేనల్లుడికేసి గర్వంగా

కాంచనసౌధం

చూస్తుండిపోయాడు చౌదరి

అప్పుడే ఓ పదిమంది పెదలు రావడంతో లోకాభి రామాయణంలో ఎత అయన తిరిగి హాల్లోకొచ్చేసరికి నాలుగైదు గంటలు గడిచిపోయాయి

బాబుగారూ! భోజనం వడ్డించమంటారా? అన్నాడు వంటతను కిష్టయ్య

చౌదరి భార్య మమతకి ఆరేళ్ళ వయసులో వుండగా ఏదో జబ్బు చేస పోయింది అప్పట్నించి కిష్టయ్య వంటవాడుగా ఉన్నాడు

ఎంతో ఆదరాభిమానాలు చూపిస్తూ అక్కడే నమ్మకంగా ఉండిపోయాడు

విశ్వం కూడా రానీ! అన్నాడు చౌదరి

బాబొచ్చేసరికి ఆలస్యం అవుతుందన్నారు మీరు తినెయ్యండి! అన్నాడు తను

ఫరవాలేదు! కాసేపు చూద్దాం! అంటూ కుర్చీలో కూర్చుని పేపర్ చేతిలోకి తీసుకున్నాడు చౌదరి

కిష్టయ్య లోనికెళ్ళిపోయాడు

నమస్కారమండయ్యా! నసుగుతూ వచ్చాడు దాసు

ఓ! నువ్వా దాసూ! ఏమిటిలా వచ్చావ్? పేషెంట్సు నొదిలి రానిచ్చాడా మీ డాక్టరు? పేపర్ పక్కన పెడుతూ నవ్వుతూ అన్నాడు చౌదరి

చిత్తం! అతి వినయంగా అన్నాడు దాసు

ఏమిటి కథ? నవ్వుతూనే అన్నాడు చౌదరి

అమాంతం కాళ్ళ మీద పడిపోయాడు దాసు

ఏమిటయ్యా ఇది? గాబరాగా లేవదియ్యబోయాడు చౌదరి

తమరు నాకో మాటివ్వాలి!

మాటా?

అవునండి నా ఉద్యోగాన్ని నిలబెట్టాలి!

ఉద్యోగం నిలబెట్టాలా? అనుమానంగా చూశాడాయన

అవును బాబూ! మీరు సరే అంటేగానీ మీ కాళ్ళొదలను! అన్నాడు దాసు

చౌదరి మొహం గంభీరంగా అయిపోయింది

నేనేం పిచ్చి హనుమంతుణ్ణీ వెర్రి అర్జునుణ్ణీ కాదు కారణం తెలుసుకోకుండా అభయం ఇచ్చెయ్యడానికి! అన్నాడు అదోలా నవ్వుతూ

ఉద్యోగం పోతుందంటే దాసు ఏదో పెద్ద తప్పే చేసివుండాలి! అని అనిపించిందాయనకి అయినా ఇలాంటి విషయాల్లో ఆయనంత ఆయన తలదూర్చడు కూడా

తప్పనిసరిగా లేచాడు దాసు

చెప్పు! ఏం జరిగింది? అన్నాడు చౌదరి

అదికాదు బాబుగారూ! వీధులువెంట తిరుగుతున్న నన్ను తీసుకొచ్చి డిగ్రీల్లేకపోయినా నాకు కాస్త ఎన్నో నేర్పి నన్నో కాంపౌండర్‌గా తీర్చి దిద్దారు కానీ ఇవాళా వుద్యోగం ఏ తప్పూ చెయ్యకపోయినా ఊడిపోయేలా ఉంది! భోరున ఏడ్చేశాడు దాసు

వుద్యోగం ఊడేలా వుందా? అదీ ఏ తప్పూ చెయ్యకుండానా?

అవును బాబూ!

నిజంగా నువ్వే తప్పూ చెయ్యకపోతే నేను సాయం చెయ్యడానికి ప్రయత్నిస్తాను!

అంగా రాత్రి జోరున వర్షం పడుతూంటే ఓ ఆడది కొడుక్కి బాగా లేదంటూ హాస్పటల్ కొచ్చింది అంటూ మంగి రావడం డాక్టర్‌గారు లేరని తను పంపెయ్యడం ఆ తరవాత ఆమె డాక్టర్ని తీసుకుని తిరిగి రావడం చెప్పాడు

ఇందులో నీ ఉద్యోగం పోవడానికేం వుంది? ఆశ్చర్యంగా అన్నాడు చౌదరి

అదికాదు బాబూ! డాక్టర్‌గారొచ్చేసరికి నేను మన ఆయాకి ఒంట్లో బావుండలేదని ఒస్తే

మందిచ్చావా? మధ్యలో నే అందుకున్నాడు చౌదరి

అవును! అన్నట్టు తలూపాడతను

పరవాలేదు! ఈ మాత్రానికే ఉద్యోగం తియ్యడు విశ్వం!

అదికాదు బాబుగారూ!

ఇంకా ఏమిటి విసుగ్గా అన్నాడు చౌదరి

నన్ను ఆయాని ఆ టైములో చూసిన డాక్టరుగారు

ఓ! కొంతవరకు అర్థమైందాయనకి

ఫలానా జబ్బు! అని వివరంగా నువ్వు విశ్వానికి చెప్పక పోయావా? అన్నాడు

ఎలా చెప్తాడు? ఏమని చెప్తాడు? ఖంగుమంది విశ్వం గొంతు

కొయ్యబారి పోయాడు దాసు


అదికాదు సర్! రమ కడుపులో నొప్పని వస్తే


అందుకని నా రూమ్‌లో తలుపులన్నీ వేసుకుని ట్రీట్ చేస్తున్నావా? అయినా హాస్పటల్లో మందులేం లేవుగా ఆయాకి మాత్రం ఎలా ఉన్నాయి? వ్యంగ్యంగా అన్నాడు విశ్వం

చౌదరికి పూర్తిగా అర్థమైంది

పోన్లే విశ్వం! జరిగిందేదో జరిగిపోయింది ఈసారి కొదిలెయ్! అన్నాడు అనునయంగా

నీకు తెలియదు మావయ్యా! దాసు ఆయాల గురించి నాకు కొందరు చెప్పారు అయితే నేను నమ్మలేదు కానీ ఈ రోజు నేను కళ్ళారా చూశాను నేనేకాదు ఆయా అసహ్యంగా ఉన్న బట్టలతో గదిలోంచి వెళ్ళడం





కాంచనసౌధం

నాతో పాటు ఆ గూడెపు స్త్రీలు కూడా చూశారు వాళ్ళు విషయాన్ని ఊరంతా చాటితే పోయేది ఎవరి పరువు? తీక్షణంగా అన్నాడు విశ్వం

నిజమే! అనిపించిందాయనక్కూడా ఓరగా దాసు కేసి చూశాడు

నోట మాట రానట్టు అలాగే నిల్చుండి పోయాడతను!

అయితే ఇతన్ని ఉద్యోగం లోంచి తీసేస్తావా? ఏదో ఆలోచిస్తూ అన్నాడు చౌదరి

ఇతన్నే కాదు! ఆయాని కూడా! బాలవితంతువుననీ తన వాళ్ళంటూ ఎవరూ లేరనీ ఎంతో మంచిగా ఉంటాననీ ఆనాడు కాళ్ళు పట్టుకుని బ్రతిమాలింది! ఇప్పుడు? ఛ! ఛ! అసహ్యంగా మొహాన్ని తిప్పుకున్నాడు విశ్వం

సరేలే! ఇవన్నీ తరవాత మాట్లాడుకోవచ్చు! నువ్వెళ్ళి బట్టలు మార్చుకురా! భోంచేదాం! అన్నాడు చౌదరి అతన్ని చల్లబరచడానికి

విశ్వం లోపలి కెళ్ళిపోయాడు

ఇప్పుడేమంటావ్? తీక్షణంగా అన్నాడు చౌదరి

దాసు మరింత ఒణికి పోయాడు

విశ్వం చెప్పింది నిజమేనా? అన్నాడు చౌధరి

నిజమే! అన్నట్టు తలూపాడు దాసు

అయితే అనుభవించు!

అదికాదు బాబుగారూ! నేను చేసింది తప్పే! ఒప్పుకుంటున్నాను ఈసారికి క్షమించండి! ఇంకెప్పుడూ ఇలాంటి పొరపాట్లు చెయ్యను!

సారీ దాసూ! ఇలాంటి విషయాల్లో నేను తలదూర్చను! అయినా నువ్వు చేసిన పనికి ఎవరు మాత్రం ఊరుకుంటారు?

అందులో డాక్టరుగా విశ్వాని కెంత మంచి పేరుంది? నువ్వు చేసిన పన్నమూలంగా వాడికెంత చెడ్డ పేరు? ఆవేశంగా అన్నాడు చౌదరి

ఇందులో ఆయనకి చెడ్డపేరేం వుంది బాబూ?

చెడ పేరుగాక మంచిపేరా? అర్ధరాత్రి ప్రమాదంగా వున్న కొడుకుని రక్షించుకోవడానికి ఓ ఆడమనిషి వస్తే డాక్టర్లేడనీ మందుల్లేవనీ చెప్పి పంపెయ్యడం మూలంగా డాక్టరికి మంచి పేరొస్తుందా? కఠినంగా అన్నాడు చౌదరి

అదికాదు బాబూ! డాక్టరుగారు అంత వాన్లో ఏం వస్తారని వాళ్ళని పంపేస సరసంలో పడావ్ అంతేనా? గద్దించాడు

దాసు మాట్లాడకుండా నిల్చున్నాడు

అయినా నువ్వు చేసిన పనికి ఫలితా లెలా వుంటాయో ఊహించావా? అసలే మనమీద దెబ్బ తియ్యాలని చూసే రాయుడి కీ విషయం తెలిస్తే ఎంత చులకనై పోతాం? అసలే ఎలా దెబ్బతియ్యాలా అని చూస్తున్నాడతగాడు ఈ రోజున నీ మూలంగా

రాయుడి పేరు వినగానే దాసు మెదళ్ళో ఫ్లాష్‌లా వెలిగింది ఓ విషయం అతని మొహంలోకి జీవం వచ్చింది అంతవరకు ఆ ఆలోచన రానందుకు తనని తానే నిందించుకున్నాడు

ఏం మాట్లాడవ్? చిరాగ్గా అన్నాడు చౌదరి

ఏమ్మాట్లాడను బాబూ! నన్నెవరూ అర్థం చేసుకోవడం లేదు! అదోలా నిట్టూరుస్తూ అన్నాడు దాసు

అర్థం కానట్టు చూశాడు చౌదరి

ఆ రాయుడిగారి ముందు మన పరువు పోకూడదనే నా బాధ! అదోలా నిట్టూరుస్తూ అన్నాడు దాసు

ఏమిటీ? కళ్ళు చిట్లించాడు చౌదరి

ఇంతకీ రాత్రి వచ్చిన మనిషి ఎవరనుకుంటున్నారు? రహస్యంగా అన్నాడు దాసు

ఎవరు?

ఆ గూడెపు మనిషి!

అయితే? వైద్యం చెయ్యకూడదా?

అదీకాదు బాబూ! డాక్టర్‌గారి దసలే జాలిగుండె ఎవరొచ్చినా పక్షపాతం లేకుండా చూస్తారు కానీ ఆ విశ్వాసం వాళ్ళక్కూడా వుండాలిగా?

అంటే?

ఆ గూడెపు మనిషి రాయుడిగారి పాలేరు వీరడు పెళ్ళాం మంగి దానికి నేను తెలియదు గానీ నాకది బాగా తెలుసు!

నిజమా? తుళ్ళిపడాడు చౌదరి

అయ్యో! మీ దగ్గర అబద్ధం చెప్తానా? అదీగాక దాన్ని మీరు చూడలేదు గానీ గూడెపు మనిషిలా ఉండదు! అందులో కాస్త తిరుగుబోతుగా కూడా పేరుంది అలాంటిది అర రాత్రి బాబుగారి దగ్గర కొస్తే పోయేది పరువుకాదా?

కానీ పిల్లాడికి సీరియస్‌గా ఉంటే

అయ్యో! మీరెంత పిచ్చివారు బాబుగారూ! అందర్నీ నమ్మేస్తారు! అసలు మీకోటి తెలుసా?

ఏమిటి?

ఇంతకు ముందు నాలుగు రోజుల్నించీ ఆ పిల్లాడికి జ్వరంట! ఎవరో మన డాక్టర్ బాబుగారి దగ్గిరికి తీసికెళ్ళమంటే

ఛ! వాడికి చూపించడమేమిటి మా కామందుగారికి శత్రువైనవాడు నాకూ శత్రువే! అంటూ నానా కూతలూ కూశాట్ట ఆ వీరడు! ఆచార్లుగారి దగ్గర మందిప్పిస్తున్నాట్ట! రహస్యంగా అన్నాడు దాసు

చౌదరి కళ్ళు కోపంతో ఎర్రబడ్డాయి

అయితే ఇక్కడి కెందుకు తీసుకొచ్చారు? అన్నాడు ఆవేశంగా

ఏం చేస్తారు? ప్రాణం మీదికొచ్చింది! తప్పనిసరై తీసుకొచ్చారు! అదీగాక ఆ వీరడు ఊళ్ళో లేడట! పాపం! ఈ గొడవంతా డాక్టర్‌గారికేం తెలుసు? అర రాత్రి వానలో వచ్చి ఆ పిల్లాణ్ణి రక్షించారు!

ఆయనకి నమ్మేవిధంగా నూరిపోసి విషం తల కెక్కించాడు దాసు

రాస్కెల్! ఆ పాలేరు వెధవ! అంత మాటన్నాడా? పిడికిళ్ళు బిగిస్తూ అన్నాడు చౌదరి


అవును బాబూ! అందుకే నేనామెకి ఏవో కబుర్లు చెప్పి పంపేశాను కానీ డాక్టరు గారు అమాయకంగా అన్నాడు దాసు తన పాచిక పారిందనే ఆనందాన్ని మనసులోనే దాచుకుంటూ

సరే! నువ్వెళ్ళు! గంభీరంగా అన్నాడు చౌదరి

అలాగే బాబూ! తమ ఉప్పుతిని బ్రతుకుతున్నాను! నా నోటి దగ్గరి కూడు తియ్యకండి! నేను చేసింది అదే ఆ ఆయాతో చేసింది మాత్రం తప్పనని మరోసారి ఒప్పుకుంటున్నాను వినయంగా అనేసి బైటికెళ్ళిపోయాడు దాసు

చౌదరి ఆలోచిస్తూ డైనింగ్‌హాల్లోకి నడిచాడు

(ఇంకాఉంది)



పల్నెటూరి వ్యక్తి దగ్గర లండన్ పిస్టలు!

కర్నూలు జిల్లాకు చెందిన హొలగుద అనే గ్రామానికి చెందిన ఎమ్మెటగేరి అనే గ్రామంలో అంగడి ఈరన్న అనే వ్యక్తి అనుమానాస్పదమైన రీతిలో తిరుగుతూంటే పోలీసులు అనుమానించి ఎట్నుకు చేసిన సోదాలో అతని వద లండన్‌లో తయారైన ఓ పిస్టలూ అందులో మూడు తూటాలు దొరికాయట

బస్టాండులో నాటు బాంబులు!

అలంపూరు బస్టాండులో మొన్న ఆరో తేది మధ్యాహ్నం గుర్తు తెలీని వ్యక్తులు టపటప నాటు బాంబులు విసిరి అంతర్ధానమై పోయారట ఆ బాంబుల్లో ఒకటి అలీసాహెబ్ అనే వో ఖైదీకి తగిలిందట అతను వో హత్య విషయంలో అలంపూరు కోర్టుకు హాజరై తిరిగి కర్నూలు వెళ్తున్నాడట బాంబు దెబ్బకు అతని పొట్ట పగిలి పేగులు బయటకు వచ్చాయట ఈ సంఘటనలో ఏ పాపమూ ఎరుగని 9 ఏళ్ళ కుర్రాడు వెంకట రమణశెట్టి అనే అతనికి విపరీతంగా గాయాలయ్యాయట

ప్రాణాలు తీసిన మధుపానం!

ఆస్ట్రేలియాలోని మధుపాన విక్రేతలు తమ పానీయాలు ప్రజలకు మరింత నిషా యివ్వాలని వో చక్కని యోచన చేశారట విక్రేతలలో కొందరు ఇథలీన్ గ్లైకాల్ అనే వో మత్తు పదార్థాన్ని అందులో కలప నారంభించారట ఇది భయంకరమైన ప్రాణాపాయకరమైన పదార మట ప్రాణం తీయడానికి పదానుగ్రాములు చాలట ఇవి త్రాగిన జనులు టోకున చచ్చిపోయేసరికి ప్రభుత్వంలో అలజడి పుట్టి వో పదిమంది రాజకీయ నాయకుల వుద్యోగాలు వూడాయట

నగుమోము కోల్పోతున్న ఫ్రాన్స్ పౌరులు!

సంతోషం సగం బలం అని నమ్మిన ఫ్రాన్సు తమ దేశపు ప్రజలు ఆ సంతోషాన్ని నవ్వురూపంలో చూపకపోడంతో నవ్వు మనిషి కిచ్చే ఆరోగ్యం తమ ప్రజలకు దక్కటంలేదని లెక్కలు గట్టి తేల్చి విచారిస్తోందట 1939లో అక్కడి పౌరుడు రోజుకు సరాసరి 19 నిముషాలు నవ్వేవాడట 1985 వచ్చేసరికి నూటికి ఎనిమిది మంది రోజుకు 5 నిముషాలు మాత్రమే నవ్వగా 24 మంది ఒక నిముషం కన్నా నవ్వకపోగా నూటికి ఏడుగురు అసలు నవ్వకుండానే గడిపేస్తున్నారట– ఈ లెక్క లిలా కట్టగలిగింది బాబూ అక్కడి ప్రభుత్వం ?

సిగరెట్టు పెట్టెలమీద రోగిష్టి బొమ్మలు!

సిగరెట్టు కాల్చవదు – ఇది వొంటికి మంచిది కాదని మాటలేగాక సిగరెట్టు పెట్టెమీద రోగిష్టి వాళ్ళ బొమ్మలు కూడా వేయించాలని ఐస్‌లండ్ దేశం ఆదేశాలిచ్చిందట– ఇంత జేసేకన్నా సిగరెట్టు వ్యాపారాన్ని నిషేధిస్తే పోలా!

ఆర్మీ ప్రకటనలలో బూతు బొమ్మలు!

జపాన్ ఆర్మీలో చేరే యువకులను బాగా ఆకర్షించడానికి మిలటరి యునిట్ వో పథకం వేసిందట రండి యువకులారా రండి యుద్ధ సేనలో చేరండి అనే మాటలు రాసిన బోర్డు మీదే చక్కని అందమైన నగ్న సుందరులను అనేక పోజులలో వేయించిందట టాంకరు బొమ్మల మీదా అక్కడా నగ్న సుందరుల బొమ్మలు అనేక బూతు పోజుల్లో వేయించారట ఈ బొమ్మలు వేయడానికి విఖ్యాత బూతు చిత్రకారుణ్ణి ఎన్నుకున్నారట ఇంతా చేశాక ఈ రకం ప్రకటనల నాక్షేపిస్తూ కొందరు యువతులు కోర్టుకు వెళ్ళారట

పోలీసులను చూసి పలాయన మంత్రం!


చిత్తూరు మదనపల్లికి చెందిన రెడ్డిపల్లి గ్రామంలో 18 ఏళ్ళ నాగమ్మ అనే అమ్మాయి పొలం నుంచి వస్తూండగా వో నలుగురు ఆ ఎల్లను ఎత్తుకు పోయి బలాత్కారం చేయబోతే ఆమె పెద్ద పెద కేకలు వేసిందట ఆ కేకలకు చుట్టు ఎక్కల వాళ్ళు వచ్చేసరికి ఆ నలుగురూ కత్తి తీసి మీరు మీద కొస్తే ఈ అమ్మాయిని చంపేస్తాం అన్నారట చూపరులు ఏంచైలేక అలా కాపలాగానే వుంటూండగా వారిలో ఒకడు పోలీసులకు తెలియ ఎరుస్తే మదనపల్లి నుంచి పోలీసులొచ్చారట వారొచ్చే వేల్టికి వీరు నలుగురూ పారిపోయారట

ప్రపంచంలో కెల్లా పొడవైన వ్యక్తి!

తమిళనాడులోని సినిమా వాళ్ళు ఎంపిక చేసిన అతిపొడవైన వ్యక్తి కేరళకు చెందిన కమరుది నుట ఇతను ఏడడుగుల ఒకంగుళం పొడవట ఇతని కన్నా పాకిస్తాన్‌లో వున్న ఒక మహమ్మదీయుడు 8 అడుగుల 9 అంగుళాలట ప్రపంచంలో బహుశా అతనే చాలా పొడగిరి అయ్యుంటాడని విజ్ఞులబిప్రాయమట

గుప్తరోగాలుంటే నిద్రలో గురక!

నిద్రలో గురక పెట్టేవారికి గుప్తరోగాలు వుండి వుంటాయని లండన్‌లోని విజ్ఞాన జ్ఞానులు అంటున్నారట గురక పెట్టే వారికి మధుమేహం కీళ్ళనొప్పులు శ్వాసకోశ వ్యాధులు వంటి వాటిలో కొన్నో లేక అన్నో వుండుండవచ్చునట ఆరోగ్యం సరిగా వున్న వానికి సౌండ్ స్లీప్ అనగా గరకలేని నిద్ర పడుతుందన్నారుట వారు



అతిథి

కాకాని కమల

సాయంత్రం ఐదుగంటలు కావస్తూంది రామారావు నిప్పుకణికలా మండిపడుతూ ఆఫీసునుంచి ఇంటికి వచ్చాడు

తలవంచుకుని విసురుగా వీధి గుమ్మం మెట్లు ఎక్కబోతుంటే తలుపుకి వున్న తాళం కప్పు తలకి కొట్టుకున్నంత పని అయ్యింది

దాంతో అతనికి కోపం తారాజువ్వలా పైకి లేచింది తామసంగా జేబులోంచి డూప్లికేట్ కీ తీసి తలుపుతెరిచి ఇంట్లోకి వచ్చాడు

భార్య నిర్లక్ష్యానికి అతని గుండె భగభగ మండుతూంది

సక్రమంగా చెప్పిన పని చెయ్యలేదు సరికదా భర్త -సంసారం పట్టకుండా షికార్లు తిరుగుతుందా? రానీ చెప్తాను దీనిమూలాన ఈ రోజు ఆఫీసులో తన పై అధికారుల ముందు ఎంత అవమానం జరిగింది ?

ఆవేదనతో తలపట్టుకుని మునివ్రేళ్ళతో కణతలు రుద్దుకుంటూ కుర్చీలో కూలబడ్డాడు అతనికి భార్య సీత మీద గొంతుదాకా కోపం నిండిపోయి వుంది

* * * * *

ఇక్కడికి వారం రోజులనుంచి ఆఫీసులో ఇనస్పెక్షన్ జరుగుతూంది ఒకప్పటి మిత్రుడే రామంపై అధికారి హోదాలో చెకింగ్‌కి వచ్చాడు ఆఫీసు పని ఒత్తిడిచేత ఆడిట్ ఆఫీసరుగా వచ్చిన స్నేహితుడు కృష్ణమూర్తిని ఇంటికి పిలిచి భోజనం పెట్టి మర్యాదచేసే అవకాశం చిక్కలేదు

అందుకే ఈ రోజు ఉదయం ఆఫీసుకి వెడుతూ భార్య సీతకి చిలక్కి చెప్పినట్టు చెప్పాడు

ఇదిగో సీతా! సరిగ్గా పన్నెండు గంటలకల్లా మా ఆఫీసు ప్యూన్ని పంపుతాను క్యారేజి సిద్ధంచేసి వుంచు కృష్ణమూర్తి కేవలం నా చిన్ననాటి ఫ్రెండేకాదు ఇప్పుడు నాపై అధికారి కూడాను తెల్సిందా? భోజనం చక్కగా రుచిగా శుచిగా వుండాలి నాలుగు ఐటమ్స్ చెయ్యి ఏవైనా రెండు స్పెషల్సు చెయ్యి మంచి గెడ్డ పెరుగు బజార్నుంచి తెప్పించు స్వీట్స్ మర్చిపోకు అన్నట్టు మా కృష్ణమూర్తికి బొబ్బట్లు అంటే చాలా ఇష్టం బాగా నెయ్యివేసి అవి కాస్త ఎక్కువగానే పంపించు మర్చిపోకు సుమా అంటూ అంత హడావుడిలోనూ అన్నీ వివరంగా చెప్పాడు

అలాగేనండి ఆ మాత్రం నాకు తెలియదూ? అంతగా మీరు ఇన్నిసార్లు నాకు చెప్పాలా? మీకు నచ్చే విధంగా మీకు సరిపోయేలా మన పెద్ద స్టీలు క్యారేజి నిండా సరి పంపిస్తాగా నోట్లో వేసుకుంటే కరిగిపోయేలా పుల్లిపోరల్లా బొబ్బట్లు చేసి గిన్నె నిండా నెయ్యి కూడా వేసి పంపిస్తాగా సరేనా? మీరు నిశ్చింతగా వుండండి అంది నవ్వుతూ భర్త చాదస్తాన్ని కాస్త ఎగతాళి చేస్తూ

రామం కూడా నవ్వాడు

అది కాదు సీతా! నువ్వు పంపవని కాదు కాని ఏమిటో నా తృప్తికోసం చెప్తున్నాను ఎంతైనా అతను నాపై అధికారి కదా? నా చిన్ననాటి స్నేహితునిగా ఇంటికి ఎలాగూ పిలవలేకపోయ్యాను కనీసం ఈ విధంగానైనా ఏర్పాటు చేస్తే మనిషి కాస్త తృప్తి పడతాడు అన్నాడు

ఈ ఏడాది యాన్యువల్ రిపోర్ట్సు బాగుంటే నెక్స్టు బ్యాచ్‌లో నయినా ప్రమోషన్ ఆశించవచ్చని అతని ఆశ!

ఇంట్లో సరుకులు అన్నీ వున్నాయని భార్య చెపుతున్నా వినకుండా ఎందుకైనా అవసరం వుంటుందని పాతిక రూపాయిలు కూడా చేతిఖర్చుకి వుంచమని ఇచ్చాడు

ఉదయం పదిగంటలకి ఆఫీసుకి వెడుతూ గేటుదాటి స్కూటర్ స్టార్ట్ చేశాక కూడా ఆ కాస్తలోనే మళ్ళీ భార్యకి అదే విషయం హెచ్చరించాడు ఇదిగో సీతా! పన్నెండున్నరలోగా ప్యూన్ అప్పన్నని పంపిస్తాను క్యారేజి సిద్ధంగా వుంచు అప్పన్నకి మనిల్లు తెల్సుతో అని గేటు దగ్గర నిల్చున్న సీతకి ఆఖరిసారిగా మళ్ళీ ఒకసారి చెప్పి ఆఫీసుకి వెళ్ళిపోయ్యాడు

ఆఫీసుకి వెళ్ళగానే కృష్ణమూర్తి ఛాంబరు లోకి వెళ్ళి - ఈ రోజు మనిద్దరికి భోజనం మా ఇంటినుంచే వస్తుంది అని ఆనందంగా చెప్పేశాడు

తీరాచేసి పన్నెండు గంటలకి ఆఫీసు ప్యూన్ని పిలిచి - మా ఇంటికెళ్ళి భోజనం క్యారేజి తేరా అని పంపితే వాడు రెండు గంటల తరువాత ఒట్టి చేతులతో వుసూరు మంటూ తిరిగి వచ్చాడు అప్పన్నని చూస్తూనే హతాశుడయ్యాడు రామం అతని భృకుటి ముడి పడింది

ఏరా అప్పన్నా క్యారేజి ఏదిరా? అన్నాడు గద్దించినట్టు

అమ్మగారు ఇంట్లో లేరండి ఇంటికి తాళం వుంది రెండుగంటలు మీ అరుగు మీద కూర్చుని ఎదురు చూసి విసుగు పుట్టి వచ్చేశానండి. అమ్మగారు మ్యాట్నీ సినిమా కెళ్ళారని పక్కింటి వాళ్ళనడిగితే చెప్పారు.. అన్నాడు

ఆ మాటలు వింటూనే రామం హతాశుడయ్యాడు

అసలే పనిలో అలిసి బాగా ఆకలి మీద వున్నాడేమో కోపం నషాళానికి అంటింది

ప్రక్కనే సోఫాలో కూర్చున్న ఆఫీసరు కృష్ణమూర్తి ముఖం చూడలేక పోయ్యాడు

ఇదేమిటి? సీత ఇలా చేసింది? ఉదయం ఆమెకి ఎన్ని విధాల చెప్పాడు? అన్నింటికి సరే అని ఇప్పుడు ఇలా చేస్తుందా? అంత వంట తెమలకపోతే కాస్త ఆలస్యంగా పంపచ్చు గాని ఇట్లా ఇంటికి తాళం పెట్టి పోవటం ఏమిటి? అది తన పై ఆఫీసరు విషయంలో ఇలా చేస్తుందా? అయినా సినిమాకి అంత ముంచుకొని వచ్చిందా? ఇవతల పెద మనిషితో వ్యవహారం ?

రామం నెత్తురు విరిగిన ముఖంతో ప్యూన్‌కేసి చూశాడు నొసలు ముడిచి అనుమానంగా అడిగాడు

అప్పన్నా! అసలు నువ్వు మా ఇంటికే వెళ్ళావా? లేక పొరపాటున వేరే ఎవరిం

అమ్మమ్మా అంటూ ముక్కు మీద వేలేసు కున్నాడు అప్పన్న

అదేంటయ్యగారూ! మీ ఇల్లు నాకు తెలియక పోవడం ఏమిటి? ఆ కాంట్రాక్టరు రంగారావు గారింటి ఎదురుగా? గుమ్మానికి మీ పేరున్న బోర్డు కూడా వుంది అన్నాడు వివరాలు చెప్తూ

ఇంక రామం ఏం మాట్లాడలేకపోయ్యాడు అప్పటికే భోజనానికి చాలా ఆలస్యం అయ్యింది దెబ్బతిన్న అభిమానంతో ఆఫీసరు గారిని క్షమాపణలు చెప్పుకున్నాడు

ఆఫీసు జీపులో దగ్గర్లో వున్న ఇంటర్‌నేషనల్ రెస్టారెంట్‌కి తీసుకెళ్ళి మంచి ఖరీదయిన భోజనం పెట్టించాడు

ఇంటి నుంచి భోజనం తెప్పిస్తానని మెహర్బానీ చేసి తీరా హోటల్ కూడు తినిపించాల్సి వచ్చినందుకు రామం పడ్డ ఆవేదన బాధ ఆ క్షణంలో కలిగిన అవమానం వర్ణనాతీతం

అతని ముఖం అంతా పాలిపోయినట్టు అయ్యింది

భార్య కనిపిస్తే గొంతు పిసికి చంపెయ్యాలన్నంత ఆవేశం వచ్చింది

అతడి మనోభావాలను అర్థం చేసుకున్నట్టుగా అన్నాడు కృష్ణమూర్తి -

ఫరవాలేదులే రామం ఆవిడకి ఏదైనా ఇబ్బంది వచ్చిందేమో అంటూ కృష్ణమూర్తి స్నేహ భావంతో అనునయపరిచినా రామం మనసు శాంతించలేదు

సీత ఎందుకిలా చేసింది? అంత వండి పెట్టడం ఇష్టంలేక పోతే ఆ విషయం ముందే చెప్పేస్తే సరిపొయ్యేది కదా? కాని ఇలా పెద్దమనిషి ముందు అదీ తన పై ఆపీసరు ముందు తనని ఇంతగా అవమానం చేస్తుందా? అతిది అభ్యాగతి అన్నారు పెద్దవాళ్ళు, ఇదేనా ఇల్లాలి ధర్మం?

ఆ తరువాత ఆఫీసులో వున్నాడన్న మాటేగాని అతని మనసు మనసులో లేదు. ఎప్పుడు ఇంటికి వెళ్ళి భార్య మీద విరుచుకుపడదామా అన్న ఆవేశంలోనే వున్నాడు

సాయంత్రం ఐదు గంటలు కాగానే ఆఫీసరు కృష్ణమూర్తికి పరివారానికి బస్సుస్టాండు దాకా వెళ్ళి సెండ్ఆఫ్ ఇచ్చి జరిగిన పొరపాటుకి మళ్ళీ ఒకసారి క్షమాపణలు చెప్పుకుని ఫూనతరం వచ్చిన


వాడిలా ఆవేశంతో గణాచారిలా వూగుతూ ఇంటికి వచ్చాడు

తీరా చేసి ఇంటికి వచ్చేసరికి గుమ్మానికి పెద్ద తాళం కప్ప వెక్కిరించింది

దాంతో అగ్నికి ఆజ్యం తోడయినట్లు అతని హృదయం భగు మంది

అసహనంగా ఎదురు చూస్తూ రెండు చేతుల మధ్య తల ఇరికించుకుని కుర్చీలో కూర్చున్నాడు

సరిగ్గా పది నిమిషాలు గడవక ముందే ఇంటి ముందు బార్య గొంతు వినిపించింది



మ్యాట్నీ విడిచి చాలాసేపే అయినా బస్సు అందక సీత రావటం ఆలస్యం అయ్యింది

గుమ్మం ముందు రిక్షా దిగి పర్సు తెరిచి వాడికి డబ్బులిచ్చి సన్నగా కూని రాగం తీస్తూ మెట్లు ఎక్కి లోపలికి వచ్చింది సీత

చివ్వున కుర్చీలోంచి లేచి గుమ్మానికి బలంగా రెండు చేతులు అడ్డం పెట్టాడు రామం

కళ్ళు ఎర్రగా చేసి భార్య మొహంలోకి చూస్తూ ఎక్కడికి వెళ్ళావ్? అన్నాడు గదిమించినట్లు

ఉగ్రనరసింహ మూర్తిలా వున్న భర్త రూపాన్ని చూసి వులిక్కిపడింది సీత

ఆఫీసు నుంచి అంత పెంద్రాళ ఇంటికి వచ్చిన అతని రాకకి బిత్తరపోతూ ముందుకు పడబోతున్న అడుగుని అతి కష్టంతో వెనక్కు తీసింది

చెప్పు? ఎక్కడికి వెళ్ళావ్ గదిమించాడు

వేటగాడ్ని చూసిన లేడిలా బెదిరినట్లు అయ్యింది సీత

మ్యా మ్యాట్నీ సి సినిమాకెళ్ళానండి? అంది

అంతే!

మరుక్షణం రామం బలమైన చెయ్యి సీత చెంపని చెళ్ళు మనిపించింది

ఆ దెబ్బకి సీతకి కళ్ళు గిర్రున తిరిగినంత పని అయ్యింది

దబ్బున తూలి కింద పడబోయిందల్లా అతి కష్టంగా గోడ ఆసరాతో నిభాయించుకుంది

ఎందుకండి కొడతారు? ఇప్పుడేం కొంప మునిగిందని? రోషంతో అడిగింది

ఆ ఎదురు సవాల్‌కి రెచ్చిపోయిన రామం మరింత ఆవేశంతో సీత రెండో చెంప కూడా ఛెళ్ళు మనిపించాడు

ఎందుకా? ఉదయం నేను చెప్పింది ఏమిటి? నువ్వు చేసింది ఏమిటి? అంటూ మళ్ళీ అదే ఆవేశంతో విసురుగా ఆమె చెంపమీద చెయ్యి విసిరాడు

కళ్ళల్లో గిర్రున నీళ్ళు తిరుగుతుంటే సీత మండుతున్న చెక్కిలి అరచేత్తో రుదుకుంటూ నిర్ఘాంతపడినట్లు భర్తకేసి చూస్తూ నిల్చుండిపోయింది

రామం హేళనగా అన్నాడు

ఏం అర్థం కాలేదా? భోజనం క్యారేజి ఎందుకు పంపలేదూ అని అడుగుతున్నాను కిందటి నెల్లో నువ్వు పట్టుచీర కొనివ్వమని అడిగావు అప్పుడు నా దగ్గర అంత డబ్బులేదు ఏవో ఇబ్బందులు వున్నాయి అని కొనివ్వలేదు అప్పట్నుంచి నీకు నామీద కొంచెం కోపంగా వుంది నీ కోరిక నేను తీర్చలేక పొయ్యాను నాది పొరపాటే మనిద్దరి మధ్యన ఏమైనా గొడవలు వుంటే ఇంటి దగ్గర సాధించాలి అంతేగాని అవతల పెద మనిషి ముందు అదీ నా పై అధికారి ముందు నా పరువు తీస్తావా? భోజనం క్యారేజి పంపకుండా అమ్మలక్కల్తో మ్యాట్నీ సినిమాకి పోతావా? అదే కోపంతో మళ్ళీ విసురుగా చెయ్యెత్తాడు

తన చెంపల్లో దెబ్బ పడకుండా ఆ చేతిని చప్పున అడ్డుకుంది సత

భర్త చెప్తున్న విషయం మనసుకి నాటి అర్థం అయ్యేసరికి నెత్తిమీద పిడుగులు పడుతున్నట్లు అదిరి పడింది

విభ్రాంతిగా భర్త ముఖం లోకి చూస్తూ బిత్తరపోతూ అంది–

అదేంటండి అలా అంటారు? నేను వచ్చి చెడి వంటంతా చేసి నిండు క్యారేజి పంపించాను కదా?

అంతే!

రామంలో ఆవేశం చప్పున చల్లారి పోయింది విసురుగా ఏదో అనబోతున్న వాడల్లా ఆగిపోయి అయోమయంగా భార్య ముఖంలోకి చూశాడు

అతని భృకుటి ముడి పడింది

ఏమిటి? భోజనం క్యారేజి పంపించావా?

అవును

నిజంగానా?

నిజం అయినా అసలు నేను పంపనని ఎలా అనుకున్నారు? ఎప్పుడైనా అలా చేశానా?

!? ఈసారి నిర్ఘాంతపడటం రామం వంతయ్యింది

మళ్ళీ సతే అంది

ఈ రోజు ఉదయం ఎక్కింటి సావిత్రి సినిమాకి వెడదాం అంది ఆఫీసరుకి భోజనం క్యారేజి పంపించాలి స్పెషల్స్ కూడా చెయ్యాలి బాగా వంటపని వుంది రానన్నాను

కాని సావిత్రి వూరుకో లేదు

వాళ్ళాయన వూళ్ళో లేడు క్యాంప్ వెళ్ళాడట అందుకని సినిమా టైమ్‌కి నీ వంట పని పూర్తి అయితే వెడదాం లేకపోతే లేదు అంది

తను కూడా వచ్చి నాకు వంటలో సాయం చేసింది

ఇద్దరం కలిసి చెయ్యటంతో వంట చాలా తొందరగా అయిపోయింది

పావు తక్కువ పన్నెండు ప్రాంతంలో మీ ఆఫీసు నుంచి మనిషి వచ్చాడు

అమ్మగారూ అంటూ వీధి తలుపు కొట్టాడు వెళ్ళి తలుపు తీశాను

సతమ్మగారు కావాలి అన్నాడు

నేనే! అన్నాను

రామారావ్ సాబ్ పంపించారు నా పేరు అప్పన్న ఆఫీసు ప్యూన్ని అయ్యగారు భోజనం క్యారేజి తెమ్మన్నారు అన్నాడు

సరే కూర్చో పది నిమిషాల్లో ఇస్తాను అని చెప్పి వాడ్ని వాకిట్లో అరుగుమీద కూర్చోమని చెప్పి లోపలికి వచ్చాను

నేను సావిత్రి కలిసి మీ ఇద్దరికి సరిపడా మన స్టీల్ క్యారేజి నిండా నింపి అరిటాకులు చిన్న క్యాన్‌లో పెరుగు ఇచ్చి పంపించాను

అప్పటికి టైము ఇంకా నిండా పన్నెండు కూడా కాలేదు పది నిమిషాలు తక్కువే వుంది

ఇంకేం? క్యారేజి పంపేపని అయిపోయింది కదా? మ్యాట్నీకి పోదాం రా ఈ రోజుతో ఆ సినిమా

అతిథి

ఆఖరుట ఫ్లగ్గా ఘా వారు క్యాంపు నుంచి వచ్చేస్తే వెళ్ళటం కుదరదు అని సావిత్రి బలవంతం చేసింది ఇన్‌స్ట్రక్షన్ హడావుడి మూలాన మీరు ఇంటికి వచ్చేసరికి ఎలాగూ ఆలస్యం అవుతుంది కదా అని పదినిమిషాల్లో తయారై తలుపు తాళం పెట్టి సావిత్రి ఇంటికి వెళ్ళాము అట్నుంచి ఇద్దరం సినిమాకి వెళ్ళాం

సత కన్నీళ్ళ మధ్య మాటలు మింగుతూ జరిగింది వివరించింది

అంతా విన్న రామం హతాశుడయ్యాడు

అలాగా!? అన్నాడు దిగ్భ్రాంతిగా

* * * *

ఉదయం రామం ఆఫీసుకి వెడుతూ గేటుదాటి రోడు మీదకు వచ్చి స్కూటర్ స్టార్ట్ చేస్తూ భార్యతో అన్న మాటలు రోడ్డుమీద పోయే ఏ రౌడీనో దొంగో అథాటుగ విని వుంటాడు ఇంకేం? వాడు దర్జాగా వచ్చి చక్కగా అప్పన్న పేరుతో ఆ అవకాశాన్ని వినియోగించుకున్నాడు గోడకి చెవులుంటాయి అంటే ఇదేనేమో!


* * * *

సత రామం చాలా సేపు తర్జన భర్జనలు చేసుకొని చర్చించుకొన్న మీదట చివరికి ఆ నిర్ణయానికి వచ్చారు

నిజానికి ఇప్పుడు జరిగింది కూడా అంతే!

ఉదయం రామం స్కూటర్ గేటు దాటించి రోడు మీదకి తెచ్చి స్టార్ట్ చేస్తూ అంత హడావుడిలో నే గేటు వెయ్యటానికి వచ్చిన భార్యతో–

సతా! మధ్యాహ్నం సరిగ్గా పన్నెండు గంటలకి మా ఆఫీసు ప్యూన్ అప్పన్నని పంపిస్తాను ఐటమ్సు



అన్ని సరి జాగ్రత్తగా క్యారేజి అతని చేత ఇచ్చి పంపించు అని వాచ్చరించాడు

ప్రక్కనే గోడవారగా కూర్చుని బీడి తాగుతూ పిక్‌పాకెటింగ్ వృత్తిగా బ్రతుకుతున్న– రౌడీ గంగన్న అది విన్నాడు వీళ్ళ సంభాషణంతా విని తల వంచి ఓరగా గోడ పక్క నుంచి తొంగిచూశాడు

రామం స్కూటర్ స్టార్ట్ చేస్తూ సతా అంటూ గేటుదగ్గర నిల్చున్న ఆమెకి చెప్పడం ఆమె తలూగించటం– చూడు! మా ఆఫీసు ప్యూన్ పేరు అప్పన్న అని రామం వాచ్చరించటం అలాగే నండి అంత జ్ఞాపకం వుండదా ఏమిటి నాకూ అంతా మీ చాదస్తం అని సత చిరునవ్వులు చిందిస్తూ భర్తని సాగనంపటం అన్నీ చెవులారా విని కళ్ళారా చూసి గమనించాడు గంగన్న

ఆక్షణంలో నే వాడి మెదడులో మెరుపు మెరిసింది

ఇంకేం?

ఇంటికి వెళ్ళి నీట్‌గా ముస్తాబయి పదకొండున్నర కల్లా వచ్చి సతమ్మ గారూ! అంటూ తలుపు తట్టాడు పక్కనే గోడకి వున్న నేమ్ బోర్డులోకి చూస్తూ

సత నమ్మి అతని చేతికి నిండు భోజనం క్యారేజి ఇచ్చి పంపింది ఆమె వెంటనే సినిమాకి వెళ్ళకుండా వుంటే అసలు ప్యూన్ అప్పన్న వచ్చినపుడు ఆ మోసం తెల్సి వుండేది

కాని–

ఆమె తలుపుకి తాళం పెట్టి సినిమాకి వెళ్ళటంతో సాయంత్రం భర్త వచ్చాక కాని జరిగిన మోసం తన పొరపాటు తెల్సి రాలేదు

ఈ రోజుల్లో ఇటువంటి మోసాలు తరచూ వింటూ కూడా అజాగ్రత్తగా వుండటం మనదే తప్పు సతా! చాలా పొరపాటు జరిగి పోయింది అన్నాడు పశ్చాత్తాప కంఠంతో రామం


రెండు స్పెషల్ స్వీట్సు నాలుగు రకాల వంటకాలతో షడ్రసోపేత మైన విందు భోజనం రెండు వందలు ఖరీదు చేసే పెద్ద స్టీలు క్యారేజి పెరుగు కేన్ సత కళ్ళ ముందు గిర్రు గిర్రున తిరుగుతుంటే మొదలు నరికిన చెట్టులా వున్నచోటే నిలువునా కుప్ప కూలి పోయింది

నెల నెలా కష్టపడి పొదుపు చేసిన డబ్బు చీటీలు కట్టి ఎంతో మనసు పడి కొన్న స్టీలు క్యారేజి ఆమె కళ్ళముందు భరత నాట్య భంగిమలో గిరగిరా తిరగ సాగింది

అయ్యో భగవంతుడా? నేను ఇంత కష్టపడి వంటకాలు చేసింది ఆఫీసరు మెప్పు కోసం గానీ ఆ దొంగ వెధవ కోసమా? అంటూ రెండు చేతులతో తల పట్టుకుంది

రామం గబాల్న కుర్చీ లోంచి లేచి వీధి గడప లోకి వచ్చి రామారావ్– అకౌంటెంట్ అంటూ గోడకి తగిలించి వున్న ఎనామిల్ పెయింటెడ్ నేమ్ బోర్డ్ తీసి లోపల పడేశాడు

జరిగిన పొరపాటు కృష్ణ కి తెలియ చెయ్యాలి అనుకుంటూ కాగితం కలం అందుకొని రైటింగ్ టేబిల్ ముందు కూర్చున్నాడు



వి యల్ – అనకాపల్లి

జుట్టు నల్లగా వత్తుగా ఎరగటానికి ఏమి చెయ్యాలి? ఎ విటమిను వలన జుట్టు బాగా ఎరుగుతుందని విన్నాను నిజమేనా?

★ తలను పరిశుభ్రంగా ఉంచుకొని కల్తీలేని కొబ్బరినూనె వాడుతూ రావటమే! ఆహారంలో తగినన్ని ప్రోటీన్లు ఉండేటట్లు చూసుకోవటం అవసరం విటమిన్ ఎ కి – జుట్టు నల్లదనానికి సంబంధం లేదు

యమ్ యస్ బి – పలమనేరు

మా అమ్మాయికి పెండ్లి అయిన 10 నెలలకే కాన్పు అయినది కానీ పాప బ్రతకలేదు ఆపరేషన్ చేసి పాపను తీసినారు పాపకు తల కొంచెం పెద్ది కాళ్ళు చిన్నవి ముక్కు ఎదది ఇలా ఎందుకు జరుగుతుంది? తల్లి గర్భములోనే యిలా అయినదా లేక గర్భము పోవుటకు మందులు తింటే యిలా జరుగుతుందా? గర్భము సరిగా వుందో లేదోనని యిక్కడ డాక్టర్లు 9వ నెలలో ఎక్స్‌రే తీసినారు దానివలన అయినదా? మరలా మా అమ్మాయికి ఎన్ని సంవత్సరములకు బిడ్డలు కలగాలి? సలహా యివ్వండి

★ హైడ్రో కెఫాలస్ (తల పెద్దదిగా ఉండటం) రావటానికి ఏ కారణం దోహదం చేసిందీ చెప్పటం కష్టం ఇలా అయిన 3 సం ల తర్వాత మళ్లీ పిల్లలను కనటం శ్రేయస్కరం

స ఎ యల్ – కొత్తగూడెం

ఆడవాళ్లకి సహజంగా పొత్తికడుపు మొత్త విపరీతంగా ఎరుగుతాయి కదా వాటిని తగ్గించుకోవటానికి ఏ ఎక్సర్‌సైజులు చేయాలి? ఆడవాళ్ళు రజస్వల కాకపోవటం అంటూ వుంటుందా? అటువంటి వాళ్ళు పిల్లలు కనటానికి యోగ్యులు కారా?

★ ఇలా ఎరగకుండా ఉండటానికి రోజూ కొది దూరం నడుస్తూ ఉండటం ఆహారం తగ్గించటం ఐస్‌క్రీములు చాక్లెట్లు వాడకపోవటం మలబద్ధకం రాకుండా చూసుకోవటం అవసరం

కొందరికి హార్మోనుల ప్రభావం వల్ల రజస్వల కాకపోవటం జరగవచ్చును

ఓవరీలలో ఓవం (స్త్రీ బీజం) ఉత్పత్తి అవుతూ ఉంటే రజస్వల కాకపోయినా పిల్లలు పుట్టే అవకాశం ఉంటుంది


వి వి ఆర్ – పెద్దాపురం

నేను 3 సంవత్సరముల క్రితం ఒకమ్మాయిని కలిశాను అప్పటినుండి మరలా ఏ అమ్మాయిని కలవలేదు నా లింగము అప్పుడప్పుడు ఎఱ్ఱగా అయేది నేను ఒక ఆర్ ఎం ప వైద్యునికి చూపిస్తే రక్త పరీక్ష చేసి వీక్ పాజిటివ్ అని మందులు ఇంజక్షనులు చేసినాడు తర్వాత పరీక్ష చేసి నెగటివ్ అయినది తగ్గిందని చెప్పినాడు కొంత మంది ఈ సుఖ వ్యాధులు తగ్గవని మసాలా కూరలు తినకూడదని అంటున్నారు నిజమేనా?

★ వైవన్నీ అపోహలే రోగం పూర్తిగా తగాక ఏవిధమైన అవలక్షణమూ ఏర్పడదు మసాల కూరలకి సుఖ వ్యాధులకి సంబంధం లేదు □


సుభాషితాలు

దుర్జన పరిహర్తవ్యః
విద్యయా లంకృతో పి సన్
మణినా భూషితః సర్పః
కి మసౌ న భయంకర



విద్యావంతుడైనప్పటికి దుష్టుని దూరంగా యుంచవలెననదే రత్నాన్ని కలిగియున్నప్పటికీ పాము భయంకరమైనది గాదా?

నీచాశ్రయో న కర్తవ్య
కర్తవ్యో మహదాశ్రయ
ఈశాశ్రయో మహానాగ
పప్రచ్ఛ గరుడం సుఖమ్




నీచులనెప్పుడూ ఆశ్రయించరాదు గొప్పవారినే ఆశ్రయించాలి ఈశ్వరుని ఆశ్రయించిన సర్పం గరుత్మంతుని జూచి కుశలప్రశ్న వేసింది


గరుడుని కాహారమైనప్పటికీ సర్పం ఈశ్వరుని మెడలో యుండడంతో గరుడుని కుశలమడగగలిగిందని భావం

–ఆయుర్వేద శిరోమణి రాజరాజేశ్వరశర్మ

సీరియల్



ప్రతిభ



డాక్టర్ ముదిగొండ శివప్రసాద్

(గత సంచిక తరువాయి)

8

భవభూతి అనుమానం నిజమయింది ఆండాళ్ కేవలం నాట్యాచారిణి మాత్రమే కాదు ఆమె మరికొన్ని సైడు బిజినెస్సులు కూడా చేస్తూ వుంటుంది

ఆమె విదేశాలకు వెళుతూ వుంటుంది తన వద్ద శిక్షణ పొంది అరంగేట్రం చేసిన ఋరాంగ్రను కూడా ఫారిన్ కంట్రీస్‌కు తీసుకు వెడుతుంటుంది ఆమె వెనక చాలామంది బడా బడా వ్యాపారస్తులు మినిష్టర్లు ఐ ఎ ఎస్ ఆఫీసర్లు అండగా వున్నారు వాళ్ళందరికీ ఎవరెవరికి ఏమేమి కావాలో వాటన్నిటినీ కూడా యిదావిదిగా అందిస్తూ వుంటుంది వారికోసం సమయం వచ్చినప్పుడు ఆమె వద్ద విద్య నేర్చుకునే శిష్యురాండ్రే జ్యోత్స్నాభిసారికలుగా మారిపోతారు విదేశాల నుండి టేప్‌రికార్డర్లు బంగారం బిస్కట్లు ఎలా చేరవేసుకోవాలో వ్యాపారం చేయాలో ఆమెకు బాగా తెలుసు మొన్న ఆమె వాకిట్లో ఆగిన కారులు ఆ వ్యాపారంలో బాగాలే

ఇలాంటి వ్యాపారస్తులందరికీ ఈ డాన్సు స్కూల్ ఒక అచ్ఛాదన ఈ విషయాలు తెలిసిన తర్వాత భవభూతికి ఆండాళ్ మీదనే కాదు కళాకారులందరి మీద కోపమూ అసహ్యమూ కలిగింది చివరికి ప్రతిభనూ సుదారాణిని కూడా అసహ్యించుకోవడం మొదలుపెట్టాడు

జరిగిన కథ–8 ప్రతిభ హైదరాబాదులోని రవీంద్ర భారతిలో నృత్య ప్రదర్శన ఇచ్చినప్పుడు భవభూతి పరిచయం అయ్యాడు వాత్స్యాయన శర్మ అరంగేట్రం ఆండాళ్‌ను ప్రిన్సిపాలుగా ఒప్పించి నటనాలయంతో పాటు కవుల కాలేజీ ప్రారంభించాడు ఆ సంస్థ పేరు విపంచి భవభూతి తాను క్షీరసాగర మథనం అనే యక్షగానాన్ని రాసినట్లు అందులో మోహిని పాత్రను ప్రతిభని అభినయించమని కోరుతూ ప్రతిభకి ఉత్తరం రాయగా తాను హైదరాబాదు వస్తున్నట్లు అన్ని విషయాలు అప్పుడే మాట్లాడుకోవచ్చుని ప్రతిభ సమాధానం రాసింది క్షీరసాగర మదనంలో మోహిని పాత్రను అభినయించడానికి ప్రతిభ అంగీకరించింది ద్రాక్షారామంలో ప్రదర్శన ఇచ్చేందుకు ప్రతిభ ఆమె బృందం బయలుదేరి వెళ్ళారు వారితో భవభూతి వెళ్ళాడు ప్రతిభ అద్భుతంగా ప్రదర్శన ఇచ్చింది భవభూతికి పారిజాతమ్మ ఆనందవల్లి కథ చెప్పడం ప్రారంభించింది ఆనందవల్లి తన చివరి దశలో కూతురి దగ్గర వివాహ వాంఛకి చోటివ్వనని ప్రమాణం చేయించుకున్నదని పారిజాతమ్మ ద్వారా భవభూతి తెలుసుకుంటాడు ప్రతిభ ఆనందవల్లి కూతురని వినికిడి

అతని అనుమానానికి తగినట్లే ఒక విశేషమైన సంఘటన జరిగింది ఒకనాడు భవభూతి టూరిస్టు హోటల్‌లో ఫలహారం చేసి బయటకు వస్తూండగా ఆటోలో సుదారాణి వెడుతూ కనిపించింది ఆమె ఆటో దిగి కాచిగూడా స్టేషన్‌లోకి వెళ్ళింది భవభూతి లోకల్ ట్రైన్ కోసం స్టేషన్‌లోకి వెళ్ళాడు

సుదారాణి తనను ఎవరూ గుర్తించకుండా వుండే నిమిత్తం ముఖమంతా శాలువాతో కప్పుకుంది దానితో భవభూతిలో ఏదో అనుమానం మొదలయ్యింది ఆమె భవభూతిని చూడలేదు కాని భవభూతి మాత్రం శ్రద్ధగా ఒక చోట కూర్చుని ఆమెను గమనిస్తున్నాడు ఈమె ఇంత రహస్యంగా ఎక్కడికి వెళుతున్నదో తెలుసుకోవాలనే ఉబలాటం భవభూతిలో పెరిగింది

జేబులు తడమి చూసుకున్నాడు

డబ్బు వుంది

కొంచెం సేపట్లో లోకల్ ట్రైన్ వచ్చింది భవభూతి మాత్రం అందులో ఎక్కలేదు ఓ పది నిమిషాల తర్వాత అది వెళ్ళిపోయింది

సుదారాణి నర్తకి అభినేత్రి కాబట్టి నిత్య జీవితంలో గూడా అనేక భావాలను ఆమె అభినయించగలదు ఇది కళాకారులందరికీ వుండే సామాన్య కళ తనకేమి భయం లేనట్లు తానేమి తప్పుచేయనట్లు చాలా సామాన్యంగా కనపడాలని ఆమె అభినయిస్తున్నది అది అభినయ ప్రయత్నమేననే విషయం భవభూతి మాత్రమే గ్రహించగలిగాడు

ఆమె పోర్టర్‌ను పిలిచి ఏదో అడిగింది పోర్టర్ ఏదో జవాబు చెప్పాడు కొంచెంసేపయిన తర్వాత పోర్టర్ ప్లాట్‌ఫారం మీద భవభూతి కూచున్న చోటికి వచ్చాడు

చూడు బాబూ! ఆమె ఏమి అడుగుతున్నది?

బెంగుళూరు ఎక్స్‌ప్రెస్ ఏ ప్లాట్‌ఫారం మీదికి వస్తుందని అడుగుతున్నారండి

అవును సుమా నేనూ అదే అడుగుదామనుకుంటున్నాను బెంగుళూరు ఎక్స్‌ప్రెస్ ఏ ప్లాట్‌ఫారం మీదకు వస్తుంది?

మూడో ప్లాట్‌ఫాం పైకి అండి

సరే సరే

సామానేమైనా వుందా బాబూ?

లేదులే

పోనీ స్లీపర్ కావాలా చెప్పండి ఇప్పిస్తాను

వద్దు లే

పోర్టరు భవభూతి వేపు అదోలా చూచి వెళ్ళిపోయాడు

భవభూతి వెంటనే కౌంటర్ దగ్గరకు వెళ్ళి బెంగుళూరుకు ఒక టికెటు కొన్నాడు

ఆ రైలు బెంగుళూరు వరకు వెళుతుంది అదే ఆఖరి స్టేషను కాబట్టి ఈ

లో ఎల ఈమె ఎక్కడ దిగినాఎరే ఈ టికెట్ ఎనికివస్తుంది

బవభూతి తనలో తను నవ్వుకున్నాడు

ఈ ప్రతిబ ఎవరు? ఎుదారాణి ఎవరు? తానెవరు

వాళ్ళకూ తనకూ ఏమిటి ఎంబంధం?

వాళ్ళు ఏ గంగలో కలిస్తే తనకేమి?

ఈమె ఏ వూరు పోతే మాత్రం తనకెందుకు?

ఇలా ఆమెను పాలో అవుతూ గూఢచారిలా వెళ్ళడమే ఒక్క క్షణం తన మనసుకు అనౌచిత్యం అనిపించింది

కాని ఎందుకో అతీంద్రియ శక్తిమీద తనకే మరుక్షణం ఒక విశ్వాసం కలిగింది

తన మన స్సెప్పుడూ ఆబద ం చెప్పదు!

ఈమె మామూలు ఎనిమీద అంటే ఏ ప్రోగ్రాములు ఏర్పాటు విషయంలో నో లేక ఆరికమైన లావాదేవీల్లోనో వెళ్ళడంలేదు ఒ టరిగా రహస్యంగా ఎక్కడికో వెళుతున్నది

అంటే ఈమె కూడా మరో ఆండాళ్‌లాంటిదా?

ఈ కళా కేంద్రాలన్నీ ఇలాంటివేనా?

ఒక వేళ అయితే

అయితే తనకేం? కాకపోతే తనకేం వారికీ తనకీ ఏమిటి ఎంబంధం? అలా అనుకుంటే ఎలా?

తన దృష్టిలో ప్రతిబ దేవత ఈమె ఆమె కుడి బుజం ఆంతరంగికురాలు కాబట్టి ఈమె చేసే ప్రతి ఎనిలో ఆమెకు ఎంబంధం వుంటుంది ఒక వేళ ఆమెయే ఈమెచేత ఈ ఎని రహస్యంగా చేయిస్తున్నదా?

బవబూతి మనస్సు ఎరిఎరి విదాల పోయింది

రాత్రి 9 గం 30 ని లకు బెంగుళూరు ఎక్స్‌ప్రెస్ ఎకింద్రాబాద్ స్టేషన్ నుంచి కాచీగూడా మూడవ నెంబరు ప్లాట్‌ఫాం ఫైకి వచ్చింది

ఎుధారాణి ఒక కంపార్టుమెంట్‌లో కి ఎక్కింది

ఆమెను వీడ్కోలు చెప్పడానికి గాని ఆమెతో కలఎ ప్రయాణం చెయ్యడానికి గాని ఆమెతో ఎవరూ రాలేదు

ఒంటరిగా ఆమె రైలెక్కింది

బవభూతి ఆ ఎక్క ఎట్టిలో నే ఎక్కాడు అది రిజర్వ్‌డ్ కంపార్ట్‌మెంటు టి ఎ ఇతనిని దిగిపొమ్మన్నాడు

బవబూతి టి ఎ చేతిలో డబ్బు ఎట్టాడు

టి ఎ ముఖం వికఎంచింది!

బవబూతికి ఒక బెర్త్ ఇచ్చాడు

మహబూబ్‌నగర్ దాకా మీరిక్కడే నిలబడి వుండండి తర్వాత పడుకునే చోటు చూఎస్తాను అన్నాడు టి ఎ

మహబూబ్‌నగర్ ఏమిటి మహాప్రభూ! బెంగుళూరు వరకూ ఇలాగే నిలబడి వుంటాను అందామనుకొన్నాడు భవబూతి ఒకవేళ అలాగే అని వుంటే అయితే నీకింక బెర్తెందుకయ్యా? అని టి ఎ అడుగుతాడేమోనని మాట్లాడకుండా ఊరుకున్నాడు

బవబూతి తనను ఇతరులు చూడకుండా తాను ఎుదారాణి కోఎం నిరీక్షిస్తున్న విషయం ఎవరికీ తెలియకుండా రైలు ఆగిన ప్రతి స్టేషనులో నూ ప్లాటుపాం వైపే చూస్తున్నాడు రైలు ఆగిన ప్లాటుఫాం వైపే గాకుండా అవతలి వైపు కూడా చూస్తున్నాడు అయితే ఎుదారాణి ఎక్కడా దిగలేదు

తెల్లవారు జాము నాలుగు గంటలకు కర్నూలు వచ్చింది అక్కడ బవబూతి రైలు దిగి ఒకసారి ఎక్క ఎట్టెలో కి వెళ్ళి ఎరిశీలించాడు సుధారాణి తన బెర్త్‌మీద గాడంగా నిద్ర పోతున్నది

దీనితో ఆమె బహుశా బెంగుళూరే వెడుతున్నదేమోననే విషయం బవబూతికి తోచింది

వాళ్ళది బెంగుళూరు అక్కడ చాలాకాలం వున్నారు అక్కడ వారి కళాకేంద్రం కూడా వుంది దానిని నిర్వహించవలఎన బాధ్యత కూడా ఈమె మీదనే వుండవచ్చు అలాంటప్పుడు ఆమె అక్కడకు వెళ్ళడంలో తప్పేముంది ఇది ఒక ఆలోచన అలా అయితే ఆమె తల చుట్టూ ఎందుకు శాలువా కప్పుకున్నది చలికి కప్పుకుని వుండవచ్చు

అలాకాదు ఆమె తాను వెళుతున్న విషయం ఎవరికీ తెలియకూడదనే దృష్టితో నే అలా చేసింది

దీనికి నిరూపణ ఏమిటి?

ఏమీ లేదు కేవలం తన అంతఃకరణమే తనకు ప్రమాణం కొన్ని విషయాల్లో ఇదే ఎరమ ప్రమాణం కూడా ఈ విషయం చాలామందికి తెలియకపోవచ్చు కాని బవబూతికి తెలుసు

మర్నాడు రైలు బెంగుళూరు చేరింది



సుధారాణి రైలు దిగి బైట ఆటో ఎక్కింది

భవభూతి కూడా ఆమెను వెంబడించాడు

జనసమ్మర్దంగా వున్న రోడ్డు నుండి బండి ముందుకు పోతున్నది భవభూతి జాగ్రత్తగా ఆ బండిని గమనిస్తున్నాడు

బండి నెంబరు గుర్తు పెట్టుకున్నాడు కొంత దూరం పోయేసరికల్లా చౌరస్తా వచ్చింది సుధారాణి బండి ముందుకు సాగిపోయింది ఇంతలో ట్రాఫిక్ పోలీసు భవభూతి ఎక్కిన బండిని ఆపివేశాడు కొంచెం సేపటి తరువాత తిరిగి వదిలాడు ఈ లోపలే ఆమె ఎక్కిన బండి కనుమరుగయింది

భవభూతికి నిరాశానిస్పృహలు ఒక్కసారే కలిగాయి

తనకు తగిన శాస్తి జరిగిందని అనుకున్నాడు

ఇది నిజంగా తన కవసరంలేని గొడవ తగుదునమ్మా అని కల్పించుకున్నాడు తనకిలా కావలసిందే?

అసమర్థులు తమ కార్యసాఫల్యానికి దేవుని స్తుతిస్తారు లేదా తమ కార్య వైఫల్యానికి నిందిస్తారు కాని యోగ్యులైన వారు తమ తప్పుడు పనులకు తమ బాధ్యతనే అంగీకరిస్తారు నేరాన్ని పరులమీదనో దేవుని మీదనో నెట్టేందుకు అంగీకరించరు

కొంచెం దూరం పోయిన తర్వాత డ్రైవరు కన్నడంలో ఏదో అడిగాడు భవభూతికి ఏం సమాధానం చెప్పాలో తెలియలేదు

డ్రైవరు అనుమానంగా వెనక్కి తిరిగి చూచాడు భవభూతి కొంచెం వుండి బండి ఇక్కడే ఆపేయమన్నాడు భవభూతి ఆటో వాడికి డబ్బులు లెక్కగట్టి ఇచ్చాడు

భవభూతి బెంగుళూరు మెయిన్‌రోడ్డుపై గమ్యరహితంగా నడుస్తున్నాడు అతని మనస్సుకు ఇపుడు ఒకటే నిశ్చింత ఇప్పటివరకు గుండెలపై కుంపటిలా వున్న సమస్యా బరువూ, మొత్తం దిగిపోయింది

తానిప్పుడేం చేయాలి?

ఒకపూట బెంగుళూరు చూచి తిరిగి రైలెక్కి హైదరాబాదు వెళ్ళిపోవాలి ఇలా అనుకుని సమీపంలోని ఒక హోటలుకు వెళ్ళి భోజనం చేశాడు పూరితో బాటు అన్నం కూడా పెట్టారు, కూరల్లో పచ్చళ్ళలో ఉప్పు కారం తక్కువగా వున్నాయి భోజనం ముగించి బయటకువచ్చి ఎక్కడికి పోవాలో నిశ్చయించుకోకుండానే ఒక ఆటోను సమీపించాడు

ఆశ్చర్యం!

అది ఇందాక సుధారాణి ఎక్కిన ఆటో!

కథ మళ్ళీ మొదటికి వచ్చింది, భవభూతి గుండె మళ్ళీ ఉత్సుకతతో బరువెక్కింది

డ్రైవరును పిలిచి ఇందాక రైల్వేస్టేషనునుంచి ఎక్కడికెళ్ళావ్? అని ప్రశ్నించాడు

అతడు కెంపేగౌడ నగర్‌లో ఒక డాన్స్ స్కూల్ వద్దకు వెళ్ళినట్లు చెప్పాడు

భవభూతి తన అజ్ఞతకు తనే నవ్వుకున్నాడు ఆ డాన్స్ స్కూల్ ఏదో తనకు తెలుసు అంటే తన కళా కార్యక్రమం నిర్వహణకు సంబంధించి సుధారాణి ఇక్కడకు వచ్చిందన్న మాట!

మరైతే నెత్తినిండా ముసుగెందుకేసుకుంది?

అదంతా తన వూహ చిత్తచాంచల్యం!

ఓయి భవభూతీ అంతఃకరణం ప్రమాణమని శాస్త్రాలలో చెప్పింది నిజమే అది నీలాంటి వాడిది కాదు మహర్షి, యోగి సత్పురుషుడు సహృదయుడు అయినవారికే అది వర్తిస్తుంది నీలాంటి వాడికి కాదు అనుకున్నాడు భవభూతి

ఎక్కడికి తీసుకెళ్ళమంటారు? ఆటో డ్రైవరు అడిగాడు

కెంపగౌడ నగర్‌కే తీసుకెళ్ళు

ఆటో కెంపగౌడ నగర్ చేరింది

భవభూతి ఆటోను పంపించి వేశాడు ఇప్పుడు తనకేం చేయాలో తోచలేదు తాను అనవసరంగా బెంగుళూరు వచ్చానన్న భావం కలుగుతోంది తాను ఇప్పుడేదైనా హోటల్లో దిగాలి అక్కడ గదిలో విశ్రాంతి తీసుకుంటుంటే ఏ ప్రయోజనమూ సిద్ధించక పోవచ్చు

అండాళ్ కేంద్రంలో లాగే ఆ రాత్రి ఇక్కడ కూడా గాజుల గలలూ సోడా కీచు కీచులూ వినపడతాయేమోనని భవభూతి కనిపించింది వినిపించనీ – ఎవరైతే చూస్తే తనకేం?

తరువాత అందుబాటులో వుండే ట్రైనుకు తిరిగి హైదరాబాదు పోవటమే శ్రేయస్కరం – ఇలా అనుకుంటూ ఆ చీకటిపడేవరకూ ఆ వీధుల్లోనే తిరిగాడు

రాత్రయింది కొందరు పిల్లలు నృత్యం నేర్చుకోవడానికి వచ్చిన వాళ్ళు అక్కడినుండి తిరిగి వెళ్ళిపోతున్నారు

వారు భవభూతి ముందునుంచి సాగిపోతున్నారు వారి సంభాషణలో ప్రతిభ, సుధారాణి అనే మాటలు వినిపించాయి

'అప్పుడప్పుడు ఇలా సుధారాణి వచ్చి కేంద్రాన్ని పరిశీలించి వెళుతూ వుంటే లాభంలేదు, వారిద్దరూ శాశ్వతంగా ఇక్కడ వుంటే మనమెంతో బాగుపడేవాళ్ళం' అంటున్నదో అమ్మాయి వారు సాగిపోయారు

కార్లు రిక్షాలు ఆటోలు సాగిపోతున్నాయి

రోడ్డు మీద చీకటి వెలుగులు

సుధారాణి ప్రతిభ అజ్ఞమీదట బెంగుళూరులోని కళా కేంద్రాన్ని రొటీన్‌గా పరిశీలించే నిమిత్తమే వచ్చిందనే విషయం ధృవపడిపోయింది

భవభూతికి నవ్వు వచ్చింది ఒంటరిగా తనలో తాను బిగ్గరగా నవ్వుకున్నాడు

నువ్వు నీ చేతకాని గొప్ప వాడివిగా భావించి నీ అంతఃకరణం పరమ ప్రమాణం అని నమ్మి పిచ్చి ముచ్చట ఊహలతో నీ చేతకానితనమంతా బయటపెట్టుకున్నావ్, వచ్చినందుకు తగిన పని అయింది బాబూ! అనుకున్నాడు

ఇక అతడి సంఘటనను గురించి మరచిపోవాలనుకున్నాడు వెంటనే వెళ్ళి సమీపంలోని ఒక హోటల్‌లో గది తీసుకున్నాడు లోనికి వెళ్ళేటప్పుడే సబ్బులూ, టూత్‌పేస్ట్ – కావలసిన కొన్ని సామానులు కొనుక్కున్నాడు

గదిలోకి వెళ్ళి బట్టలు ఊపికి అరవేసుకున్నాడు గదిలోకే భోజనం తెప్పించుకుతిన్నాడు. ఆ తరువాత నిశ్చింతంగా విశ్రాంతి తీసుకున్నాడు. మర్నాడు ఉదయం నిద్రలేచి స్నానాదులు నిర్వర్తించుకుని ఫలహారం చేసి దినపత్రిక చదివాడు.

ఎక్కడికన్నా వెళదామా – అని ఆలోచించాడు

ఎక్కడికి వెళ్ళ బుద్ధి పుట్టలేదు.

లాల్‌బాగ్, విశ్వేశ్వరయ్య మ్యూజియమ్, బసవన్నగుడి, చందన తైలపు ఫ్యాక్టరి – ఏం వున్నాయి ఇవేకదా [illegible] చూడాలి [illegible]



ప్రతిభ

తాను వెనుకటిసారి బెంగుళూరు వచ్చినపుడు ఇవన్నీ చూడాలనిపించింది ఉత్సాహంగా అవన్నీ చూచాడు ఆనందించాడు ప్రతిభవద్దకు వెళ్లాడు ఆమెతో మాట్లాడాడు ఆమె అపూర్వ నృత్య కౌశలాన్ని గుర్తించాడు ప్రతిభ మినహా ఆ ప్రదేశాలు ఆ నృత్య కేంద్రం ఇప్పుడూ వున్నాయి కాని ఇప్పుడివేమి చూడాలనిపించటంలేదు

అందుకు కారణమేమిటి?

ఆనాటి తన మనస్సు వేరు ఇప్పుడు వేరు

ఉత్సాహం ఒక వస్తువును దర్శించాలనే కోరిక దర్శించి ఆనందించాలనే కోరిక అన్నీ వస్తువులోకాని బాహ్య ప్రదేశంలోకాని లేవు కేవలం అది మనస్సులోనే వుంది మనస్సు యొక్క ఆవిష్కరణమే సుఖదుఃఖాను భూతులుగా పర్యవసిస్తున్నది బాహ్యమైన పదార్థ సంచయమూ వ్యక్తులూ కేవలం ఇతని మనోవికారాలకు ఆలంబనం మాత్రమే ఈ విషయం బవభూతి మనస్సుకు స్ఫురించింది

ఉదయం పది గంటలు కావస్తున్నది

బవభూతి హోటల్ కిటికీ తెరను తొలగించి గాజు తలుపులనుండి బయటికి చూస్తున్నాడు అతనిలో నిర్దిష్టమైన ఊహలు కాని ఆలోచనలు కాని ఏమిలేవు ఊహలు భావాలు చెరువులోని తరంగాలవలె వాటంతట అవే వచ్చి వలయాలు తిరిగి వెళ్లిపోతున్నాయి

ఇంతలో రోడ్డుమీద సుదారాణి కనిపించింది

ఆమె ఎక్కడికో వెళుతున్నది హేండ్‌బాగ్‌తో పాటు చేతిలో మరేదో పార్శిల్ కూడా వున్నది

బహుశః షాపింగ్‌కేమో?

కాదు అని అంతఃకరణం చెప్పింది

భవభూతి విసుక్కున్నాడు తన అంతఃకరణం మీద తనకే కోపం వచ్చింది

అయినా చేసేదేముంది?

వ్యక్తికన్నా మనస్సు, మనస్సుకన్నా అంతఃకరణం చాలా బలీయమైనవి

గదికి తాళంవేసి బవభూతి రోడ్డు మీదికి వెళ్లాడు

ఆమె ఆటో స్టాండుకు వెళ్లి ఒక ఆటో ఎక్కింది

బవభూతి కొంచెంసేపాగి ఆటో కదిలిం తర్వాత ఆటో స్టాండుకు వెళ్లి మరో ఆటో పట్టుకుని ఆమె వెనుకనే వెళ్లాడు

ఆమె శాకంబలీ నగర్‌లో ఒక కాన్వెంట్ స్కూల్ సమీపంలో దిగింది

ఆటో వానికి కిరాయి ఇచ్చి స్కూల్లోపలికి వెళ్లడం బవభూతి స్పష్టంగా చూచాడు

బవభూతి తన ఆటో దిగి సమీపంలోని ఒక ప్రదేశంలో వెయిట్ చేస్తూ నిలబడ్డాడు

లోనికి వెళ్లిన సుదారాణి ఎంతవరకూ బయటకు రాదు?

అక్కడ వీరి కళాకంద్రానికి సంబందించిన వ్యక్తు లెవరైనా వున్నారేమో? లేకపోతే ఆ స్కూల్ పక్షాన ఏదైనా బెనిఫిట్ షో వుండి వుంటుంది లేకుంటే ఆమె లోపల ఏం చేస్తుంది? తన అంతఃకరణం మళ్లీ తనను తప్పుదోవ పట్టించినందుకు బవభూతి మళ్లీ తనను తానే నిందించుకున్నాడు

మధ్యాహ్నం భోజన వేళదాటిన తర్వాత సుదారాణి లోపలినుండి బయటకు వచ్చింది తర్వాత ఆమె ఒక ఆటో ఎక్కి ఎక్కడికో వెళ్లిపోయింది

బవభూతికి ఆమెను వెంబడించాలనే కోరిక కలగలేదు

ఇప్పటికే తాను అనవసరంగా బెంగుళూరు వచ్చి తిరుగుతున్నాడు అర్థం పర్థంలేని ఈ పనులు ఇక చాలు

అలా లేదు నీవొకసారి స్కూల్లోకి వెళ్ళు' అన్నది అంతఃకరణం బవభూతి తన అంతఃకరణాన్ని నోరు మూయించాలని ప్రయత్నిస్తున్నాడు కాని అది మాత్రం లోనుండి గిగి మంటుంది

బవభూతి సాహసించి లోనికి వెళ్లాడు

అక్కడివారు ఎవరు కావాలని ప్రశ్నించారు

తాను ప్రిన్స్‌పాల్‌ను చూడాలనుకుంటున్నానని చెప్పాడు వాళ్ళు బవభూతిని ప్రిన్సిపాల్ గదికి తీసుకువెళ్లారు బవభూతి ప్రిన్స్‌పాల్‌కు నమస్కరించి తనను తాను పరిచయం చేసుకున్నాడు

ప్రిన్స్‌పాల్ బవభూతి వైపు ఆర్ద్రంగాను, ప్రశ్నార్థకంగాను కూడా చూశాడు

ఇందాక సుదారాణి ఇక్కడకు వచ్చారు గదా' – ఆదే కళాకేంద్ర నిర్వాహకురాలు ఆమె తమ తాళం చెవి ఇక్కడ టేబిల్‌మీద మరచిపోయినట్లున్నారు – లేదా ఆమె ఒక పార్శిల్ తెచ్చిందే ఆ[illegible]దులో ఉండిపోయిందేమోనని – అనుమానం వచ్చి నన్ను పంపారు అన్నాడు బవభూతి

ప్రిన్స్‌పాల్ వెంటనే ప్యూన్‌ను పిలిచి పక్కనే డ్రాయింగ్ రూంలో సోఫాసెట్‌మీద తాళం వుందేమో చూచి రమ్మన్నాడు అతడు వెళ్లి చూచి వచ్చి అలాంటిదేమి అక్కడ లేదని చెప్పాడు ప్రిన్స్‌పాల్ ఒక్కక్షణం ఆలోచించి –


గిరిజకు వాళ్ళ ఆంటీ ఇందాక ఒక పార్శిల్ తెచ్చి ఇచ్చింది కదా' అందులో తాళంచెవి ఉందేమో చూచిరా అని ప్యూన్‌కు చెప్పాడు ప్యూన్ వెళ్లి వచ్చి అందులో లేదని చెప్పాడు


సారిసార్' ఆమె ఏ ఆటోలోనో మరచిపోయుంటుంది అన్నాడు ప్రిన్స్‌పాల్ ఒకసారి గిరిజ అనబడే ఆ పిల్లను పిలిపించాలని చూడాలని ఆమెతో మాట్లాడాలని బవభూతికి లోలోపల అనిపించింది

కాని అలా చేయడానికి అవకాశం లేకపోయింది ఏ కారణం చెప్పి ఆమెను బయటకు రమ్మంటాడు

బవభూతి ప్రిన్స్‌పాల్‌కు నమస్కారం చెప్పి బయటకు నడిచాడు అక్కడినుండి తన రూమ్‌కు వెళ్లిపోయాడు

అప్పటికి మధ్యాహ్నం మూడు గంటలు దాటింది బవభూతి హోటల్‌లోని





గది ఖాళీచేసి తనకున్న చిన్న సంచిలో సబ్బులూ టూత్‌పేస్టూ వేసుకుని బయటపడ్డాడు

రైల్వే స్టేషనుకు పోవడమా ? లేక ?

సరే జరిగేదేదో జరుగుతుంది లెమ్మని కళాకేంద్రానికే వెళ్లాడు

కాపలా వున్న ఆయా మీ రెవరు అనిప్రశ్నించింది

నేను భవభూతిని సుదారాణిగారు వచ్చారటగదా అమెతో మాట్లాడాలి

ఉండండి లోనికి వెళ్లి చూచి వస్తాను అని మెల్లగా అడుగులో అడుగు వేసుకుంటూ వెళ్లింది

లోనికి వెళ్లి ఏమి చెప్పిందో ఏమో? ఆమె పరుగు-పరుగున బయటకు వచ్చింది

ఆమె వెనుకనే సుధారాణి కూడా వచ్చింది

మీరా? మీరు ఎప్పుడు వచ్చారు ఎక్కడినుండి వచ్చారు? గబ గబా ఒక మాట వెంట ఒక మాట శరవేగంతో వచ్చాయి బవభూతి లోనికి వెళ్లి కూచున్నాడు

అదే డాన్సుహాలు – అదే వస్తు సామగ్రి – కాని పిల్లలింకా రాలేదు

నేను ఇక్కడకొచ్చానని మీ కెలా తెలుసు? వెతుక్కుంటూ వచ్చినట్లుందే – ఏమిటీ తమాషా అన్నది సుదారాణి సంభ్రమాశ్చర్యాలతో

లేదు ఏదో పనిమీద ఇలా వచ్చాను ఉన్నట్టుండి మీ కళాకేంద్రం చూడాలనిపించి వచ్చాను

అతని మాటల్లో ఏమాత్రం చిత్తశుద్ధిలేదు వాటిని సుధారాణి నమ్మినట్లు కూడా కనపడటంలేదు

సుదా! మళ్లీ మీ రెప్పుడు హైదరాబాదు వెళ్లిపోతున్నారు?

రేపే మీరు – ?

నేనింకా నిశ్చయించుకోలేదు బహుశ పని అయితే నేను కూడా రేపే వెళతాను

సాయంత్రం డాన్స్ పిల్లలు వస్తారు ఈ కేంద్రం ఎలా నడుస్తున్నదో పరిక్షించాలి దానితో పాటు ప్రతిభ కొన్ని ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చారు అవి చూడాలి వీటితో ఇవ్వాళ రేపు బిజీగా వుంటాను మీరు ఎక్కడ – హో టల్‌లో దిగారా?

ఆఁ ఆఁ

అయితే వెళ్లి సామాను ఖాళీచేసి ఇక్కడకు తెచ్చేయండి ఇక్కడే వుండి రేపు ఇద్దరం కలిసే వెళ్లవచ్చు

మరి టిక్కెట్టు?

నేను అనుకోకుండా వచ్చాను అందుకని రిజర్వేషను జరగలేదు స్టార్టింగ్ పాయింట్ కాబట్టి ఒకవేళ దొరికితే దొరకవచ్చు రైల్వే అఫీసరు కూతురు ఒకామె ఇక్కడ డాన్సు నేర్చుకుంటున్నది వాళ్ల నాన్నకు ఫోన్‌చేస్తే మనిద్దరికి బెర్తులు దొరికే అవకాశం వుంది భవభూతి జేబులోనుండి డబ్బుతీసి ఇవ్వబోయాడు

ఇద్దరు లిండి – వుంచుకోండి అన్నది సుధారాణి

మరైతేనే వెళ్లివస్తాను అంటూ బవభూతి లేచాడు

అలాగే వెళ్లి మీ పని ముగించుకుని గది ఖాళీచేసి వచ్చేయండి ఇక్కడ డాన్సు పిల్లలు వచ్చే వేళయింది రాత్రి తొమ్మిది గంటలకంతా వెళ్లిపోతారు తొమ్మిది గంటలువరకు డాన్సు నడుస్తుంది. అప్పటికి టీచరు కూడా వెళ్లిపోతుంది అప్పుడు నేను భోజనం చేస్తాను మీకు అభ్యంతరం లేకపోతే ?


అలాగే నేను కూడా బోజనం వేళకు తిరిగి వస్తాను అని చెప్పి బవభూతి మాట్లాడకుండా బయటకు నడిచాడు తాను అనుకున్నదొకటి అయినదొకటి అయింది

కొండను తవ్వి ఎలుకను పట్టినట్లు అయింది

బవభూతి నీవు వొట్టి తెలివి తక్కువ వాడివిరా అనుకున్నాడు తనలోతానే బవభూతి

బాగా పొద్దుపోయేవరకూ లాల్‌బాగ్‌లో తిరిగాడు బవభూతి చాలాసేపు గ్లాసు హౌస్‌లో కూర్చున్నాడు దానికే స్ప్లిట్‌హౌస్ అనే స్థానికమైన పేరు కూడా వుంది సుప్రసిద్ధమైన రాజకీయమైన చీలికలు ఈ గ్లాస్ హౌస్‌లోనే జరిగాయి అందుకే దానికాపేరు!

(ఇంకా ఉంది)





స్వామివారి ఆలయ గోపురం 1667లో ఛత్రపతి శివాజీచే నిర్మించబడింది శివాజీ గోపురాన్ని కూడా చిత్రంలో చూడవచ్చు

శ్రీశైల మహాక్షేత్రం

భారతదేశంలోని శైవక్షేత్రాలలో అతి గొప్ప పుణ్యక్షేత్రం శ్రీశైల మహాక్షేత్రం ద్వాదశ జ్యోతిర్లింగములలో రెండవది అయిన శ్రీ మల్లికార్జున లింగానికి అష్టాదశ మహా శక్తులలో ఒకటియైన శ్రీ భ్రమరాంబాదేవికిని నిలయమైన ఈ మహాక్షేత్రపు గొప్పదనాన్ని వర్ణించటానికి వేయి తలలుగల ఆదిశేషునికైననూ వీలుకాదంటే అతిశయోక్తి లేదు

ఈ క్షేత్ర ప్రశస్తి భారతీయుల ఇతిహాసాలైన భారత రామాయణాలలోనే కాక పెక్కు పురాణాలలో కూడ ఉన్నట్లు గోచరిస్తుంది

చారిత్రక ప్రసిద్ధి

చారిత్రకంగా ఆలోచిస్తే శాలివాహన శకారంభానికి ముందు సిద్ధ నాగార్జునుడు శ్రీశైలంలో నివసించినట్లు తెలుస్తోంది ఆరవ శతాబ్దంలో కదంబ మయూర వర్మ శ్రీశైలాన్ని పరిపాలించినట్లు చెప్పబడుతోంది 7వ శతాబ్దిలో హుయాన్ త్సాంగ్ అనే చైనా యాత్రికుడు శ్రీశైలాన్ని తన గ్రంథంలో ప్రశంసించాడు

శ్రీ శంకరభగవత్పాదులు శివానంద సౌందర్య లహరులలో ఈ క్షేత్రాధినాథులను కీర్తించారు

స్వర్ణవేదులైన లతలు తీగలు, రాళ్ళు ఉన్న ఈ క్షేత్రంలో ఎందరో యోగులు సిద్ధులు రసవాదంతో బంగారు చేసి ఈ క్షేత్రాన్ని బంగారు తొడుగులతో అలంకరించారు (ఈ క్షేత్రానికి సంబంధించిన బంగారు తొడుగులు కొన్ని ఇప్పటికీ మద్రాసు మ్యూజియంలో గోచరిస్తాయి)

క్రీ.శ 12వ శతాబ్ది నాటి పాల్కురికి సోమనాథుని పండితారాధ్య చరిత్ర చూస్తే ఆ కాలంలో ఈ క్షేత్రం యావద్భారత దేశానికే చూడామణిలా ఉన్నట్లు తెలుస్తుంది

"సెనిగల బసవన్న" గా ప్రఖ్యాతి పొందిన ఆహో బ్రహ్మంగారి కాలజ్ఞానం ప్రకారం శ్రీశైలంలోని ఈ బసవన్న రంకె వేసినప్పుడు కలియుగం అంతమవుతుంది.



ఇక్కడ లభించిన శాసనాలను బట్టి 14వ శతాబ్దిలో కాకతీయ ప్రభువు ప్రతాపరుద్రుడు ఈ క్షేత్రాభివృద్ధికి ఎన్నో జాగిరు లిచ్చినట్లు తెలుస్తోంది

రెడ్డి రాజుల కాలంలో ఈ క్షేత్రం ఎంతో అభివృద్ధిని చవి చూసింది 14వ శతాబ్దిలోని రెడ్డి రాజగు రెడ్డి అన వేమారెడ్డి పాతాళగంగకు పోవు దారికి మెట్లు కట్టించాడు ఆయన తన తండ్రి అన్నయ్య రెడ్డి జ్ఞాపకార్థం ఆలయంలో వీర శిరోమంటపం నిర్మించాడు

విజయనగర రాజులలో రెండవ హరిహర రాయలు 1405లో ఆలయానికి దక్షిణ గోపురాన్ని నిర్మించాడు

15వ శతాబ్దిలో శ్రీ కృష్ణదేవరాయలు ఆలయ తూర్పు గోపురాన్ని నిర్మించి దాని కెదురుగా రథ వీధికి రెండు వైపుల సాలు మంటపాలను కట్టించాడు

1566లో విజయనగర సామ్రాజ్య పతనానంతరం శ్రీశైలం భాగ్యములడుగంటి బహుకాలము నగలు ముల్తానుల వశమయ్యాయి

ఈ క్షేత్రాభివృద్ధికి పాటుపడిన చివరి హిందూరాజు ఛత్రపతి శివాజీ ఈయన 1667లో ఆలయ జీర్ణోద్ధరణ కావించాడు

క్రీ.శ 1841లో బ్రిటిష్ వారిచే ఈ క్షేత్రాధిపత్యము పుష్పగిరి పీఠాధిపతుల కివ్వబడి 1929లో మేనేజిమెంటు బోర్డుకు అప్పగించబడింది 1947 సం.ములో దేవాదాయ ధర్మాదాయ శాఖ వారి ఆధీనంలోకి వచ్చిన తరువాత శ్రీశైల మహా క్షేత్రం శుక్ల పక్ష చంద్రునిలా దిన దినాభివృద్ధి చెంది పూర్వపు శోభను సంతరించుకొంటోంది

శ్రీగిరి శ్రీపర్వతము, శ్రీనగము శ్రీశైలము అనే పేర్లతో పిలువబడే ఈ మహా క్షేత్రం సముద్ర మట్టానికి దాదాపు 1500 అడుగుల ఎత్తున నున్న నల్లమల అరణ్య ప్రాంత పీఠ భూమి

శ్రీశైల పర్వతాలలో శ్రీశైల శిఖరం అనబడే అతి ఎత్తైన పర్వత శిఖరం సముద్ర మట్టానికి 2830 అడుగుల ఎత్తున ఉంది ఈ శిఖరం నుంచి శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ శిఖరాన్ని చూడటం ఆచారం ఈ శిఖరాన్ని చూస్తే పునర్జన్మ ఉండదు అంటారు

శ్రీ మల్లికార్జున, జ్యోతిర్లింగము భ్రామరి శక్తియైన శ్రీ భ్రమరాంబాదేవి ఇరువురును స్వయంభువులే

ఈ జ్యోతిర్లింగము ఎప్పుడు ఉద్భవించిందో ఎవ్వరికి తెలియదు కాని స్కాంద పురాణంలోని శ్రీశైల ఖండం ఈ శ్రీ పర్వతేశ్వరుడు యుగ యుగాల నుండియే ఇక్కడ ఉన్నట్లు పేర్కొంటోంది

కృతయుగంలో రాక్షస రాజైన హిరణ్య కశిపుడు ఈ క్షేత్రనాథుడైన శ్రీ మల్లికార్జునుని సేవించాడని ఒక పౌరాణిక గాథ ఈ క్షేత్రం అతని పూజా గృహం కాగా సుమారు 160 కి.మీ దూరాన గల అహోబిలం అతని సభా మంటపంగా ఉండేదట

త్రేతాయుగంలో శ్రీరామచంద్రుడు సీతా

సమేతుడై ఈ క్షేత్రాన్ని సందర్శించినట్లు గుర్తుగా వారిచే ప్రతిష్ఠించబడిన సహస్ర లింగాలు ఇక్కడున్నాయి ఇవికాక ద్వాపర యుగంలో పాండవులు వనవాసానికి వచ్చినప్పుడు ఈ క్షేత్రాన్ని సందర్శించి ఈ ప్రాంతంలో కొంతకాలము ఉన్నట్లు గోచరిస్తుంది అందుకు గుర్తుగా వారిచే ప్రతిష్ఠింపబడిన లింగాలు భీముని కొలను మొదలైనవి మనకు గోచరిస్తాయి

శ్రీ భ్రమరాంబాదేవియు ఎప్పుడు ఉద్భవించినదో తెలియదు గాని మన పురాణేతిహాసములు శ్రీ భ్రమరాంబాదేవి భ్రమర రూపమును (తుమ్మెద రూపమును) దరించి అరుణాసురుడనే రాక్షసుని హతమార్చి శ్రీశైలములో శ్రీ మల్లికార్జునుని సరసన చేరినట్లు చెప్పుచున్నది ఇందుకు గుర్తుగా ఇప్పటికిని భ్రమరాంబాదేవి గర్భాలయపు వెనుక గోడల నుండి తుమ్మెదల ఝుంకారము వినవచ్చును ఆకాశవాణి హైదరాబాదు విజయవాడలవారు దీనిని రికార్డు చేసిరి

యుగ యుగాలుగా ప్రసిద్ధి చెందిన ఈ క్షేత్రంలో పూర్వ యుగాలల్లో ఎందరు తపమాచరించి తరించారో తెలియదుగాని ఈ కలియుగమున శ్రీ శంకర భగవత్పాదుల వారు సిద్ధ నాగార్జునుడు ప్రభునాద సిద్ధుడు హేమారెడ్డి మల్లమ్మ అక్క మహాదేవి మొదలైన వారెందరో స్వామిని సేవించి కృతార్థులయ్యారనేది మాత్రం నిర్వివాదాంశం

సమ సమాజ స్థాపన

ఈ మల్లికార్జున స్వామి గర్భాలయంలోకి జాతి మత కుల లింగ వయో వివక్ష లేకుండా భక్తులైన వారందరూ ప్రవేశించి శ్రీ స్వామివారిని స్పృశించి అర్చకులు మంత్ర పఠనము కావించుచుండగా స్వయముగా అభిషేకార్చనాదులను సంతృప్తిగా జరుపుకొను అవకాశము కలదు దీనిని బట్టి మన మినాడు ప్రయత్నించుచున్న సమ సమాజ స్థాపన ఈ స్వామి వద్ద యుగ యుగాల నాడే స్థాపించబడినట్లు తెలుస్తోంది

శివాజికి ఖడ్గ ప్రదానం

17వ శతాబ్దిలో మహారాష్ట్ర చక్రవర్తి శివాజీ రణ రంగమున అపజయము పొంది శ్రీశైలమునకు వచ్చి శ్రీ భ్రమరాంబాదేవిని గూర్చి తపస్సు చేసి, ఆ దేవి అనుగ్రహమునకు పాత్రుడై, ఆ తల్లి ఆయనకు ప్రత్యక్షమై తన ఆశీస్సులతో ఖడ్గమును ప్రసాదించగా ఆ ఖడ్గముతో శత్రువులను జయించి తన జయ చిహ్నముగా ఆలయపు ఉత్తర గోపురాన్ని నిర్మించినట్లు చెప్పబడుతోంది

త్రిఫల వృక్షము

ఆలయ ప్రాంగణంలో కొన్ని వేల సంవత్సరాల నాటి త్రిఫల వృక్షం భక్తులకు ఆశ్చర్యాన్ని కల్గిస్తుంది మేడి, జువ్వి రావి చెట్లు ఒకటిగా పెనవేసుకొని ఉన్న ఈ త్రిపల వృక్షం క్రింద దాత్తాత్రేయ మహర్షి తపస్సు చేసినట్లు



భ్రమరాంబికాదేవి ఆలయంలో ఉన్న పంచలోహ నిర్మిత నటరాజ విగ్రహం

చెపుతారు సిద్ధ నాగార్జునుని వంటి ఎందరో మహానుబావుల తపస్సులకు ఆశ్రయమైన ఈ వృక్షాన్ని దత్తాత్రేయ వృక్షం అని కూడా ఎలుస్తారు

ముఖ్యమైన దృశ్యాలు

ప్రదాన ఆలయంలోని వివిధ దృశ్యాలేకాక బయలు వీరభద్రుడు ఆరామ వీరేశ్వరుడు, పంచ మఠములు, మల్లమ్మ కన్నీరు గంగాదర మంటపం నంది మంటపం సాక్షి గణపతి హాటకేశ్వరం పాలదార- పంచదారలు, శిఖరేశ్వరం, భీముని కొలను కైలాస ద్వారం, వంటి అనేకమైన దృశ్యాలు యాత్రికులను ఆకర్షిస్తాయి వీటిలో సాక్షి గణపతి హాటకేశ్వరం పాలదార- పంచదారలు శిఖరేశ్వరాలకు దేవస్థానం వారి బస్ సదుపాయం ఉంది అలాగే శ్రీశైలం హైడ్రో - ఎలక్ట్రిక్ ప్రాజెక్టు, డామ్ చూడడానికి పవిత్ర పాతాళగంగలో స్నానమాచరించి రావడానికి కూడా బస్సు సదుపాయాలున్నాయి

బస్సు సదుపాయాలు

దేవస్థానంవారు యాత్రికుల సౌకర్యార్థం శ్రీశైలం నుండి తిరుపతి మహానంది మంత్రాలయం వంటి పుణ్యక్షేత్రాలకే కాక గుంటూరు ఒంగోలు అనంతపురం చిత్రదుర్గ కర్నూలు, మార్కాపురం [illegible] కూడా బస్సులను నడుపుతున్నారు

వసతి సదుపాయాలు

యాత్రికుల వసతి కొరకు దేవస్థానం వారు 120 కాటేజీలను నిర్మించారు ఇవికాక ఎనిమిది సత్రాలలో 250 గదులు యాత్రికుల వసతి గృహాలు మూడు వున్నాయి

శ్రీశైలం సందర్శించే బీద యాత్రికుల సౌకర్యార్థం ఉచిత వసతి నిమిత్తం ప్రస్తుతం 600 మందికి సరిపోయే షెడ్లు నిర్మించబడి వున్నాయి ఇవికాక డార్మెటరీ టైపులో అన్ని వసతులతో సుమారు ఎనిమిది లక్షల వ్యయంతో నిర్మించడానికి తల పెట్టబడినది

కర్నూలు జిల్లా పరిషత్ వారి సహాయంతో కమ్యూనిటీ మరుగుదొడ్లు స్నాన శాలలు సుమారు

కళారాధకులకి కనువిందు విజయనగర సామ్రాజ్య కాలం నాటి కుడ్య శిల్పం ప్రాకారం గోడల వెలుపలి వైపున చిత్రించిన ఈ కుడ్య చిత్రాలని ఫోటోలో చూడవచ్చు



శ్రీశైల మహా క్షేత్రం

రెండు లక్షల 50 వెల రూపాయల ఖర్చుతో యిటీవల నిర్మింపబడ్డాయి

ఆలయాంతర్భాగంలో అదృశ్యంగా ప్రవహించే నీరు ఆలయ ముందు భాగంలో కోనేరుగా ఏర్పడిన చోట యాత్రికుల కోసం ఒక స్నాన ఘట్టాన్ని దేవస్థానం సుమారు లక్ష రూపాయల వ్యయంతో నిర్మించబోతోంది

దేవస్థానం యిటీవల తొమ్మిది లక్షల రూపాయల వ్యయంతో కళ్యాణ మంటపాన్ని నిర్మించింది

ప్రజలలో భక్తి భావాలను పెంపొందించటానికి భక్తులను ఆధ్యాత్మిక విమలుగా తీర్చి దిద్దటానికి శైవ శాక్తేయ దేవాలయాలను గూర్చి పూర్తిగా తెలియజేయటానికి హిందూ సంప్రదాయాలైన వైదిక పౌరాణిక స్మార్త సంప్రదాయాలను ప్రజలలో ప్రచారం చేయటానికి దేవస్థానం గత 20 సంవత్సరముల నుండి శ్రీశైల ప్రభ అను పేరుతో ఒక ఆధ్యాత్మిక మాస పత్రికను నిర్వహిస్తోంది

మరుగున పడుతున్న ఆగమ శాస్త్రాన్ని పునరుద్ధరం చేసే నిమిత్తం గత 2 సంవత్సరములుగా వీర శైవాగమ పాఠశాలను నిర్వహిస్తోంది ఇవికాక గురుకుల పాఠశాలను అంగ వికలుల పాఠశాలను నెలకొల్పాలని దేవస్థానం తలపెట్టింది

ఉచిత భోజన సదుపాయాలు

శ్రీశైలంలో వివిధ సేవా సంస్థలు కూడా యాత్రికులకు ఉచిత వసతి భోజన సదుపాయాలు కల్పిస్తున్నాయి విశేష మేమంటే ఏ యితర క్షేత్రంలోనూ లేని అన్నికులముల అన్న సత్రాలు ఈ క్షేత్రంలో విరివిగా గోచరిస్తాయి వివిధ సేవా సంస్థలు నిర్మించిన సత్రాలలో సుమారు 500కు పైగా వసతి గదులున్నాయి యాత్రికులకు ఈ సత్రాల సేవ ఎంతో చెప్పుకో దగినది దేవస్థానము వారే కాక మరికొన్ని అన్న సత్రాలు కూడా యాత్రికులకు ఉచిత భోజన వసతి కల్పిస్తున్నాయి

వైద్య సదుపాయాలు

దేవస్థానం యాత్రికుల కోసం ఉచిత వైద్యశాలను నిర్వహిస్తోంది క్లినికల్ లేబొరేటరీతో సహా 5 పడకలుగల ఈ వైద్య శాల యాత్రికులకే కాక స్థానికులకు కూడా ఉచిత వైద్య సదుపాయాన్ని కల్పిస్తోంది ఇదికాక ప్రభుత్వము వారి ఆయుర్వేద వైద్యశాల కూడా యాత్రికులకు సేవ చేస్తోంది

సుమారు 20 సంవత్సరాల నాటి నీటి సరఫరా పథకం ప్రకారం యిటీవల కాలంలో యాత్రికుల సంఖ్య పెరిగి నీరు చాలనందున దేవస్థానం వారిచే రూ 30 లక్షల వ్యయముతో భారీ నీటి సరఫరా పథకం వేయబడింది దీనివల్ల ఇకనుండి రోజూ రూ 5 లక్షల గ్యాలన్ల నీరు సరఫరా చేయటానికి వీలవుతుంది ప్రస్తుత నీటి సరఫరా ఒక లక్షా ఎనభై వేల గ్యాలన్లు మాత్రమే

ముఖ్యమైన ఉత్సవాలు

ఈ క్షేత్రంలో జరిగే ఉత్సవాలలో మహాశివరాత్రి ఉగాది దేవి నవరాత్రులు మకర సంక్రాంతి గణపతి నవరాత్రులు కార్తీక మాసోత్సవము- దీపోత్సవములు కోటి బిల్వార్చన- కోటి కుంకుమార్చనలు ప్రతి సోమవారం జరిగే నగర సంకీర్తన ముఖ్యమైనవి ఇవి కాక కార్తీక పూర్ణిమనాడు పవిత్ర పాతాళగంగలో శ్రీ స్వామివార్ల తెప్పోత్సవం జరపటానికి దేవస్థానం సంకల్పించింది

మహాశివరాత్రికి జరిగే లింగోద్భవకాల రుద్రాభిషేకాలు పాగాలంకరణ రథోత్సవము చాలా ముఖ్యమైనవి అలాగే ఉగాది రథోత్సవం కర్నాటక యాత్రికులను ఎంతో ఆకర్షిస్తుంది ఈ ఉత్సవాలలో సుమారు లక్ష మంది యాత్రికులు పాల్గొంటారు

భక్తులకు సదవకాశాలు

భక్తుల కోసం శాశ్వత కళ్యాణం శాశ్వత పూజా పథకాలే కాక మానవ సేవయే మాధవ సేవయని భావించే వారి కోసం దేవస్థానంవారు పెక్కు కార్యక్రమాలను తల పెట్టారు వాటిలో శాశ్వత అన్నదాన పథకం శాశ్వత కాలక్షేప పథకం కుటీర నిర్మాణ పథకం నూరు గదుల సత్ర నిర్మాణం ముఖ్యమైనవి

నూరు గదుల సత్రంలో క్రింది 48 గదులు అన్ని హంగులతో పూర్తికాగా పై గదులు నిర్మాణంలో ఉన్నాయి ఇందుకు దాతలు ఒక్కొక్క గదికి రూ 25 500 లు చెల్లించవలసి వుంటుంది

కుటీర నిర్మాణ పథకంలో నిర్మాణ వ్యయంలోని 2/3 వ వంతుమాత్రం భరిస్తే సరిపోతుంది

కర్నూలులో దేవస్థాన విచారణ కార్యాలయం ఒకటి ఉంది ఇక్కడ దేవస్థానమునకు సంబంధించిన అన్ని వివరాలతో సహా దేవస్థాన ప్రచురణలు ఫోటోలు మొదలైనవి కూడా లభ్యమవుతాయి


ఇదికాక బెంగుళూరు హైదరాబాదు గుంటూరు వంటి ముఖ్యమైన ప్రదేశాలలో కూడా విచారణ కార్యాలయాలను ప్రారంభించాలని దేవస్థానం తలపెట్టింది

—పోతిరెడ్డి నాగిరెడ్డి

కార్యనిర్వహణాధికారి

శ్రీభ్రమరాంబా మల్లికార్జునస్వామి

దేవస్థానము శ్రీశైలం




భ్రమరాంబికాదేవి ఆలయంలోని ప్రదక్షిణ మండపం స్తంభాలలో ఒక దానిపై చెక్కబడిన అమూల్యమైన శిల్పసంపద

పంచపాండవులు నిర్మించిన అయిదు దేవాలయాలు



Pledged to build a bright future for the people Peerless is ever marching forward...



Closely linked to people s lives

Growing confidence of people

The people s confidence in Peerless deepened further during 1984 New Business worth more than Rs 3 000 Crores (face value) was secured by Peerless Inspite of some odds and adversities Peerless achieved yet another landmark

Investments

Guided by its corporate philosophy to ensure absolute security to the Certificate holders funds Peerless invested a total sum of Rs 525 88 Crores upto 31st December 1984 in Govt Custody by way of Fixed Deposits with Nationalised/Scheduled Banks in G P Notes and in Units of Unit Trust of India which fully covers the Liabilities of Rs 460 35 Crores to its Certificate holders upto that date

Social obligations

To discharge social responsibilities Peerless made donations & contributions worth Rs 20 90 lakhs through well recognised charitable Institutions to provide educational facilities to promote sports and medical research and for various other social & philanthropic causes

Contribution to National Economy

With a view to participating in the process of the development of the National Economy during the Seventh Plan period in a comprehensive manner the Company has prosposed to open dialogues with the appropriate authorities for rendering assistance to the Central and State Government Industrial Undertakings in the priority sector against availability of suitable financial guarantees and reasonable return

Self-employment opportunities

Upto 31st December 1984 Peerless has generated self employment opportunities for more than 4 lakh persons This is unparalleled in the history of any other non banking savings company

Inspired by the lofty idealism of our departed Leader and trail blazer Late B K Roy Managing Director Peerless is steadfast in its mission for dedicated services and in its pledge to work for National Welfare Today a unique Company and its unique Team of field force and office staff face the future with renewed hope vigour and optimism

SUMMARY OF BALANCE SHEET AS AT 31 12 1984
(Rupees in Crores rounded off)

1983	LIABILITIES	1984	1983	ASSETS	1984
5 47	1 Paid-up Capital and Reserves	6 68	11 37	1 Fixed Assets	11 83
334 34	2 Secured Liabilities Social Welfare Scheme Fund (Liability to Public i e Certificate-holders under the scheme)	460 35	381 37	2 Investment in Govt Custody Investments in Govt Securities Unit Trust & Nationalised Banks	525 88
			6 04	3 Other Investments	9 02
			14 62	4 Cash & Bank Balances	21 09
101 03	3 Other Liabilities Current & Outstanding Liabilities and Provision	132 72	27 44	5 Other Current Assets	31 93
440 84	**Total**	**599 75**	**440 84**	**Total**	**599 75**

Total Investment in Govt Custody over Rs 600 Crores (July 1985)

Unquestionable Security

The contractual liabilities to Certificate holders as indicated by this Fund are fully covered by the Fixed Deposit Receipts of Nationalised Banks and Government Securities of equal amount since deposited with United Bank of India who exercises a lien on the same as per arrangement made by the Company to protect the interest of Certificate holders
These Fixed Deposit Receipts and Government Securities cannot be withdrawn by the Company save with the permission of the concerned Authorities and that too for payment to Certificate holders only As such the aforesaid liabilities are considered fully secured

Maturity & other claims paid over Rs 35 Crores (upto July 1985)


PRASA/PGF 151/85(A)

®
Estd 1932

India s largest non-banking savings company

The Peerless General Finance and Investment Co. Ltd.

Regd Office Peerless Bhawan 3 Esplanade East Calcutta 700 069



"శ్రీవారు"లో విజయశాంతి

సినిమా

—జి.వి.జి.

కమలాకర కామేశ్వరరావు దర్శకత్వంలో "శ్రీ దత్త దర్శనము"

"తొలి సంస్కృత చిత్రం "ఆది శంకరాచార్య" ద్వారా ఖ్యాతి నార్జించిన బెనర్జి, నాయికగా సుప్రసిద్ధ నాట్యరాణి జ్యోతిర్మయిని తెలుగు ప్రేక్షకులకు పరిచయం చేస్తున్నాం.... త్రిమూర్తులు ఒకే రూపంగా, స్వరూపంగా– అత్రి మహామునికి, మహాసాధ్వి అనసూయాదేవికి ఉద్భవించిన పరబ్రహ్మ స్వరూపుడైన శ్రీ దత్తాత్రేయుడి మహిమలను, లీలలను యోగీశ్వరులు శ్రీ గణపతి సచ్చిదానంద స్వామిజీ భక్తి పారవశ్యం కలిగించే రీతిలో రచించారు. స్వర్గీయ సముద్రాల జూనియర్ భావగర్భితమైన సంభాషణలను లిఖించారు."

అన్నారు కమలాకర కామేశ్వరరావు. ఈయన స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో కె. సి. తల్వార్ నిర్మించే శ్రీ దత్త సచ్చిదానంద ప్రొడక్షన్స్ "శ్రీ దత్త దర్శనము" చిత్రంలో శివకృష్ణ, రంగనాథ్, గుమ్మడి, ప్రభాకరరెడ్డి, రమణమూర్తి, చలపతిరావు, కె. ఆర్. విజయ, జయంతి, కాంచన, ప్రభ తదితర ముఖ్య భూమికలను పోషిస్తున్నారు. కె. వి. మహదేవన్ స్వరకల్పనలో వేటూరి గీతాలు రాశారు. కె. ఎస్. ప్రసాద్ ఛాయ, బి. నాగరాజు శిల్పం, బి. హెచ్. విజయారావు సహదర్శకత్వం, పసుమర్తి కృష్ణమూర్తి– శేషు నృత్యాలు, టి. వి. నరసింహారావు సహకార దర్శకత్వం, శ్రీనివాసరావు సాంకేతిక సహకారంతో నిర్మాణ సారధ్యం వహించే వల్లభనేని లక్ష్మీదాసు "ఆగస్ట్ 19 నుండి ఏకబిగిన ఒకే షెడ్యూల్లో షూటింగ్ పూర్తవుతుంది," అని తెలియజేశారు.



ఎవ్వరా అడ్డం నిలబడింది కూర్చో !

"శ్రీవారు"లో వియ్యాలవారు

చలపతిరావు (ప్రభాకరరెడ్డి) ఇంట్లోకి వినయంగా "నమస్కారమండి!" అంటూ ప్రవేశించాడు గంగా-

ధరం.(గొల్లపూడి) "మీరా!" అన్నారు చలపతిరావు.

"నేనేనండి. లాయర్ గంగాధర్రాన్ని. మీకు క్రిమినల్ లాయర్‌గానే తెలుసు. ఇప్పుడు ఆడపిల్లల తండ్రిగా వచ్చాను. నీతిని కోర్టులో నిలదీయడం జీవితమంతా అలవాటయి పోయిన నేను నీతికి నిలబడే మనిషిగా ఈ ఇంటిని ప్రేమించాను. మా అమ్మాయి మీ అబ్బాయిని ప్రేమించింది. ఆ తర్వాత మీ దయ..."

"ఎంత మాట! పెద్దవారు కోరి ఇంటికి వచ్చారు. అసలిదంతా నాకు తెలియదు. మా వాడెప్పుడూ నాతో మాట వరసకైనా అనలేదే!"

"ఈ కాలం కుర్రాళ్ళు చెప్పరండి. మొన్న ట్రాఫిక్ కేసుకి జరిమానా మీరు కట్టారు. కాని, కారణం మా అమ్మాయిదేనండి."

"అలాగా!...నేను బొత్తిగా పాతకాలం మనిషిని."

"నేను కూడా మరీ కొత్త కాలం మనిషిని కాదులెండి. పాతని అభిమానించే వాడిని. ఈ పెళ్ళికి మీరు అంగీకరిస్తే, నా కూతురు ఓ గుడిలో ఉన్నట్లు భావిస్తాను."

"అలాగే....కాని, ఓ షరతు. నేను పైసా కట్నం పుచ్చుకోను."


"నాదీ ఓ షరతండీ. పెళ్ళి ఘనంగా జరిపిస్తాను...తిర్పు ఇచ్చేశారు. వాగ్దానం ఇచ్చుకోడానికి రూల్సు ఒప్పుకోవు. వస్తానండి. మంచిరోజు చూసి ఏకంగా లగ్న పత్రిక రాయించుకుందాం. వస్తానండి."



"ఛూ మంత్రకాళి" కేడి చిత్రంలో సిల్క్‌స్మిత

గొల్లపూడి మారుతీరావు చాలా కాలం తర్వాత రచన సాగించిన శ్రీ రాఘవేంద్ర సినీ క్రియేషన్స్ "శ్రీవారు" చిత్రాన్ని వి. భాస్కరరావు కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో అనం గోపాలకృష్ణారెడ్డి, కంటేపి సత్యనారాయణ నిర్మించారు. సమర్పణ : కె. ఎ. ఎ. సత్యనారాయణ. సెప్టెంబర్ విడుదల.

"కాష్మోరా"తో జయచిత్ర



డాక్టర్ ఆరుద్ర షష్టిపూర్తి మహోత్సవం

"ఏమిటి చెప్పడం, ఎలా చెప్పడం
అనేవి రెండూ రెండు చక్రాలు.
ఈ రెండూ సమంగా ఒప్పడం, బండిని తిప్పడం
అనేవే కవితా సాఫల్యతత్త్వాలు.
ఈ రెండిటిలో ఏ ఒకటీ కాదు మిన్న.
ఈ రెండిటిలో ఏది లేకపోయినా బండి సున్నా."

అదే ఆరుద్ర ముద్ర. అదే ఆయన ప్రత్యేక ప్రతిభ.

కూనలమ్మ పదాలైనా, కోకిలమ్మ పాటలైనా, "త్వమేవాహం, సినీవాలి" లాంటి కావ్యాలైనా, ఆఖరికి అపరాధ పరిశోధక రచనలైనా— మస్తిష్కాలను మత్తెక్కించే, గుండెలను పిండే పద గుంఫన ఈయన సొత్తు.

ఇంద్రజాలికుడవడం వల్లనేమో— ఈయన అక్షర మాంత్రికుడు. భావతాంత్రికుడు. పదాల హిప్నటిస్టు.

చిత్రలేఖకుడవడం వల్లనేమో కవిత్వంలో చిత్రాలను, చిత్రాలలో కవిత్వాన్ని రూపు కట్టించగలడు.

వైమానిక దళంలో పని చేసినందువల్లేమో— ఎంత ఆకాశ పథాన విహరించే భావాన్నయినా భూమికి దింపి, నగ్నంగా— నిజంగా ఉంచుతుంది ఈయన కవిత్వం.

సినిమా గీతాలకు సాహిత్య విలువ తెచ్చి పెట్టిన



గౌరవంలో ఆరుద్రకూ భాగం ఉంది.

సాహితీ రంగంలో శాశ్వత కీర్తిని నిల్పుకోగల సాహిత్య సంపదను భావి తరానికి "సమగ్ర ఆంధ్ర సాహిత్య చరిత్ర" రూపంలో సేకరించిన ఆర్ద్రతకు మారుపేరైన ఆరుద్రకు దాదాపు నాలుగు దశాబ్దాలుగా ఆయన కార్యక్షేత్రమైన మద్రాసులో షష్టిపూర్తి మహోత్సవం ఇటీవల వైభవోపేతంగా జరగడం తెలుగు సాహిత్యానికే నీరాజనం అనడంలో ఎలాంటి అత్యుక్తి లేదు.

తొలి షెడ్యూల్ పూర్తయిన ఎ. వి. ఎం. వారి శోభన్‌బాబు, రాధికల "బంధం"

"శోభన్‌బాబు చాలా కాన్‌ట్రాస్ట్ ఉన్న రెండు పాత్రలు అమోఘంగా పోషిస్తున్నారు. ఆగస్టు 27 నుంచి సెప్టెంబర్ 20 వరకు ఫస్ట్ షెడ్యూల్ పూర్తి చేశాం," అన్నారు రాజాచంద్ర. ఈయన స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో ఎ. వి. ఎం. కుమరన్, కె. షణ్ముగం నిర్మించే "బంధం"లో శోభన్‌బాబు, రాధిక, సత్యనారాయణ, నూతన్ ప్రసాద్, ప్రసాద్‌బాబు, సుదర్శన్, రమాప్రభ, కె. విజయ, బేబీ శాలిని పాత్రధారులు. పూసల మాటలు, వేటూరి పాటలు, చక్రవర్తి సంగీతం, డి. డి. ప్రసాద్ ఛాయ, తార నృత్యాలు, కృష్ణ కుమార్ సహదర్శకత్వం, రాజగోపాల్ కూర్పు నిర్వహిస్తున్నారు. అక్టోబర్ 16 నుంచి 31 వరకు జరిగే మూడవ షెడ్యూల్‌తో షూటింగ్ ముగుస్తుంది.

కృష్ణంరాజు వితరణ

ఎన్ని చిత్రాల్లో కాదు, ఎన్ని చక్కని చిత్రాల్లో నటించడమన్నదే ఆశయంగా గల అరువుర




"ధైర్యవంతుడు"లో విజయశాంతి, చిరంజీవి

అడుగుల కృష్ణంరాజు డబ్బును అందంగా ఖర్చు పెడతారని ప్రతీతి. ఆయన గొప్ప సంస్కారానికి తగ్గట్టు పలు ప్రజాహిత, సంఘ ప్రయోజన కార్యక్రమాలకు ఆర్థిక సాయం చేస్తున్న విషయం సర్వవిదితమే. ధనాభావం వల్ల ఆరుద్ర సృష్టి "సమగ్ర ఆంధ్ర సాహిత్య చరిత్ర" చివరి నాలుగు సంపుటాలు అముద్రితంగా ఉండిపోయాయన్న విషయం ఈయనకు ఎంతో బాధ కలిగించింది. డాక్టర్ పద్మా సుబ్రహ్మణ్యం నృత్య ప్రదర్శనతో వసూలయ్యే మొత్తంకాక ఆ నాలుగు సంపుటాల ప్రచురణకు అవసరమయ్యే మొత్తాన్నంతా తాను భరిస్తానని ఆరుద్ర షష్టిపూర్తి మహోత్సవ సందర్భంలో కరఘోష మధ్య ప్రకటించారు.

సగంపైగా పూర్తయిన

ఎ.వి.ఎం. ప్రొడక్షన్స్ "నాగదేవత"

"నవంబర్‌లో మొత్తం షూటింగ్ పూర్తవుతుంది ఒక కుక్క, ఒక పాము ప్రేక్షకులను చకితుల్ని చేస్తాయి," అన్నారు రామనారాయణ్. ఈయన తమిళంలో యాభై చిత్రాలకు పైగా ప్రతిభావంతంగా దర్శకత్వం నెరిపారు. ఇప్పుడీయన దర్శకత్వం వహించే ఎ. వి. ఎం. ప్రొడక్షన్స్ "నాగదేవత" చిత్రంలో అర్జున్, రంగనాథ్, హరిబాబు, విజయశాంతి, రజని, సునీత, బేబి ప్రియ పాల్గొంటున్నారు. ఆకెళ్ళ సంభాషణలు, చక్రవర్తి సంగీతం, ఎస్. కె. విశ్వనాథ్ ఛాయ. గౌతమ్ కూర్పుతో ఎ. వి. ఎం. కుమరన్, షణ్ముగం నిర్మాతలు.



సింహాసనం"లో ఒకదృశ్యం

కె. ఎస్. ఆర్. దాస్ దర్శకత్వంలో

పి. ఎస్. ఆర్. పిక్చర్స్ "కుట్ర"

క్రయిమ్, యాక్షన్, సస్పెన్స్, థ్రిల్లర్స్‌లో గారంటి డైరక్టరనిపించుకున్న కె. ఎస్. ఆర్. దాస్ మరోసారి తన తడాఖా చూపించబోతున్నారు పింజల నాగేశ్వరరావు నిర్మించే ఏడవ చిత్రంలో. "యాక్షన్‌తో పాటు హృదయాల్ని కదిలించి వేసె సెంటిమెంట్ ఉన్న కథను ఛీశెట్టి లక్ష్మణరావు ఇచ్చారు. సత్యం మ్యూజిక్ డైరెక్షన్‌లో రాజశ్రీ సాంగ్స్ రికార్డ్ చేశాం. విజయదశమి నాడు – అక్టోబర్ 23న షూటింగ్ మొదలవుతుంది. ఈ షెడ్యూల్ నవంబర్ 15తో



బానుప్రియ బంగారుచిలక లో

సినిమా

ముగుస్తుంది ఆ తర్వాత డిసెంబర్ 1 నుంచి 10 వరకు జరిగే షెడ్యూల్‌తో షూటింగ్ పూర్తవుతుంది అన్నారు దాస్ ఈ చిత్రంలో అర్జున్ సుధాకర్ సుదర్శన్ త్యాగరాజు బాలాజీ పూర్ణిమ మహాలక్ష్మి స్మిత, అనూరాధ ఆదిగాగల వారు పాల్గొంటారు సాయినాద్ మాటల రచయిత / మధు ఛాయాగ్రాహకుడు ఎన్ వెంకటేశ్వరరావు నిర్వాహకుడు

పద్మనాభం దర్శకత్వంలో


లంకా దహనం

శ్రీ రాముని వద్ద నుంచి హనుమంతుడు ముద్రిక తీసుకుని లంకా ప్రవేశం చేయడంతో చిత్రకథ మొదలవుతుంది అన్నారు ప్రముఖ హాస్యనటుడు పద్మనాభం ఈయన స్క్రీన్‌ప్లే దర్శకత్వం సమర్పణలో బి మురళి నిర్మించే రేఖా అండ్ మురళి ప్రొడక్షన్స్ వారి పౌరాణిక చిత్రంలో శ్రీరాముడుగా చక్రపాణి రావణాసురుడుగా సత్యనారాయణ హనుమంతుడుగా పెమ్మసాని రామకృష్ణ వికటాసురుడుగా పద్మనాభం నటిస్తారు వడ్డాది రచన ఘంటసాల విజయకుమార్ సంగీతం జె సత్యనారాయణ ఛాయ అనంతరామ్ శిల్పం వేణుగోపాల్ నృత్యాలు సురేంద్రనాద రెడ్డి కూర్పు ఎన్ వి రాజకుమార్ ప్రొడక్షన్ నిర్వహిస్తారు


అక్టోబర్ మొదటి వారంలో

ఇల్లాలికో పరీక్ష

సర్వారాయుడు ఎంత గొప్పవాడో అంత సహృదయుడు ఓ సంఘటన మూలంగా పోలీస్ డిపార్ట్‌మెంట్ అంటేనే అసహ్యించుకునే ఆయనకు ఫారెన్ వెళ్ళొచ్చిన కొడుకే పోలీస్ ఆఫీసర్ కావడంతో ఎదగింపు కలుగుతుంది తండ్రీ కొడుకుల మధ్య మనస్పర్థల్ని చక్కబెట్టడం సర్వారాయుడి ఇల్లాలికి ఓ పరీక్షగా తయారవుతుంది తండ్రి కొడుకులుగా మోహన్‌బాబు తల్లిగా శారద నాయికగా బానుప్రియ సూపర్‌గా నటించారు అన్నారు తాతినేని ప్రసాద్ ఈయన స్క్రీన్‌ప్లే దర్శకత్వంలో కె వెంకట్రామ రాజు సమర్పించే ఎ ఆర్ ఆర్ ఎక్చర్స్ ఇల్లాలికో పరీక్ష చిత్రంలో సత్యనారాయణ త్యాగరాజు సారథి స హెచ్ కృష్ణమూర్తి గరగ పద్మరాజు అనూరాధ ఇతర నటవర్గం మోదుకూరి కథకు గణేశ్ పాత్రో సంభాషణల కర్త రాజ్- కోటి స్వరకల్పనలో వేటూరి గీతాలు రాశారు విలిన్ దాస్ ఛాయ కె రామలింగేశ్వరరావు శిల్పం, గూనా సహ దర్శకత్వం, నాయని మహేశ్వరరావు కూర్పు, బి. నాగేశ్వరరావు సహకార దర్శకత్వం, వాసు ప్రొడక్షన్, కె. వెంకట్రాయుడు నిర్వహణతో కె ధ్రువకుమార్ ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ కె ఎల్ ఎన్ ఎన్ రామచంద్రరాజు నిర్మాత



టి. వి. స్టార్ రజని (ప్రియటెండూల్కర్)



"**నే**నో విషయం **చెప్తే** మీరు నమ్మలేరు నేనసలు మీటింగ్‌లలో మాట్లాడలేను తెలుసాండీ? నాకు కొన్ని మరాఠీ, గుజరాతీ చిత్రాలలో నటించినందుకు అవార్డులొచ్చాయి వాటిని **పుచ్చుకుంటూ మైక్ ముందు 'థాంక్యూ' అనడం తప్ప మరో మాట నా గొంతులోంచి పెకల్లేదు!**

ఇలా అన్న వనిత దూరదర్శన్‌లో 'నిప్పురవ్వ' **ప్రియటెండూల్కర్ ప్రతి వారం** రజని సీరియల్ ద్వారా ఆ సేతు హిమాచల పర్యంతం అందరినీ ఆకట్టుకున్న ప్రియ ముఖ్యంగా మధ్యతరగతి



కుటుంబీకులకు అతి ప్రియమైన ప్రియ కాని, ఈమె 'రజని గానే అందరికీ తెలుసు

గాస్ సిలిండర్ల పంపకంలో అవకతవకలకు గర్జిస్తుంది రజని టాక్సీవాళ్ళ ఆగడాలకు అనకట్ట వేస్తుంది ఎల్ కె జి లో సీట్ కోసం డొనేషన్‌లు, బిల్డింగ్ ఫండ్ డొనేషన్‌లు వగైరాలు వసూలు చేయడం అక్రమమంటూ ఎందరికో కళ్ళు తెరిపిస్తుంది రజని

ఈమె తండ్రి ప్రముఖ నాటకకర్త విజయ్ టెండూల్కర్ ఈమె స్టేజ్ మీద నటించింది సినిమాలలో నటించింది చక్కని కథకురాలుగా బహుమతులందుకుంది చిత్రకారిణిగా ప్రశంస లందుకుంది మా నాన్న టేబుల్ ముందు కూర్చుని అదే పనిగా కాగితాల మీద కాగితాలు రాసుకు పోవడం చిన్నప్పట్నుంచీ చూస్తున్నాను


ఆయన రాసే ప్రయోజనాత్మక నాటకాలను ప్రశంసించడానికి ఎందరో పనికట్టుకుని మా ఇంటికి వచ్చేవారు దాంతో ఉత్తేజితురాల్నయ్యేదాన్ని మా నాన్న నిజంగా జీనియస్ అసలు ఇంకో వందేళ్ళ తర్వాత పుట్టవలసిన నాటకకర్త. ఆయనకు మేం ముగ్గురం కూతుళ్ళం. ఆయన మాకు విద్యాబుద్ధులు నేర్పించాక 'ఇక ఎవ్వరి మీదాఆధారపడకుండా మీ కాళ్ళ మీద మీరు నిలుచోండి', అన్నారు. నేను ప్రింటింగ్ ప్రెస్‌లో పనిచేశాను.కొంతకాలం పాటు ఓ హోటల్లో రిసెప్షనిస్ట్‌గా ఉన్నాను. ఆ తర్వాత 'ఎర్ ఇండియా' లో ఎర్‌హోస్టెస్‌గా చేరాను. 'గొంధాలత్ గొంధాల్' అనే మరాఠీ హాస్య చిత్రంలో చక్కని పాత్ర లభించేసరికి ఎర్‌హోస్టెస్ పనికి స్వస్తి చెప్పేశాను. 13 మరాఠీ, 3 గుజరాతీ చిత్రాల్లో నటించాను. నేను నటించిన తొలి హిందీ చిత్రం శ్యామ్ బెనగల్‌గారి 'అంకుర్'. ఇప్పుడు ఎన్నో హిందీ చిత్రాల్లో నటిస్తున్నాను. 'నసూర్' అనే చిత్రంలో రోగులకు సేవ చేయడానికే జీవితాన్ని అంకితం చేసిన లేడీ డాక్టర్‌గా నటిస్తున్నాను. ఇది చాలా గొప్ప పాత్ర. అమాయకపు రోగులను దోచుకునే వైద్య వృత్తిలోని వారి మీద ధ్వజమెత్తుతుంది ఈ లేడీ డాక్టర్ 'ఆనోఖీ రాత్' అనే చిత్రం కొందరు స్వార్థపరులు పురిగొల్పే 'బంద్'ల వల్ల సామాన్య ప్రజానీకం ఎలా ఇక్కట్లపాలయ్యేది తెలియజేస్తుంది అలాగే వరకట్న సమస్య మీద తయారయ్యే మరో చిత్రంలో క్లిష్టమైన పాత్రను వేస్తున్నాను నట జీవితం సార్థకమవడానికి ఇలాంటి పాత్రలే ధరించాలని నా మతం ఇన్ని చిత్రాల్లో నటించినా నేనింకా కారు కొనుక్కోలేదు సుమండీ టాక్సీ వాళ్ళు నన్ను చూస్తే చాలు చుర చుర చూస్తూ టాక్సీ ఆపకుండా వెళ్ళిపోతారు అసలు అవినీతిపరులకు పక్కలో బల్లెం రజని నేను కాదుగా? అంటుంది ప్రియ నవ్వుతూ

—(జి ఏ జి)

సినిమా

అక్టోబర్‌లో వసుధ అందించే "పగటి దొంగ"

ఓ మహిళ దర్శకత్వం వహించిన ఆద్యంతం ఉత్కంఠ కలిగించే అపరాధ పరిశోధక చిత్రం పగటి దొంగ నూతన చలన చిత్ర పంపిణీ సంస్థ వసుధ నిర్మించిన ఈ తొలిచిత్ర నిర్మాణం పూర్తిగా కొడైకెనాల్‌లో జరిగింది హీరో హరిప్రసాద్ సమర్పించే ఈ చిత్రానికి ఈయన సతీమణి ఎ జయ అత్యద్భుతంగా దర్శకత్వం నెఱపారు దీని మాతృక విళాంగు మీన్ తమిళ చిత్రానికి తమిళనాడులో విశేషమైన ప్రచారం లభించింది హరిప్రసాద్‌తో పాటు పూర్ణిమ సులక్షణ అనూరాధ రాజేష్ ఆదిగాగల వారు పాల్గొన్నారు గోపి మాటలు, సాహితి పాటలు ప్రభాకర్ ఛాయ శ్యామ్ సంగీతంతో ఎ జయ కథ, స్క్రీన్‌ప్లే దర్శకత్వ బాధ్యతలు వహించిన ఈ విశిష్టమైన చిత్రానికి నాటగత ప్రసాద్ నిర్మాత



"ఉదయం"లో రజని

భయానక చిత్రం "చేతబడి"

అసలు క్షుద్రశక్తులనేవి ఉన్నాయా? చేతబడులను కొందరు ఎందుకు నమ్ముతున్నారు?ఈ విషయమై మన రాష్ట్రంలోని కొన్ని మారుమూల గ్రామాలకు ఒరిస్సా ప్రాంతానికి వెళ్ళి పరిశోధనలు చేసి కొన్ని సంఘటనల ఆధారంగా ఎస్ ఎల్ వి రాజ్ కథ సమకూర్చారు నవంబర్‌లో పాటలు రికార్డ్ చేసి, డిసెంబర్ 15న షూటింగ్ మొదలెడతాం, అన్నారు శివనాగరాజా ఫిలిమ్స్ అధినేత ఎస్ ఎస్ ఆర్ ఆంజనేయులు ఈయన నిర్మించే చేతబడి చిత్రంలో మాధవి శరత్‌బాబు విక్రమ్ ఆదిగాగలవారు పాల్గొంటారు విద్య- రత్నం సంభాషణలు రాస్తున్నారు సత్యం సంగీతం కె ఎస్ మణి ఛాయతో ప్రముఖ కన్నడ డైరెక్టర్ మణిమురుగన్ దర్శకత్వం వహిస్తారు □

మెరుపు

భమిడిపాటి భాస్కర రామారావు

ప్యూన్ అప్పల కొండ హడావిడిగా అడుగుపెట్టాడు సెక్షన్‌లోకి అతడి చేతిలో పెద్ద దొంతిగా కవర్లున్నాయి సీటు సీటు దగ్గరా ఆగి ఒక్కొక్క కవరు చొప్పున యిస్తున్నాడు అప్పల కొండ హడావిడి చూశాడు శర్మ శర్మ కూడా ఆ సెక్షన్‌లో ఓ గుమాస్తా ఆపీసరు మహాశయుల పుత్రరత్నం తాలూకు పుట్టిన రోజు పిలుపు కాదుకదా అని మనస్సులో గతుక్కుమన్నాడు బడుగు గుమాస్తా శర్మ పుట్టినరోజు పార్టీ అయితే తప్పక ఏవో ఒక ప్రజంటేషన్ పట్టుకువెళ్లాలి అదే ఆపీసరుగారింట నయితే వేరే చెప్పాలా' అసలే అది నెలలో ఆఖరువారం చేబదులు యివ్వగల చేవ ఎవరికి మాత్రం ఉంటుంది శర్మ ఆలోచనలు ఓ కొలిక్కి రాలేదు

ఈలోగా అప్పలకొండ శర్మ టేబుల్ ముందుకు వచ్చాడు బెరుకు బెరుకుగానే అప్పలకొండ అందిస్తున్న కవరందుకుంటూ ఏమిటోయ్ అప్పలకొండా హడావిడి? అని అడిగాడు నవ్వలేక నవ్వుతూ


కవరు చూచుకోండి సార్! మీకే తెలుస్తుంది స్వయిలుగా అంటూ వచ్చినంత హడావిడిగానూ మరో టేబుల్ వైపు ఉరికాడు అప్పలకొండ

ఓరి వీడి స్వయిలు బంగారంగాను' అని మనసులో అనుకున్నాడు శర్మ కవరు తెరిచాడు శర్మ

కవరులో పసుపు పచ్చరంగు కాగితం వుంది అది ఆపీసు స్టేషనరీ ఖాతతు డూప్లికేటింగు పేపరు అది ఓ ఆహ్వాన పత్రిక ఇంగ్లీషులో సైక్లో స్టయిల్ చేయబడి ఉంది

విషయం చదివాడు అదే ఆఫీసులో మరో సెక్షన్‌లో పని చేస్తున్న శాస్త్రి అనే వ్యక్తికి సన్మానం అని ఉంది ఆ ఆహ్వాన పత్రికలో ఆదే రోజు సాయంత్రం అయిదుంపావుకు కాన్ఫరెన్స్ హాల్లో టీ పార్టీ యూనియన్ సెక్రటరి పేర ఉంది ఆహ్వానం

ఆ ఆహ్వానమూ, విషయం ఏమిటో పూర్తిగా తెలియని అసమగ్ర ఆహ్వాన పత్రికా కొంత గందర





గోళానికి కారణమైనా తానూహించిన ప్రమాదం కానందుకు తేలికగా నిట్టూర్చాడు శర్మ

ఇంతలో అప్పలకొండ తిరిగి వస్తూ కనిపించాడు మనసులో కుతూహలం ఆపులేక, అప్పలకొండా మాట ఇంతకూ శాస్త్రిగారికి ఎందుకు సన్మానం చేస్తున్నట్టు? అని అడిగాడు శర్మ

అడిగిన దానికి సూటిగా జవాబు చెప్పడం అప్పలకొండకు ఎప్పుడూ అలవాటు లేదు ఆ సంగతి శర్మకు చాలాసార్లు అనుభవం అయింది అయినా అడిగాడు

తినబోతూ రుచి అడగడం ఎందుకుసార్! అని వెళ్ళిపోయాడు అప్పలకొండ

ఓరి వీడి స్టయిలు బంగారంగాను మరోసారి మనసులో అనుకోకుండా ఉండలేక పోయాడు శర్మ

ఎదైనా ఓ విషయం బుర్రలో దూరిందంటే అది పురుగులా దొలుస్తూనే ఉంటుంది అది తేలేదాకా నిద్రపట్టదు శర్మకు అప్పలకొండ తెలిసి కూడా చెప్పలేదు సెక్షన్‌లో మిగతా వాళ్ళ ముఖాలు కూడా తనలాగే ఉన్నట్టు గ్రహించాడు శర్మ విషయం తేలితే కాని ఫయిలు ముందుకు కదలదు ఫయిలు ఆరోజు పూర్తి చెయ్యకపోతే ఆఫీసరు అగ్గిరాముడవుతాడు ఎలాగ? చివరకు శాస్త్రినే అడిగి తెలుసుకోవాలన్న నిశ్చయానికి వచ్చాడు

ఇంతలో లంచ్ బ్రేక్‌కు వేళయింది ఎలా ఉన్న ఫయిలు నలాగే కట్టకట్టి శాస్త్రి సెక్షన్‌కు చేరుకున్నాడు శర్మ

శాస్త్రి సీటులో లేదు

ఎంక్వయిరి చెయ్యగా శాస్త్రి కేంటీన్‌కు వెళ్ళినట్టు తేలింది

ఆఘ మేఘాలమీద కేంటిన్‌కు చేరుకున్నాడు శర్మ అక్కడా నిరాశే ఎదురయింది సాయంత్రం పార్టీకి కావలసిన అయిటమ్స్ పురమాయించి శాస్త్రి యూనియన్ సెక్రటరి అంతకు కొద్ది క్షణాలకు ముందే వెళ్ళిపోయినట్టు తెలిసింది ఓ టీ త్రాగి వెనుదిరిగాడు శర్మ

పరద్యానంగా నడుస్తున్న శర్మకు శాస్త్రి కంఠం వినబడింది సడన్‌బ్రేకు, వేసిన బస్సులా నిలబడిపోయాడు శర్మ అప్పటి కతడు సరిగ్గా కాన్ఫరెన్స్ హాలు ముందు ఉన్నాడు శాస్త్రి, యూనియన్ సెక్రటరి కలిసి లోపల స్వీపరుచేత బల్లలూ కుర్చీలు క్రిందపరచి ఉన్న కార్పెట్టు తుడిపిస్తూ కనిపించారు

తనూ లోపల కడుగుపెట్టాడు శర్మ ఆపీసు అటెండర్లలో ఒకడైన అప్పారావు మైకు ఏర్పాటు చూస్తున్నాడు లోపలకు వచ్చిన శర్మవైపు పలకరింపుగా చూచి చిరునవ్వు నవ్వాడు శాస్త్రి

శర్మ శాస్త్రివైపు నడిచి, ఏమిటి శాస్త్రిగారూ విశేషం? అని అడిగాడు

మీకు యిన్విటేషన్ అందిందా లేదా? సీరియస్‌గా అడిగాడు శాస్త్రి

అందింది మహానుబావా! అందుకే ఈ ఉత్సుకత అన్నాడు శర్మ

శాస్త్రి అందుకేమి బదులివ్వలేదు ఓ చిరునవ్వు మాత్రం అలవోకగా విసిరాడు

ఇంతకు విశేష ఏమిటో మాత్రం చెప్పారు కాదు మళ్ళీ అడిగాడు శర్మ

శాస్త్రి అదోలా చూచాడు శర్మ వైపు

మితిమీరిన తన కుతూహలం శాస్త్రిలో తన పట్ల చులకనభావం కలిగించిందా అనుకున్నాడు శర్మ శాస్త్రి చూపు చూచి మనసుకు కాస్త కష్టమనిపించింది శాసిపోజు చూచాక అయినా తన మనోబావాలు బయటకు వ్యక్తం కాకుండా నిగ్రహించుకున్నాడు శర్మ

బాగానే ఉంది శాస్త్రిగారూ! ఇంతకు విశేషం మాత్రం చెప్పరన్నమాట దెబ్బతిన్న ముఖాన నవ్వు పులుముకుని అడిగాడు శర్మ

శాస్త్రి చటుక్కున కుడి మణికట్టుకు కట్టుకున్న తన వాచికేసి చూచాడు తరువాత శర్మ వైపు తిరిగి, శర్మగారూ! యిప్పుడు టయిమెంతయింది? అని అడిగాడు

శర్మతన ఎడమ మణికట్టుకున్న వాచీ వైపు చూడబోయాడు శాస్త్రి అందుకవకాశం యివ్వకుండా తనే అందుకుని, రెండయిందో అన్నాడు

శర్మ శాస్త్రివైపు అయోమయంగా చూడసాగాడు

శాస్త్రి తిరిగి అందుకున్నాడు చూడండి శర్మగారూ! మరో మూడుంపావు గంటలు ఆగలేరా? అని, శర్మగారూ! కొన్నిటిని చివరి నిముషంవరకూ ఆగిచూడాలి అప్పుడు మాత్రమే అందులో ఉండే 'థ్రిల్లు' మన అనుభవానికి వస్తుంది ఏమంటారు? అంటూ ముఖ, కర, చరణాది

అవయవాలతో చిన్నసైజు డ్రిల్లు చేశాడు శాస్త్రి కాస్త దర్పంకూడా ధ్వనించింది అతడి స్వరంలో

ఓరి నీ థ్రిల్లుతో డ్రిల్లుమండా!' అని మనసులో అనుకుని వెనుదిరిగాడు శర్మ పార్టీ వేళదాకా ఫయిలుతో కుస్తీ పట్టాడు

ఆఫీసు గడియారం అయిదు కొట్టింది మెల్లగా కాన్ఫరెన్స్ హాలుకు చేరుకున్నాడు శర్మ హాలులో వేదిక వేదికమీద నీటుగా సర్దిన టేబులు టేబులుమీద ఫ్లవరు వాజులు వాటి మధ్య ఊదువత్తుల స్టాండు మూతలు పెట్టిన మంచినీళ్ల గ్లాసులు కూడాఉన్నాయి టేబులు మీద ఊదువత్తుల సుగంద పరిమళాలు హాలు నలుమూలలకూ వ్యాపిస్తున్నాయి ఆపీస్ స్టాఫ్ ఒక్కొరొక్కరే వచ్చి ఆసనా లలంకరిస్తున్నా రప్పటికే

అందరికంటె వెనుకగా యూనియన్ సెక్రటరీ, అతడితో ఆఫీసు చీప్ పర్సనల్ మేనేజరు, వారి వెనుక శాస్త్రి వస్తూ కనుపించారు వారికి కొంచెం వెనుకగా మెడలో కేమరాతో సహా ఒకానొక స్థానిక దినపత్రిక విలేకరి కూడా వచ్చాడు

'ఇంకా ఏమిటో అనుకున్నాను హంగూ ఆర్భాటం చూడగా యిదేదో పెద్ద కథలాగే ఉందే!' మనసులోనే మరో సారి అనుకున్నాడు శర్మ

ముందుగా యూనియన్ సెక్రటరి వేదిక నెక్కాడు

'ఉప్! ఉప్!' అని నోటితో ఊది మైక్ టెస్ట్ చేశాడు

కామ్రేడ్స్!' అంటూ మొదలుపెట్టాడు అతడు యూనియన్ సెక్రటరీ అయిన దగ్గరనుండీ మైక్ దొరికితే చాలు 'కామ్రేడ్స్' అంటూ మొదలుపెట్టి సభలో కూచున్న వాళ్లను ఊదరగొట్టి విడిచిపెట్టడం బాగా అలవాటయింది

యూనియన్ సెక్రటరీ అభ్యర్థన మేరకు ఛీఫ్ పర్సనల్ మేనేజరుగారు ఆనాటి సభా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆసనం అలంకరించారు తరువాత శాస్త్రిని కూడా వేదికపైకి రమ్మని ఆహ్వానించాడు సెక్రటరి

శాస్త్రి హుందాగా కాలర్ సవరించుకుంటూ వేదికనెక్కాడు

అందరికీ కాఫీ ఫలహారా లందించారు కేంటిన్ బేరర్లు అక్కడికి ఆ కార్యక్రమం పూర్తయింది

చీఫ్ గెస్ట్‌గారు మైకు ముందు నిలబడ్డారు ఒకమారు గొంతు సవరించుకున్నారు

ఈ దినం నిజంగా సదినం ముఖ్య అతిదిగారు ఉపన్యాసం మొదలుపెట్టారు

ముందు వరసలోనే ఆశీనులై ఉన్న భజన రాయుళ్ళు హాలు దద్దరిల్లేటట్టు కరతాళధ్వనులు గావించారు

చీప్ పర్సనల్ ఆఫీసరుగారి ముఖం వెయ్యి వాట్ల బల్బులా వెలిగింది ఆనంద తరంగిత ముఖంతో ఆగమన్నట్లు చే సంజ్ఞ చేశారు

మరుక్షణంలో తప్పట్లాగాయి

ఈ దినం నిజంగా సుదినం ఆయన తిరిగి మొదలుపెట్టారు

ఎందుకంటారా? అని ప్రశ్నించారు చిరునవ్వు

మెరుపు

ముఖ కమలం మీద లాస్యం చేస్తుండగా ఒక్క క్షణం ఆగారు

అదే పోజులో శాస్త్రి వైపు ఓ మారు చూచారు చీ ప మే గారు శాస్త్రి హుందాగా కుర్చీలో కదిలాడు

మన మధ్య నిజంగా యింతటి నిగూఢ శక్తులు గల వ్యక్తిని పెట్టుకుని యిన్నాళ్ళూ మనం తెలుసుకోలేకపోయాం అందుకు మనం నిజంగా సిగ్గుపడాలి క్షణం ఆగారు ఛీ ప మే

హియర్! హియర్! మరలా బజనరాయుళ్ళు చప్పట్లు, కేకలు

ఛీ ప మే గారు చెరగని చిరునవ్వుముఖంతో బజనరాయుళ్ళ వైపు చూచారు గర్వంగా ఆగమన్నట్లు సౌజ్ఞ చేశారు

చప్పట్లాగాయి ఛీ ప మే గారు తిరిగి మొదలు పెట్టారు

ఈనాటికయినా గుర్తించ కలిగినందుకు నేను నిజంగా గర్విస్తున్నాను ఈ శాస్త్రి ఇంత చక్కగా కథలు వ్రాయగలడని నాకింతకు ముందు తెలియదు ఈనాటి కయినా తెలుసుకో కలిగి-నందుకు నన్ను నేనే అబినందించుకుంటున్నాను అని ఒక్క క్షణం ఆగారు

శాస్త్రి వ్రాసినది అప్పటికి ఆ కథ ఒక్కటేనన్న సంగతి కూడా ఆయనకు తెలియదు పాపం అదీన్నీగాక ఆయనకు కళలన్నా తత్సంబంధమయిన సంస్కృతీ సభలన్నా ఒంటికి కారం రాచుకున్నట్లు ఉంటుంది అయితే ఏమి? ఆ సభకు ఏదో ప్రయోజనాన్ని ఆశించి ఆయననే ముఖ్య అతిదిగా చేశారు మరి

ఆయన తిరిగి మొదలుపెట్టారు మీ యూనియన్ సెక్రటరి వచ్చి యిలాటి కళాకారుణ్ణి సన్మానించ పూనుకున్నామనీ, ఆ సభకు మీరే చీఫ్ గెస్ట్‌గా ఉండాలని కోరాడు దానిని వో మహద్భాగ్యంగా బావించాను కాదనలేక పోయాను అంటూ ఆయనకు తోచినవి ఏవో అవాకులూ చెవాకులూ చెప్పి ఆయన యమ్ యస్ సి చదివినప్పుడు మెయిన్‌గా తీసుకున్నది భూతత్వ శాస్త్రం కావడంతో, విశ్వంలో భూమి ఆవిర్భావం దాని పరిణామక్రమం వగైరాల గురించి ఏకదాటిగా ఓ గంటపాటు చడామడా ఉపన్యశించి వదిలిపెట్టారు బల్లమీద ఉన్న నీళ్ళ గ్లాసెత్తి గటగటా త్రాగి కూచున్నారు ఆయనగారి ఉపన్యాసపు దాటికి వేదిక మీద కూచున్న యితరులు కూడా గొంతు తడపుకున్నారు సబాస్తారులకు మాత్రమే దిక్కు తోచలేదు లేచి బయటకు పోదామంటే వేదిక మీద నున్న వ్యక్తి సాక్షాత్తు చీఫ్ పర్సనల్ మేనేజరయ్యె

యూనియన్ సెక్రటరి ఓ దండ అందించాడు ముఖ్య అతిదిగారు తిరిగి తమ ఆసనం నుండి లేచి సదరు దండను శాస్త్రి మెడలో వేశారు ఆ తరువాత పెన్ను, బాల్ పెన్ను కలిసి ఉండే సెట్టు ఒకదానిని ఆయనకు అందించాడు సెక్రటరి, ఆయస దానిని శాస్త్రికి అందించారు ఆయన శాస్త్రితో కరచాలనం కూడా యదావిదిగా చేశారు


హంగామాలో వీసమెత్తు కూడా చేజారి పోనీకుండా తన కేమరాలో బందించాడు స్థానిక పత్రిక విలేకరి

మొత్తం తంతు అంతా పూర్తి అయ్యేటప్పటికి శర్మకు అర్థమైనది ఏమిటయ్యా అంటే, ఆ నెలలో ఒకానొక మాసపత్రికలో శాస్త్రి వ్రాసిన కథ ఒకటి అచ్చయిందనీ, దానిని పురస్కరించుకుని తమ యూనియన్‌వాళ్ళు అతడిని సన్మానించారనీ తేలింది

మరునాడు ఆ వివరాలన్నీ స్థానిక దినపత్రికలో ఫోటోలతో సహా వచ్చాయి తమకు నచ్చిన వారిని ఆకాశానికి ఎత్తడం, కానివారిపై కారు కూతలు వ్రాయడం ఆ పత్రికకు అనువాయితీ అన్న సంగతి శర్మకు బాగా తెలుసు

ఏమైనా శాస్త్రి పట్ల శర్మకు ఆరాధనా భావం పెరిగింది

ఓనాడు లంచ్ అవర్లో శాస్త్రిని కలిశాడు శర్మ



శాస్త్రిగారూ! కథలు ఎట్లా వ్రాస్తారండీ? అని అడిగాడు

శాస్త్రి చిద్విలాసంగా ఓ చిరునవ్వు నవ్వాడు జేబులోంచి సిగరెట్టు పెట్టి బయటకు తీశాడు సిగరెట్టొకటి బయటకు తీశాడు దానిని పెదిమల మధ్య బిగించి వెలిగించాడు ఉంగరం వ్రేలుకూ మధ్య వ్రేలుకూ మధ్యగా సిగరెట్టు ఉండేటట్టు సిగరెట్టును పట్టుకుని గుప్పిడి మూసి చూపుడు వ్రేలు బొటన వ్రేలు సున్నాలా దగ్గరగా మూసి ఉన్న చోటును పెదవులకు తాటించి గంజాయి దమ్ములా ఒక్క పీల్పు పీల్చాడు

ముక్కుల వెంబడీ నోటి వెంబడీ పొగ విడుస్తూ ఏం? మీకూ రాద్దామని ఉందేమిటి? అని అడిగి, మరలా ఓ దమ్ము లాగి చూడండి శర్మగారూ! చేపకు నీటిలో ఈదడం ఎవరు నేర్పారు? పక్షికి గాలిలో ఎగరడం ఎవరు నేర్పారు? అని అడిగాడు భావగర్భితంగా

అంటే ప్రయత్నం వల్ల వ్రాయవచ్చంటారా? అడిగాడు శర్మ

ఒక అజ్ఞాని వైపు చూచినట్టు చూచాడు శాస్త్రి వైపు మధ్య వ్రేలుకూ ఉంగరం వ్రేలుకూ మధ్య బిగించి ఉన్న సిగరెట్టు తాలూకు నుసి ఒక్క చిటిక వేసి దుల్పగొట్టాడు శాస్త్రి

శర్మగారూ! కోకిల తియ్యగా కూస్తుంది ఎంత లేత మామిడి చిగుళ్ళు మేసినా మరో పక్షి అలా కూయగలదా? సాహిత్యం కూడా అంతేనండీ! అందులో నూ కథలువ్రాయడమా? దానికి జన్మాంతర సంస్కారం ఉండాలండీ! మజాకా కాదు అన్నాడు శాస్త్రి

శాస్త్రి చెప్పినది నిజమే కావచ్చు కాని అతడు చెప్పిన తీరుకు మనసు నొచ్చింది శర్మకు అహం దెబ్బతింది పట్టుదల పెరిగింది ఎలాగైనా తనూ ఓ కథ వ్రాయాలనుకున్నాడు అలా వ్రాసి శాస్త్రి అభిప్రాయం తప్పని ఋజువు చెయ్యాలనుకున్నాడు 'సాధనమున పనులు సమకూరు ధరలోన' అని చిన్నప్పుడు చదివినది మననం చేసుకున్నాడు

అది లగాయతూ వ్రాయడం మొదలుపెట్టాడు కాని, పత్రికలకు పంపడం ఆలస్యం గోడకు కొట్టిన రబ్బరు బంతిలా తిరిగి రాసాగాయి శాస్త్రి ఆ కథ తరువాత మరేమి వ్రాయకపోయినా (ఒక వేళ

మెరుపు

వ్రాసినా ఎక్కడా చెల్లకపోయినా) శర్మను ఎద్దేవా చేస్తూండేవాడు అది చూచి

ఓనాడు యూనియన్ సెక్రటరీ తారసపడ్డాడు శర్మకు శర్మ వ్రాసిన కథలు తిరిగివస్తున్న వైనం అతడికీ తెలుసు అందుకే శర్మనుద్దేశించి, శర్మగారూ! వలానా పత్రికకు ఓ కథ పంపించవయ్యా! పారితోషికం ఇవ్వరుగాని సరిచేసి ప్రచురిస్తారు ఒక్క కథంటే ఒక్క కథ అచ్చయ్యిందనిపించుకో చాలు మిగిలిన భారం నామీద వదలిపెట్టు సన్మానం ఘనంగా ఏర్పాటు చేసే పూచీ నాది అని నవ్వి, సన్మానం ఖర్చులు మాత్రం నీవి సుమా! అన్నాడు

'శాస్త్రి సన్మాన రహస్యం యిదన్న మాట మనసులో అనుకున్నాడు శర్మ

సెక్రటరి మాటలకు, థాంక్స్ అని మాత్రమే అన్నాడు

'ఛీ! సన్మానం కోసం ఎవరేడుస్తున్నారు?కాకపోయినా అలాటి స్వయంకృతక సన్మానం కంటే చావడం మేలు కదా! మనసులో అనుకున్నాడు శర్మ

శర్మకు మరో ఊరికి బదిలీ అయింది

కథలు వ్రాయడం మాత్రం మానలేదు అయితే ఈసారి కలం పేరుతో వ్రాయడం మొదలుపెట్టాడు

పత్రికారంగంలో నే మొట్ట మొదటిదని చెప్పవలసిన ఒకానొక వారపత్రిక వారు మొట్టమొదటిసారిగా అచ్చువేశారు దానితో అతడి ఉత్సాహం యినుమడించింది అదే కలం పేరుతో బానిస బ్రతుకుల హీన చరిత్రలూ, ఆఫీసర్ల దురహంకారపు వైనాలూ, అబలల అగచాట్ల గాథలూ, మదిరా పాన మహమ్మారి మాయాజాలాల గూర్చి హృద్యంగా సర్వజనాహ్లాదంగా వ్రాయసాగాడు శర్మ వాటిలో చాలా వాటికి బహుమతులు కూడా అందుకున్నాడు శర్మ

మధ్యలో ఓసారి ఆఫీసు పనిమీద తాను మొదట పనిచేసిన ఊరు వెళ్ళాడు శర్మ శాస్త్రి యింకా అక్కడే ఉన్నాడు

ఏమండీ శాస్త్రి గారూ! ఈ మధ్య మీరేమి వ్రాస్తున్న జాడ లేదే! యదాలాపంగా అడిగాడు శర్మ

శాస్త్రి ఒక్క క్షణం ఆలోచించాడు చిటికె వేసి సిగరెట్టు నుసి రాల్చాడు వ్రాయలేదని చెప్పడానికి అహం అడ్డు వచ్చింది అందుకే, వ్రాయకేమండీ! ప్రముఖ పత్రికలన్నిటిలోనూ పుంఖానుపుంఖంగా వస్తూనే ఉన్నాయి అన్నాడు

నా కళ్ళ బడనేలేదు సుమండీ! అన్నాడు శర్మ

పడినా మీరెలా గుర్తించ కలరులెండి శాస్త్రి అహంకారపు జవాబు

అదేం అలా అంటున్నారు?

ఈమధ్య కలం పేరుతో వ్రాస్తున్నానులెండి

అలాగటండీ! ఇంతకూ అంతటి మహద్భాగ్యం పొందిన ఆ శుభ నామం ఏమిటో? అడిగాడు శర్మ

మెరుపు చెప్పాడు శాస్త్రి

శాస్త్రి చెప్పినది విని ఆశ్చర్యపోయాడు శర్మ

ఏం? నమ్మలేకపోతున్నారా? అడిగాడు శాస్త్రి

శర్మ తనను తాను సంబాళించుకుని, అబ్బెబ్బె! ఎంత మాట! అన్నాడు

శాస్త్రికి ఉత్సాహం యినుమడించింది ఒక్క చిటికెతో సిగరెట్టు నుసి విదిల్చి, అంతే కాదండోయ్! ఆనందవర్ధన, ముకుందమూర్తి పేర్లతో వచ్చే కథలు కూడా నేను వ్రాసేవే!వాళ్ళిద్దరూ అచ్చులో తమ పేరు చూచుకోవాలని గోలపెడుతూంటే అప్పుడప్పుడు వాళ్ళ పేరున కూడా వ్రాస్తున్నాను విలాసంగా దమ్ము లాగుతూ చెప్పాడు శాస్త్రి

అలాగా! బాగుందండీ! సెలవు చేతులు జోడించాడు శర్మ

మీ పేర కూడా ఒకటి వ్రాయమంటారేమిటి? అడిగాడు శాస్త్రి

నో! నో! థాంక్స్ చెప్పాడు శర్మ।

★ ★ ★ ★


శాస్త్రిగారూ! వచ్చిన వారెలాగూ వచ్చారు గోదావరి ఎక్స్‌ప్రెస్‌కు వెళ్ళే బదులు రాత్రి జనతాలో వెళ్ళరాదూ? అడిగాడు శర్మ

దేనికయినా ఫరవాలేదు అయినా ఏమిటి విశేషం?

ఏమీలేదు మీరూ సాహితీ ప్రియులే కదా! పైగా ప్రసిద్ధ కథకులు ప్రసిద్ధ దగ్గర ఒత్తుతూ అన్నాడు శర్మ

శాస్త్రి కొద్దిగా కలవరపడ్డాడు ఇంతకూ





...యం చెప్పారు కాదు." అన్నాడు.

"అబ్బే! ఏంలేదు. ఈరోజు సాయంత్రం టౌన్‌హాల్లో చిన్న సాహితీ సదస్సు జరుగుతోంది. ఒకానొక కథా రచయితకు సన్మానం." అన్నాడు శర్మ.

"ఇంతకూ ఎవరికి సన్మానం?" అడిగాడు శాస్త్రి.

"మీకు బాగా పరిచయమైన పేరే అతడిది."

"ఎవరో చెప్పకూడదా?" అడిగాడు శాస్త్రి.

"శాస్త్రిగారూ! మరోలా భావించకండి. కొన్నిటికి జవాబు కోసం చివరి క్షణం వరకూ నిరీక్షించాలి. మీకు తెలియనిదేం ఉంది." అన్నాడు శర్మ.

★ ★ ★ ★

శాస్త్రి, శర్మ కలిసి టౌనుహాల్లో అడుగుపెట్టారు. సాహితీప్రియులు చాలామంది అప్పటికే అక్కడకు చేరి వున్నారు. శర్మతో పరిచయం ఉన్నవాళ్ళు అతడిని పలుకరిస్తున్నారు. మరి సన్నిహితులయిన ఒకరిద్దరు ఏదో మాట్లాడబోతే వాళ్ళను కళ్ళతోనే వారించాడు శర్మ. శాస్త్రిని తన మిత్రులకు పరిచయం చేస్తూ ముందు వరసలో ఉన్న ఒక కుర్చీలో శాస్త్రిని కూచోబెట్టి పక్క కుర్చీలో తనూ కూచున్నాడు శర్మ.

సభ ప్రారంభమయింది. స్థానిక కవిపుంగవుడు ఆనాటి ముఖ్య అతిథి. ముఖ్య అతిథి కార్యక్రమంలో మొదటి అంశం ప్రఖ్యాత కథా రచయిత శ్రీ 'మెరుపు'కు సన్మానం అని ప్రకటించాడు.

సాహితీ సమాఖ్య కార్యదర్శి మైక్ దగ్గర నిలబడి "శ్రీ 'మెరుపు' గారిని వేదిక నలంకరించవలసిందిగా ప్రార్థిస్తున్నాను." అన్నాడు.

శర్మ శాస్త్రి వైపు సాభిప్రాయంగా చూచాడు. శాస్త్రి బిత్తరపోయాడు. దొంగకు తేలు కుట్టిన చందమైందతడి పని.

ఆ రోజు ఉదయం పత్రిక చూచి ఉంటే అతడు శర్మతో వచ్చేవాడు కాదు.

సెక్రటరీ మరలా పిలిచాడు.

శర్మ మెల్లగా లేచి వేదిక వైపు నడిచాడు.

శాస్త్రికి నవనాడులూ క్రుంగిపోయాయి. దించిన తల పైకి లేవలేదు. బాహ్యం జ్ఞానం నశించి బొమ్మలా అయిపోయాడు.

ఈలోగా మైక్‌లో శాస్త్రి పేరు వినిపించింది.

తలపైకెత్తి చూచాడు శాస్త్రి.

ఎదురుగా వేదికమీద మోయలేనన్ని దండలతో శాస్త్రిని వేదిక మీదకు రమ్మని ఆహ్వానించాడు శర్మ.

జీవంలేని బొమ్మలా వేదికనెక్కాడు శాస్త్రి. శర్మ తనను ఏ విధంగా అవమానిస్తాడో అని భయం పట్టుకుంది శాస్త్రికి.

అతడి ముఖ భావాలు చదివిన శర్మ భయం లేదన్నట్లు శాస్త్రి భుజం తట్టి, సభ వైపు తిరిగి, 'ఈనాడు నేను ఈ అఖండ గౌరవానికి పాత్రుడను కాగలిగానంటే అందుకు కారణభూతులు ఈ శాస్త్రిగారే!" అని ఒక పెద్ద దండ తీసి శాస్త్రి మెడలో వేశాడు.

ఏమనడానికీ తోచని శాస్త్రి మెరుపు మెరిసిన వానిలా నిలబడిపోయాడు. □

సాక్ష్యాన్ని మార్చడంతో గందరగోళంలో పడిన కోర్టు!

అన్యాయం జరిగినట్లు కనిపించే ఒక కేసు గురించి నమ్మలేనంతగా అమెరికాలోని వార్తాపత్రికలన్నీ రాసాయి. ఇల్లినాయిస్‌లోని వేలాది పౌరులు ఫోన్లు, టెలిగ్రాములు, లేఖల ద్వారా రాష్ట్ర గవర్నర్ జేమ్స్ థాంప్సన్ కార్యాలయాన్ని నిరసనలతో ముంచెత్తారు. కుక్ కౌంటీ న్యాయమూర్తి, రిచర్డ్ శామ్యూల్స్ ఇలా ఎందుకు చేశారా అని ప్రతివారు ఆశ్చర్యపోయారు. మానభంగానికి గురైనట్లు చెప్పబడే కాథలిన్ క్రోవెల్ వెబ్ తాను అంతకముందు చెప్పిన సాక్ష్యాన్ని వెనక్కు తీసుకున్నప్పటికీ ఆమెను మానభంగం చేసినట్లు ఆరోపింపబడిన గేరి డాట్‌సన్‌ను న్యాయమూర్తి కొద్ది రోజులు బెయిల్‌పై అనుమతించి తిరిగి మళ్ళీ జైలుకి పంపారు.

ఒకసారి చెప్పిన సాక్ష్యాన్ని వెనక్కు తీసుకునే విషయంలో కోర్టులు ఎప్పుడూ గందరగోళంలో పడ్డాయి. ఎందుకంటే సాక్షులు తమ మనసులు మార్చుకోడానికి చాలా కారణాలున్నాయి. భయం-వల్ల, లంచం ఆశచేత ఒక ఖైదీ లేక దోషి పట్ల తప్పుగా పోటు వేసుకున్న సానుభూతితో వారు మనసు మార్చుకునే అవకాశం ఉంది. దీనికితోడు తుది నిర్ణయానికి ఒక ప్రాధాన్యత ఉన్నదని న్యూయార్కు విశ్వవిద్యాలయం న్యాయ విద్యాలయానికి చెందిన మార్టిన్ గూజెన్ హిమ్ అంటున్నారు. అది పందలాది ఖైదీలను బాధిస్తుం-దని, సాక్ష్యాన్ని వెనక్కు తీసుకునే విధంగా వారు ఇప్పుడు ప్రేరేపించ వచ్చునని హార్వర్డ్ ప్రముఖుడు అలెన్‌డెర్ షోవిట్జ్ అన్నారు.

ఫలితంగా సాక్ష్యాన్ని బుజువు చేసే భారం ఇలాంటి కేసులలో తీర్పుని సవాలు చేసే వారిపైన, న్యాయమూర్తి పునర్ విచారణ చేసి ఇచ్చిన తీర్పుపై ఆధారపడి ఉంది.

తన స్నేహితుడి వల్లనే గర్భవతినయ్యానని తాను భయపడుతున్నందున 8 సం. ల క్రితం తాను అపహరింపబడటం మానభంగం చేయబడటానికి సంబంధించి మొదట ఇచ్చిన సాక్ష్యాన్ని కేథలీన్ క్రోవెల్ వెబ్ (23) ఉపసంహరించుకొని తరువాత చెప్పినదాన్ని విన్న తరువాత 1979 విచారణలో విన్న వాటికి భిన్నంగా ఆమె ప్రకటించిన వాటిని న్యాయమూర్తి శామ్యూల్స్ విలువని ఇచ్చారు. ఆమె ప్రస్తుతం చెప్పే మాటలు అంత నమ్మశక్యంగా లేవని ప్రత్యేకంగా కొన్ని సంఘటనలని మాత్రమే ఆమె జ్ఞాపకం పెట్టుకున్నదని అన్నారు. శామ్యూల్స్ చికాగోలోని 'సన్‌టైమ్' పత్రిక విలేఖరికి ఆమె ప్రవర్తన వేరే విధంగా ఉన్నదని చెప్పారు.

ఒకసారిచ్చిన సాక్ష్యాన్ని ఉపసంహరించుకున్న దానిపై ఆధారపడి తీర్పుని రద్దు చేయడం చాలా అరుదు. ఈ విధంగా ఇల్లినాయిస్‌లో ఇప్పటికి ఒక్కటి కూడా జరగలేదు.

1974లో ప్రాథమిక హత్యా నేరంపై బ్లాక్ పాంథర్ ఫ్రాంక్ (పార్కి) గ్రేస్ కేసులో తీర్పును ప్రతివాది, సాక్షి తమ సాక్ష్యాన్ని మార్చిన కారణంగా న్యాయమూర్తి రద్దు చేసారు. అయితే అంతకన్నా బలమైన సాక్ష్యాధారాలను పొందుపరిచినందువల్లనే గ్రేస్ న్యాయవాది విజయం సాధించాడు.

డాట్‌సన్ కేసులాంటి సమస్యకు శిక్షను తగ్గించడం లేదా రద్దు చేయడం ఒక్కటే సురక్షిత-మైన విధానం అని గుజెన్‌హిమ్ అన్నాడు. 25 నుంచి 50 ఏళ్ళ డాట్సన్ శిక్షలో ఇప్పటికి దాదాపు 6 ఏళ్ళు గడిచిపోయాయి. ఇది ఇల్లినాయిస్‌లో మానభంగం కేసులలో వేసే సగటు శిక్ష కన్నా 16 నెలలు ఎక్కువ.

వెబ్ తరఫున న్యాయవాది తమ కక్షిదారు తన కొత్త కథనంతో అబద్ధాలు చెపితే గ్రహించే రేడియో గ్రాహక పరీక్షలో కూడా ఉత్తీర్ణురాలయ్యిందని, దానివల్ల కూడా కొంతవరకు డాట్‌సన్‌పై దయ చూపటం ఆధారపడి ఉంటుందని వెల్లడి చేశాడు. కుక్‌కౌంటీ ప్రధాన ప్రాసిక్యూటరు బెర్నార్డ్ కేరి సహితం డాట్‌సన్‌కి శిక్ష పడినప్పుడు అతడు విడుదల చేయబడాలని నమ్మాడు.

"ఈ గందరగోళం క్రిమినల్ న్యాయ వ్యవస్థ గౌరవానికే భంగం కలిగించే విధంగా ఉందని" కేరి అన్నాడు. "ఏమైనా ప్రజల విశ్వాసాన్ని నిలుపుకో-డానికి ఈ కేసుని ఎంత త్వరగా తేల్చేస్తే అంత మంచిదని" థామ్సన్ స్పష్టంగా అంగీకరించాడు. □

సీరియల్

అంతరాలు-అంతర్యాలు

బోసుబాబు

(గత సంచిక తరువాయి)

అప్పటికి మధ్యాహ్నం మూడు గంటలైంది శాంత మరణవార్త విని ఊళ్ళోవున్న పదిమంది బంధువులు వచ్చారు పసికందును చూస్తున్న కొద్ది అందరి మనసులు మరింతగా కకావికలవుతున్నాయి ఆ బిడ్డ సుదీర్ఘమైన రోదన పిక్కటిల్లిపోయే రోదన మరో ప్రక్క శవం ఇంట్లో వారి ఏడుపులు పెడబొబ్బలు అంతా ఓ స్మశాన వాటికలా వుంది ఎవరు ఎవరికి శాశ్వతం ఎవరికి ఎంతవరకు బాంధవ్యం ఎందుకోసం ఈ అనుబంధాలు అన్న అగమ్యగోచరమైన ప్రశ్న ఆ ఇంటి పరిస్థితి చూచిన వారిలో ఉదయించక మానదు సుబ్బమ్మగారు శోషిల్లి ఓ ప్రక్కగా నేలమీద ఒరిగిపోయింది

భూమిమీదపడిన మరుక్షణంనుంచే కన్న తల్లి అమృతోపమానమైన పాలు జుర్రుకుని త్రాగుతూ నోరార బోసి నోటి నవ్వుల పువ్వులు విరజిమ్మే ఆశ అవకాశమూ లేని ఆ పసికందు ఆక్రందనను ఆపడం ఎవరికి సాధ్యం ?

ఆ పసికందును సరోజ ఒడిలో పెట్టుకుంది గుండెలకు హత్తుకుంది ఇకపై ఆ పసివాడికి పాల సీసాయే గాబోలు ప్రాప్తి

సుబ్బారావుగారి దయనీయ పరిస్థితి చూచిన వారికి ఎందరికో చల్లని నీడ ఇవ్వగల ఒక మహావృక్షం కూలిపోయినదా అన్న భావం కలుగుతుంది ఆయన వెర్రి చూపులు చూస్తూ కూర్చున్నారు ఓ బంధువు సమీపించి ఇలా సలహాపూర్వకంగా చెప్పాడు

బాబాయిగారు, మీరు విశ్రాంతి తీసుకోండి మేము అన్నీ చూచుకుంటాముగా

సుబ్బారావుగారు దీర్ఘమైన నిట్టూర్పు విడిచి-

అవును నువు చెప్పింది నిజమే నేను విశ్రాంతి తీసుకుంటాను తీసుకుంటాను శాశ్వతంగానే తీసుకుంటాను అంటూ ముఖాన్ని కందగడ్డగా చేసుకుని ముందు గదిలోకి వెళ్ళిపోయారు

టెలిగ్రాములు చూచుకుని కొడుకులు కోడళ్ళు అల్లుడు ముత్యాలరావు అతడి తల్లి దండ్రులు ఇతర ముఖ్యులు ఆ సాయంత్రానికి వచ్చారు

ఇంట్లో అడుగుపెట్టిన ముత్యాలరావుకి కళ్ళు కణకణలాడుతున్నాయి

జరిగిన కథ-5 సుబ్బారావుగారు వ్యక్తిత్వం గలవారు పరోపకారి ఆయన సతీమణి సుబ్బమ్మగారు ఎదిగిన కొడుకులు డబ్బు సహాయం చేయడం, లేదే అని చిన్నకూతురు సరోజ చిన్న చిన్న సరదాలు కూడా తీర్చలేక పోతున్నామే అని ఆమె బాధ పెద్ద కూతురు శాంతను పురిటికి తీసుకురావడానికి పైకం అప్పు తీసుకువచ్చి ఊరికి వెళ్తారు సుబ్బారావుగారు శాంతను పిల్లలను విజయవాడ తీసుకు వస్తారు ప్రయాణంలో ఆయనకు శ్యామసుందరరావు పరిచయం అవుతాడు శ్యామం సుబ్బారావు ఇంటికి వచ్చి వెళ్తాడు తన స్నేహితురాలు శోభతో కూడా సరోజ శ్యామసుందరరావు ఇంటికి వెళ్తుంది శాంత మగబిడ్డను ప్రసవించి చనిపోతుంది

అల్లుడిని చూడగానే సుబ్బారావుగారు అయోమయ స్థితిలో చేతులు రెండూ జోడించి దణ్ణం పెట్టారు అల్లుడు దిగజారిపోయి మామగారి రెండు చేతులు పట్టుకుని మనసు దిటవుపరుచుకోలేక బావురు మన్నాడు

ఆ రాత్రి పది గంటలకు శాంత భౌతిక దేహానికి అంత్యక్రియలు ముగిశాయి మానవుడి సుఖదుఃఖాలు మమతానురాగాలు బంధాలు బాంధవ్యాలు- అన్నీ చితిలో కలసిపోయే అంతిమ ఘడియ ఇదే కాబోలు!

అనుక్షణం కష్టాలు ఎదురవుతోంటే అధిగమించలేక ఏ క్షణానికాక్షణం మరణం సమీపిస్తే ఎంత బాగుండును అనుకుంటారు సామాన్యులు ఇలా అనుకోవడం బేలతనమని బలహీనతకు చిహ్నమని అసమర్థతకు తార్కాణమని ఇంకా ఇలాంటివే ఏవేవో రిమార్కులు పాస్ చేస్తుంటారు వివేకవంతుల మనుకునే కొందరు కాని ధైర్యంగా మెలకువగా వుంటే ఈ కష్టాలు అధిగమించ గలిగేది ఎప్పుడో ఈ వివేకవంతులు చెప్పలేరు నిజానికి ఈ వ్యవస్థ మారనిదే పరిస్థితులు మారవనేదే సూటి జవాబు

అంత్యక్రియల కార్యక్రమానంతరం మరుసటి రోజు జరుగవలసిన కర్మకాండ కూడా ముగిసింది ముత్యాలరావు ప్రయాణ మయ్యాడు రెండు రోజులు వుండమన్నారు బంధువులు అతని మనసు అంగికరించలేదు పిల్లల్ని మామగారింటిలోనే వుంచి ముత్యాలరావు ఊరు వెళ్ళిపోయాడు కొంత కాలంపాటు పిల్లల్ని మామగారింటిలోనే వుంచడమే సమంజసమని అతడు భావించాడు

సుబ్బారావుగారి కొడుకులు ఎడమొహం పెడమొహం మొగాలతో కూర్చున్నారు ఇల్లు విషాద వాతావరణంలో వుంది ఒకరి నొకరు చూచుకుంటున్నారేగాని ఎవరూ నోరు విప్పడం లేదు కోడళ్ళిద్దరూ కూడా ఏదో గత్యంతరంలేక వచ్చినట్లుగానే మసులుతున్నారు వారికి ముళ్ళమీద కూర్చున్నట్లే వుంది కొడుకులు మాత్రం సామాన్యులా అయినదేదో అయింది ఇక ఎప్పుడు ఉడాయించుదామా అన్న ఉద్దేశంలోనే వున్నారు కొడుకులతో ఇంటి విషయాలు మాట్లాడదలచలేదు సుబ్బారావుగారు

ప్రయోజనం వుండదని తెలిసి కూడా సుబ్బమ్మగారు పెద్ద కొడుకుతో అందిలా

ఏరా అబ్బాయ్ ఇంటి పరిస్థితి నీకు తెలీనదేముంది నెలకు ఎంతో కొంత సర్దితే మాకిక్కడ సులవుగా వుంటుంది

నిజమేనే నేను కాదన్నానా నా యింటి ఖర్చు ఎంత పెరిగిందో నీకు తెలుసా రాబడికి మించిపోయింది ఖర్చు కాస్త నన్ను ఊపిరి తీసుకోనివ్వండి పీలు వెంట సర్దుతానుగా

ఈలోగా మా ఊపిరి వుంటుందా నాయనా

నీవెప్పుడూ ఇలాగే అంటావు అందుకే నీతో ఏ విషయాలూ మాట్లాడను

ఇకపైన సంభాషణ పొడిగించ లేదు

★ ★ ★ ★ ★

కొంత కాలం గడిచింది

అయితే సుబ్బారావుగారి కుటుంబ పరిస్థితి మెరుగుపడిందని సమస్యలు పరిష్కార మయ్యాయని కాదు కాని మరిన్ని చిక్కు సమస్యలు రాబోతున్నవని ఆయన కూడా ఊహించ లేదు ఈ సమస్యల ఫలితంగా ఎలాంటి విచిత్ర పరిణామాలు రానున్నవో!?

ఏమేవ్ నాకో ఆలోచన తట్టింది

ఏమిటండీ అది? భార్య వెంటనే అడిగింది

మరి పాపం మన అల్లుడు ఎంతకాలమని ఒంటరిగా బిడ్డల్ని చూచుకోకుండా వుండగలడు

ఎందుకు చూడ్డం లేదు అప్పుడప్పుడు వచ్చి వెడుతూనే వున్నాడుగా

అలా రావడం సంగతి కాదు పిల్లల మీద మమకారం కొద్దీ వస్తున్నాడనుకో కాదనడంలా కాని దగ్గర వున్నదానికి దూరాన వున్న దానికి తేడా లేదూ అందుకని వాళ్ళు కొద్దిగా పెద్దవాళ్ళయ్యే వరకు మన సరోజను వాళ్ళ ఊరు పంపితే ?

ఏమండీ మీకు మతిగాని పోయిందేమిటి పెద్దవాళ్ళయ్యేవరకు అంటే మీ ఉద్దేశం ? మీరన్నట్లు జరగడానికి ఏళ్ళూ పూళ్ళూ పడుతుంది అంతవరకు అమ్మాయిని పెళ్ళి లేకుండా అట్టి పెడదా మంటారా ఏమిటి సుబ్బమ్మగారు బొమముడివైచి అంది

అలాగని నేనన్నానుటే నీకు ఓ తొందర చెప్పేది పూర్తిగా వినిపించుకోవు పోనీ వున్నన్నాళ్ళు వుంటుంది ఎలాగూ చదువు మాన్పించాము గదా ఎక్కడ వుంటే ఏంపోయింది

అలా అంటే నేనంగీకరించను అల్లుడిగారి కుటుంబం మాత్రం చిన్నదా చితకదా అన్న వాక్యాన్ని పూర్తి చేయకముందే గుమ్మంలో ముత్యాలరావు ప్రత్యక్షమయ్యాడు భార్యాభర్తల సంభాషణ వెంటనే ఆగిపోయింది ముత్యాలరావు అప్పుడే ఊరు నుంచి వచ్చాడు దిగాలు పడి వున్నాడు మామగారు అల్లుడిని ఆహ్వానించాడు

అల్లుడుగారు రండి కూర్చోండి మీరు కూడా సమయానికే వచ్చారు అన్నారు సుబ్బారావుగారు

నాకు అక్కడ దినదిన గండంగా వుంది ఆఫీసు పనికి ఇంటి పనికి పొంతన కుదరడం లేదు పిల్లల్ని ఈసారి తీసుకు వెడదామనే వచ్చాను పోనీ పసివాడిని ఇక్కడే వుంచండి రఘు రాణిని తీసుకు వెడతాను వంట వార్పు కోసమని మా అమ్మను తీసుకు వద్దామా అని ఆలోచించాను కాని అక్కడ మాత్రం తక్కువా గంపెడు సంసారం నా కంటారా వంట సరిగా రాదు అయినా తప్పదు కదా తమ్ముడు నేను అలాగే తంటాలు పడుతున్నాము

ఈ మాటలు చెప్పిన తర్వాత ముత్యాలరావు తలవంచి నేలమీదకు చూపులు నిగిడ్చాడు కొద్ది క్షణాల తర్వాత ఆ నేలమీదనే నాలుగైదు కన్నీటి బిందువులు రాలిపడినాయి మామగారు ఇదేమీ గమనించ లేదు

అల్లుడుగారూ ముందీ గ్లాసు తీసుకోండి అంటూ భార్య తెచ్చి ఇచ్చిన మజ్జిగ గ్లాసును అందించారు సుబ్బారావుగారు

ఇంతలో సరోజ పాపాయిని తీసుకొచ్చింది

బావా! ఇడుగో మీ అబ్బాయి ఊహుఁ అమ్మా కాదు కాదు మా అబ్బాయే అంటూ ముమ్మారు ముద్దులు పెట్టుకుని బాబును బావగారికి అందించింది

అల్లుడుగారూ మీరు నమ్మండి నమ్మకపోండి వాడికి మా సరోజ నిజంగా తల్లి లాంటిదనుకోండి గుక్క తిప్పుకోనంతగా ఒక్కోసారి ఏడుస్తాడు ఎవరు దగ్గరికి తీసినా ఊహుఁ ససేమిరా ఊరుకోడు చేతుల్లో నిలవడు సరోజ వచ్చి బాబు అరేయ్ అని పిలిస్తే చాలు రక్కిన ఏడుపు మానేస్తాడు అహ్హహ్హాహ్హా అంటూ సుబ్బారావుగారు పాపం నోరార నవ్వారు ఆయన మనసు ఆ క్షణంలో ఆనందంతో నిండిపోయింది కాబోలు సరోజ సిగ్గుపడి



చిరునవ్వుతో, అక్కడ నుంచి లోపలికి వెళ్ళిపోయింది ముత్యాలరావు ఒడిలో వున్న పసివాడు ఏడుపు లంకించుకున్నాడు సరోజ చర చర వచ్చి బాబుని తీసుకుని వెళ్ళిపోయింది స్నానపానాలు ముగిసిన తర్వాత

మామ అల్లుడు బోజనాల దగ్గర కూర్చున్నారు

అల్లుడుగారూ నాదొక సూచన.

చెప్పండి

కొన్నాళ్ళపాటు మా సరోజ కూడా అక్కడ వుంటుంది మీకు విశ్రాంతి లభిస్తుంది ఆరోగ్యం కూడా కుదుటబడుతుంది పిల్లలు బాబు మీరు అంతా సరదాగా కాలక్షేపం చెయ్యొచ్చు మీ ఉద్దేశం ?

ముత్యాలరావు కొన్ని క్షణాలు ఆలోచించాడు సరే అలాగే కానివ్వండి కాని సరోజ చదువు?

ఇంకెక్కడి చదువు బాబు నా కా తాహతు లేదు ఏదైనా ఓ సంబంధం చూచి ముడి పెట్టేద్దామన్నదే ఆలోచన

అల్లుడిక ఏమీ మాట్లాడలేదు ఆ ఇంటి పరిస్థితులు అతడికి కొత్త కాదు

ఆ రోజు సాయంత్రమే ప్రయాణమయ్యారు ముత్యాలరావు సరోజ రమ రాణి బాబు–అందరినీ రైలు ఎక్కించి రైలు వెంట తానుకూడా వస్తానని చెప్పి సుబ్బారావుగారు ఇంటికి తిరిగి వచ్చారు భార్య ఏడుస్తూ కూర్చొనివుంది

ఎందుకే అలా ఏడుస్తావు అన్నీ తెలిసినదానివి పెద్దదానివికూడాను జరిగేదేదో జరుగుతుంది ఆపడం మనవశమా అని భార్యను ఓదార్చబోయారు సుబ్బారావుగారు

అది కాదండీ మీకేం వేదాంతం చెబుతారు మన కటుంబ పరిస్థితి తలుచుకునే కొద్దీ మనసుపాడై పోతోంది ఎల్లా హాయిగా నవ్వుతూ కళకళలాడుతూ వుంటే చూచే అదృష్టం మనకు లేకపోయింది అంటూ ఆమె తన ఆవేదన వెల్లడించింది


ఏమేవ్ మనిద్దరం నాలుగు రోజులపాటు పెద్దవాడింటికి వెళ్ళివుంటే ఎలావుంటుంది ?

అయ్యో రామా అంత అదృష్టం కూడానా అయినా మీకు చాదస్తం ఎక్కువవుతున్నట్టుందే అంతా తెలిసి కూడా ఎలా వచ్చింది ఆలోచన తీరా వెళ్ళాక అగచాట్లతో అవమానపడి రావలసొస్తుంది

సుబ్బారావుగారు ఇంకాపైన మాట్లాడలేదు

6

శోబారాణి ఆలోచిస్తూ కూర్చుంది ఆమె తలపులు ఎక్కడో వున్నాయి అప్రయత్నంగా లేచి ఫోను దగ్గరకు వెళ్ళి శ్యామసుందరరావు ఆఫీసుకు డయల్ చేసింది



హలో శ్యామసుందరం గారున్నారా?

నేనేనండి శ్యామూనే మాట్లాడుతున్నాను

గుడ్‌మార్నింగ్

నమస్కారమండి

ఓ అయామ్‌సారి నేనుకూడా నమస్కారమే చెబుతున్నాను అంటూ నవ్వింది శోబ

ఇంతకూ మీరెవరో చెప్పలేదు

నేను నేనేనండి శోబని

శోబారాణిగారా ఏమిటండీ విశేషాలు?

ఏమీ లేదు మీరు బిజీగా వున్నారా అని

లేదు లెండి చెప్పండి

అయితే మీకు అభ్యంతరం లేకపోతే మీ [illegible] వచ్చి కలుసుకుందామని

అలాగే తప్పకుండాను

ఇప్పుడు వీలుపడుతుందా?

అలాగే రండి

అయితే ఇప్పుడే బయలుదేరి వస్తున్నా

ఇంతకూ విషయమేమిటో చెప్పారు గాదు

ఫోనులో చెప్పేదేమీ కాదు లెండి కొన్ని విషయాలు మిమ్మల్ని అడిగి తెలుసుకుందామని

అలాగా సరే రండి ఎక్కడికి వెళ్ళను మీ కోసమే వెయిట్ చేస్తుంటాను అంటూ రిసీవర్ క్రెడిల్ చేశాడు శ్యామం

* * * * *

హలో! రండి రండి అంటూ శోబారాణిని ఆహ్వానించాడు శ్యామం

శోబ శ్యామం ఆఫీసు గదిలో ప్రవేశించి ఒక కుర్చీలో ఆసీనురాలైంది

ఇంటి దగ్గర వుండగా వచ్చిన ఆలోచనలన్నీ మరచిపోయినట్లయింది కొద్ది క్షణాలు పెదవి విప్పలేదు

చెప్పండి ప్లీజ్ అన్నట్లుగా శ్యామం ఆమె కళ్ళలోకి సూటిగా చూస్తూ చిరునవ్వు చూపాడు శోబ కొద్దిగా తడబడింది అప్రయత్నంగాను అనవసరంగాను పమిట సర్దుకుంది శ్యామం శోబ కళ్ళల్లోకి తప్ప మరేమీ చూడనే లేదు అయినా స్త్రీ సహజలక్షణమైన బిడియం ఆమె మనసంతా నిండిపోయింది కాబోలు ఆ మనసు ఆదేశాన్ని శిరసావహించినట్లు అలా చేసింది


మీరు ఎంతవరకు చదువు కున్నారు? శ్యామమే మొదట సంభాషణకు ఉపక్రమించాడు శోబ తలయెత్తి శ్యామం కళ్ళల్లోకి సూటిగా చూచింది ఇలా రెండు మూడుసార్లు జరిగిన తర్వాత

డిగ్రీ పూర్తి చేశాను అన్నప్పుడు చివరిసారిగా సూదంటి చూపులు శ్యామం కళ్ళల్లోకి దూసుకు పోయాయి ఆ వెంటనే తలను కొద్దిగా దించి కను రెప్పలను మరి కొద్దిగా దించి మొగ్గ తొడిగిన సిగ్గు చిరునవ్వులోంచి తొంగి చూస్తుండగా–

అయినా నా చదువు ఏపాటిది లెండి మీ వంటి మేధావిని కాదుగా. అంది అంటూనే మరోసారి సూటిగా చూచింది మేధావి అన్న పదం వినగానే శ్యామం హృదయానికి షాక్ కొట్టినంత పనైంది ఈ షాక్ ట్రీట్‌మెంట్ ఇవ్వడం కోసమే, అమ్మాయిగారు ఇక్కడికి వచ్చి వుంటుందని అతడు గ్రహించగలిగాడు శోభకు కూడా షాక్ ట్రీట్‌మెంట్ ఇస్తే ? అన్న ఆలోచన మనసులో ఉత్పన్నమైంది

నేను మేధావినని మీరు ఊహించారా అయితే మీ ఊహ నిజంకాదని చెప్పగలను అందమైన అమ్మాయిలకు తెలివి తేటలు కూడా అందంగానే వుంటాయని అంటారు అలాగే మీరు కూడా అని ఏమో చెప్పబోతూ

రిఫ్రిజిరేటర్లన్నీ ఒకే పద్ధతిలో తయారుకాలేదు



జపాన్ సాంకేతిక పరిజ్ఞానం వల్లనే ఆల్విన్‌కు ప్రత్యేకమైన ప్రత్యేకత ఏర్పడింది

ఆల్విన్ 2000 ఎస్ ఎల్ అద్వితీయమైనదంటే అతిశయోక్తి లేదు ఇది పనిచేసినట్టు ఎదీ చేయదు ఎళ్ళతరబడివాడినా దీనికదే సాటి ఎటువంటి ఇబ్బందీ కలిగించదు భారతదేశంలో తయారయ్యే వాటన్నిటిలో ఆల్విన్ రిఫ్రిజిరేటర్ ఒక్కటే నిశ్శబ్దంగా నిశ్చలంగా సమర్థవంతంగా పని చేస్తుంది జపాన్ సాంకేతిక పరిజ్ఞానం ఈ గ్యారంటీనిస్తుంది

ఆల్విన్ రకరకాల సైజులలో లభిస్తుంది సింగిల్‌డోర్ 85 165 300 లీటర్లు డబుల్ డోర్ 165 300 380 లీటర్లు మీ ఇంటికి ఇందులో ఏదో ఒకటి తప్పక సరిపోతుంది ఆల్విన్‌లో మీకు లభించేదేమిటో చూడండి

హిటాచి మూలాధారం !

ఆల్విన్ కంప్రెస్సర్ హిటాచితో చేసుకున్న ఒప్పందం ప్రకారం తయారు చేయబడింది సరళంగాను నిబ్బరంగాను దక్షతతోను పనిచేస్తుంది

వోల్టేజి స్టెబిలైజరు అవసరం అసలు ఏమిటి ?

విద్యుచ్ఛక్తిలో 150 నుంచి 260 వోల్ట్స్ వరకు జరిగే హెచ్చు తగ్గులను ఆల్విన్ తానంతట తానే సరిచేసుకుంటుంది అందువలన వోల్టేజి స్టెబిలైజరు అసలు అవసరంలేదు

చిటికెలో ఐస్ సిద్ధం

ఆల్విన్‌లో ఉన్నటువంటి రోల్‌బాండ్ ఫ్రీజర్ అతిస్వల్పకాలంలో ఐసును తయారు చేయడమే గాక అందులో నిలువ చేసుకునే ఆహార పదార్థాలు రోజుల తరబడి చెడిపోకుండా చేస్తుంది

సాధారణంగా వచ్చే పెద్ద మొత్తాల విద్యుచ్ఛక్తి బిల్లుకు ఎముక్తి

మహోన్నతమైన జపాన్ సాంకేతిక పరిజ్ఞానం కారణంగా ఆల్విన్ 10 శాతం తక్కువగా విద్యుచ్ఛక్తిని వినియోగించుకుంటుంది

డీఫ్రాస్టింగ్ ఇంతతేలికగా ఎప్పుడూలేదు


సులభంగా డీఫ్రాస్టింగ్ చేయడం కోసం నీరు దానంతట తనే తోడి వేసుకునే ఏర్పాటు లోపలి భాగాలు అతి నునుపుగా వుండటం కోసం దిట్టమైన పోలిస్టైరిన్ ఎ బి ఎస్ లైనింగ్స్ ఏర్పాటు చేయడం జరిగింది

ఆల్విన్ అనీ అనకముందే సర్వీసు

ఆల్విన్‌కు మిక్కిలి పెద్దదైన సర్వీసు కేంద్రాల వ్యవస్థ వున్నది వాటితో మీకు పని ఉండక పోవచ్చు అయినా అవసరమనుకుంటే ఫోను చేస్తే చాలు మీకు ఎలాంటి సహాయమైనా లభిస్తుంది

ప్రపంచంలో దేనికీ తీసిపోని రిఫ్రిజిరేటర్

ఎప్పటి కప్పుడు మార్పు చెందుతూ వుండే సాంకేతిక పరిజ్ఞానాన్ని మీ ముందుంచడం కోసం కర్మాగారాన్ని యంత్ర పరికరాలను ఆధునీకరించడానికి రూ 8 కోట్లను ఆల్విన్ వెచ్చించింది




IS 1476

7 సంవత్సరాలు గ్యారంటి

ఆల్విన్

2000 ఎస్ఎల్ రిఫ్రిజిరేటర్లు



హిటాచి వారి నుండి లైసెన్సు పొందబడినది

HITACHI

అన్ని సమయాలకు ఆల్విన్

అంతరాలు – ఆంతర్యాలు

ఆగిపోయి ఈసారి చిరునవ్వుకు బదులు హుషారు నవ్వు నవ్వాడు ఆ సమయంలో అతడి కళ్ళు కూడా వెలుగులు విరజిమ్మాయి ఆ వెలుగులు వేయి కిరణాలై తన వదనాన్ని తేజస్సుతో నింపి వేసిన అనుభూతి కలిగింది శోభ మనసులో ఆ నవ్వులు పదివేల పువ్వులై ఆచ్ఛాదితమై వున్న పయ్యెదను తాకి, వేడెక్కి పొంగిన ఎదను చల్లబరచిన అనుభూతి కూడా కలిగింది ఆమె హృదయంలో

శ్యామం తన షాక్ ట్రీట్‌మెంట్ ఆపలేదు–

అందంతో పందెం వేస్తుంది యవ్వనం యవ్వనంతో పందెం వేస్తుంది వలపు ఆ వలపుతో అంటూ ఓసారి ఆగి అమ్మాయిగారి రియాక్షన్ కోసం మరోసారి సూటిగా చూపులు నిలిపాడు

ఈసారి శోభ చూడనైతే చూచింది గాని ఆ చూపులు అర్ధ నిమీలితాలుగానే మిగిలిపోయాయి

విడిచిపెట్టలేదు శ్యామం–

సౌందర్యం సురుచిరసుమమైతే యవ్వన శోభ సుమధుర సౌరభం కదూ ? ఈ కుసుమ కోమలి హృదయంలోని వలపు అమృతభాండం కదూ మళ్ళీ చూచాడు శ్యామం తనలో దాగివున్న ఇన్‌వెస్టిగేటివ్ మోటివ్‌ని పైకి కనబడనీయకుండా

ఓరకంట చూడాలనుకుందిగాని చూడలేక పోయింది ఎందుకో దోగాడుతున్న ముంగురుల నడుమ నుదుటిపైనా బరువెక్కిన కనురెప్పలపైనా ఎరుపెక్కిన చెక్కిళ్ళపైనా ముత్యాల స్వేద బిందువులు ముందుకు వచ్చి తొంగి చూస్తే మధువును నింపుకున్న అధరాలు దేనికోసమో ప్రాధేయపడు తున్నట్లున్నాయి

శ్యామం స్వరం మధుర మురళీరవంలా మళ్ళీ అందుకుంది–

సప్తవర్ణ శోభితమైన అనంత ప్రకృతి సౌందర్యానికి శోభ తెచ్చేది ఏది ? అందాల హరివిల్లు కదూ ! ఆ హరివిల్లును పోలిన ఓ అందాలరాశి వయ్యారపు నడకలతో నయగారపు చూపులతో వలపు తీపి పాటలతో పరవశమై సయ్యాటలాడుతూ, నృత్యకేళీవిలాసాలతో విహరిస్తుంటే ఆ వన్నె చిన్నెల ప్రకృతికి మరెంతో శోభకదూ ! ఆ జగదేకసుందరి ప్రకృతికి శోభ తెచ్చే రాణికదూ! ఆమే శోభారాణి కదూ!

అక్కడితో ఆపు శ్యామం అంటూ అతని మనసు వార్నింగ్ ఇచ్చింది మాటలు ఆపి చూపులు నిలిపాడు

శోభ హృదయం పొంగులువారి పరవళ్ళు త్రొక్కింది ఆనందం ఆవేశం పెనవేసుకు పోయి అయాసంగా రూపు దాల్చింది– అది ఎదపై నాట్య విన్యాసాలు చేసింది కుడిచేతి అరచేయి అప్రయత్నంగానే చెక్కిలిని తాకింది అందమైన వ్రేళ్ళు ఆ చెక్కిలిపైనే లయబద్ధ నృత్యం చేశాయి అరచేయి మరి కొద్దిగా ప్రక్కకు జారి మధురాధరాలను స్పృశించి హత్తుకుంది ఈ ఉద్వేగపూరితమైన ఆనందానుభూతిలో వెల్లడైన సంగీత స్వరాలు ఏమిటవి ?

అబ్బా ఆఁ హాఁ ఇక చాలు ఊరుకోరూ

–ఇలా ప్రాధేయపడిన వెంటనే శోభారాణి టేబిల్‌పై చేతులు పెట్టి ఆ చేతులపై తలవాల్చి చెంపను తాకించింది

శోభారాణి గారూ! ఏమిటలా అయిపోయారు ఇప్పుడు నేనేమన్నానని ప్రకృతి శోభను ఓసారి గుర్తు చేశాను అంతేకదా !

అంటే ఓసారి తలయెత్తి చూచి అంది

ప్రకృతి సౌందర్యమంటే మీకు ఇష్టం కదా అని నేనేమైనా మీకు ట్రబుల్ ఇచ్చానా, సారి అన్నాడు శ్యామం

శోభలేచి మామూలుగా కూర్చుని అనురాగపూర్వకంగా చూచింది

ఆ అనురాగంలో నే కించిత్తు బాధ కూడా మిళితమైంది సారి అన్నందుకు సైప లేకపోయింది కాబోలు

ఇక మార్గాన్ని మళ్లించ దలుచుకున్నాడు శ్యామం గంభీరంగా మారిపోయాడు

ఇంత బేలతనమైతే ఎలా ? సరదాగా కబుర్లు చెప్పుకునేటప్పుడు ఎన్నో విషయాలు వస్తాయి నిజానికి నేను చెప్పింది సౌందర్యం గురించే గాని మీ గురించి కాదు అంటూ సూటిగా చూచాడు

శోభ మనసు చివుక్కుమంది ఆమెలో మార్పు తేవాలనే అలా అన్నాడు ఏదో పోగొట్టుకున్న దానిలా అటు ఇటు చూచి సర్దుకుని కూర్చుంది ముందుకు వాలిన ముంగురులను సరి చేసుకుంది

ఇంతకూ, మీరు తెలుసుకోవాలని ఆసక్తితో వున్న విషయాలేవో అడగనే లేదు

ఆఁ అవునండీ ఏవేవో విషయాలు అడుగుదామను కున్నాను ఇప్పుడు మూడ్ సరిగా లేదు మనసంతా అదోలా వుంది ఈసారి ఎప్పుడైనా శోభ ఎందుకో తడబడుతున్నట్లుగా అంది

ఆమె మనోభావాలు చదవ గలిగిన శ్యామం మళ్ళీ ఆ ప్రస్తావన తేలేదు

అన్నట్లు సుబ్బారావుగారి అమ్మాయి మీ ఫ్రెండ్ కదూ ఆమె మీతో కలసి రాలేదా? ఏదో ప్రసంగం మార్చదలచి అడిగాడు


పాపం మీకు తెలుసుననుకుంటున్నాను సరోజ అక్కయ్య ఈ మధ్యనే చనిపోయిందిగా


అరెరే , నాకేమి తెలియదే ఎందుకలా జరిగింది?

పురుడు పోసుకోడానికని పుట్టింటికి వచ్చింది ప్రసవ వేదనలో నే పాపం ఆమె కన్ను మూసింది

శ్యామం నిట్టూర్చాడు

(ఇంకావుంది)





నన్ను క్షమించరూ?

గుడిసేవ సుందర రామయ్య

"నమస్కారమండి!

తియ్యని కంఠం విన్పించగానే 'అప్పర్ బెర్త్' మీద బ్రీఫ్‌కేసు పెడుతున్న నేను ఉలిక్కిపడి వెనక్కి తిరిగి చూశాను ఎదురుగా అందమైన అమ్మాయి ఆకర్షణీయమైన ఆ చిరునవ్వు, చురుకైన ఆ కళ్ళు నాకు పరిచితమైనవిలా కన్పించాయి

గత జీవితపు పుటలను తిరగ వేయటానికి ప్రయత్నిస్తూంది నా మనసు

అంతలో ఆ అమ్మాయి మర్యాద కోసం లేచి నిలబడి ఎదురుగా వున్న సీటు చూపించి కూర్చోండి మాస్టారూ! అంది ఆమె సీటుకు ఎదురుగా కూర్చున్నాను

నన్నింకా గుర్తు పట్టలేదా మాస్టారూ? అంటూ నా చేతి వ్రేలికి వున్న ఉంగరం వైపు ఆమె చూపులను మరల్చింది

నేను నా వ్రేలికి వున్న ఉంగరం వైపు చూశాను

ఆమె ఇంకా అలానే చూస్తూండి పోయింది

అంతే!

ఆమెను గుర్తు పట్టాను

సుగుణ!

ఎంతలో ఎంత మారిపోయింది?

పది సంవత్సరాల క్రితం–

బందర్లో–

నేను అద్దెకున్న మేడ–

అనంతరామయ్యగారు–

అందాల సుగుణ–

నేను ఇంగ్లీషు పాఠాలు చెప్పటం–

పాఠం వినకుండా ఉంగరం వైపే సుగుణ చూసే చూపులు–అన్నీ గుర్తుకు వచ్చాయి

గుర్తుకు వచ్చావ్ నువ్వు సుగుణవు కదూ? అంటూ అలవాటు ప్రకారం నా చేయి ఆమె బుగ్గ వరకు వెళ్ళి ఆగిపోయింది

సారీ! అన్నాను

మీ చిలిపితనం మారలేదు! నవ్వింది సుగుణ

నువ్వు కూడా నా కంటికి చిన్నప్పటి అల్లరి సుగుణలానే కన్పిస్తున్నావ్! అన్నాను

బందర్లో సుగుణ వాళ్ళు మా ప్రక్క వాటాలోనే అద్దెకు వుండేవాళ్ళు వాళ్ళ నాన్నగారు పోస్టుమాస్టరుగా పని చేసేవారు అనంతరామయ్యగారు చాలా మంచి వ్యక్తి నేనంటే ఎంతో ఆప్యాయంగా చూసేవారు వాళ్ళకు సుగుణ ఒక్కర్తే సంతానం టెన్త్‌క్లాసులో ఇంగ్లీషు అర్థం కావటం లేదని నా దగ్గర ట్యూషన్‌కు వచ్చేది చిన్నప్పుడు సుగుణ చాలా అల్లరి చేసేది అందమైన పిల్ల ఏం చేసినా అందంగానే వుంటుంది అందుకనే కాబోలు సుగుణ నా వ్రేలికి వున్న ఉంగరాన్ని తన చేతుల్లోకి తీసుకొని చాలా బాగుంది మాస్టారూ! అని చిలిపిగా అల్లరి చేస్తుంటే నేను ప్రేక్షకునిలా చూస్తూండి పోయేవాణ్ణి కాని వారించేవాణ్ణి కాదు నేను అప్పుడే కొత్తగా ఉద్యోగంలో చేరిన రోజులవి! మా ఇంట్లో మరెవ్వరూ చిన్నపిల్లలు లేకపోవటం చేత సుగుణ అల్లరి చేస్తుంటే ఇంకా ఇంకా చూడముచ్చటగా వుండేది పగలంతా ఆఫీసులో పని చేసి వచ్చిన నా మనసుకు సుగుణ చిలిపితనం ఎంతో హాయిని కల్గించేది

ఏమండీ! అన్న ఆమె పిలుపుతో నా ఆలోచనలు ఆగిపోయాయి నేను తలెత్తి ఆమె ముఖంలోకి చూశాను

మీరేం చేస్తున్నారు? ఎక్కడ వుంటున్నారు?

పాత ఉద్యోగంలోనే వున్నాను ప్రస్తుతం మకాం విజయవాడ

మీరు చాలా మోసగాళ్ళండీ?

ఉలిక్కిపడి చూశాను

బందరు నుంచి బదిలీ అయి కాకినాడ వెళ్తూ మీరు నాకు ఏమని ప్రామిస్ చేశారు? వెళ్ళగానే లెటర్ వ్రాస్తానన్నారు ఇంతవరకు మీరు ఉత్తరం రాయలేదు!

సారి ఉద్యోగం హడావుడిలో పడి

నన్ను మర్చిపోయారు కదూ? కాని మాస్టారూ?

మిమ్మల్ని ఎన్నడూ మర్చిపోలేదండి నేనే కాదు మానాన్నగారు కూడా తరచుగా మిమ్మల్ని తల్చుకొనేవారు

నాన్నగారు ఎక్కడ వున్నారు?

సుగుణ తలవంచుకుని మౌనంగా వుండిపోయింది

ఏమైంది సుగుణా?

నాన్నగారు నాకు అన్యాయం చేశారు మాస్టారూ!'

ఆమె వదనంలో దిగులు చోటు చేసుకుంది అలా కొన్ని క్షణాలు ఆమె వైపు చూస్తుండిపోయాను నున్నటి మెడలో నల్లపూసల మధ్య మంగళసూత్రం దీపం వెలుగులో తళుక్కున మెరిసింది

మీ ఆయన ఏం చేస్తుంటారు? అని అడిగాను

ఆమె ముఖం మరింత వివర్ణమైంది

వ్యాపారం! అంది మెల్లగా

అలాగా మీ ఆయన నీతో రావటంలేదా?

వచ్చారు కాని ఇందాక స్టేషన్లో కాఫీకని క్రిందికి దిగారు ట్రయిన్ కదలటం చేత వేరే కంపార్ట్‌మెంట్లో ఎక్కి వుంటారు నిర్లక్ష్యంగా చెప్పిన ఆమె సమాధానానికి ఆశ్చర్యపోయాను

భర్త ట్రయిన్ మిస్ అయ్యాడన్న విచారం ఆమెలో ఏమాత్రం కన్పించటంలేదు

మీకింకా పెళ్ళి కాలేదా?? అని అడిగింది కళ్ళు తుడుచుకుంటూ

అప్పుడే ముసలివాణ్ణయి పోయాననుకొన్నావా? నాకింకా నిండా నలభై కూడా లేవుగా! నా మాటలకు సుగుణ కిసుక్కున నవ్వేసింది

రైలు స్టేషన్లో ఆగింది

కిటికీలోంచి ప్లాట్‌ఫారమ్ వైపు చూడసాగాను

'ఈ ఉంగరం చాలా బాగుందండీ!' అంది సుగుణ నా వ్రేలికి వున్న ఉంగరాన్ని పట్టుకొంటూ

ఆమె చల్లటి స్పర్శ తగలగానే నాకేదో వింత అనుభూతి కల్గింది

చిన్నప్పుడు ఇదే మాట సుగుణ ఎన్నోసార్లు అనేది ఆమె దృష్టి అంతా ఉంగరమ్మీదే వుండేది అప్పుడప్పుడనేది కూడా 'మాస్టారూ! నాకీ ఉంగరాన్ని యిచ్చివేస్తారా?' అని

'నీ పెళ్ళికి తప్పకుండా ఇలాంటి ఉంగరాన్ని ప్రజంట్ చేస్తాన్లే!' అనేవాణ్ణి నేను

ఇది అప్పటి ఉంగరమేనా మాస్టారూ? ఈ నీలిరంగు రాయి చూశారా? ఇంకా కాంతి తగ్గలేదు అంది నా చేతిని తన చేతుల్లోకి తీసుకొంటూ

ఇక్కడా సాగించావ్ నీ వ్యవహారం అన్న మాటలు విన్పించగానే వెనక్కి తిరిగి చూశాను

నల్లటి శరీరం -

ఎర్రగా నిప్పులా మండుతున్న కళ్ళు

మశూచి మచ్చలు పడ్డ ముఖం

చటుక్కున సుగుణ నా చేతిని వదిలేసింది

నేను తప్పుచేసినవానిలా మౌనంగా వుండిపోయాను

నీకెన్నిసార్లు చెప్పానే? ప్రయాణం చేసేటప్పుడు పరాయి వాళ్ళను పల్కరించవద్దని! అంటూ సుగుణను మందలించాడు ఆ ఆకారం ఆమె భర్త అని తెల్సుకోడానికి నాకెంతో సేపు పట్టలేదు

కాకి ముక్కుకు దొండపండు!

దేవుడు అన్యాయం చేశాడు

మీరేమీ అనుకోకండి సార్! మా ఆవిడకు ఉంగరాలంటే చాలా ఇష్టం అయిదేళ్ళ క్రితం అయిదు వేళ్ళకు అయిదు ఉంగరాలు పెట్టుకుని ప్రయాణం చేస్తుంటే దోపిడీ దొంగలునెత్తిమీద చావు దెబ్బలు కొట్టి బంగారాన్ని దోచుకుపోయారు అప్పట్నుంచీ మతిస్థిమితం తప్పింది అందమైన ఉంగరం కన్పించినపుడల్లా నా ఉంగరం నా ఉంగరం ' అంటూ వెంటపడుతుంది సారీ! అన్నాడు

సుగుణ వైపు చూశాను

తల వంచుకుని వుంది

మీరెక్కడ వరకు వెళ్లాలి? అని అడిగాడు అతను

నా సీటు వైపు చూస్తూ


వచ్చే స్టేషన్లో దిగిపోతాను సారీ! ఇది మీ సీటు అనుకొంటా! అంటూ లేవబోయాను

పర్వాలేదండి! కాస్సేపు సర్దుకొంటాన్లే! అంటూ సుగుణ ప్రక్కనే కూర్చున్నాడు

మీరెక్కడికి? అని అడిగాను

మద్రాసు అన్నాడు సిగరెట్ వెల్గిస్తూ

సుగుణ దిగులుగా కూర్చుంది



నన్ను భర్తకు పరిచయం చేయకుండా ముభావంగా ఎందుకు వుందో కారణం వూహించలేకపోయాను

భర్త ముందు ఫ్రీగా మూవ్ కాలేకపోతుందేమిటి?

భర్తంటే భయమా?

లేక అతను అనుమానపు మనిషా?

అయినా అతని ప్రవర్తనకూడా అర్థం కావటంలేదు

సుగుణకు పిచ్చి పట్టిందన్నాడు

పిచ్చివాళ్లకు అందరూ పిచ్చివాళ్లలానే కన్పడతారు

కొంపతీసి ఇతను పిచ్చివాడు కాదు కదా?

అర్థంకాని ప్రశ్నలతో మనసు వికలమైంది

ఆలోచిస్తూ ఆలోచిస్తూ అలా నిద్రలోకి జారిపోయాను

మీరు దిగాల్సిన స్టేషన్ వచ్చిందండి అంటూ అతను భుజం తట్టి లేపేసరికి కంగారుగా లేచి నిలబడి బ్రీఫ్‌కేసును అందుకొన్నాను సుగుణ నిద్రపోతూంది

నేను మెల్లగా దిగి ప్లాట్‌పారమ్మీదికి వచ్చాను బయటకు వచ్చి రిక్షా ఎక్కి ఇంటికి చేరుకొన్నాను సబ్బుతో ముఖం కడుక్కుంటుండగా గమనించాను నా వ్రేలికి వున్న ఉంగరం మిస్ అయిందన్న విషయం

★ ★ ★ ★

ఇది జరిగిన పది రోజులకు నా పేరుతో ఓ కవరు వచ్చింది

విప్పి చూశాను

ప్రియమైన మాస్టారికి నమస్కారములు మీరు నన్ను అసహ్యించుకొంటున్నారు కదూ? నన్ను దొంగ క్రింద జమకట్టారు కదూ! మీరేమనుకొన్నా పర్వాలేదు కాని ఆ పరిస్థితుల్లో నేనలా ప్రవర్తించక తప్పలేదు మంచి మనిషిని కూడా చెడగొట్టేవి పరిస్థితులే మాస్టారూ! మనిషి ప్రవర్తన మీద పరిస్థితుల ప్రభావం ఎల్లప్పుడూ ఉంటుంది అందుకు ఉదాహరణ నా జీవితమే నాన్నగారు చనిపోవటంతో నేను అమ్మ దిక్కులేని వాళ్లమయ్యాం నాన్నగారి మరణం వలన బీమా డబ్బు వచ్చింది ఆ డబ్బుతో మామయ్య నన్ను ఓ దౌర్భాగ్యునికి కట్టబెట్టాడు ఏ భార్యా భర్తను అలా పిలవకూడదు నాకు తెలుసు! కాని అతను దుర్మార్గుడు భార్య అందచందాలను తన వ్యాపారానికి ఉపయోగించుకొంటున్న నచుడు

అతని వ్యాపారమేమిటని ఆలోచిస్తున్నారా? మీరు వార్తల్లో చదువుతుంటారు అప్పుడప్పుడు బస్సులలోను రైళ్లలోను సూట్‌కేసుల దొంగతనాలు జరుగుతున్నాయని ఎవ్వరికి అనుమానం రాకుండా ప్రయాణీకుల్లా రైళ్లలో ప్రవేశించడం అవకాశం చూసుకొని అందుబాటులో వున్న వస్తువులను ఎత్తుకు పోవటం ఎవ్వరికి అనుమానం రాకుండా భార్యను కూడా ప్రయాణీకురాలిగా వెంట తీసుకు వెళ్లటం అల్లరి అవుతుందేమో అని అనుమానం వచ్చినపుడు



మదరాసులోని అమెరికన్ కాన్సల్ జనరల్ డాక్టర్ జాన్ ది స్టెంపెల్ ఇటీవల కొండపల్లి లోని ఆంధ్రప్రదేశ్ హెవీ మెషినరి అండ్ ఇంజనీరింగ్ లిమిటెడ్ ఫాక్టరిని సందర్శించి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కె ఆర్ కె మూర్తి, కృష్ణాజిల్లా కలెక్టర్ శ్రీ ఆర్ పి అగర్వాల్‌తో చర్చలు జరిపిన సందర్భంలో తీసిన చిత్రం

నన్ను క్షమించరూ..

బార్యకు మతిస్థిమితం లేదని ఓ కట్టు కథ చెప్పటం అదండీ నా బర్త చేస్తున్న ఉద్యోగం ఈ విషవలయంలోంచి నేను బయటపడాలి షి దయవలన నేను టెన్త్ పాసయ్యాను ఈనాడు ఆ

చదువె నాకు ఆదారం హైదరాబాదులో నాకో స్నేహితురాలు వుంది ఓ ప్రయివేటు కంపెనీలో ఉద్యోగం యిప్పిస్తానంది అయితే వెయ్యి రూపాయలు ఎవరికో లంచం యివ్వాలట నేను చిన్నప్పట్నుంచి ఇష్టపడుతున్న ఉంగరం నాకీ రోజు జీవితాన్ని ప్రసాదించింది మీ ఉంగరాన్ని

తాకట్టుపెట్టి వెయ్యి రూపాయిలు తెచ్చుకొని కొత్త ఉద్యోగంలో నేడే ప్రవేశించాను నేను కష్టపడి సంపాదించుకొన్న సొమ్ముతో మీ ఉంగరాన్ని త్వరలోనే మీకు అందజేస్తాను మీరు చేస్తున్న ఉద్యోగాన్ని గుర్తుంచుకొని ఈ లెటర్ వ్రాస్తున్నాను పూర్తి అడ్రసు వ్రాయటంలేదు ఈ ఉత్తరం మీకు చేరుతుందో లేదో నాకు తెలియదు చేరితే మీరు జవాబు వ్రాయండి చేరకపోతే శాశ్వతంగా 'సుగుణ దొంగ' అన్న అభిప్రాయం మీ మనసులో వుండిపోతుంది ప్లీజ్! నన్ను క్షమించరూ?సుగుణ ☐

విద్వాన్ కోట సత్యరంగయ్య శాస్త్రిగారికి 'దైవజ్ఞ రత్న' బిరుదు

ఆంధ్రసచిత్ర వారపత్రిక పాఠకులకి వారఫలాలు అందిస్తున్న విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి గారికి 'ఆలిండియా ఆస్ట్రలాజికల్ అసోసియేషన్', ఆంధ్రప్రదేశ్ హైదరాబాదువారు ఇటీవల దైవజ్ఞరత్న బిరుదుని ఇచ్చి సత్కరించారు

శివరంజని ఆర్ట్స్ అసోసియేషన్ దశమ వార్షికోత్సవం


విశాఖపట్నం శివరంజని ఆర్ట్స్ అసోసియేషన్ దశమ వార్షికోత్సవం ఇటీవల జరిగింది సభకు ప్రొఫెసర్ బి వి ఎస్ పాత్రుడు అద్యక్షత వహించారు చలన చిత్ర నిర్మాత శ్రీ ఎం ప్రబాకరరావు ముఖ్య అతిదిగా పాల్గొన్నారు

సభలో శ్రీయుతులు సలాది కనకారావు, దాడి వైకుంఠరావు, (సంస్థ అద్యక్షులు) కొండ్రా మల్లికార్జున శర్మ, కొసనా, శ్రీమతి సాలురి శేషుమాంబ ప్రభృతులు ప్రసంగించారు. తొలుత సంస్థ సహాయ కార్యదర్శి శ్రీ పి సద్గుణరావు స్వాగతం పలికారు కార్యదర్శి కుమారి వై మాదవి నివేదిక సమర్పించారు శ్రీ వొంపోలు గోపాలకృష్ణ ప్రార్థనాగీతంతో మొదలైన సభ శ్రీ విన్నకోట సత్యన్నారాయణ వందన సమర్పణతో ముగిసింది సభానంతరం సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి

అవీ ఇవీ అన్నీ

"బౌనా" అస్తమయం

అసంఖ్యాక చిత్రాలకి స్థిర ఛాయాగ్రాహకుడిగా పని చేసిన జానా సెప్టెంబరు 12న మదరాసులో హృద్రోగంతో మరణించారు ఈయన వయస్సు 58 సంవత్సరాలు ఈయన అసలు పేరు తోట సత్యనారాయణ. స్వర్గీయ ఉదయ శంకర్ నిర్మించిన



కల్పన నృత్య ప్రధాన చిత్రంతో ఈయన సినిమారంగంలో ప్రవేశించారు బెంగాలీ బాషలో బౌనా అంటే పొట్టి మనిషి ఉదయ శంకర్ ఈయన్ని అలా పిలవడంతో ఆ పేరే ఆయనకి స్థిరమై పోయింది బౌనా మామగారు ప్రముఖ రంగస్థలోపాసకులైన కీ శే పి సూరిబాబు బార్య శ్రీమతి రేవతి, కుమార్తె డా రేఖ, కుమారుడు గిరిష్ అసంఖ్యాక మిత్రులని దుఃఖసాగరంలో ముంచి నిదనులైన బౌనా పలు చిత్రాలలో హాస్యనటుడిగా కూడా ప్రశంసలని అందుకున్నారు

శ్రీమతి మంధా లలిత మృతి

ప్రముఖ రచయిత శ్రీ మంధా వెంకటరమణారావు బార్య శ్రీమతి లలిత సెప్టెంబరు 8వ తేదీ రాత్రి రూర్కేలాలో మరణించారు కొంత కాలంగా ఈమె శ్వాసనాళ సంబంధమైన రుగ్మతతో బాదపడుతున్నారు ఈమె వయస్సు 49 సంవత్సరాలు శ్రీమతి లలిత కూడా మంచి రచయిత్రి 1964 లో ఆంధ్రప్రబ సచిత్రవారపత్రిక నిర్వహించిన ఉగాది కదల పోటీలో ఈమె రాసిన నిస్పృహ కదకి మొదటి బహుమతి లభించింది బర్త, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు మూడవ కుమార్తెకి ఇంకా వివాహం కాలేదు ☐

కంప్యూటర్లు చేసే గమ్మత్తులు

మనిషి తయారు చేసిన ఎలక్ట్రానిక్ మెదడును కంప్యూటర్ అంటారు 1944వ సంవత్సరంలో ప్రపంచపు మొట్ట మొదటి కంప్యూటర్ అమెరికాలో తయారయ్యింది

ఆ తర్వాత కంప్యూటర్ టెక్నాలజీ బాగా అభివృద్ధి చెందడం వలన కంప్యూటర్ శకం మొదలయింది మొదటి కంప్యూటర్ ఒకగది పరిమాణంలో ఉంది ఇప్పుడు తయారవుతున్న కంప్యూటర్లు మనజేబులో పెట్టుకునే పరిమాణంలో తయారవ్వడమేగాక ఎన్నో ఎక్కువ పనులు చేయగల్గుతున్నాయి


ఇప్పుడు కంప్యూటర్లు శాస్త్రజ్ఞులకు సాంకేతిక నిపుణులకు వైద్యులకు ఒకరికేమిటి సమస్త రంగాల్లోని నిపుణులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి

మెదడు నరాలు వంటి సున్నితమైన శరిరబాగాలకు సంబందించిన వ్యాది నిర్ధారణ, చికిత్స నివారణ పద్ధతుల్లో కంప్యూటర్లు ఎంతగానో వినియోగపడుతున్నాయి

కంప్యూటర్లు మనిషి జీవన విదాన నాణ్యతను బాగా పెంచాయి కంప్యూటర్ టెక్నాలజీ సాదించిన అద్భుతమైన విజయాల్లో మరమనిషి ఒకటి దీనినే రోబట్ అంటారు రోబట్ మానవ జీవితంలో ప్రవేశించాక ప్రపంచ వాణిజ్య రంగంలో పెద్దఎత్తున మార్పులు వచ్చాయి

మర మనిషి ఏదైనా చేయగలదు మొదట్లో తయారైన మరమనిషికి ఎలక్ట్రానిక్ మెదడు' మాత్రమే ఉండేది దినికి అప్పగించిన పనులు క్రమం తప్పకుండా చకచకా చేసేసేది గ్రుడ్డిగా పనులు చేయడంవల్ల కొన్ని ప్రమాదాలు ఎదురయ్యేవి

ఇప్పుడు మరమనిషికి ఇంద్రియ జ్ఞానం



కంప్యూటర్ మర మనిషి

స్పర్శజ్ఞానం, వినికిడిజ్ఞానం కలుగ జెయ్యడంతో సాగర గర్భాల్లోను, అంతరిక్షంలోను ఎన్నో రకాలయిన పనులు చేయగల్గుతోంది.

రష్యా పంపిన లూనాకోడ్-1 మరమనిషి చంద్రమండలం మీద పదినెలలు గడిపి ఎన్నో ప్రాంతాల్లో చంద్ర శిలలు సేకరించి రసాయన విశ్లేషణ చేసింది.

మరమనిషి అణుఇంధన పరిశ్రమల్లో అత్యంత ప్రమాదకరమైన స్థలాలను కాపాలా కాయగలదు. మామూలు మనషులు ఇటువంటి ప్రాంతాల్లో ఉంటే వారి ప్రాణాలకు అపాయం సంభవిస్తుంది. మరమనిషికి వేడిమి, చల్లదనం తేడా తెలీకుండా భరించి సంచరించగలదు.

ఇంగ్లాండులో కొత్తరకం కంప్యూటర్ తయారు చేశారు. దీనికి మాటలు కూడావచ్చు. ఎరువులు, తెగుళ్లకు సంబంధించిన రైతుల సందేహాలను ఈ కంప్యూటర్ నివృత్తి చేస్తుంది. ఈ కంప్యూటర్‌లో బార్లీ, చెరకు, బంగాళాదుంపలు వంటి పంటలు పండించే విధానం, తెగుళ్ళు నివారించే పద్ధతులు నిక్షిప్తం చేశారు.

రైతులు తమ సందేహాలను కంప్యూటర్‌కు తెలియ జేస్తే వాటిని అది నివృత్తి చేయడమేగాక మంచి సలహాలు కూడా ఇస్తుంది. కంప్యూటర్లు మనిషితో చదరంగం ఆడుతూ ఎత్తుకు పై ఎత్తులు వేస్తూ ఓడించేస్తాయి.

కంప్యూటర్ల పుణ్యమా అని 'మైక్రోవేవ్ పొయ్యిలు' తయారయ్యాయి. ఈ పొయ్యి మీద వంట చాలా సౌకర్యంగా ఉంటుంది. వంట పూర్తి అయినట్లు, ఏ పదార్థంలో ఏం తక్కువయిందో ఎంత ఉప్పు వెయ్యాలో వంటి విషయాల్లో కూడా ఉపయోగించుకునే వారికి సూచనలు ఇస్తుంది

విదేశాల్లో కొన్ని పాఠశాలల్లోను, కళాశాలల్లోను కంప్యూటర్ పాఠాలు చెబుతోంది ఇది లెక్కలు, ఫిజిక్స్, ఇంగ్లీషు బోదించడం జరుగుతోంది

మనుషులుకంటే ప్రతిబావంతంగా నైట్ డ్యూటీలు చేయడం, వెల్డింగ్ పనులు నిర్వహించడం మరమనిషి ప్రత్యేకత పసితనం నుండి పిల్లల్లో కంప్యూటర్లపై ఆసక్తి అబిరుచి పెరిగేందుకు మన బారత ప్రభుత్వం శ్రద్ధ తీసుకుంటోంది కంప్యూటర్ సైన్సును వివిద విద్యాస్థాయిల్లో ప్రవేశపెట్టారు


కంప్యూటర్ పనిచేసే తీరు దాని తయారీ మీద ఆధారపడదు. దానిని ఉపయోగించే వారి శక్తియుక్తుల మీద కంప్యూటర్ ప్రతిభ ఆధారపడి ఉంటుంది.

విమానాలను, అంతరిక్ష నౌకలను, రాకెట్లను, అస్త్రాలను కంప్యూటర్లు భూమిమీద నుండే సలహాలు ఇచ్చి నడిపిస్తున్నాయి.


సూపర్ కంప్యూటర్లు తయారిలో అమెరికా ముందంజ వేస్తోంది. మామూలు కంప్యూటర్లకంటే వేగంగా పనిచేస్తు స్వల్పకాలంలో అత్యదిక సమాచారాన్ని అందివ్వగలవు. ఇవి ఇచ్చే వాతావరణ హెచ్చరికలు ఖచ్చితంగా ఉంటాయి.

సూపర్ కంప్యూటర్ల విశిష్టత ఏమిటంటే అవి వాతావరణ పరిస్థితులను, గతవాతావరణ ధోరణులను, స్ట్రాటోవరణం తాలూకు వాయుతరంగాలను సమన్వయ పరచి, విశ్లేషించి విషయాలను అద్భుతంగా చెప్పగలవు.

–సి.వి.సర్వేశ్వరశర్మ



మాట్లాడే కంప్యూటర్



పాటలు పాడే కంప్యూటర్

"హాయ్! వచ్చేశా -గాలి దుమారంలా రూంలోకి ప్రవేశించింది శిరీష

చదువుతున్న పుస్తకం పక్కన పడేసి ఈమధ్య నువ్వు చాలా లేట్‌గా వస్తున్నావ్ శిరీష వైపు పరిశీలనగా చూస్తూ అంది లక్ష్మి

ఇప్పుడు మన మూడ్ ఏమీ చెప్పినా విన్పించుకొనేట్లు లేదు మేడమ్! సారీ సీరియస్‌గా అంటూ డ్రస్ మార్చుకోసాగింది శిరీష

చటుక్కున తలను కిటికీవైపు తిప్పుకుంటూ అంది లక్ష్మి ఛీ! ఛీ! మరీ సిగ్గులేకుండా పోతున్నది న ఎదురుగానే విప్పాలా? ఆ బాత్రూంలో కెళ్ళి మార్చుకోకూడదూ ఆ బట్టలు?

ఫక్కుమంది శిరీష కాసేపు కళ్ళు మూసుకుంటే సరిపోతుంది కదా మేడమ్! అంది చిలిపిగా ఖర్మ! ఖర్మ! నవ్వుతూ నుదురు కొట్టుకుంది లక్ష్మి అసలు గోపాల్‌కు అన్ని తెలివితేటలు బగవంతుడా ఎలా ఇచ్చాడంటారు? అంటూ పక్కన చేరుతున్న శిరీషను చేతులెత్తి ఆపుతూ మహాతల్లీ! నీ గోపాల్‌ను గురించిన కబుర్లు వినే నేను చిక్కిసగం అయిపోయాను రేపే సూపరింటెండ్‌గారితో చెప్పి రూం మారిపోతాను ముందు పోయి అన్నం తినిరా నీళ్ళు వచ్చే టైం అయింది లక్ష్మి వాచీ చూసుకుంటూ

'సరిగ్గా అలసి సొలసి నిద్రపోదామనుకునే టైంలో ఈ వెధవ నీళ్ళు వస్తాయి నిద్రా వుండదు పాడువుండదు నీరసంగా లేచి కిచెన్ వైపుకు వెళ్తున్న శిరీషను చూస్తూ దీర్ఘంగా నిట్టూర్చింది లక్ష్మి

ఈ అమ్మాయికి ఆ గోపాల్ పిచ్చి ఎప్పుడు వదుల్తుందో? తెల్లనివన్నీ పాలు, నల్లనివన్నీ నీళ్ళు అనుకునే మనస్తత్వంగల ఆడపిల్లల్ని తల్లితండ్రులు కీకారణ్యంలాటి ఈ సమాజంలోకి వంటరిగా వదలకూడదు అందులో శిరీష మనసు వయసుకు తగ్గట్టు ఎదగలేదు 24 ఏళ్ళ పిల్ల పదేళ్ళ పిల్లలా ప్రవర్తిస్తుంది దానికి తగ్గట్టుగా నల్గురు అన్నలు ఇద్దరు అక్కలకు గారాబు చెల్లెలు తల్లితండ్రులకు ఆఖరు సంతానం కావడంతో మరీ గారాబంగా పెరిగింది పైగా పుస్తక జ్ఞానం బాగా వంట బట్టించుకుని ఎప్పుడూ ఆదర్శాలు అంటూ కలవరిస్తుంటుంది ఏదో మీటింగ్‌లో గోపాల్ ఆదర్శాలు-స్త్రీ స్వేచ్ఛ అంటూ లెక్చరిచ్చాట్ట అంతే అతనితో పరిచయం చేసుకుంది అప్పట్నుంచి పగలు రాత్రి ఆ గోపాల్ నామస్మరణే అతను బ్యాంక్‌లో క్యాషియర్‌ట బి కాం పాసయ్యాట్ట మనిషి సన్నగా, పొట్టిగా

పురోగమనమా! తిరోగమనమా!

"పూజ"



చామనచాయ రంగులో వుంటాడు ఎదుటి వాళ్ళను చూసే అతని చూపులో ఏదో తెలియని క్రూరత్వం కన్పడుతుంది (శిరీషకు మాత్రం అతని కళ్ళు గొప్ప తేజస్సుతో వెల్గిపోతున్నట్లు కన్పిస్తాయట)

పుస్తకం చదవ బుద్ధి కాలేదు లక్ష్మికి ఏది ఈ పిల్ల ఇంకా కిచెన్‌నుంచి బైటకు రాలేదు అనుకుంటూ వంటింటి వైపుకు వెళ్ళింది లక్ష్మి కిచెన్‌లో వాచ్‌మెన్‌తో అంటున్నది శిరీష నీ కెందుకు వర్రీ? మీ పిల్లాణ్ని స్కూల్లో చేర్పించే పూచినాది పిజా, పుస్తకాల సంగతి నేను చూసుకుంటా ధైర్యం చెప్తున్నది

ఒళ్ళు మండింది లక్ష్మికి ఏమిటి అన్నం తిన్నావా లేదా? 10 గంటలు కొస్తున్నది త్వరగా తింటే బక్కెట్టు పట్టుకుని ఇద్దరం క్యూలో నిల్చోవచ్చు సీరియస్‌గా అంది లక్ష్మి

ఆ ఆ. వచ్చేస్తున్నా అంటూ డైనింగ్ టేబుల్ మీది కారియర్‌ను అందుకుని కిచెన్‌లోంచి బైటకు వచ్చేసింది శిరిష

ఏమిటి ఉదారంగా జమిందారు బిడ్డలా వాడి పిల్లాడి బాధ్యతలన్ని నెత్తికెత్తుకుంటావ్? వెటకారంగా అడిగింది లక్ష్మి రూంలోకి రాగానే

మంచం మీద బాసిం పట్టువేస్కుని కూర్చుని కేరియర్ విప్పుతూ తేలిగ్గాఅంది శిరిష ఆ ఏంలేదు మా స్కూల్లోనే వాణ్ణి 6వ తరగతిలో జాయిన్‌చేసి పుస్తకాలు పీజులుకి డబ్బు సహాయం చేద్దామను- కుంటున్నాను

నీకు కొంచెంకూడా బుద్ధిలేదు కరుగ్గా అంది లక్ష్మి ఎందుకుట? నింపాదిగా అన్నంతింటూ అడిగింది శిరిష

నువ్వు తెచ్చుకునే జీతం ఎంత? నీ ఖర్చులెంత? మళ్ళీ అందులోనే వాడికి పుస్తకాలు, పీజులు కూడా ఖర్చుపెడ్తావా?

పాపం లేనిపిల్లాడా నాకున్నంతలోనే ఇంకొ కళ్ళకు సహాయం చేయగల్గితే ఒక మంచిపని చేయగల్గాననే తృప్తి వుంటుంది పైగా మీకు తెల్సా! ఆ పిల్లాడు గోపాల్‌లా పెద్ద జీనియస్

శిరిష వైపు జాలిగా చూసింది లక్ష్మి ఈ పిల్లకు ఈ



జీనియస్‌ల పిచ్చి ఎక్కువ అవతల వ్యక్తి తెలివి తేటల్ని ఓవర్ ఎస్టిమేట్‌వేసి వాళ్ల వెనకాల పడ్తుంది ఎంత పిచ్చిది కాకపోతే ఆ గోపాల్ కళ్లజోడు మొహాన కొట్టినా అతని వెనక పడ్తుంది? పైగా అతని ఆవేశాన్ని చూడకూడదుట ఆ ఆవేశం వెనకాల దాగివున్న తన పట్ల గల అతని ప్రేమను చూడాలిట

ఏంటి అలా నా మొహం వైపు చూస్తూ కూర్చున్నారూ? ఇదెంత సిగ్గులేనిది? మళ్లీ మళ్లీ గోపాల్ టాపిక్ ఎత్తుతున్నది అని ఆలోచిస్తున్నారా? ఏం చెయ్యను చెప్పండి? నా మనసుని నాలికని హేంగర్‌కు తగిలించనంతవరకు ఆ గోపాల్ బాధ నాకు మీకు కూడా తప్పదు ఖచ్చితంగా చెప్తున్న శిరిషను చూస్తూ నిట్టూర్చడం మినహా ఏం అన్లేక పోయింది లక్ష్మి

* * * *

ఆరోజు

లక్ష్మిగారూ! ఒకసారి నేను బాగున్నానో లేదో చెప్పండి అంటూ వచ్చి ఎదురుగా నిలబడింది శిరిష కుడుతున్న శారీను అవతలకు పెట్టి శిరిషను పరిక్షగా చూసి నవ్వుతూ అడిగింది లక్ష్మి ఏమిటి విశేషం? ఈ రోజు అలంకరణ మీదకు దృష్టి మళ్లింది అమ్మాయిగార్కి

ఇవాళ మా స్కూలు లాస్ట్ వర్కింగ్‌డే రిజల్ట్స్ లిస్ట్ ఎబ్బిట్ చేసి గోపాల్‌తో చెక్కేయ్యడమే చర

పురోగమనమా! తిరోగమనమా!

కుచ్చెళ్ళు ముచ్చటగా మరొక్కమారు సర్దుకుంటూ చెప్పింది శిరిష

ఎక్కడకు వెళ్తున్నారు? మొహం గంభీరంగా అయింది లక్ష్మికి

ఆలా సినిమా చూసి ఎదో హోటల్లో భోంచేసి బీచ్‌కెళ్లి కాసేపుకూర్చుని మొక్కజొన్న కండెలు తిని 7 గంటలకల్లా హాస్టల్‌కు చేర్తాను చెప్పులు తొడుక్కుంటూ అంది శిరిష

సరే అయితే ఈ పూట అన్నం తీసి వుంచఖ్కర్లేదు అంతేనా అంటూ శారీను ఒళ్లో ఎడేసుకుని కుట్టడం మొదలుపెట్టింది లక్ష్మి

చటుక్కున లక్ష్మి పక్కన చతికిలబడూ ఆమె గడ్డం పట్టుకుని బేలగా అడిగింది శిరిష దయచేసి మీరు గోపాల్ గురించి చెడ్డగా ఆలోచించవద్దు అది నేను భరించలేను

నా ఆలోచనలు ఇష్టాయిష్టాలతో నీకేం పని శిరి నేనేమన్నా నీ అక్కయ్యనా అమ్మనా? నెమ్మదిగా అంది లక్ష్మి కుట్టు మీదనే ధ్యానం నిమగ్నం చేస్తూ

లేదు లేదు అలా అనకండి నాకు అందరికంటే మీరు ముఖ్యులు నేను రిసెర్చి మానేసి ఇంటికెళ్లి పోదాం అనుకునే టైంలో మీరు నాకు ఆ పార్ట్‌టైం టీచర్ ఉద్యోగం ఇప్పించి నా చదువు ఆగిపోకుండా చేశారు స్వంత తోబుట్టిన వాళ్ళు నాకు చదువు

వద్దని పెళ్లిచేసి పంపెయ్యమని అమ్మ నాన్నలను పోరు పెడ్తే వాళ్ళు చదువు చెప్పించమని మొండికేస్తే నేను రోషపడి నా కాళ్లమీద నేను నిలబడి డాక్టరేట్ తెచ్చుకుంటానని పట్టుదలతో ఈ ఊరు వచ్చి రిసెర్చిలో జాయిన్ అయ్యాను ఆ టైంలో మీ ఆర్థిక సహాయం ప్రోత్సాహం లేకపోతే నేను పరాజితగా ఇంటికి తిరిగిపోవాల్సి వచ్చేది కళ్లలో నీళ్ళు చిందినయ్ శిరిషకు కంఠం రుద్ధమైంది

గోపాల్ మనస్తత్వం, అతని ప్రవర్తనను నువ్వు సరిగ్గా అర్థం చేసుకోలేకపోతున్నావేమోనని నా ఆందోళన శిరూ! ఆ రోజు చూడు నువ్వు అలా అలసటతో స్కూలునుంచి హాస్టల్‌కు వస్తే బీచ్‌కు వస్తావా రావా అని ఎంత గొడవ చేసాడో పైగా కోపంతో అందరూ చూస్తున్నారన్న ఇంగిత జ్ఞానమన్నా లేకుండా కళ్లజోడు నీ మొహాన విసిరి కొట్టి పోయాడు ఆ రోజు నుంచి నువ్వు అతని టాపిక్ తెస్తే చాలు ఎందుకనో నా మనసు చేదుగా అయిపోతుంది

లేదు మేడమ్ మీరక్కడే పొరపడుతున్నారు నేను తనదాన్ని అనే భావం రాబట్టే కదా అంత చనువుగా విసుక్కోగల్గాడు అతని ఆవేశం ఎప్పుడూ నాకు చక్కలిగింత ఎట్టినట్టుగా వుంటుంది మేడమ్! పైగా ఆ మరునటి రోజు అలా ప్రవర్తించినందుకు సారి కూడా చెప్పుకున్నాడు ఊరికే ఉద్రేకపడ్తాడు కాని చాలా మంచివాడు తెల్సా అందుకే అతను

పెళ్ళిచేసుకుందాం అనగానే ఒప్పేసుకున్నాను" శిరిష కళ్ళు పరధ్యానంగా అయిపోయినయ్

ఏమో, శిరూ! నీ మేలు కోరి చెప్తున్నాను అతని ఆ ఆవేశం ఉద్రేకం చూస్తుంటే నువ్వు నీ నిర్ణయం గురించి ఇంకోసారి ఆలోచించుకుంటే బాగుంటుంది నిర్లిప్తంగా అనేసి చీర పక్కన పడేసి శిరీషను అక్కడే ఒంటరిగా వదిలి బైటకొచ్చేసింది

★ ★ ★ ★

రాత్రి 8 గం అయింది

శిరిష వస్తున్న జాడేమి లేదు ఎందుకైనా మంచిదని వార్డెన్ దగ్గరకెళ్ళి గేటు తాళం అప్పుడే వేయొద్దని చెప్పివచ్చింది లక్ష్మి 10 గంటలవుతుండగా టకటక చెప్పుల చప్పుడుతో ప్రవేశించింది శిరిష

అన్నం తిన్నావా? నిశితంగా చూస్తూ అడిగింది లక్ష్మి

ఊ పరధ్యానంగా జవాబిచ్చి బట్టలు మార్చుకుండానే మంచం ఎక్కేసి ముసుగు బిగించింది శిరీష

వింతగా అన్పించింది లక్ష్మికి

ఇవాళ గోపాల్ కబుర్లతో జాగారం తప్పేట్టులేదు అని ఆలోచించిన లక్ష్మికి శిరిష అలా మాట్లాడకుండా పడుకోవడంలో ఏదో జరిగిందనే బెరుకు కల్గింది

ఇద్దరికి చెడలేదు కదా! అనే ఆలోచన రాంగానే లక్ష్మి తేలిగ్గానిట్టూర్చి లైట్ ఆర్పి పడుకుంది

★ ★ ★ ★

4 రోజులు గడిచినయ్

ఈ మద్య చాలా బిజీ అయిపోయింది శిరిష

స్కూలు సెలవులు కదా బహుశా రిసెర్చి వర్కు మొదలుపెట్టి వుంటుంది అనుకుంది లక్ష్మి

5వ రోజు పొద్దున్నే బాంబు పేల్చేల్సింది శిరిష నేను రూం ఖాళీ చేసి వెళ్ళిపోతున్నా నంటూ

అయోమయంగా చూసింది లక్ష్మి

తీరిగ్గా చెప్తాను ముందు నన్ను కూర్చోనివ్వండి అంటూ లక్ష్మి పక్కన కూలబడింది శిరిష

రూం ఖాళీచేసి ఎక్కడికి పోతావ్? ఆశ్చర్యంలోంచి తేరుకోలేదు లక్ష్మి

గోపాల్‌కు తెలిసినాయన చెప్పార్ట వాళ్ళింటి వెనక ఔట్ హౌస్ ఖాళీగా వుందని నేనూ గోపాల్ కల్సి వుందామనుకుంటున్నాం -గోపాల్‌కు హోటల్ తిండి పడటంలేదుట ఏదో చెప్పబోతుండగా

మతి వుండే మాట్లాడుతున్నావా? తీక్షణంగా అడిగింది లక్ష్మి

అహా మతికేం నిక్షేపంలా వుంది బుర్రను కొట్టుకుంటూ నవ్వుతూ అంది శిరిష

ప్రతిదీ జోక్‌గా తీసుకోకు పెళ్ళిచేసుకోవాలని నిర్ణయించుకున్నప్పుడు ముందే కల్సి వుండటం ఎందుకు? ఏకంగా పెళ్ళే చేస్కుని కాపురం పెట్టొచ్చుగా

ఒకళ్ళనొకళ్ళం ఇష్టపడి జీవిత బాగస్వాములం అవుదామని నిర్ణయించుకున్న తర్వాత ఈ సమాజంలో లెఖ్ఖేమిటి? ఈ సమాజం భయపడే వాళ్ళనే మరి బయపెట్టేస్తుంది అందుకే ఈ సమాజాన్ని ఎదుర్కోవాలంటే ముందు సంప్రదాయాలనే చాదస్తాల నుంచి విముక్తులమవ్వాలి గోపాల్ ఆలోచనలు అబిప్రాయాలు నా ఆలోచనలు అబిప్రాయాలు ఒకటే అతనికి వివాహ సాంప్రదాయం అంటే ఎలర్జీ అందుకే ఇద్దరం కల్సి కాపురం సాగించాలనే నిర్ణయానికి వచ్చాం అంది శిరిష

నువ్వు చెప్పినదంతా కరక్టే కాని అతను నిన్ను జీవితాంతం బాగస్వామిగా చూడగల్గుతాడా? అతని వ్యక్తిత్వం మిద నీకు నిజంగా అంత నమ్మకముందా? సూటిగా అడిగింది లక్ష్మి

తన అరచేతిలో రేఖలు చూసుకుంటూ నెమ్మదిగా చెప్పింది శిరిష నాకు తెల్సు అతనిలో కొన్ని బలహీనతలున్నయ్యని వాటిని నేను ధైర్యంగా జయించగలననే ధైర్యం నాకుంది మేడమ్!

మరి అతని వయసు అతనికున్న అలవాట్లు మధ్యలోనే ఆగిపోయింది లక్ష్మి

అవును అతను నాకంటే మూడేళ్ళు చిన్న అతనికున్న వ్యసనాలు సినిమాలు సిగరెట్లు గోపాల్‌లాంటి ఉద్రేక స్వభావం కలవాళ్ళకి మేధావులకి ఇలాటి వ్యసనాలు వుండటం సహజమే ఇక వయసు సంగతికి వస్తే పెద్దదాన్నని అతనే అభ్యంతరం పెట్టనప్పుడు నేనెందుకు పెట్టడం? పైగా ఇంకో సంగతి తల్లి వయసు తండ్రి వయసు కన్నా ఎక్కువుంటే పుట్టే పిల్లలు మేధావంతులు అవుతార్ట ఏమో నేనే పెద్ద సైంటిస్ట్‌కు తల్లినౌతానో! నవ్వుతూ ముగించింది శిరిష

చాలా బలహీనంగా రోగిష్టిలా వుండే గోపాల్ రూపం కళ్ళ ముందు మెదిలింది లక్ష్మికి

ఏమైనా కాని నువ్వు నిదానంగా ఆలోచించుకుంటే మంచిదేమో!

పెద్దగా నవ్వింది శిరిష అంతా అయిపోయిం తర్వాత ఇంకా ఆలోచించడమేమిట ంటూ

కళ్ళు విప్పార్చి చూసింది లక్ష్మి శిరిష వైపు

ఏంటి అలా చూస్తున్నారు? మా శోబనం కూడా అయిపోయింది ఇక మీరు నన్ను ఆశీర్వదించి కాపురానికి పంపడమే ఆలస్యం అంటూ మంచం మీద నుంచి లేచింది శిరిష

శిరిష వైపు నిశ్చేష్టురాలై చూసింది లక్ష్మి

★ ★ ★ ★

5 సంవత్సరాల అనంతరం

స్వంతగా కట్టించుకున్న డాబా ముందు వాలుకుర్చిలో కూర్చుని వుంది లక్ష్మి చేతిలో ఫిల్మ్‌ఫేర్ వున్నా దృష్టి అంతా కొంచెం దూరంలో వున్న మామిడిచెట్టు మిదే వుంది చెట్టు అంతా విరగబూసి వుంది ఆ చెట్టును చూస్తున్నప్పుడల్లా లక్ష్మికి శిరిష గుర్తొస్తుంది తను హైదరాబాద్‌కు ట్రాన్స్‌ఫర్ అవడంతో వైజాగ్‌ను శిరిషను వదిలిపెట్టి రావాల్సి వచ్చింది ఎలా వుందో పిచ్చి పిల్ల! రెండేళ్ళ క్రితం వరకు ఉత్తరాలు వచ్చినయ్ తనకు డాక్టరేట్ వచ్చిందట యూనివర్సిటీలో పోస్ట్‌కు ట్రై చేస్తానంటూ వ్రాసింది కాని గమ్మత్తు గోపాల్ గురించి ఒక్క ముక్క రాయలేదు బహుశా అతనంటే తనకు నచ్చదని కామోలు నవ్వొచ్చింది లక్ష్మికి

★ ★ ★ ★

ఆ రోజు

క్లాసులో పర్ష్ స్వర్త్ గురించి లెక్చరిస్తున్న టైంలో ప్యూను వచ్చి లక్ష్మి చేతిలో చిన్న స్లిప్ పెట్టాడు

నేను వచ్చాను ఇంటి గుర్తులు తాళం చెవులు ఇస్తే కొంప చేర్తాను శిరిష అని వుంది


లక్ష్మి మనసు ఆనందంతో గంతులేసింది క్లాసులో పాఠం చెప్ప బుద్ధి పుట్టలేదు

5 నిమిషాల్లో వస్తున్నానని చెప్పు అంటూ ప్యూన్‌కు చెప్పి పిల్లల అటెండెన్స్ తీసుకుంది

ఆదరాబాదరాగా వెయిటింగ్ రూంకు పరుగెత్తింది లక్ష్మి లోపల శిరిష ఒక్కత్తే కూర్చుని వుంది ఒళ్ళో పసిపిల్లాడు పక్కనే రెండు పెద్ద సూట్‌కేసులు

శిరిషను చూస్తూనే గతుక్కుమంది లక్ష్మి

ఏమిటి శిరూ! అలా అయిపోయావ్! తిండి తింటున్నావా అసలు? ఈ పిల్లాడేమిటి? ఎన్నో నెల?



ఉత్తరం ముక్క రాసి పడేస్తే స్టేషన్ కొచ్చేదాన్నిగా గబగబ అంటూ పిల్లాణ్ణి ఎత్తుకున్నది లక్ష్మి

ముందు నన్ను ఇంటికి చేరనివ్వండి మేడమ్! అంతా చెప్తాను లేచి సూట్‌కేసులు ఎత్తుతూ అంది శిరిష

నువ్వలా వుంచు వాటిని ప్యూన్ తెస్తాడు బైటకు ముందు ఆటోని పిలవమని చెప్తాను నువ్విక్కడే కూర్చో అంటూ పిల్లాడితో వరండాలోకి వెళ్ళింది లక్ష్మి ఆటోలో ఇల్లు చేరారు

స్నానం, టిపిన్ అంతా అయింతర్వాత పిల్లాణ్ణి లక్ష్మి చేతిలో పెట్టి అంది శిరిష నన్ను దయచేసి నాలుగైదు గంటలు నిద్రపోనివ్వండి లేచిం తర్వాత మీకు సంగతులన్నీ చెప్తాను అంటూ పక్కమీద వాలిపోయింది శిరిష

సాయంత్రం 6 గంటలయింది

పిల్లాడితో వాకిట్లో ఈజీ చైర్లో కూర్చుంది లక్ష్మి మెల్లగా తల సవరించుకుంటూ బైటకొచ్చింది శిరిష

రా రా శిరీ! లేపుదామా ఎద్దా అని ఆలోచిస్తున్నాను కుర్చీలోంచి లేవబోతూ అంది లక్ష్మి

వద్దు వద్దు మీరు లేవకండి అంటూ

చటుక్కున మట్టినేల మీద కూర్చుని ఆమె ఒళ్లో తలదాచుకుంది శిరిష

కన్నకూతుర్ని చూసినట్లుగా వుంది లక్ష్మికి పొద్దుట నుంచి ఆర్ద్రంగా శిరిష తల నిమిరసాగింది

పిచ్చిపిల్ల ప్రయాణంతో బాగా అలిసిపోయింది అనుకుంది ప్రేమగా

రెండు నిమిషాలు గడిచినయ్

ఒంచిన తలెత్తలేదు శిరిష మెల్లిగా వెక్కిళ్ళు విన్పించడంతో కంగారుపడింది లక్ష్మి

శిరి శిరి ఏమిటిది? ఎందుకేడుస్తున్నావ్? లే లే గాబరాగా మొహం తన వైపుకు తిప్పుకుంది లక్ష్మి శిరిష కళ్ళు మంకెన పువ్వుల్లా వున్నయ్

ఏమైంది? ఎందుకలా అయిపోయావ్? ఆర్తిగా దగ్గరకు తీసుకుంటూ అడిగింది లక్ష్మి

నెమ్మదిగా కళ్ళు తుడుచుకుంటూ చెప్పింది శిరిష నేను గోపాల్‌ను వదిలిపెట్టేసాను


ఉలిక్కిపడింది లక్ష్మి

అదేంటి ? ఎందుకని? ఏమైందసలు? శిరిషను కుదుపుతూ కంగారుగా అడిగింది

అతనితో చేసిన ఈ ఐదేళ్ల సంసారంలో చాలా విసిగిపోయాను ఐదేళ్ల కాపరానికి గుర్తుగా అతను వీపుమీద సిగరెట్‌తో కాల్చిన మచ్చలు, ఇదుగో ఈ పిల్లాడు మిగిలారు నాకు నిర్లిప్తంగా అంది శిరిష

లక్ష్మి ఏదో అనబోయేంతలో తనే చెప్పసాగింది శిరిష

నన్ను సొంతం చెప్పనివ్వండి హాస్టల్ నుంచి వేరై కాపురం పెట్టిన సంవత్సరంలోనే అతడొక మానసిక రోగి అని తెల్సుకున్నాను అతను వాళ్ల బ్యాంక్‌లో పనిచేసే ఒకమ్మాయిని పెళ్ళి చేసుకుందామనుకున్నాట్ట ఆ అమ్మాయి



ఒప్పుకోలేదుట ఇతన్ని అసహ్యించుకుని ట్రాన్స్ఫర్ చేయించుకుని వెళ్ళిపోయిందిట దాంతో అతనిలో శాడిజం డెవలప్ అయింది అతనికి తన చిన్న పర్సనాలిటీని చూసుకుని ఇన్‌ఫీరియారిటీ కాంప్లెక్స్ కూడా ఏర్పడింది ఏదో ఒక విధంగా నల్గురిలో గుర్తింపు పొందాలనే తపన దానికోసం ఆదర్శం అనే ముసుగు వేసుక్కుని తన సంకుచిత మనస్తత్వాన్ని అందులో దాచే ప్రయత్నం చేయాలనుకుంటాడు బైట హేతువాదం నాస్తికత్వం కమ్యూనిజం అంతా కబుర్లు ఇంటికొస్తే నేను మడి ఆచారాలను పాటించనని సాదింపులు కంచాలు విసిరేయడం కొట్టడం కాల్చడం-ఇది వరస యూనివర్శిటీ నుంచి ఇంటికి వస్తే చాలు ఎవడి దగ్గరకెళ్ళొచ్చావ్ అంటూ అరిచేవాడు పెళ్ళికాకుండా అతనితో కాపురం చేస్తున్నాను కాబట్టి అతనిలో ప్రవహిస్తున్న సంప్రదాయ బావాలకు నేనంటే చులకన అతని ఆదర్శం అంత సంకుచితమైపోయింది అతను నాతో కాపురం చేస్తునందుకు గిల్టీగా ఫీలవుతున్నాడేమోనని పట్టుబట్టి రిజిస్టర్ మారేజికి ఒప్పించాను ఆ పెళ్ళి అయిందగ్గర్నుంచి కొత్త సాధింపొకటి బయల్దేరింది నేను కట్న రూపంలో ఏమీ తీసుకురాలేదు కాబట్టి అతని ఫ్యూచర్‌కి సెక్యూరిటీ లకుండా పోయిందిట పైగా ఫ్రెండ్స్‌తో హేళనగా అనడం తనను నేను పెళ్ళి అనే చాదస్తపు సంప్రదాయంలోకి ఇరికించానని అతన్నెలా అర్థం చేసుకోవాలో నాకు తెల్సేదికాదు రాను రాను అతని మూర్ఖత్వానికి అడ్డు అదుపులేకుండా పోయింది ప్రతి చిన్న విషయాన్ని ఎంతో సీరియస్‌గా తీసుకుని చాలా అనాగరికంగా ప్రవర్తించేవాడు ఒక రోజు ఏప్రిల్ ఫస్ట్ కదా అనీ సరదాకు ఏప్రిల్ ఫూల్‌ను చేస్తే నల్గురు వున్నారనే జ్ఞానం లేకుండా చెంపమీద కొట్టాడు ఆయన భర్తగారు కాబట్టి నేను అలాటి వెర్రి వేషాలు వేయకూడదట అన్నంలోకి కూర లేకపోతే కంచం వీదిలో పడేసేవాడు తనకంటే ఎక్కువ చదువు చదువుతున్నానని అదొక ఏడుపు

ఇంట్లో పన్లు బైట పన్లు కట్నాలు తీసుకునే మొగుళ్ళు చేయాలట తనేం తీసుకోలేదు కాబట్టి తను నాకు ఏ పనిలో సహాయం చేయట్ట అలా అని నేను కూరలకు కాని వెచ్చాలకు కాని బజారెళ్ళి

లేట్‌గా వస్తే ఇంటినబడి అరిచి, కొట్టి నానా అల్లరి పెట్టేవాడు నేను మొగరాయుణ్ణిట ఓవర్ ఇండువిడ్యుయాలిటీట నాకు. తను బుద్ధితక్కువై నాకు ఎక్కువ స్వేచ్ఛ ఇచ్చాట్ట ఆ మాటలకు నాకు నవ్వాలో, ఏడ్వాలో అర్థమయ్యేది కాదు స్వేచ్ఛ అనేది ఒకళ్ళు ముష్టిపడేసినట్లు ఇస్తే వచ్చేది కాదనే అతి చిన్న విషయం కూడా అతనికి తట్టదు మళ్ళీ పేదవాళ్ళు కన్నీళ్ళు ధనవంతుల దోపిడి స్వేచ్ఛ గురించి లెక్చరిస్తాడు నేను అతి సాధారణమైన గృహిణిలా పనివాళ్లతో చాకలివాళ్లతో ఇంటిగలావిడతో దెబ్బలాడాలని తను వాళ్ల ముందు నన్ను కేకలేసి వాళ్ల దృష్టిలో గొప్పవాడై పోవాలని తపన దానికి నేను అవకాశం యిచ్చేదాన్ని కాదు మీకు తెల్సు కదా ఎవరైనా నన్ను నాలుగు రూపాయలడిగితే పది రూపాయలు చేతిలో పెట్టే మనస్తత్వం నాది నేను ఆచరణలో అభ్యుదయ వాదిని మాటల్లో కాదు అది అతనికి చాలా కంటగింపుగా వుండేది పనిమనిషి నిన్న రాలేదేమని యదాలాపంగా అడిగితే చాలు చివాల్న బైటకొచ్చి దానిముందు నన్ను అలా అడిగినందుకు ఛడామడా తిట్టేవాడు పాపం మా పనిమనిషి అర్థంకాక తెల్లబోయి నిల్చుండేది చివరకది ఏం చేసిందో తెల్సా! నాలుగిళ్లలో వాళ్ళకు నా మొగుడు తాగుబోతు ఉత్తి పుణ్యానికి పెళ్లాంతో దెబ్బలాడి కొడుతుంటాడని చెప్పేసింది

మరి ఆదర్శాలు, స్త్రీ ప్రగతి అంటూ ఉపన్యాసాలు దంచేదానివి కదా! అలా తిట్లు తన్నులు ఇన్నేళ్ళు ఎలా భరించగల్గావ్? లక్ష్మి చెమ్మగిల్లిన కళ్లతో అడిగింది

శిరిష లక్ష్మి వైపు ఒకసారి చూసి తలదించుకు చెప్పసాగింది మొదట్లో అతని ప్రవర్తన తమాషాగా అన్పించేది కాని రాను రాను అతను ఇంటికి వస్తున్నాడంటే చాలు వణుకుపుట్టేనంత పనయ్యేది అతని చేష్టలతో విసిగిపోయాను పిల్లాడని కనేంతవరకు ఎలాగోలా వుంది ఆ తర్వాతే నాదారి నేను చూసుకుందామనే నిర్ణయాని కొచ్చాను అందుకనే ఇప్పటి వరకు అతన్ని భరించాల్సి వచ్చింది

మరి ఈ పిల్లాణ్ణి ఒక్కదానివి, పెంచగలవా? అతన్ని వదిలెయాలనుకున్నప్పుడు పిల్లాణ్ణి ఎందుకు కన్నావ్?

చిన్నగా నవ్వింది శిరిష


మీకు మొదట్లో చెప్పాను గుర్తుందా! మా ఇద్దరికి పుట్టే పిల్లలు ప్రతిభావంతులౌతారని ఆ ఆశే పిల్లాణ్ణి కనేంతవరకు అక్కడ వుండనిచ్చింది

మరి డైవోర్స్ ఆగిపోయింది లక్ష్మి

గోపాల్‌లోని మానసిక రోగం ఇంకో ఆడపిల్లని బలి తీసుకోకుండా వుండటానికే నేను అతనికి డైవర్స్ ఇవ్వదల్చుకోలేదు స్థిరంగా చెప్పింది శిరిష

ధైర్యం ఆసరా ఇస్తున్నట్లుగా శిరిష భుజం తట్టింది లక్ష్మి □

"ఆర్థిక స్వాతంత్ర్యానికి" అత్యుత్తమ మార్గం జాతీయ పొదుపు సంస్థలో ఏజెంట్‌గా చేరడం.



ఉద్యోగం కోసం పడిగాపులుకాస్తూ మీ విలువైన కాలాన్ని వృధా చేసే బదులు మీరు జాతీయ పొదుపు సంస్థలో ఏజెంట్‌గా ఎందుకు చేరకూడదు ?. అది మీరు ఎదురుచూస్తున్న ఉద్యోగం కన్నా ఎన్నో రేట్లుమేలైనది. అది కాకుండా మీకు మీరే బాస్. మీరు జమ చేయించే మొత్తాలపై 3% కమీషన్ లభిస్తుంది. మహిళలకు 5% కమిషన్ వచ్చే ప్రత్యేక పధకం కూడా ఉన్నది.

అవును ! నిరాశతో ఉద్యోగావకాశాలకై వెదికే (విద్యావంతులయినా, కాకపోయినా) మీ కందరికి బంగారుబాట చూపిస్తుంది జాతీయ పొదుపు సంస్థ.

జాతీయ పొదుపు సంస్థలో ఏజెంటుగా చేరి మీరు జమ చేయించే డిపాజిట్లపై 3% కమీషను పొందండి. ప్రజలకు నచ్చచెప్పి పొదుపు చేయడంవల్ల కలిగే లాభాలను వివరించగలిగే శక్తి, వాక్చాతుర్యం మీకుండాలి. మహిళలకు 5% కమిషన్ వచ్చే ప్రత్యేక పథకం కూడా ఉన్నది.


మిగతా వివరాలకు మీదగ్గరలోని పోస్టాఫీసులోగాని లేదా కలెక్టరేట్‌లోని తహశీల్దారునుగాని, భారతప్రభుత్వం జిల్లా పొదుపుకార్యాలయంలోగాని, రీజనల్ డిప్యూటి డైరెక్టర్ (స్మాల్ సేవింగ్స్)ను గాని సంప్రదించండి.

కమిషనర్, స్మాల్ సేవింగ్స్,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,
హిమాయత్ నగర్,
హైదరాబాదు 500 029

జాతీయ పొదుపు సంస్థ

మీ భద్రత మా లక్ష్యం

TARA/CS../2/85



మాంగల్యం తంతునా.....
ఈ ముహూర్తంకే అన్ని పెళ్ళిళ్ళట.... అదీ ఆయన తొందర!!
కాస్త లాభికట్టి పేకాడుకో బాబూ!
పెళ్ళి
ఈ జీలకర్ర బెల్లం చీమలు పట్టేసాయి బాబోయ్!!
రెండు రూపాయల బియ్యమేగా పోయ్ తలంబ్రాలు గబ్బున!!
రాగతి పండరి
వి. బాలారామం

భారతి

చిన్న నవలల పోటీ !

భారతీయ సంస్కృతిలో ఒక భాగమైన తెలుగువారి సంస్కృతికి ప్రతిబింబంగా ఉంటున్న భారతి సాహిత్య మాసపత్రికలో చిన్న నవలల పోటీ పెడుతున్నామని తెలుపటానికి సంతోషిస్తున్నాము పోటీలో పాల్గొనే రచయిత్రులూ రచయితలూ క్రింది నిబంధనలని తప్పనిసరిగా పాటించవలసి ఉంటుంది,

★ నవల యితివృత్తం తెలుగువారి సామాజిక జీవితానికి సంబంధించినదై ఉండాలి

★ నవల నిడివి అరవై అరటావులకి మించి ఉండరాదు కాగితానికి ఒక వైపునే యింకుపెన్‌తో కాని బాల్‌పెన్‌తో కాని రాయాలి నవల వ్రాత ప్రతిపైన చిన్న నవలల పోటీకి అని స్పష్టంగా రాయాలి

★ అనువాదాలు అనుసరణలు కాపీ నవలలు పంపరాదు గతంలో ప్రచురించబడిన ఆకాశవాణిలో ప్రసారం అయిన నవలలని పంపరాదు ఇతర పత్రికల పరిశీలనలో ఉన్నవాటిని అసలే పంపరాదు

★ రచయిత్రులూ రచయితలూ వ్రాత ప్రతులతో పాటు రచన తమ స్వంతమేనని పేర్కొంటూ హామీ పత్రం విడిగా జతపరచాలి హామీ పత్రంలేని రచనలు పరిశీలించబడవు రచయిత(త్రు)లు కలంపేరు వాడినా తమ అసలుపేరు పూర్తి చిరునామా స్పష్టంగా రాయాలి

★ పోటీలో గెలుపొందిన రచయిత(త్రు)లు తమ ఫోటో జీవిత విశేషాల ప్రచురణకి అంగీకరించవలసి ఉంటుంది

★ రచనలపై వచ్చే ఎటువంటి పేచీలకైనా రచయిత(త్రు)లే బాధ్యత వహించవలసి ఉంటుంది

బహుమతుల వివరాలు

సంపాదకుని ఎన్నికలో ఉత్తమంగా వచ్చిన నవలలకి బహుమతులు లభిస్తాయి బహుమతుల నిర్ణయంలో సంపాదకునిదే తుది తీర్పు ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలకి తావులేదు

మొదటి బహుమతి	రు 2500
రెండవ బహుమతి	రు 2000
మూడవ బహుమతి	రు 1500

పోటీకి అందిన నవలలలో సాధారణ ప్రచురణకి యోగ్యమైనవి ఉంటే వాటిని ప్రచురణకి స్వీకరించి వీలు వెంబడి ప్రచురించడం జరుగుతుంది ఈ విషయాన్ని ఆయా రచయిత(త్రు) లకి ఉత్తరాల ద్వారా తెలియ జేస్తాము ప్రచురణకి స్వీకరించబడని నవలలని తిప్పి పంపాలని కోరుకునేవారు తగిన తపాలా బిళ్లలు అంటించిన పూర్తి చిరునామా గల కవరును విడిగా జతపరచవలసి ఉంటుంది

నవలలు చేరవలసిన ఆఖరుతేది : నవంబర్ 30

పోటీకి పంపే చిన్న నవలలని సంపాదకుడు భారతి సాహిత్య మాసపత్రిక ఆంధ్రపత్రిక కార్యాలయం గాంధినగరం విజయవాడ-520003 అన్న చిరునామాకి పంపాలి వ్యక్తుల పేర పంపరాదు కవరు పైభాగంలో భారతి- చిన్న నవలల పోటీకి అని మరచిపోకుండా రాయాలి

★ రచయిత్రులూ, రచయితలూ ఉత్సాహంగా ఈ పోటీలో పాల్గొని దీనిని జయప్రదం చేయగలరని ఆశిస్తున్నాము

— సంపాదకుడు

[4 వ పేజీ తరువాయి]

విషయం సూటిగా చెప్పక కథ రూపంలో కాస్త డొంక తిరుగుడుగా చెప్పినందున చదువరులు విషయం గ్రహించడానికి కాస్త సమయం పట్టవచ్చు

వున్నతుడు కథ ఉపాధ్యాయుల విధి నిర్వహణను విశదపరచింది విధి నిర్వహణలో స్వ పర బేదానికి తావులేదని తెలియపరచబడింది అయితే చిత్తశుద్ధితో విద్యుక్తధర్మాన్ని నిర్వర్తించే వారికి ఎదురయె విపరిత పరిణామాలను ఎదుర్కొనేందుకు గుండె నిబ్బరం చాలా అవసరం ఈ విషయాన్ని మరో విదంగా చిత్రించి వుంటె వెంకటేశం మాష్టారి పాత్రకు నిండుతనం వచ్చి వుండేది

స్వరాజ్యలక్ష్మి
ఆనందగజపతిరావు తెట్టంగి

ధ్యేయం ఏమిటి?

ఆంద్ర సచిత్రవారపత్రికలో న్యూడిల్లీ లేఖ శీర్షికలో శ్రీ జయ్దుబాషిగారు ప్రతి వారం ఎదో ఒక విషయాన్ని గురించి విమర్శించి వ్రాయడమే ద్యేయంగా కనిపిస్తున్నది ఒక శాతమైనా మెచ్చుకోవడంలేదు ఆ శీర్షిక ద్యేయం విమర్శించడమేనా?

ఎన్ నాగరాజు పులివెండ్ల

మార్క్స్ గురించి

మార్క్సును ఒప్పుకొను అన్న వాళ్ళు మేదావులు కారని వాళ్ళని చరిత్ర క్షమించదని అనుకోవడం కేవలం అజ్ఞానం మార్క్సుని కాదన్న అమెరికా చరిత్ర పెంటగుమ్మ (?) లోకి పోలేదు పారిశ్రామిక అబివృద్ధిలో కొత్త చరిత్ర సృష్టిస్తున్న జపాన్ మార్క్సుని కాదన్నది ఒకప్పటి మార్క్సిస్ట్ కేరళ యిప్పుడు వాళ్ళ చేయి జారిపోయింది బెంగాల్ ఊగిసలాడుతోంది ప్రస్తుత కాలంలో మార్క్సిజం పనికిరాదని చైనా అనుకుంటోంది రష్యాలో కూడా అవినీతి పెచ్చుపెరిగిందని వార్తలు సూచిస్తున్నాయి కొన్ని ఆదర్శాలు కొందరిని ప్రబావితం చేస్తాయి ప్రబావితులు కాని వాళ్ళు మేదావులు కారనడం హాస్యాస్పదం

ఉదయ కాశనాథ

ఉత్తరాలు

* * *

నటి రజని ముఖచిత్రంలో వెలువడిన పత్రిక మమ్మల్నెంతగానో ఆకట్టుకుంది విముక్తి కథ వాస్తవం రచయిత కథలో వాస్తవాన్ని బాగా వ్రాశారు రాళ్ళ క్రింద నిచ్చెన కథ బావుంది

పి శ్రీనివాసరావు బి ఆనందరావు
అంబాపురం

ధర్మపథం

చిన్న, చిన్న కథలు భావస్ఫురితముగా అర్థ సహితముగా సున్నితముగా వివరించే శ్రీ బులుసు వేంకట రమణయ్యగారి 'ధర్మపథం శీర్షిక నాకు చాల నచ్చినది 9–15 ఆగస్టు సంచికలోని అచంచల భక్తి' కథ కనువిప్పు కలిగేలా వున్నది

రాగిణి ఆర్,
గదగ్

సీరియల్స్

23–29 ఆగష్టు 85 సంచిక చదివినాను

డా ముదిగొండ శివప్రసాద్‌గారి సీరియల్ ప్రతిబ విజ్ఞానదాయకంగా ఉంది బవభూతి గారికి వాత్సాయన శర్మగారికి మద్య జరిగిన సంబాషణ నేటి సమాజంలో కళ కళాకారుల గురించిన విశ్లేషణ చాలా బాగుంది

కారంచేడు బుచ్చి పార్థసారథి
ఏనుగొండ

* * *

16–22 ఆగస్టు రజని ముఖచిత్రంతో వెలువడిన ఆంధ్రసచిత్ర వారపత్రికలోని విముక్తి కథలో ప్రభుత్వ ఆసుపత్రులలోని అవినీతిని రచయిత చాలా బాగా వర్ణించారు

మాదవరం శ్రీలక్ష్మి బ్రహ్మయ్య
కర్నూలు

* * *

కిశోరి గారి అమ్మాయిలూ పిరికితనం మానండి కథ చాలా బాగుంది!

పి శ్రీరామచంద్రమూర్తి శ్రీదేవి
గుంటూరు

ముఖచిత్రం

సూపర్ స్టార్ హీరో కృష్ణ ముఖచిత్రంతో వెలువడిన పత్రిక ఎంతో ఆకర్షణీయంగా వుంది

టి మహ్మద్‌హుస్సేన్
మండపేట

బాగా నచ్చింది

నాకు నచ్చిన నా కార్టూన్ శీర్షిక ద్వారా ప్రముఖ కార్టూనిస్టుల ముఖపరిచయంతో వారు గిసిన నచ్చిన కార్టూన్లు నేటి మన నిజ జీవితాలలో జరుగుతున్న లొసుగులకు అద్దం పట్టినట్లుగా ఉన్నాయి ఈ శీర్షిక మాకు బాగా నచ్చింది

పి నరసింహులుగౌడ్
దుబ్బాక

* * *

ముచ్చెర్ల అరుణ ముఖచిత్రంతో వెలువడిన మీ పత్రికలో శ్రీకంతస్ఫూర్తి గారి కన్నీటి కథ చాలా బావుంది సమాజంలో వరకట్నపిశాచి వల్ల స్త్రీ పడే కష్టాలను చక్కగా సుఖాంతంగా చిత్రించిన రచయిత అభినందనీయులు! నిజజీవితంలో స్త్రీకి ఈ కథ కల కాకూడదని కోరుకుంటున్నాను

రాజేష్ వి ఆర్ ఉప్పలపు,
విశాఖపట్నం

* * *

ఆగస్టు 30వ తేది సంచిక అట్టపై ముఖపత్ర సుందరి (ముచ్చెర్ల అరుణ) ఎంతో మనోహరంగా యున్నది ఎడారిలో ఒయాసిస్సులా తొలకరివానజల్లులా మమ్మల్నెంతో ఆకర్షించింది

బి నరసింహారావు,
నారాయణపురం

□

గమనిక


20 26 సెప్టెంబరు 85 సంచికలో ప్రచురింప బడిన చరిత్రలో చిత్రాలు వ్యాసంలో శ్రీకృష్ణ దేవరాయలు పాలనా కాలం క్రీ శ 1509 1520 అని పడింది అది 1509-1529 గా గమనించ గోరుతున్నాము –సం

అమరావతికి ఆ పేరు ఎప్పటిది ?

సెప్టెంబర్ 8వ తేదీ ఉదయం తెలుగు బాషా సమితి ఆవరణలో జరిగిన తెలుగు గోష్ఠిలో అమరావతి నాగార్జునకొండలపై చర్చ అత్యంత రసవంతంగాను వివేచన గంబీరంగాను జరిగింది అమరావతికి 18వ శతాబ్దం వరకు ఆ పేరు లేదని పల్లవుల కాలంలో దానికి ధన్నకటక్ ధన్నకడ దాన్యకటక్ అనే పేర్లు వున్నాయని తర్వాత పాలకులుగా వచ్చిన కోటవంశీయులు తమను దాన్యకటక పురవరాధీశ్వరులని అమరేశ్వర పాదానుధ్యాతులని చెప్పుకొన్నారని తమకు అదికారం ముక్కంటి పల్లవుల నుంచి వచ్చిందని చెప్పుకొన్నారని తొలిపల్లవులు తమకు ఇంద్రుడు ఆదిపురుషుడుగా చెప్పారని, ఆ ఇంద్రుడు కలియుగ దోషావసన్న దర్మోద్ధరణ దీక్షితుడైన స్కందవర్మ అని చారిత్రకుల వాదమని శ్రీ చిమకుర్తి శేషగిరిరావు అంటూ రెడ్డిరాజుల కాలంలోనూ తర్వాత 16వ శతాబ్దంలోను అమరేశ్వరాలయ పునరుద్ధరణ జరిగినా పేరు మారలేదని అన్నారు 18వ శతాబ్దంలో ఆ ప్రాంతాన్ని పాలించిన వెంకటాద్రినాయడు ఇలవేల్పు అమరేశ్వరుడు కావడంవల్ల అయనే 1798 ప్రాంతాలలో ఆ పేరు మార్చి వుంటాడని ఆయన అన్నారు అమరావతి మ్యూజియం అసిస్టెంట్ సూపరింటెండెంట్ డాక్టర్ పురాణం రాధాకృష్ణప్రసాద్ శ్రీ శేషగిరిరావు ఊహను బలపరచారు ఇటీవల అమరావతిలో జరిగిన త్రవ్వకాలలో వాసిరెడ్డి వెంకటాద్రి నాయడు తన ఉద్యానవనానికి నందనవనమని ప్రాసాదానికి వైజయంతమని పేరు పెట్టుకున్నట్టు శాసనాదారాలు దొరికాయి గనుక, అతడే తన రాజదానిని దాన్య కటకానికి మార్చినప్పుడు అమరేశ్వరస్వామి పేరుతోనో, స్వర్గమనే బావంతోనో పేరు మార్చి వుంటాడని అన్నారు వెంకటాద్రినాయడు బేతవోలును తన తండ్రిపేర జగ్గయ్యపేట అని మరొక గ్రామాన్ని తల్లిపేర అచ్చంపేట అని మార్చారని కనుక పేర్లు మార్చిడి అతని వినోదమని శ్రీ శేషగిరిరావు అన్నదానిని డాక్టర్ రాదాకృష్ణప్రసాద్ సమర్థించారు అమరేశ్వర లింగప్రతిష్ఠ తొలి పల్లవులే జరిపారని బౌద్ధస్తూపాన్ని నిర్మించిన శిల్పులే ఈ దేవాలయాన్ని నిర్మించి వుంటారని ఆయన తెలిపారు అమరేశ్వర లింగం అతి ప్రాచీనమని లింగంపై రంధ్రం వుండడం నిజమేకాని అది రెండువేల సంవత్సరాలుగా ధారాపాత్ర నుంచి పడుతున్న నీటివల్ల కలిగిందేగాని, బౌద్ధస్తూపాల ఆయక స్తంబమో బౌద్ధస్తూప ఛత్రయష్టియో కాదని ఆయన నొక్కి చెప్పారు త్రవ్వకాలలో నిలుచున్న సర్వాలంకృతమైన నంది లబించిందని, అది బౌద్ధ సంప్రదాయం కాదని ఆయన అన్నారు

హైదరాబాదు నోట్‌బుక్

అమరేశ్వరాలయం కృష్ణ వరదలలో కొట్టుకొని పోకుండా ఎత్తైన గట్టున నిర్మితమైనదేగాని ఏ బౌద్ధ స్తూపం దిబ్బపై కట్టింది కాదని దేవాలయ ప్రాంగణంలో జరిగిన త్రవ్వకాలలో బౌద్ధావశేషాలేవీ కనిపించలేదని అన్నారు ఆంధ్ర ప్రాంతంలోని పంచారామాలలో ఇది తొలిదని కాని తక్కిన నాలుగు ఆరామాలకు చాళుక్యుల సంబందం వుండగా దీనికి లేకపోవడం పరిశీలించాలని డాక్టర్ పుచ్చా పరబ్రహ్మశాస్త్రి అన్నారు అమరావతిలో ఇటీవల అశోక శాసన శకలాలు లబించాయి స్తూపంపై దేవాలయం కట్టినట్టులేదు అప్పుడు బౌద్ధ వైదిక మతాలవారు ద్వేషంతో కొట్టుకున్నట్టు సాక్ష్యాధారాలులేవు హ్యూయాన్‌త్సాంగ్ కూడ అలాటి ద్వేషం వున్నట్టు చెప్పలేదు అమరావతీ స్తూపం క్రీస్తుపూర్వం మూడవ శతాబ్దిది అక్కడ శివాలయం వున్నట్టు శాసనాలుగాని అలయశిల్పానికి సంబందించిన గ్రంధాలుగాని లేవు పల్లవుల కాలం నుంచే ఈ అమరేశ్వరాలయం వున్నా అమరావతి శ్రీశైలం త్రిపురాంతకంలలాగ శైవ క్షేత్రంగా ప్రసిద్ధికెక్కలేదు ములుగుపాప యారాద్యులు ప్రోత్సాహంతో వాసిరెడ్డి వెంకటాద్రి నాయడు ఈ దేవాలయాన్ని మరొకమారు వుద్ధరించి పంచారామాలలో చేర్చాడు – అని డాక్టర్ పరబ్రహ్మశాస్త్రి అన్నారు బౌద్ధస్తూపాలు వివిద రీతులలో వున్నాయి వాటి నిర్మాణానికి సంబంధించిన గ్రంతమూ దొరకలేదన్నారు ఈ చర్చలో పురావస్తువేత్తలు డాక్టర్ టి వి జి శాస్త్రి మార్కండేయశర్మ నండూరి రామచంద్రమూర్తి పాల్గొన్నారు పిదప శ్రీ శేషగిరిరావు నాగార్జునునిపై చర్చ ప్రారంబించారు నాగార్జున నామదేయులు ఇద్దరు వుండడంవల్ల పలువురు చరిత్రకారులే భ్రాంతిపడే ప్రమాదం కలిగింది ఇటీవల లబించిన ఆదారాలనుబట్టి ఆచార్య నాగార్జునుడు క్రీస్తుశకం మొదటి రెండు శతాబ్దాలలో వున్నట్టు స్పష్టం రాజతరంగిణి రచయిత కల్హణుడు నాగార్జునుడు వశిష్క హవిష్క కనిష్క రాజుల కాలంలో వున్నట్టు చెప్పాడు రెండవ కనిష్కుడు క్రీస్తుశకం 120లో వున్నాడు చైనా టిబెట్ జపాన్ గ్రంథాల నుంచి కూడ నాగార్జునుని వివరాలు తెలుస్తున్నాయి కుమారుజీవుడు చెప్పిన కదే (9వ శతాబ్దం) నేడు లబిస్తున్నది బారతీయ చైనా జపాన్ పుస్తక శాసనాదారాలనుబట్టి నాగార్జునుడు దక్షిణాపదంలోని వేదలి జన్మస్థలమని తెలుస్తున్నది ఇది బేతవిలో గుంటూరులోని యాదలి (బుద్ధాం) గ్రామమో కావచ్చు కాని నాగార్జునుని మరణ విషయంలో మాత్రం అన్ని సాక్ష్యాలు సంవదిస్తున్నాయి అతడు శ్రీగిరిలో మరణించినట్టు అతడు మహామాంత్రికుడైన ఒక బ్రాహ్మణునితో వాదించి జయించి ఇకతాను బ్రతకడం అవసరమా అని అడిగినట్టు అవసరంలేదని అతడనగా అతడు వెంటనే విహారంలోని ఒక గదిలో దూరి తలుపులు మూసుకొన్నాడని తలుపులను శిష్యులు బలవంతంగా తెరవగా ఒక పక్షి ఎగిరిపోయిందని నాగార్జునుడు కనిపించలేదని కద ఇటీవల నాగార్జున కొండలో క్రీస్తు శకం 188 కి చెందిన విజయశాతకర్ణి శాసనమొకటి లబించింది అది నాలుగు పంక్తులది ణమొ బగవతో అగ పొగలస – రణో గోతమిపుతస సిరి విజయ స–తకణిస నవ 6 ప 4 దివ వెస–ఖపుణిమ బగవంతుడైన అగ్గపుగ్గలునికి నమస్కారం గౌతమీపుత్ర విజయసాతకర్ణి 6వ సంవత్సరం 4వ పక్షం వైశాఖ పూర్ణిమ నాడు వేయించిన శాసనం – అని దీని అర్థం విజయసాతకర్ణి ఆ అగ్గపుగ్గలుని (అర్ఘ పుద్గలుని – పురుషోత్తముని) అబినందించిన శాసనమిది అగ్గపుగ్గల శబ్దానికి బెస్ట్ ఎక్సెలెంట్ అనే అర్థాలు రైస్ డేవిస్ మొదలయిన వారిచ్చారు నాగార్జునుని





వధూవరుల సమాచారము వుచితంగా ప్రతి బుధవారం ప్రకటిస్తాము.

సమాచారం పంపేవారు ఈ దిగువ నిబంధనలు పాటించాలి.

- ★ వధువు / వరునికి సంబంధించిన వివరాలు సమగ్రంగా, అచ్చులో 150 అక్షరాలకు మించనట్లుగా తెలుగులోనే స్పష్టంగా వ్రాసి పంపాలి
- ★ వధువు / వరుని తల్లిదండ్రులు, సంరక్షకులు తాము యిచ్చే సమాచారము వాస్తవమని ఎవరినీ కించపరిచే విషయము అందులో లేదని హామీ ఇవ్వాలి
- ★ సమాచారం పంపేవారి పేర్లు వగైరా రహస్యంగానే వుంచబడతాయి. ప్రతి ప్రకటనకు ఒక బాక్సు నెంబరు కేటాయించి, వచ్చిన జవాబులు **వుచితంగానే** వాటికి సంబంధించినవారికి నెల రోజులలోపు పంపడం జరుగుతుంది
- ★ ఈ శీర్షికను కుల మత వర్గ భేదాలు లేకుండా అందరూ వుపయోగించుకోవచ్చును
- ★ అందిన సమాచారము ప్రతి బుధవారం అవి అందిన వరుస క్రమంలో ప్రకటించబడుతుంది. వీటిని తిప్పి పంపే ప్రవృత్తి లేదు కావున స్వంత అడ్రసు గల కవరు లేదా స్టాంపులు జతపర్చకూడదు.
- ★ ప్రకటనను ఏదైన అనర్హమైనదిగా తోచినపుడు దానిని వెయ్యకుండా ఆపుచేసే హక్కు పత్రికకు వుంటుంది
- ★ ఇతర విధములైన వుత్తర ప్రత్యుత్తరములకు అవకాశం లేదు. ఫోటోలు పంపకూడదు
- ★ సమాచారము పంపేవారు ఈ దిగువ కూపను పూర్తి చేసి, స్థానిక ఏజెంటుచే సంతకం చేయించి పంపాలి. కూపను జతపర్చని యెడల పరిశీలించబడవు.
- ★ కళ్యాణ వేదిక శీర్షిక ద్వారా సంబంధం కుదిరి వివాహం జరిగిన వధూవరుల ఫోటోలు ఉచితంగా ఆంధ్రపత్రికలో ప్రకటించగలము. ఏ తేదీన ప్రకటన పడినది తెలియచేస్తూ ఫోటోలు జతపర్చి కళ్యాణ వేదిక ఫోటో ప్రచురణార్థం అని వ్రాసి పంపవలెను

కళ్యాణవేదిక ఉచిత సమాచార కూపను

పేరు . . . .

చిరునామా . . . .

. . . . పిన్‌కోడ్. . . . . . .

స్థానిక ఆంధ్రపత్రిక ఏజెంటుసంతకం. . . . .

Printed and Published by S Nageswara Rao at The Andhra Patrika Press, Mallikarjuna Rao Street, Gandhinagar, Vijayawada-3 Editor S Radhakrishna

హైదరాబాద్ నోట్‌బుక్

గ్రంథాల వ్యాఖ్యాలయిన చంద్రకీర్తి మున్నగువారు నాగార్జునుని ధర్మం కొరకై ప్రాణాలు అర్పించినవాడు ద్విపదాం వరుడు అని కీర్తించారు అగ్గపుగ్గల సంస్కృత బావానువాదమే ద్విపదాం వరుడు ధర్మం కొరకై ప్రాణాలు త్యజించాడనడాన్ని బట్టి ఏదో బలవన్మరణం జరిగిందేమో! మాండూక్యోపనిషదౌ డపాద కారికలలో అలాద తశాంతి ప్రకరణతో ప్రార్థన శ్లోకంలో చివర తం వందే ద్విపదాం వరం –అని వుంది ఇది నాగార్జుని పట్ల గౌరుపాదునికి గల గౌరవబావం దీనికి శంకరులు అనందన పురుషోత్తముడు నారాయణుడు అని వ్యాఖ్య చేశారు మధ్యమిక వాదం అదివరకే వుంది అది విజ్ఞానవాదం యోగవాదంగా రెండయింది గౌడపాదులు విజ్ఞానవాదాన్ని గ్రహించి వేదోపనిషద్బలంతో మరో మార్గం తొక్కారు అప్పటికి బౌద్ధ వైదిక మార్గాల సమన్వయానికే ప్రయత్నాలు జరిగాయి ఈ విజ్ఞాన వాదం ఉపనిషత్ప్రతిపాదితమైందని నాగార్జునిని వాదాన్ని కొట్టివేస్తూనే ఆయన తర్కరీతిని స్వీకరించారు ఆయనను గౌరవించారు – ద్విపదాంవరణ అని – అన్నారు శ్రీ శేషగిరిరావు తెలుగులో త్యాగనాగార్జున బిరుదం వెలనాటి పృదివీశుడు మొదలయిన వారికి వుంది 1938 త్రవ్వకాలలో రెండు దంత్యాలున్న బరిణ దొరికింది అది నాగార్జుననిదని అక్కడి ప్రత నందూరు వద్ద ఆర్యదేవుని అస్థిశకలాలు లబించాయి అతడు కిరాతుల వాతపడ్డాడని సంహాళగాథ వీటిని బట్టి నాగార్జునుడు ధర్మం కోసం మరణించి వుంటాడని స్పష్టం ఏమైనా మాధ్యమిక వాదానికి తెలుగుదేశం పుట్టినిల్లు అతడు పైవారికి ఈ వాదం చెప్పినా కిందివారికి అమితాబారాధన చెప్పాడు– శంకరులు అలాగే పైవారికి అద్వైతమని కింది వారికి బక్తి అని చెప్పారు–అని శ్రీ శేషగిరిరావు అన్నారు ఈ చర్చలో శ్రీయుతులు జి కృష్ణ పాతూరి శ్రీరామశాస్త్రి డాక్టర్ ఎ ఎస్ ఆర్ అప్పారావు డాక్టర్ ముదిగొండ వీరబద్రశాస్త్రి మున్నగు వారు పాలొన్నారు

ఉపశ్రుతి –రొద్దం వారు నాలుగు తరాలుగా న్యాయవాదులు నటులూను ఇటీవల పోలీసు కమిషనర్ శ్రీ రొద్దం ప్రబాకరరావు గారిని అడిగాను మీ కుమారులలో ఎవరైనా నటులు న్యాయవాదులూ వున్నారా? – అని ఆయన చిరునవ్వు నవ్వుతూ ఈ ప్రశ్నే మా పెద్దనాన్నగారిని ఎవరో అడిగారు ఆయన కృష్ణదేవరాయాది పాత్రలు నిర్వహించే వారు నాకు కుమార్లు లేరు కుమార్తె వుంది అళియ రామరాజు రంగస్థలాన్ని ఏలుతాడు లేండి– అని సమాధానమిచ్చారు నేను చిన్నప్పుడే వాటిని వదలుకొన్నాను సంగీతం మాత్రం సాధన చేస్తున్నానన్నారు

–తిరుమల రామచంద్ర


కృష్ణ సమర్పించు
శ్రీ విజయకృష్ణా మూవీస్
సూర్యచంద్ర
స్క్రీన్‌ప్లే దర్శకత్వం విజయనిర్మల
నిర్మాత ఎస్ రమానంద్ నిర్వహణ ఎస్.రవికుమార్ సహనిర్మాత ఎస్ రఘునాథ్
కృష్ణ ఎంటర్‌ప్రైజెస్
• సీడెడ్: శ్రీ కృష్ణ ఎంటర్‌ప్రైజెస్ • నైజాం శ్రీ సాయి కృష్ణ
PADMALAYA PUBS

అందంగా ఉండే యిళ్ళ కోసం
నెరొలాక్ ఆయిల్ బౌండ్ డిస్టెంపర్
పెయింట్ టెక్నాలజీ తెలిసిన కంపెనీ నుండి

వాతావరణం కాలం ఈ రెండూ కలిగించే నష్టాన్నుండి ఏ యిల్లూ తప్పించుకోలేదు

అందుకని మీ యింటికి కావలసింది ఒక ఉత్తమమైన పెయింట్ యిచ్చే రక్షణ నెరొలాక్ ఆయిల్ బౌండ్ డిస్టెంపర్ ఈ రంగుల యొక్క ఆకర్షణీయమైన ఛాయలు మీ యింటి గోడలలో కొత్త అందాలను నింపుతాయి వీటి యొక్క ఉత్తమ లక్షణాలు మీ గోడలకు చిరకాలపు రక్షణ నిస్తాయి నెరొలాక్ ఆయిల్ బౌండ్ డిస్టెంపర్ నెరొలాక్ సింథటిక్ ఎనామిల్ నెరొలాక్ ఎక్రలిక్ ఎమల్షన్ యివన్నీ పెయింట్ టెక్నాలజీని తెలుసుకొని అర్థం చేసుకున్న కంపెనీ వారిచే తయారు చేయబడ్డాయి కాన్సాయీ పెయింట్స్ జపాన్‌వారితో మా సహకారంతో భారత దేశంలోకి మారుతీ కోసం ఆధునిక పెయింట్ టెక్నాలజీ వచ్చింది

గుడ్‌లాస్ నెరొలాక్ పెయింట్స్— ఉత్తమమైన టెక్నాలజీ మీకు ఉత్తమమైన పెయింట్స్ అందిచ్చేందుకు

రక్షణ





నెరొలాక్ పెయింట్స్
ప్రతి రూపం ప్రతి రంగూ మరెంతో మేలుగా!